UNIVERSAL
LIBRARY
OU_204238
UNIVERSAL
LIBRARY

—881—5-8-74—15,000.

OSMANIA UNIVERSITY LIBRARY

No T 84 Accession No. T114

This book should be returned on or before the date last marked below

STUDIES IN
SRIMADBHAGAVATAM
IN TELUGU

BY

VAVILALA VENKATA SIVAVADHANI, B.A.,

(Being the amplification of three Lectures delivered during the Easter of 1916 before The South Indian Theosophical Convention at Adyar, Madras.)

FIRST EDITION (ONE THOUSAND.)

MADRAS:

V. RAMASWAMY SASTULU & SON'S

192, ESPLANADE

1918.

All Rights Reserved.

Brahmasutra Saram . . 1—4—0

Sri-mad Bhagavata Saram 1—8—0

Copies of these are available at

1. The Theosophical Publishing House, Adyar, **Madras.**
2. Vavilla Ramaswamy Sastrulu & Sons, **Madras.**
3. V. Ramjee Rao & Co, Masulipatam.

హరిః ఓమ్.

శ్రీగురుభ్యో నమః.

శ్రీమద్భాగవతసారము.

వావిలాల వేంకటశివావధానులు, బి. యే., గారిచే

వ్రాయబడినది.

1916 వ ప్రయుక్త ఈస్టరు సెలవులలో సూ క్రాసు అమెరికా యూనియనులో

దివ్యజ్ఞానసమాజమువారి యెదుట నిచ్చిన

ఉపన్యాసత్రయముయొక్క విపరము

(మొదటి కూర్పు 1,000 ప్రతులు).

చెన్నపట్టణము:

ఆదిసరస్వతీనిలయము ముద్రాలయమున ముద్రితము.

1918.

All Rights Reserved.

(సర్వస్వామ్యసంరక్షితము).

బ్రహ్మసూత్రసారము	....	రూ. 1	4	0
శ్రీమద్భాగవతసారము	....	1	8	0

వీనిప్రతులు ఈక్రిందినారినద్ద విక్రయమునకు దొరకును.

(i) చెన్నపట్టణము, అడయారుగుమందున్న థియసాఫికలు సభ్యులు.

(ii) వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు.

(iii) వేమూరి. రాంజీరావు అండు కంపెనీ, మచిలీపట్నము.

హరిః ఓమ్.

శ్రీగురుభ్యో నమః.

సమర్పణమ్.

బ్రహ్మశ్రీ అన్నపరెడ్డి వేంకటరామనశాస్త్రి

గురువర్యులకరకమలములకు,

శ్లో. ప్రజ్ఞానిధే, ప్రకృతిసాన్య, సుహృన్మయూఖై,
భోభాతీతిమయుగాత్మ, గురో, నమస్తే.
త్వత్ప్రాప్తనాపససి యత్కృపిమాంసుమూకే
త్వం మే తథాపి సువసోసహి దూరగోఽసి.

శ్లో. వినాథసంతం తవ పుస్తకోఽహం
కస్మై నుదీయాం కృతి ముత్సృజామి?
స్వహస్త సంవర్ధిత పాదపస్య
ఫలం యథా గ్రంథ మిమం గృహాణ.

ప్రణతశేషకస్య

వావిలాల వేంకటశివప్రధానినః.

హరిః ఓమ్

శ్రీగురుభ్యోనమః

శ్రీమద్భాగవతసారము.

విషయసూచిక.

భూమిక ౧-౩౩ పుట.

1	మొదటి మాట	...	౧
2	శ్రీభాగవతోత్పత్తి, దానివైశిష్ట్యము	..	౩
3	శ్రీభాగవతలక్షణము	...	౭
4	శ్రీభాగవతి సంప్రదాయ ప్రవృత్తి	..	౯
5.	శ్రీభాగవతవిషయ సంగ్రహము	..	౧౦
6	శ్రీకృష్ణతత్త్వము భాగవతములోని ముఖ్యవిషయము		౧౪

ప్రథమస్కంధసారము. ౨౪-౪౪

7	భగవదవతారసంగ్రహము	..	౨౪
1	పురుషావతారము	...	౨౬
2	మత్స్యరూపము	..	౨౮
3	కూర్మము	...	,,
4	ధన్వంతరి	...	,,
5	మోహినీరూపము	..	౨౯
6.	వరాహము	.	,,
7	నృసింహమూర్తి		,,
8	వామనుడు	...	,,

			పుట.
9	పరశురాముఁడు	...	30
10	శ్రీరాముఁడు	...	,,
11	బలరాముఁడు	...	,,
12.	శ్రీకృష్ణులు	...	,,
13	శ్రీబుద్ధదేవుఁడు	...	30
14	కల్కి	...	,,
15.	నరనారాయణులు	...	,,
16	యజ్ఞుఁడు	..	31
17	కపిలుఁడు	...	33
18	దత్తాత్రేయుఁడు	..	,,
19	హంస	...	37
20	నారదుఁడు	...	,,
21.	వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులు	...	,,
22.	సనక సనందన సనత్కుమార సనత్సుజాతులు	...	,,
23.	హయగ్రీవుఁడు	...	3x
24.	హరియను వాదిమూలావతారము	...	,,
25.	ఋషభుఁడు	...	3e
26.	ధ్రువుఁడు	...	,,
27.	పృథువు	...	,,
28.	వ్యాసులు	...	,,
29	వైకుంఠుఁడు	...	32
30	చతుర్దశమనువులు	..	,,
31	చతుర్దశమన్వంతరములలోని ౧౪ హరి ఋషావతారములు		,,
8	అవతారరహస్యజ్ఞానము	...	3ఎ

పుట.

9. ప్రథమస్కంధ సంగ్రహము ... ౪౨

ద్వితీయస్కంధసారము. ౪౫-౪౯

10. ద్వితీయస్కంధ సంగ్రహము ... ౪౫
11. బ్రహ్మనారదసంవాదము ... ౪౬

తృతీయస్కంధసారము. ౫౦-౭౬

12. మూడవస్కంధసంగ్రహము ... ౫౦
13. భూతాదిసృష్టిభేదములు ... ౫౨
14. సృష్టిక్రమము ... ౫౫
15. దేవతలు ... ౫౯
16. సూర్యుఁడు ... ౬౨
17. కాలవిభాగము ౬౩
18. అధికారములు, వానివ్యాపారములు ... ౬౫
19. ఋషులు, వారివర్ణనలు ... ౭౦
20. శ్రీకృష్ణావతారము, జరు విజయుల రాక్షసజన్మకథలు. ౭౪
21. కపిలగీత ... ౭౭

చతుర్థస్కంధసారము ౭౮-౧౦౨

22 వాల్గనస్కంధసంగ్రహము ... ౭౭
23. దక్షాధ్వరనాశము ... ,,
24. ధ్రువోపాఖ్యానము ... ౮౦
25. పృథూపాఖ్యానము ... ౮౨
26. ప్రాచీనబర్హిఃకథ ... ౮౬
27. ప్రచేతసులకథ ... ౧౦౧

పుట.

పంచమస్కంధసారము. ౧౦౩-౧౦౪

28. పంచమస్కంధసంగ్రహము ... ౧౦౩
29. ప్రియవ్రతచరిత్ర ... ౧౦౪
30. ఋషభదేవాచారము ... ,,
31. జడభరతకథ ... ౧౦౫
32. భారతవర్ష్ము ... ౧౦౬
33. ఇతరవర్ష్ములు ... ౧౦౭
34. సూర్యాదిగోళములవర్ణనము ... ౧౦౪

షష్ఠస్కంధసారము. ౧౦౯-౧౨౨

35. షష్ఠస్కంధసంగ్రహము ... ౧౧౦
36. అజామిళోపాఖ్యానము ... ,,
37. భూమివతుల లోకపాలనకీర్తి ... ౧౧౪
38. దక్షోపాఖ్యానము ... ౧౧౯
39. ఇంద్రోపాఖ్యానము ... ,,
40. చిత్రకేతూపాఖ్యానము ... ౧౨౧
41. సవిత్సనంతరుద్భవపుంసవన వృత్తాంతములు ... ౧౨౨

సప్తమస్కంధసారము. ౧౨౩-౧౪౯

42. సప్తమస్కంధసంగ్రహము ... ౧౨౪
43. ప్రహ్లాదచరిత్రము ... ౧౨౫
44. వాల్మీకిసంగ్రహంబున రుద్రునికీర్తియుతిళయించుట.
త్రిపురసంహారకథ ... ౧౩౦
45. వర్ణాశ్రమధర్మవివరములు ... ,,
46. అవ్వానాత్మతత్త్వము ... ౧౩౧

పుట.

47. కర్మబ్రహ్మవిచారము ... ౧౩౮

అష్టమస్కంధసారము. ౧౫౦-౧౫౮

48. అష్టమస్కంధసంగ్రహము ... ౧౫౦

49. మొట్టిమన్వంతరము మన్వంతరములు ... ౧౫౨

50. వైవతమన్వంతరము ... ౧౫౩

51. చాక్షుషమన్వంతరము ... ,,

52 వైవస్వతమన్వంతరములో బంధనము ... ౧౫౪

53. చతుర్దశమన్వంతరములు ... ౧౫౫

53. (అ)మత్స్యావతారకథ ... ౧౫౭

నవమస్కంధసారము. ౧౫౯-౧౬౭

54. నవమస్కంధసంగ్రహము ... ౧౫౯

55. అంబరీషహరిశ్చంద్రులచరిత్రములు ... ౧౬౦

56. శ్రీపరశురామశ్రీరామావతారములు ... ౧౬౧

57. శ్రీకంఠదేవచరిత్రము ... ౧౬౨

58 శ్రీమరుదేవాపిమహర్షులు ... ౧౬౪

59 శ్రీబలరామకృష్ణులు ... ౧౬౭

దశమస్కంధసారము. ౧౬౮-౨౦౩

60. దశమస్కంధసంగ్రహము ... ౧౬౯

61. శ్రీకృష్ణావతారనిమిత్తములు ... ౧౭౧

62. శ్రీకృష్ణావతారమహిమ ... ౧౭౪

63. కాముధేనువైశాదిధర్ములవివరము ... ౧౭౫

64. శ్రీకృష్ణలీలలు-గోకులలీలలు:— ప్రాకట్యము, బాల్యము, పౌండము, కైశోరము, యౌవనము ... ౧౭౬

పుట.

65. సూర్యనిర్మలసామరస్యము ... ౧౮౯
66. మధురలీల ... ౧౮౩
67. ద్వాపరలీల ... ,,
68. బ్రహ్మగీత, శ్రుతిగీత ... ౧౮౪
69. శ్రీకృష్ణప్రభావస్థిరభావఫలము ... ౧౮౫

ఏకాదశస్కంధసారము. ౧౮౫-౨౪౦

70. ఏకాదశస్కంధసంగ్రహము ... ౧౮౫
71. భాగవతోపాఖ్యానసంగ్రహము ౧, ౩, ౪, ౫ అధ్యాయములు :— .. ౧౮౬
1. భగవన్నిష్క్రమణములు ... ౧౮౬
2. భగవదీయ కిరణములు, శ్లోకములు ... ౧౮౭
3. మాయ ... ౧౮౯
4 మాయాతిరోధాయము ... ౧౮౯
5. నారాయణస్వరూపము ... ౧౯౦
6. కర్మము ... ౧౯౧
7. విష్ణ్వవతారములు ... ౧౯౧
8. వారని క్షీణనివారణ ... ౧౯౧
9. యజ్ఞపశుమేధములకిని భిన్నవారిపూజావిధులు ... ౧౯౩
72 ఉద్ధవగీతలు ౭-౯ అధ్యాయములు :— ... ౧౯౪
73. ఉద్ధవప్రశ్నలు, వాని నిరాకరణములు ... ౧౯౬
74. యోగాభ్యాసవిధి—(౭-౧౦ఆ) ... ౧౯౭
74 (ఆ) హేయగుణములు ... ౧౯౮
74. (ఇ) ముఖ్యగుణములు ... ౧౯౯

		పుట
74	(ఊ) ఉత్తమగురుపులు ..	౨౩౧
75	కర్మభక్తిజ్ఞానయోగములు (౧౧-౨౯ అధ్యాయముల సంగ్రహము) ..	౨౩౨
76	శ్రీకృష్ణనిష్క్రమణాదిచరితఫలము .	౨౩౪
	ద్వాదశస్కంధసారము. ౨౪౧-౨౬౧	
77	ద్వాదశస్కంధసంగ్రహము ...	౨౪౧
78	ప్రపంచసృష్టిస్థితిలయవర్ణనము ...	౨౪౨
79	భాగవతతత్త్వశ్రవణము. (౫-౭ అ) ...	౨౪౪
80	మానసము (౮-౧౦ అ) ...	౨౪౭
81	నిదిధ్యాసము, పాంచరాత్రతంత్రము —(౧౧అ)	౨౫౧
82	పాంచరాత్రతంత్రమునకు వేదాంతమునకు స్వల్పభేదము.	౨౫౪
83	శ్రీమద్భాగవతోపసంహారము ...	౨౫౭
84.	శ్రీమద్భాగవతతత్త్వసంగ్రహము ...	౨౫౯
	హరిభక్తిభూమికలు. ౨౬౩-౩౧౯	
85.	హరిభక్తిభూమికల వరుస. ...	౨౬౩
1	మహత్సేవ ...	౨౬౪
2.	తద్దయాపాత్రత ...	౨౭౨
3	హరిధర్మములందు శ్రద్ధ ...	౨౭౭
3.	(క) విషయభోగాసక్తులు ...	౨౮౦
3.	(గ) భగవద్భక్తనిందాపరులు ...	౨౮౧
4.	హరిగుణ శ్రవణాదికము ...	౨౮౩
4.	(క, గ, చ) శ్రవణ, కీర్తన, స్మరణములు ...	౨౮౬
4.	(జ) పాదసేవనము ...	౨౮౮

		పుట.
4. (ట) సంతసము	...	౨౯౦
4. (ఠ) ఆర్జవము	...	౨౯౧
4. (ఎ) దాస్యము	...	౨౯౨
4. (ఱు) సఖ్యము	...	౨౯౩
4. (ం) ఆత్మనివేదనము	...	౨౯౪
5. భగవంతునియందు సత్సంగభక్తి	...	౨౯౬
6. ఆత్మస్వరూపాదిగమము	...	౩౦౧
7. పరాసంపదము లభించుట	...	౩౦౪
,, (1) వివేకము	...	౩౦౬
,, (2) విమోకము	...	౩౦౭
,, (3) అభ్యాసము	...	...
,, (4) క్రియ	...	౩౦౮
,, (5) కల్యాణము	...	...
,, (6) అనవసాదము	...	...
,, (7) అనుద్ధర్షము	...	౩౦౯
8. వివిక్తదేశసేవిత్వము (భగవత్ప్రాప్తిస్థానము)	...	౩౧౦
9. భగవత్ప్రాప్తి	...	...
10. స్వస్మిన్ తిర్యగ్జనాదిత (భక్తులందు భగవద్గుణావిర్భావము).		౩౧౩
11. ప్రేమభక్తియోగస్థితి (ప్రేమయొక్క పరమావధి)		౩౧౪

విష్ణుభక్తితత్త్వవివేకము. ౩౨౦-౩౪౧

86. కర్మభక్తిజ్ఞాన యోగవిభాగములు, వానియధికారులు, వానిఫలము.	...	౩౨౦
87. భక్తిభేదములు.	...	౩౨౪

పుట.
86. భగవద్భక్తి బ్రహ్మజ్ఞానముల విశేషములు ... 330
89. భక్తిప్రభావము. ... 334
91. భక్తిప్రకారములు. ... 335
91. భక్తినాయకుడు. ... 337
92 సంసారము. ... 338
93. సంగతి. ... 340

అనుబంధము - శ్లోకవ్యాఖ్యలు. 1-39

శుద్ధపత్రిక. 40-54

హరిః ఓమ్.

శ్రీ గురు భ్యో న మః.

శ్రీమద్భాగవత సారము.

భూ మి క.

శ్లో. జగన్మంగళ రూపాయ సృష్టిస్థిత్యంత కారిణే
నమో వేదాంత వేద్యాయ కృష్ణాయ పరమాత్మనే.

శ్లో. త్యక్త్వా సుదుస్త్యజసురేప్సిత రాజ్యలక్ష్మీం
ధర్మిష్ఠ ఆర్యవచసా యదగా దరణ్యమ్
మాయామృగం దయితయేప్సిత మన్వధావ
ద్వందే మహాపురుష తే చరణారవిందమ్.

క. శ్రుతికల్పతరుచ్యుత మా
తతశుకవక్త్రోద్గతామృత ద్రవయుత ము
న్నతరసభాగవత ఫలము
మతి నానుడు ముక్తిదనుక మహిం బుధులారా!.

శ్రీమద్భాగవతసారము.

భూమిక.

---

౧. మొదటిమాట.

సోదరులారా!

బ్రహ్మశ్రీ తూములూరి రామచంద్రరావుగారు చిట్ట మూరు రామయ్యగారు లోనగు మనసోదరులు, మనదివ్య జ్ఞానసమాజమువారు ౧౯౧౬ వ సం. ఏప్రిల్ ఈస్టరు సెలవులలో నవజీవనములో సభలు జేయుచుండగా నపుడు శ్రీవిష్ణుభాగవతమునపై మూడు చిన్నయుపన్యాసములను దెనుఁగున నిమ్మని నాకు సెల్లవిచ్చిరి. నే నిదినఱలో సంస్కృతభాగవతమును ౧౬ ఏండ్లనుండి యప్పు డప్పుడు చదువుచుంటిని. దానిసారము సంగ్రహించి దానియందుఁ బ్రతిపాద్యములగునమూల్యవిషయములను, శ్రీకృష్ణులగు భగవంతులను, జ్ఞప్తికిఁ దెచ్చికొనుటకు ననకాళె మిచ్చి నందులకు మీకందఱి కనేకనందనము లాచరించెద. ఈ సందర్భమున శ్రీనారదులకు బ్రహ్మ, వసుదేవునకు నారదులును, సెలవిచ్చిన నత్యుత్తమాణశ్లోకములు స్మరణమునకు వచ్చెను:—"సమ్యక్కారుణికస్యైవం వత్స! తే విచికిత్సితం, యదహం చోదితో ధర్మే భగవద్వీర్యదర్శనే." (భా-౨-౫-౮) = వత్సా! భగవద్వీర్యప్రకాశనం బగు

ధర్మముఁ జెప్పఁగ నన్నుఁ బురికొల్పుటం జేసి పెద్దమేలయ్యె. నీవు నాయెడ దయసూపినవాఁడ వని యెన్నుదు. "త్వయా పరమకల్యాణాः పుణ్యశ్రవణకీర్తనాः, స్మారితో భగవానద్య దేవో నారాయణో మమ" (భా.౧౧-౨-౧౩) = పరమ కల్యాణుఁడు, పుణ్యశ్రవణకీర్తనుఁడు, భగవంతుఁడు, నా దేవుఁడు, నగు నారాయణుని జ్ఞాపకముఁ జేసితివి. కాని విషయము దుర్విజ్ఞేయము. భగవంతులగు శ్రీమన్నారా యణులును, బ్రహ్మ, నారద, వ్యాస, శుక, సూతాదులు, సంస్కృతమునను, భక్తిభరితు లగు బమ్మెర పోతనామా త్యాదులు దేశభాషలలోను, భాగవతమును జెప్పిరి. పూర్తిగా దాని నరసి మీకుఁ దెలియఁ జేయుటకు శక్తి తక్కువ. కాలము ౩౪ గంటలే. అయినను నీకారణమున భాగవతములోని కొన్నిసంగతులను నాగురువర్యులగు బ్రహ్మశ్రీ అన్నవరపు వేంకటరాఘవశాస్త్రులవారి నిర్వ్యాజ కరుణాకటాక్షమున సంగ్రహించితిని. తెనుఁగున సాంఖ్య తర్కమీమాంసాద్వయాదిశాస్త్రములు లేవు గాన నీగ్రం థములో నాశాస్త్రచర్చఁ జేయ లేదు.

౨. శ్రీభాగవతోత్పత్తి, దానిశ్రేష్ఠత్వము.

శ్రీవేదవ్యాసశుకాదిగురువర్యులకు సాష్టాంగవందన మాచరించి శ్రీమద్భాగవతసారము చెప్పఁబోవు క్రమ మెట్టిదనిన:— శ్రీమద్భాగవతము సర్వపురాణశ్రేష్ఠము.

శ్రీమహాభారతము సర్వపురాణములం దెట్లు సర్వోత్తమ మని ప్రతిపాదింపఁబడియెనో యట్లే శ్రీభాగవతమును భక్తి జ్ఞాన వైరాగ్యలోకోపకారములను సంపాదించునది గాన సర్వోత్కృష్ట మని పద్మమాత్స్యపురాణములలోఁ గీర్తిం పఁబడి యున్నది. శ్రీమహాభారత రామాయణములవలె నిది గూడ వేదసమ్మితము "ఇతిహాసపురాణం పంచమం" అను ఛాందోగ్యశ్రుతియు భారతమువలెఁ బురాణముగూడఁ బంచమవేద మని చెప్పుచున్నది. వేదములవలె నితిహాస పురాణములుగూడ నీశ్వరనిశ్వసితములనే యూహించినట్లు "అస్య మహతో భూతస్య నిశ్వసితమేతత్ యదృగ్వేదో యజుర్వేదః సామవేదో ఽథర్వాంగిరసః ఇతిహాసపురాణంవిద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానాన్యస్యైవ ఏతాని సర్వాణి నిశ్వసితాని" అను బృహదారణ్యశ్రుతి పలుకుచున్నది. ఇచట "ఇతిహాసాది" శబ్దము లెనిమిదియు వేదములందుఁ గలయష్టవిధార్థవాదములను చెప్పుచున్న వనియు, ఋగ్వేదాదిశబ్దములు విధివిధానమును జెప్పుచున్న వనియు, శ్రీశంకరభగవత్పాదులు శ్రుతికి భాష్యము చేసిరి. కాని భాష్యవార్తికకారులగు శ్రీసురేశ్వరాచార్యులు ప్రసిద్ధేతిహాసపురాణాదులే యాశబ్దముల కర్థము లనియు నట్లుచెప్పనిచో లోకప్రసిద్ధార్థము నతిక్రమించుట

న్యాయము కాదనియు, నుడివిరి. వేదము లపౌరుషేయము లనియు, ఇతిహాసపురాణములు పురుషకృతము లనియు, లోకశాస్త్రన్యాయవిరోధము. నాయోన్యాంధకారార్థములు నాశ్రయించి యిట్లు ప్రసక్తించియుండ నోపఁ. పూర్వమీమాంసాధిరోధాధికరణమందు స్మృతికంటె స్మృతిపురాణములు దుర్బలములు అని జైమినులు ప్రతిపాదించిరి విధ్యర్థవాదములు రెండు వేదగతములు అయినను, విధిని ననుసరించి యర్థవాదములు నన్వయింప వలసిన ట్లర్థవాదాధికరణమందు నిర్ణయించినటుల స్మృతి ననుసరించి అర్థవాదాదివిషయంబులగు నితిహాసపురాణములు కూడ నన్వయింపఁ దగియున్నవి. కాన ఇతిహాసపురాణములు వేదసమ్మతము లనుటకు సంశయము లేదు.

మఱియు, వేదము కర్మకాండమనియు, జ్ఞానకాండమనియు, రెండుభాగములుగలది కర్మకాండమును మన్వాది స్మృతులు బహుళముగ వివరించునట్లు జ్ఞానకాండమును పురాణములు వివరించుచున్నవి. ఇతిహాసములీ రెంటిని విశదపఱచుచున్నవి. స్మృతులు ధర్మార్థకామాచరణమును విధించుచు, దానివిశేషములను దెలియుఁ జేయుచున్నవి. వేదము చదువులకు నధికారము లేనిస్త్రీశూద్రద్విజబంధువులకు నాఖ్యాయికా (కథా) రూపమునను, ముఖ్యముగ మోక్షోపాయములను, ధర్మార్థకామసాధనము లుపసర్జన

ముగను,యితిహాసపురాణములు బోధించును. వేదములలో నారణ్యకములును,ఉపనిషత్తులును,ఎల్లశ్రేష్ఠములో,యల్లి పురాణములలో శ్రీమద్భాగవతము శ్రేష్ఠము. కావున నే యితరపురాణములకంటె దీనిపై నెక్కువ టీకలు గలవు. ౧. శ్రీధరస్వామి కృతభావార్థదీపిక. ౨. చంద్రక. 3. మునిభావప్రకాశిక. ౪. విజయధ్వజము. ౫. ఫలారి. ౬. ముక్తాఫలము. ౭. శుకహృదయము. ౮. సారార్థముక్తావళి. ౯. కామధేనువు. ౧౦. తోషిణి. ౧౧. తోషిణీసారము. ౧౨. వీరరాఘవీయము. ౧౩. అన్వితార్థప్రకాశిక. ౧౪. పురాణారణ్యకృత టీక. * భాగవతసందర్భమను విమర్శగ్రంథము శ్రీకృష్ణచైతన్యశిష్య శ్రీజీవసనాతనకృతము. హరిలీల బోపదేవకృతము. సనాతిగ సర్వసహితముగ నిగ్రంథమున కను బంధమున దానినిచ్చువేయించితిని. ఈటీకలలో బదియు, రాసక్రీడకు ౧౬. టీకలును, మధురలోనున్న దేవకీనందన చైతన్యుపారిచ్ఛేత్తించిరి శాంకరరామానుజమధ్వవల్లభ నింబార్కాదులగు వైదికమతస్థులును, శ్రీకృష్ణచైతన్యాను యాయులగునవైదిక మతస్థులునుగూడ భాగవతమునకు వ్యాఖ్య లొనరించి, లోకోపకారము చేసిరి. హిందూదేశ

* ౧౧ వ స్కంధమువరకు శ్రీధరవ్యాఖ్యపై విశ్వనాథాదులు టీకలొనరించిరి. అవి కాశీలో నచ్చుపడినవి. భాగవతతాత్పర్యనిర్ణయమను ప్రకరణము శ్రీమధ్వాచార్యకృతము.

భాషలలోగూడ దానిన్వాప్తి యెండు. ఇంగ్లీషునగూడ పట్టుగాను తర్జుమా చేసిరి. భాసావ్యాప్తి స్థియొక్క యు, టీక యొక్కయు, సహాయ మున్నను, భక్తిలేనిది భాగవతమును భగవంతుడని పెద్దలిట్లనుదురు:—"భక్త్యా భాగవతం గ్రాహ్యం నవ్యాప్తా స్థాన టీకయా". దీనిలోనున్న యుక్తాశ్లీల్యము, సర్వగాంభీర్యము, బహుస్థలములలో నున్నను, వేదాంత శాస్త్రాదులలోగూడ భక్తిచే నీగ్రంథమున్వయించి దానిసమనుభవించి యితరులనుభవింపఁ జేయుటగు. దీనిసరిమతాంతర్భూత మద్వైతమయినను దీనిలో సవిశేష బ్రహ్మవిచారము మెండుగ నున్నది. ఏలయన దీనిజదువు సుధీకాంతలు స్వీయాద్వితీజబంధువులు భోగసుఖర్షిమానవులు.

3. శ్రీభాగవతలక్షణము.

పురాణములు, ఉపపురాణములనియు, మహాపురాణము లనియు, రెండు తెఱంగులు. సర్గ ప్రతిసర్గమన్వంతరేశానుచరితాశ్రయములనిపరిమళగలది యుపపురాణము ఈ స్థైదునిమయములును, స్థానము, పోషణము, ఊతి (వాసన), నిరోధము, ముక్తియు, గూడి పదిలక్షణములుగలది మహాపురాణము. సర్గప్రతిసర్గస్థానపోషణ మూతిమన్వంతరేశానుకథననిరోధముక్త్యాశ్రయములు గలది గాన శ్రీమద్భాగవతము మహాపురాణము. దశమమగునాశ్రయమనగ బ్రహ్మతత్త్వము. దానిని, పరమాత్మ, భగవంతుఁడు, ననియు వచియింతురు. దానినిఁ బ్రతిపాదించుటకు సర్గాదినవ

పదార్థములు వివరింపఁ బడినవి. సర్గాదులందుఁ బ్రత్యక్షముగ నాశ్రయము నిరూపింపఁబడినది. అశ్వత్థామలగునాఖ్యాయికలయందుఁ దాత్పర్యముచే నాశ్రయము సూచింప బడి యున్నది. కావున బ్రహ్మస్వరూపప్రతిపాదనమే యీ మహాపురాణము యొక్క ముఖ్యప్రయోజనము. సర్గాదిలక్షణ మేమనఁ:— భగవంతుఁడే నాకొఱకు త్రిగుణాత్మకమైన గుణపరిణామముచేఁ గల్గు మహదహంకార పంచతన్మాత్ర ఏకాదశేంద్రియ మహాభూతసృష్టి సృష్టింపఁ బడును. ఈశ్వరునిచే సృజింపఁబడిన బ్రహ్మాండశరీరాభిమాని యగుహిరణ్యగర్భునిచేఁ జేయఁబడిన చరాచరభూతసృష్టి ప్రతిసర్గమునాఁబడు. సృజింపఁబడినలోకములయొక్కయు, లోకులయొక్కయు, మర్యాదలను భగవంతుఁడు మత్స్యకూర్మాదిరూపములచేఁ బాలించుట స్థానము, లేక స్థితి యనఁబడు. దీనిని నైకుంఠ విజయమని కూడ నందురు. నిజభక్తులయెడ భగవంతుఁ డొనరించు ననుగ్రహము పోషణ మనఁబడు. భగవదనుగ్రహము వడసినస్వయంభువాది మనువులయొక్క సద్ధర్మవివరము మన్వంతర మనఁ బడు. కర్మవాసనలూతు లనంబడు. భగవంతుని లీలానటాదిచరిత్రములును, వారిభక్తులగునంబరీషాదులచర్యలును, ఈశానుచరితములనఁ బడు. పరమాత్ముని యోగనిద్ర ననుసరించి జీవులు నిజశక్తులగునుపాధులతోఁ గూడ

నేకోభవించుటయే లయ మనియు, నిరోధ మనియుఁ జెప్పఁబడు. ప్రకృతిసంబంధప్రయుక్తమగు మనుష్యభావమును విడిచి జీవుఁడు బ్రహ్మస్వరూపములోఁ నుండుట ముక్తి యనంబడు. జగములు కల్లలనుఁ బ్రపంచవిలయము లేకనిశ్చలనఁ గలుగునో యదియే బ్రహ్మానుభవము, పరమాత్మానుభవము, భగవంతుఁడనుభవము, ఆత్మానుభవము, జెప్పఁబడు. ఈదశదివిషయములు నైమిత్తికసంక్షిప్తముగాను సంక్షేపసంక్షిప్తముగాను సవిస్తరముగ నిరూపింపఁబడినట్లు శ్రీబోపదేవశ్రీధరులభిప్రాయమిచ్చిరి. ఒక్కొక్కస్కంధమునం దొక్కొక్క విషయము ప్రధానముగఁ బ్రతిపాదించినను నితరవిషయములు గూడఁ బదుపోద్బలకముగ నిరూపింపఁబడిన వని శ్రీభాగవతసంరక్షకులు తెలుంచిరి.

౨. శ్రీభాగవతప్రాదుర్భావము.

శ్రీభాగవతము గర్భోదకశాయి యగు శ్రీమన్నారాయణునినాభికమలమందు జన్మించిన బ్రహ్మకు నారాయణునిచే సంగ్రహముగ నుపదేశింపఁబడినది. పిదప నాబ్రహ్మ దానిని గొంచెము విస్తరముగఁ దననూఱుసుపుత్త్రులఁ డగు నారదున కుపదేశించెను. భారతమును నిర్మించి తృప్తిఁ జెందకవిచారగ్రస్తుఁ డగుకృష్ణద్వైపాయనుఁ డనువేదవ్యాసునకు దానిని నారదు లుపదేశించిరి. ఆయర్థము వ్యాసులు విస్తరించి తనకొడుకగు శ్రీశుకమహర్షికి బోధించిరి..

ఆశుకులు ప్రాయోపవిష్టుఁడగుపరీక్షిన్మహారాజు సభలో దానిని వెల్లడి చేసిరి. మొదట వ్యాసులయొద్ద దానినిఁ జదివి తిరిగి శుకునిచేత వినిఁ సూతుఁడు నైమిశారణ్యము లో సత్రయాగము జేయుచున్నశౌనకాదిఋషులకు దానిని బోధించెను. ఇట్టిభాగవతము పరంపర గాను మన కంశుకు శ్రవణాదిగోచరమయ్యెను. పరమభాగవతులగు బమ్మెరపోతనామాత్యులు, గంగనామ్యలు, సింగనామ్యలు, వెలిగందల నారయ్యయు, భక్తిభరితులంబుగఁ బవ్యభాగవత శ్మకంబుగను, సస్నిగ్ధోక్తులను, సంస్కృతాంధ్రములలో నసమవృత్తపాండిత్యముగల బ్రహ్మశ్రీ శతఘంటము వేంకట రంగశాస్త్రులవారు నచనహేతువుగను, సంస్కృతభాగవత మును దెనిఁగించి యాంధ్రప్రపంచమునకుఁ గొమ్మ లొసఁగి రించిరి. ౧, ౨, 3, ౪, ౭, ౮,౯, ౧౦. స్కంధములుపోతనామాత్యులు, ౫. నవస్కంధము గంగనామ్యలు, ౬నస్కంధము సింగనామ్యలు,౧౧,౧౨ స్కంధములుపోతన సాహిత్యాచ్ఛిష్టులగు వెలిగందల నారయ్యయుఁ దెనుఁగు గావించిరి.

శ్రీ భాగవతవిషయానుక్రమము.

శ్రీమద్భాగవతములో ముఖ్యముగ నుపపాదింపఁ బడిన విషయము లేమన:— అనాదినిధనుఁడు భగవంతుఁడు భక్తవత్సలుఁడు సర్వేంద్రియప్రేరకుఁడు సర్వజీవ

నియామకుఁడు నగు హరియందుఁ గీర్తింపఁబడు. నిర్గుణము విశ్వోత్పత్తిస్థితిలయాధారము నగు నపరోక్షజ్ఞానవర్యంబును ప్రకటించుటకు ప్రథమంబును ప్రధానాధికంబు నందు నిరూపింపఁబడియె. భక్తియోగంబును వదాశ్రయంబైన నైష్కర్మ్యంబు నందుఁ బ్రతిపాదింపఁబడియె. మఱియుఁ బరీక్షిజ్జన్మాదికథనంబును నారదపాథ్యసంబును విప్రశాపమునుఁజేసి పరీక్షిత్తు ప్రాయోపవేశం బూనుటయు శుకసమాగమంబును యోగిధారణామూలమునఁ దనయోగి యథ్చరాదిగతిం బొందువిధంబును బ్రహ్మనారదసంవాదంబును భగవన్మహత్తానుకీర్తనంబును సమహదాదిసృష్టంబును విరాట్సూత్రకార్యోత్పత్తిప్రకారంబును నిదుర్గోత్పత్తిసంవాదంబునువిదురమైత్రేయసంవాదంబును బురాణసంహితాప్రశ్నంబును బ్రథమమున మహాపురుషునితోత్పత్తిసంస్థానంబును ప్రాకృతికసృష్టియు నుమహదాదిసృష్టియు నైరాజపురుషోత్పత్తియు బ్రహ్మాండసంభవంబును స్థూలసూక్ష్మకాలగతి భేదంబును బద్మోద్భవంబును నవరాహమూర్తి భూమినుద్ధరించి హిరణ్యాక్షుం బరిమార్చుటయు నూర్ధ్వతిర్యగవాక్సర్గంబును మనుసర్గంబును సహజదంపతులగు శతరూపాస్వాయంభువమనువులజన్మంబును గపిలావతారంబును గపిలదేవహూతిసంవాదంబును నవప్రజాపతిసముత్పత్తియు ధర్మపత్నీసంతానవర్ణనంబును గర్దమప్రజాపతిసంతతిప్రతిపాదనంబును

దక్షయజ్ఞవినాశనంబును ధ్రువోపాఖ్యానంబును పృథుచరి
తంబును నారదప్రాచీన బర్హిసంవాదంబును ప్రియవ్రత
చరిత్రంబును నాభిచరిత్రంబును భరతోపాఖ్యానంబును
ద్వీపవర్షాదిభూమండల నిర్ణయంబును జ్యోతిశ్చక్రసన్నివే
శనిరూపణంబును భూతాళనరకాదిలక్షణ ప్రతిపాదనంబును
ప్రచేతసులకు దక్షజన్మంబును దక్షప్రసూతానకథనం
బును పృథ్వీచరిత్రంబును హిరణ్యకశిపునధంబును ప్రహ్లాద
చరితంబును మన్వంతరానుచరితంబును గజేంద్రమోక్ష
ణంబును మన్వంతరావతారంబును హయగ్రీవమూర్తి
కథనంబును గూర్మనృసింహ వామనావతారప్రతి
పాదనంబును సముద్రమథనంబుక్షీరసాగరమథనంబును దేవా
సురయుద్ధంబును రాజవంశకీర్తనంబును నిక్ష్వాకుజన్మం
బును సుద్యుమ్నుచరిత్రంబును ఇళోపాఖ్యానంబును తారో
పాఖ్యానంబును నూర్వ్యవంశరాజచరిత్రంబును శశాదచరి
త్రంబును సౌకన్యాఖ్యానంబును శర్యాతిచరితంబును
గకుత్స్థచరిత్రంబును ఖట్వాంగచరిత్రంబును మాంధాతృ
చరితంబును సౌభర్యాఖ్యానంబును సగర చరితంబును
సర్వపాపహరం బైన శ్రీరామచరితంబును నిమిదేహత్యా
గంబును జనకులసంభవంబును బరశురామ చరిత్రంబును
సోమవంశజుండైన యైళునిచరిత్రంబును యయాతిచరిత్రం
బును నహుషచరిత్రంబును దుష్మంతపుత్రుండైన భర

తునిచరితంబును, శంతనుచరిత్రంబును భీష్మచరిత్రంబును
యదుసంశకీర్తనంబును శ్రీకృష్ణావతారంబును శ్రీకృ
ష్ణుండు నందగోకులంబువం బెరుగుటయుఁ బూతనాప్రాణ
హరణంబును, శకటోచ్చాటనంబును దృణావర్తనిర్వాణం
బును బకవత్సాఘాసురసంహారంబును బ్రహ్మకిమాయఁ
జూపుటయు సఖిహితంబుగా ధేనుకుండంపుటయు బ్రలం
బవధంబును గోగోపాలకులు దావాగ్నింగాచుటయుఁ గాళి
యనుర్వనంబును, నందమోక్షణంబును గోపికాన్నతచ
ర్యకుఁ గృష్ణుఁడు తొట్టినొందుటయు దీక్షితవిప్రపత్నులకుఁ
బ్రసాదంబొసఁగుటలు దీక్షితులమనుతాపంబును గోవ
ర్ధనోద్ధరణంబును శక్రకామధేనువులు కృష్ణుంబూజించి
యభిషేకించుటయు హరి కృష్ణుండు గోపికలతోడఁ
గ్రీడించుటయు శంఖచూడవధంబు సరిష్టసంహారంబును
గేశిమ్రక్షం బక్రూరాగమనంబును రామకృష్ణులమథు
రాగమనంబును స్త్రీజనాంగణావిలాపంబును మధురాలోక
నంబును గుబ్జయమోపశమధంబును ముష్టికచాణూరాది
మర్దనంబును కంసవధంబును మృతగురుపుత్రానయనం
బును రామకృష్ణులు మధురలో యాదవులకుఁ బ్రియము
లొనర్చుటయుఁ బలుమాఱులు జరాసంధుం బరిభవించు
టయు యవనేంద్రఘాతనంబును ద్వారకాప్రవేశంబును
స్వర్గమునుండి పారిజాతమును సుధర్మనుం దెచ్చుటయు

రుక్మిణీహరణంబును హరసమరంబును బాణాసురభుజ
చ్ఛేదనంబును నరకసంహారంబును షోడశసహస్రకన్యకా
హరణంబును శిశుపాల వధంబును బౌండ్రకనాస్యవంత
నక్షత్రశంబరద్వివిదపీఠమురపంచజనాదిసంహారంబును పద్మ
హిమకథనంబును వారణాసీదాహనంబును బాండవులు
నిమిత్తముగాగ భారావతరణమున భూభారము హరించుట
యు విప్రశాపవ్యాజమున యదుకులముపసంహరించుట
యు నారదసుదేవ సంవాదంబును వాసుదేవుఁ డుద్ధ
వున కాత్మజ్ఞానభక్తియోగధర్ముములుపదేశించుటయు
నాత్మయోగ మహిమంబును శ్రీకృష్ణుండు మర్త్యలీల
విడంబనంబు సాలించుటయు గురుగాంధారీకృష్ణులు గలి
యుగమున నరుల యుపక్రమంబును జతుర్విధసృష్టియుం
బును ద్రివిధసృష్టియుఁ బరీక్షిన్నృపాలుని దేహత్యాగం
బును వేదవిభాగంబును మార్కండేయ చరిత్రంబును
మహాపురుషనిర్యాణంబును సూర్యవ్యూహకథనంబు నిందు
నిరూపింపఁబడియె.

౩. శ్రీకృష్ణతత్త్వము భాగవతములోని ముఖ్యవిషయము.

శ్రీమద్భాగవతమందుఁ బ్రధానముగఁ బ్రతిపాదింపఁ
బడినవిషయము శ్రీకృష్ణతత్త్వము. తత్ప్రేమరూపమగు
భక్తియే పరమప్రయోజనము, సర్వార్థసాధకము. అది

యే సాధ్యభక్తి యగు పరమానందము. సాధనభక్తి, జ్ఞానము, వైరాగ్యము, లోకోపకారకర్మము, దానికి సాధనములు. వానిలోని అభేదములు సర్వజ్ఞు లగుకపిలమహర్షి తల్లి యగు దేవహూతికిని, ఆ భేదములు ప్రహ్లాదుడు తండ్రి యగు హిరణ్యకశిపునకును, నుపదేశించిరి. వాని భేదములు, విశేషములు, ముందు వివరింపబడును. శ్రీకృష్ణస్వరూపము భాగవతములో నుత్తమ పరమార్థసంహారములం దుపపాదింపబడినది. ఆదియందుసూతశౌనక, నారద వ్యాస, శుక పరీక్షిత్సంవాదములలోను బ్రతిపాదింపబడినది. వానిలో శ్రీకృష్ణభక్తిప్రపత్తులు మూడు సూచింపబడినవి. మధ్యస్కంధములలోని గుంతీభీష్మస్తవములలోను, యుధిష్ఠిరాశ్వమేధ శుకపరీక్ష్యభిమన్యుదాహ ధృవ విదుర మైత్రేయ కపిలదేవహూతి భరతహంసగణ యజ్ఞ మయసుతాశయుష్మతీనారదాదిసంవాదములలోను, ధ్రువ పృథుప్రాచీనబర్హి ప్రాచేతస దక్షాదిశిక్షప్రహ్లాదగజేంద్ర మోక్ష ణ సముద్రమథనాంబరీషాద్యుపాఖ్యానములందును, ౧౦, ౧౧-వ స్కంధము లందంతటను, శ్రీకృష్ణునిదివ్యచర్యలు, మాహాత్మ్యము, తత్త్వము, తత్త్వావేదకము లగుసాధనములు, సోపస్కరముగను, విపులముగను, వర్ణింపఁబడినవి. ౧౨-వ స్కంధమందువారితత్త్వప్రభావాదులు నిగమింపఁబడెను. గ్రంథమంతయు భక్తిరసముతో నిండియున్నది.

మఱియు, "పరోపకృతికైనల్యే తులయిత్వా జగద్గురుః (జనార్దనః), మత్వా చోపకృతిం గుర్వీ మమతార్ణవదశాగ్రహీత్" అని పెద్దలు చెప్పినట్లు, పురుషుఁడగుపరమేశ్వరుఁడు లోకోపకారముకొఱకు ననంతావతారముల నెత్తినను, వానిలోఁ గొన్నియవతారములు, వారిచర్యలు, ప్రయోజనములు, మాత్రము, శ్రీభాగవతప్రథమతృతీయస్కంధములలో సంగ్రహముగఁ జెప్పి వానివినరణ మితరస్కంధములలో వ్యాసులు చేసిరి. వీనిలవాస్యమిట్లు పూర్వాచార్యులు నుడివిరి. సృష్టిప్రళయమునుం దావిర్భవించిపురుషునియందావేశములుగలవి మత్స్యకూర్మాదులలోఁ గొన్నియు, తత్కళావేశములు గలవి కుమారనారదాదులందుఁ గొన్నియు, వివరింపఁబడెను. వానిలోఁ గుమారనారదాదులందు జ్ఞానభక్త్యంశావేశము, పృథ్వాదులలోఁ క్రియాశక్త్యంశావేశము, గలవు. ఆవేశావతారములలో నుహాశక్త్యావేశములు గలకుమారనారదాదులవతారములనియు, తక్కువశక్తిగల మరీచిమన్వాదులు, విభూతులనియు వాడుదురు. మత్స్యాద్యవతారములందువారికి సర్వజ్ఞత్వసర్వశక్తిత్వాదిధర్మము లున్నను, వారియవతారముల కవసర మగుజ్ఞానక్రియాశక్తులుమాత్ర ముపయోగింపఁ బడినవి. సనత్కుమారనారదాదులగునాధికారికులందు వారిబోధనాదివ్యాపారములకుఁగావలసినజ్ఞానభక్త్యంశకళావేశమాత్రము,

ప్రకటనము చేయఁబడినది. మఱియు, నృసింహావతారము రామ కల్కిపురుషావతారములలో నైశ్వర్యము, నారద వ్యాసనరనారాయణ బుద్ధావతారములలో ధర్మము, రామధన్వం తరియజ్ఞపృశ్నిపులలో యశస్సు, మోహినీవానిని లలో సిరి, దత్తాత్రేయమత్స్యకూర్మవరాహములలో జ్ఞాన ము, నరనారాయణహయగ్రీవులలో వైరాగ్యము, ప్రకటనము చేయఁబడినవి. సత్యము, శౌచము, దయ, క్షాంతి, త్యాగము, సంతోషము, ఋజుత్వము, మనో నిగ్రహము, బహిరింద్రియనిగ్రహము, తపస్సు, సమత్వము, పరాక్రాంతసహనము, లాభములయం దనుపేక్ష, శాస్త్ర విచారము, జ్ఞానము, విరక్తి, విశ్వైశ్వర్యము, శౌర్యము, తేజస్సు, దుష్టత్వము (స్మృతి), చేయఁదగినపనిని ధైర్యము కేలికొనుట, స్వాతంత్ర్యము, క్రియానైపుణ్యము, కాంతి, స్థైర్యము, మృదుత్వము, ప్రతిభాతత్వము, విసుమును, శీలము, మనోదార్ఢ్యము, కర్మేంద్రియపటుత్వము, జ్ఞానేం ద్రియపాటవము, భోగాస్పదత్వము, గాంభీర్యము, స్థిరత్వము, శ్రద్ధ (ఆస్తిక్యము), కీర్తి, పూజనీయత్వం, మనహంకార త్వము, గర్వాభావము మున్నగు 36 గుణములుం గాక బ్రహ్మణ్య తాశరణ్య తాదిసకలకల్యాణగుణసమూహం బులు శ్రీకృష్ణదేవునియందు నెడఁబాయక నిత్యముగ

నుండెనని ధరణి ధర్మదేవతతో నుడివెను. ఇతరావతారములలోఁ గనఁబఱచిన సమస్తగుణములు సమగ్రముగ శ్రీకృష్ణులు ప్రదర్శించిరి గాన వారిరూపమున నాఁకొత్తుగ శ్రీమన్నారాయణుఁడే యావిర్భవించిరని నిష్కర్ష మాణిక్యోకము చెప్పుచున్నది:—'ఏతే చాంశకళాః పుంసః కృష్ణస్తు భగవాన్ స్వయం.'(భా.౧,3,౨౮)కానఁనే శ్రీకృష్ణ భగవంతులుపూర్ణావతారమని శ్రీధరానందగిరిస్వాముల శ్లోకం పు. ద్వితీయదశమస్కంధాదులలో శ్రీకృష్ణులంశావతార మని యున్నను మొదటిస్కంధములోని మూఁడవ (అవతారగుహ్యా) యధ్యాయములో'కృష్ణస్తుభగవాన్ స్వయం' అనియు, 'స్వయమేవ హరిః కిల' (భా. ౯,౨౪,౫౪) ''గృహీతమూర్తిత్రయ ఈశ్వరేశ్వరః.'' (భా.౧౧,౯౯,౭) అనియు, నుండుటచే శ్రుతిలింగాద్యుపక్రమాదిన్యాయములు వారిమతమునకు సహకారులు. కాని శ్రీమధ్వాచార్యులవారు వసుదేవనందనుఁడగు శ్రీకృష్ణుఁడితరావతారములనలె నంశావతారమనియు, నన్నియంశావతారములకు మూలమగు నింకొకరు పూర్ణావతార మనియు, వారేరు గూఢకృష్ణుఁడనియుఁ దలంచిరి. మతీయు వారిమతములో నంశాంశులకు భేదము లేదు. కాని భారత హరివంశాదులలో వసుదేవనందనుఁడగు శ్రీకృష్ణుఁడు

విష్ణ్వంశ మని పలుచోట్ల నుండుటచే శ్రీశంకరభగవత్పాదులు వాని నంశావతార మనియే భగవద్గీతోపోద్ఘాతభాష్యములో వ్రాసిరి. కాని తత్త్వము విచారించినచో బ్రహ్మ సిరంశము. దానియం దంశకల్పన మావిద్యక మని 'ఆత్మని చైవం విచిత్రాశ్చ హి' (౨-౧-౨౮) అను బ్రహ్మసూత్రము నొక్కి చెప్పుచున్నది. అది పురుషసూక్త భగవద్గీతాది శ్రుతిస్మృతుల ననుసరించుచున్నది.

ఈవిషయమై భాగవతు లీతిరున సభిప్రాయపడిరి.పరమవ్యోమాధినాథునకు వాసుదేవుఁ డనిపేరు. అతఁడే శ్రీకృష్ణుఁడు,షోడశకలారూపమును ధరించిన మహావిష్ణువు. ప్రకృతికిఁకర్త యయినచోనతఁడే సంకర్షణాంశుఁడగు.అతఁడు కారణార్ణవశాయి యయి, మహత్తత్త్వప్రసవ్రప యగు పురుషుఁడు మొదటివాఁడు. అతనియంశములే మత్స్యాద్యవతారములు. గర్భోదకశాయియయి, పద్మనాభుఁడగు ప్రద్యుమ్నుఁడు రెండవవాఁడు. క్షీరోదకశాయి యయి, హరి యనునవనిరుద్ధుఁడు మూఁడవవాఁడు. ఈముగ్గురు వాసుదేవాంశములు.సంకర్షణుఁడు ప్రకృతికి నంతర్యామి; ప్రద్యుమ్నుఁడు సమష్టివిరాట్టు; అనిరుద్ధుఁడు వ్యష్టివిరాట్పురుషుఁడు ; ఈముగ్గురంతర్యామియంశములు. భగ

వంతుఁ డగు శ్రీకృష్ణుఁడు, అంశముగాక, అంశియుఁగాక పురుషుఁ డనుపరమవ్యోమాధినాథుఁ డగువాసుదేవుఁడు. మఱియు, భగవదవతారములు 'అనుప్రవేశా (ఆవేశా) వతారము'లనియు, 'స్వీకృతావేశావతారము' లనియు, రెండు తెఱంగులు. మనవలె వాఁడు కర్మబద్ధులుకారు. భగవదంశ నరాదిదేహమందుఁ బ్రవేశించుట యవతార మని చెప్పఁ బడును. పరమేశ్వరావిర్భావములగు శ్రీకృష్ణాదుల జన్మ ములు, కర్మములు, కేవలమైచ్ఛికములు, కర్మాధీనములు, దివ్య (అప్రాకృతిక) ములు, ధర్మగ్లానినిమిత్తకములు, లోకానుగ్రాహకములు, అని భగవద్గీతాచతుర్థాధ్యాయ ౬-౯ శ్లోకములలోను, భాగవతమందుఁ బలుచోట్లను, స్పష్టముగఁ జెప్పఁబడినది.ముందు వానివివరములు చేయఁ బడును. సంకల్పసూర్యోదయాదుల వలనను, గుణవ్యూహల నను, అవతార రహస్యము సరయ నగు. తీవ్రభక్తి జ్ఞాన వైరాగ్యములు గల మహాత్ముఁడందు భగవత్కళ ప్రవేశించి, వానిజ్ఞానశక్త్యాదులను బ్రకటించి, లోకోప కారముఁ, జేసినచో వాని నావేశావతార మందురు. పృథుపరశురామకైవల్యులు లోనగువారట్టివారు. నృసింహ రామకృష్ణాదులు సాక్షాద్భగవదవతారములు. ఈవిషయ ములో నాధునికాచార్యులు భిన్నాభిప్రాయు లైరి.

బ్రహ్మజ్ఞానులగు తల్లాప్రగడ సుబ్బారావుపంతులుగారు శ్రీకృష్ణుడు నావేశావతార మని తలంచిరి. అనిబిసంటమ్మగారు ౧౯౧౮ డిసెంబరులో సాక్షాత్తుగ భగవదవతార మని యనిరి. ౫ లేక ౬, ఏండ్లనుండి అనిబిసంటు లెక్చ్యిరుగాన్లు దశమస్కంధపూర్వభాగములో నర్ణింపఁబడిన వ్రజవాసి యగుశ్రీకృష్ణులు క్రీస్తువలె జగద్గురువులును బోధిసత్వు లును, అగుమైత్రేయమహర్షుల యావేశావతార మని తలం చిరి. భాగవతమతము, క్రైస్తవమతము, శ్రీరామానుజాచార్య సిద్ధాంతము, కేనలజ్ఞానముకంటె భక్తి మోక్షమునకు సన్ని హితోపకారక మని చెప్పుచున్నవి. భాగవతోపాఖ్యాన ములలో భగవచ్చేన, భాగవతసేవ, లోకసేవయే, భక్తియ నియు, నట్టిభక్తిజ్ఞానముకంటెను మోక్షముకంటెను నూ అురె క్లుక్కున యనియు, నొక్కి చెప్పఁబడినవి. "నీపావ కమలసేవయు, నీపాదార్చకులతోటినెయ్యమును నిత్తాం, తా సారభూతదయయును, దాపసమందార నాకు దయసేయఁ గదే" యనునర్థము పెక్కు చోట్లగపఁచున్నది. భాగవత తృతీయస్కంధగత విదురమైత్రేయసంవాదము, విష్ణుపురా ణగతపరాశర్మమైత్రేయసంవాదము, తెలియఁజేయునంశ మేమన: — శ్రీకృష్ణులు బుద్ధవాదులకును, శ్రీపరాశరులు మైత్రే యులకును, నుపదేశించినట్టి సనాతనధర్మమునే శ్రీకృష్ణుని

నిర్యాణానంతరము భగవంతు లగు మైత్రేయు లీకలియుగ మం దీలోకములో స్థాపింపఁజేయుటకు శ్రీకృష్ణులచే నియమింపఁబడిన యాధికారికపురుషు లగు జగద్గురువులనియు, వారు విదురున కట్లుపదేశించిరనియు, నగపడు. వారే కైస్తు రామానుజాచార్యులు లోనగు నవతారము లెత్తిరనియు, త్వరలో నింకొక యవతారమెత్తి యిప్పటి యిక్కట్లను మాన్పి లోకరక్షణము చేయుదురనియు, వారిశిష్యప్రశిష్యు లనుచుండుట మనకుఁ దెల్లము గద. వారు త్వరలో దయ చేయుటకుఁ ద్రికరణశుద్ధితో నహర్నిశముఁ బ్రార్థింపనల యు. శ్రీకృష్ణులమహిమ దుర్విజ్ఞేయము, మఱియు నుపదేశైకసాధ్యము. అయినను, వారి కొన్నిచర్యలు దశమాది స్కంధసారములలో సూచింపఁబడు.

ఈగ్రంథరచనలోను, దీనివ్రాయుటలోను, అచ్చొత్తించుటలోను, దప్పులను సవరించుటలోను, నాకు సాయమొసరించిన వారికెల్లరకు నతిత్వరలొనరించి దీని బ్రచురించితి. దీనిలో నుదహరించిన గద్యపద్యములు ప్రాచార్యకృతములు.

బ్రహ్మశ్రీ, శతఘంటము వేంకటరంగశాస్త్రులవారు రచియించిన 'ఆంధ్రవచనభాగవతము' లోని గద్యల నక్క-

పక్కఁన నిందు సంగ్రహించుటకు దానిని బ్రచురించిన బ్రహ్మశ్రీ, వావిళ్ల. రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్‌వారంగీకరించినందులకు వారికినంచనములు.

సత్యంబ్రవీమి పరలోక హితం బ్రవీమి
సారం బ్రవీమి భగవద్భక్తయుతం బ్రవీమి
సంసార ముల్బణ మసారమవాప్యజంతో
స్సారోఽయమీశ్వరపదాంబుజసేవా.

హరిః ఓమ్.

శ్రీ గురుభ్యో నమః.

శ్రీమద్భాగవత సారము.

ప్రథమస్కంధసారము.

శ్లో. నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమం,
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్.

శ్లో. ఋషిరంగై గుపేతాయ వివిధై రన్యతై రపి,
శాశ్వతాయ నమస్కుర్మః వేదాయ చ భవాయ చ.

మ. లలితస్కంధము కృష్ణమూలము శుకా
లాపాభిరామంబు మం
జులతాశోభితముక్ సునిర్మలసుమన
స్సుజ్ఞేయముక్ సుందరో
జ్జ్వలనిత్యంబు మహాఫలంబు విమల
వ్యాసాలవాలంబునై
వెలయుక్ భాగవతాఖ్యకల్పతరువుర్వీక్
సద్ద్విజశ్రేయమై.

౧౭. భగవదవతారసంగ్రహములు.

సోదరులారా !

ప్రథమస్కంధాదిలోఁ బురాణవేత్తయగునూతుఁడు శౌనకాదిబుధులకు హరిభక్తిని, నాత్మతత్త్వమును, నిష్కామకర్మనైష్కర్మ్యవైరాగ్యములను, సంగ్రహముగఁజెప్పి, విష్ణువు యొక్క యవతారములను, వారిచర్యలను, వివతారరహస్యజ్ఞానహేతుస్వరూపాదులను, వక్కాణించె. ద్వితీయస్కంధములో శ్రీశుకాచార్యులు పరీక్షిద్రాజునకు వీనితోనింకనాలుగునుజేర్చి, యవతారములను సప్రయోజనముగా, బ్రహ్మనారదునకుపదేశించినగీతిని, జెప్పె. ౫-౯-౧౦-౧౧-౧౩-స్కంధములలో నింకఁ గొన్నిచెప్పఁబడినవి. వానిసిగ్గ్రస్తముగ నిందుఁ బొందుపఱిచెద. శ్రీమన్నారాయణుఁడగువాసుదేవుఁడే తొలుదొలుతఁ దాను నిస్తరణుఁడయ్యవిభుండై, గుణమయము, కార్యకారణాత్మకంబు, నగునాత్మమాయతోఁగూడి, యండజజరాయుజాదులగు జగమెల్ల సృజించె. అయ్యాత్మమాయవలన విలసిల్లు నాకాశాదిగుణముల లోనం దానుజొచ్చి గుణసంతుని పోలెఁ దోఁచఁ జేయుచుండు. వస్తు

గతింజూచినఁ జిచ్ఛక్తి విజృంభణమునఁజేసి యాతం డట్టి వాఁడుగాఁడు. అగ్నియొక్కఁడయ్యుఁ బెక్కుదారువులం గూడి నానావిధములం దోఁచురీతి విశ్వాత్ముఁడగుపరమ పురుషుఁడు నానాభూతముల సంతర్యామియై నానారూప ములఁగొన్నయట్లు దోఁపఁజేయుచుండు.హరిభూతసూక్ష్మేం ద్రియమనములం బనినిర్మించినభూతములలోనంజొచ్చి త్తత్తద్గుణముల నిచ్ఛమై భోగింపఁజేయు. లోకపావనుఁడైన యాలోకేశ్వరుఁడు లీలావతారలోలుపుఁడై దేవతిర్యఙ్న రాదిరూపములం గొని సత్త్వగుణములలోకములం బా లించుచున్నవాఁడు.

౧. పురుషావతారము.

మహదహంకారపంచతన్మాత్రములంబొదవి యేకాద శేంద్రియములు పంచమహాభూతములను పోషశకళల నొప్పారు పురుషావతారంబుఁ దొలుత భగవంతుఁడు లోకముల సృజించువాఁడై గ్రహించె. అయ్యదియే భగవంతుని విరాట్రూపంబని చెప్పఁబడు. అదియే పరమే శ్వరుని ప్రథమావతారంబు. అప్పరమపురుషుఁ డేకార్ణ వంబైన జలమున విశ్రమించుచు సమాధిరూపమగు నిద్రం దనరించునెడ నతని నాభిహ్రదంబునందలి కమల

మునం దొల్లిపాద్మకల్పమునం బ్రపంచసృష్టికారుల కథి పతియగు చతుర్ముఖుండు ఎొడమె. బ్రహ్మజన్మకారణం బైన యప్పురుషావతారముఁ దాల్చినభగవంతుని విరా ట్మూర్తి యవయవసన్నివేశంబులచే దేవమనుష్యాదిలోకవి స్తారంబెల్లఁ గల్పింపఁబడియె.అయ్యది యేరజోగుణాదులం దవులని సత్త్వమయంబైన భగవంతుని నిగతిశయనిజ రూపంబు.అనేకపాదములు తొడలు ముఖములు శిరస్సులు నేత్రములు శ్రోత్రములు నాసికములు కిరీటకుండలాంబ రములును గలిగి యద్భుతంబుగా వెలయు నయ్యుత్తమ రూపమును యోగులుత్తమం బగు జ్ఞానలోచనమునం గాంతురు. ఇయ్యదియే యాదినారాయణరూపం బని చెప్పఁబడు. ఇది యితరావతారముల రీతి నావిర్భావ తిరోభావములం గాంచక యవికారంబై కార్యాంతమున సర్వావతారములకు నివేశస్థానంబై యారంభమున నన్నింటికి బీజము చాఁపున నుద్గమస్థానంబై నాశరహి తంబై యొప్పుచుండు. తదీయాంశాంశములనే దేవతిర్య గ్నరాదిసర్గంబు చెల్లుచుండు. అట్టి పురుషావతారంబుఁ బూనియే భగవంతుఁడు దొలుతఁ గౌమారమను సర్గ విశేషమునకుఁ దొడరి బ్రాహ్మణుండై దుర్భరంబైన యఖం డితబ్రహ్మచర్యంబు నడపె. కాన,

శ్లో. భూతైర్యదాపంచభిరాత్మసృష్టైః
పురం విరాజంవిరచయ్యతస్మిన్,
స్వాంశేనవిష్టః పురుషాభిధాన
మవాపనారాయణ ఆదిదేవః.

౨. మత్స్యరూపము.

క. మీనయి తా నతలగతం
బైననిగమచయముఁ దెచ్చి యజునకు నొసఁగం
గా నేర్చినసుమనస్సు
నితవిగ్రహుభజింతు మత్స్యత్వహరిన్.

3. కూర్మము.

క. అమృతమథనమున మంధర
గము లీలోద్ధరణకేలిఁ గైకొని సురసం
ఘమునకుఁ బ్రియ మొనరించిన
యమేయుఁ గూర్మాత్మ నంబుజాతముం గొలుతున్.

౪. ధన్వంతరి.

వ. సముద్రమథనమున నమృతకలశము దెచ్చియు రోగ
నివారణముకొఱకు నాయుర్వేదశాస్త్రముఁ బ్రకటిం
చిన హరిరూపము.

౫. మోహినీరూపము.

వ. అమృతంబు గొని దేవాసురులకుఁ బంచిపెట్టుటలో వారిని దనవేషముచే మోహముఁజెందించిన శ్రీహరి.

౬. వరాహము.

క. వారాహరూపమునఁ బెం
పారినతనదంష్ట్ర నొకట ననసిగిరికాం
తారంబుగ నెత్తినయా
శౌరిం గ్రోడాత్మఁ దలఁతు సమ్యగ్భక్తిన్.

౭. నృసింహమూర్తి.

ఆ. నారసింహనపురుదారభాసమునొంది
ఘనుహిరణ్యకశిపుఖరనఖమున
స్రచ్చిదీప్తమూర్తిపఱలు నృసింహాత్మ
నాత్మభవునిభక్తి నాశ్రయింతు.

౮. వామనుఁడు.

క. వామనరూపంబుసను
ద్దామబలుక్ బలినడంచి త్రైలోక్యాతి
క్రామితఁ బేర్చిన యద్భుత
ధాముంగ్రాంతాత్మఁ దలఁతు దా మోదరునిన్.

ఇప్పటి వైవస్వతమన్వంతరమం దీయవతారము లిరియె త్తెను.

౯. పరశురాముఁడు.

ఆ. పరశురాముఁ డనఁగ భవ్యుండుజమదగ్ని
కుద్భవించి యిరువదొక్కమాఱు
మనుజపతులనెల్లఁ దునిమిన క్రోధాత్ము
నధికభక్తి శౌరి జ్ఞానాశ్రయింతు.

౧౦. శ్రీరాముఁడు.

క. ఖత్రాత్ముఁ గొలుతు దశరథ
పుత్రున్ శ్రీరాము డనఁగఁ బొలిచిన దేవున్
శత్రుభయదు రావణు నొక
మాత్రం దునుమాడినట్టిమధుసూదనునిన్.

౧౧. బలరాముఁడు.

క. హలముసలధరునిఁ గరుణా
నిలయహృదయు నాముకౌహిణేయునిఁ తాంగున్
జలదనిభాంబరుని శుచిం
దలఁతునుగోవిందుశౌర్యధనుభోగాత్మున్.

౧౨. శ్రీకృష్ణుఁడు.

మ. యదునంశంబున వాసుదేవుఁడనఁ గ్రీ
డార్థంబు జన్మించి దు

ర్మదదై త్యావలిఁ గూల్చి పాస్థనకు సా
రథ్యంబు త్రైలోక్యస
మ్మదమారంగ నొనర్చి దేవమునిస
మ్మానోద్ధతిఁ భూభరం
బుదొలంగంచినచక్రినంబురుహానా
భుఁగొల్తుఁ గృష్ణాత్మునిన్.

౧౩. శ్రీబుద్ధదేవుఁడు.

వ. కలియుగాదియందు మధ్యగయప్రదేశంబున జిన సుతుండై తేజరిల్లి నైదికేతరమతస్థులకు ధర్మము బోధఁజేసిన హరి.

౧౪. కల్కి.

క. కలికాలచలితధర్మము
నిలుపంగలయట్టి విష్ణునింగల్కిత్యుం
డలఁతుఁ దురగవాహను ఁగ్లే
చ్ఛులనెల్లం గీటడంచుశుభచారిత్రున్.

౧౫. నరనారాయణులు.

క. గణుతింపఁగ నరనారా
యణులన ధర్మునకు సుదయమందిరి దాక్షా

యణిమాదినమూర్తినలసం
బ్రణుతగుణోత్కరులు పరమపావనమూర్తుల్.

శ్లో. ధర్మస్య దక్షదుహితర్యజనిష్ట మూర్త్యాం
నారాయణో నర ఇతి స్వతపఃప్రభావాంతః

నైష్కర్మ్యలక్షణ మువాచ చచార కర్మ
యోద్యాపిచాస్త ఋషినర్యనిషేవితాంఘ్రిః.

శ్లో. యో వై భారతసర్వేఽస్మిన్క్షేమాయస్వస్తయేనృణాం,
ధర్మజ్ఞానశమోపేత ఆకల్పాదాస్థిత స్తపః.

వీరు బదరీవనమునఁ గామక్రోధములను జయించి తీవ్ర నైరాగ్యపరులై మనభారతవర్షాభివృద్ధికొఱకు నీకల్పాది నుండి యిప్పటికి నారదాదిఋషులతోఁగూడి తపంబుఁ జేయుచు మనకు మేలరయుచున్నారు. కాన,

నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమం
దేవీం సరస్వతీంవ్యాసం తతోజయ ముదీరయేత్.

౧౬. యజ్ఞుఁడు.

ఋచియనుమునికి నాకూతియందుదయించి తన
కొడుకులగు యామాదిసురలు గొలువస్వాయం
భువమన్వంతరముఁ బాలించినహరి.

౧౭. కపిలుఁడు.

చ. ధృతమతి దేవహూతికిని
దివ్యవిభుండగుకర్దమప్రజా
పతికిఁ బ్రమోదమొప్ప నవ
భామలతోఁ గపిలాఖ్యఁ బుట్టియే
గతిహరిపొందునట్టిసుభ
గం బగుసాఖ్యముఁ దల్లికిచ్చిదు
ష్కృతములువాపి చూపె ముని
సేవితమై తనరారు మోక్షమున్.

౧౮. దత్తాత్రేయుఁడు.

అత్రిపత్ని యగుననసూయకు హరివలనఁబుట్టి ప్ర
హ్లాదాలర్కాదులకు యోగజ్ఞానము లుపదేశించిన హరి
యంశము. అనసూయకు శివుఁడు దుర్వాసుఁడుగను,
బ్రహ్మ చంద్రుఁడుగను నుదయించి, బ్రహ్మశివవిష్ణువులకుఁ
దత్త్వములో భేదము లేదని వారత్రి కిట్లు సెలవిచ్చిరి:—

క. విను మేము ముగుర మయ్యును
ననుపమమతిఁ దలఁప నేకమై యుందుము.

౧౯. హంస.

హంసరూపమున బ్రహ్మజ్ఞానభరితమగుభాగవత మును నారదునకుపదేశించిన హరి.

౨౦. నారదుఁడు.

మునులకు హరితత్త్వభక్తిబోధకం బగుపాంచరాత్రతంత్రంబును బోధించిన విష్ణ్వవతారము.

౨౧. వాసుదేవసంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులు.

వ. పరుఁ డగువాసుదేవుఁడే నాలుగు వ్యూహరూపముల నవతరించి సృష్టిస్థితిలయము లొనరించుచున్నట్లు పాంచరాత్రములో నున్నది. "నమస్తే వాసుదేవాయ నమస్సంకర్షణాయచ, ప్రద్యుమ్నాయానిరుద్ధాయ తుభ్యం భగవతేనమః." వీని విశేషములుగల పాంచరాత్రమతసంగ్రహము ౧౨-వ స్కంధసారములోఁ జూడ నగు.

౨౨. సనకసనందసనత్కుమారసనత్సుజాతులు.

ఈ నలుగురు బ్రహ్మమానసపుత్రులుగ నవతరించి పూర్వకల్పప్రళయమునందుత్పన్నసంప్రదాయంబైన బ్రహ్మవిద్యాకల్పమునందుఁదగిన శిష్యుల కుపదేశించునాధి

శ్లో. ప్రాక్కల్పసంప్లవవినష్టమిహాత్మతత్వం
సమ్యగ్జగాదముష యోయదచక్షుతాత్మ్.

23. హయగ్రీవుఁడు.

యజ్ఞమునందు హరి యీరూపమున ననతరించి బ్రహ్మకు వేదము నుపదేశించెను.

శ్లో. హంసస్వరూప్యనదదచ్యుతఆత్మయోగం
దత్తఃకుమారఋషభో భగవాన్పితానః,
విష్ణుశ్శివాయజగతాంకలయావతీర్ణ
స్త్రేనాహృతామధుభిదా శ్రుత యోహయాస్యః.

24. హరి యనునాదిమూలావతారము.

ము. కరినాఘుండుజలగ్రహగ్రహణ దుఃఖాక్రాంతుఁడై వేయిప
త్సరముల్ గుయ్యిడుచుండ వేల్పులకు వి
శ్వవ్యాప్తిలేకుండుటఁ
హరినీవేశరణంబ నాకనినఁ గు
య్యాలించి వేవేగవా
శ్చరముం ద్రుంచి కరీంద్రుఁగాచెమహితో
త్సాహంబునఁ సోదరా.

౨౫. ఋషభుఁడు.

హరి ఋషభనామమున నాభికి మేరుదేవియం దవ
తరించి కొంతకాలము రాజ్యముచేసి యధ్యాత్మవిద్యగఱపి
తుదకు సుతుల కారాజ్యము నొప్పగించి పరమహంసమా
ర్గంబు నితరుల కుపదేశించి యవధూతచర్య నాచరించెను.

౨౬. పృథువు.

నవతితల్లిచే నవమానింపఁబడి నడవికేగి తపంబొన
రించి యందఱమీఁదనుండు ధృనవధంబు సాధించిన హరి
రూపము.

౨౭. పృథువు.

హరి పృథువుగ నవతరించి భూమిఁజక్కఁగఁ బా
లించి ప్రజలకు ధర్మార్థకామముల నుపన్యసించిరి.

౨౮. వ్యాసులు.

చ. ప్రతియుగమందు సంకుచిత
భావులు నల్పత రాయువుల్ సుదు
ర్గతికులు నైనమర్త్యుల క
గమ్యములుఁ స్వకృతంబులుఁ సుశా
శ్వతములు నైన వేదతరు
శాఖలు దా విభజించినట్టిస

న్నతుఁడుపరాశరప్రియతో
నూజుఁడు నాహరి పుట్టినర్మిలిన్.

చ. ప్రాంశుపయోదనీలతను
భాసితునుజ్జ్వలదండధారుఁ బిం
గాంశు జటాచ్ఛటాభరణు
నాగమపుంజపదార్థతత్వ ని
స్సంశయకారుఁ గృష్ణమృగ
చర్మకృతాంబర కృత్యుభారతీ
వంశవినర్ధనుఁ ద్రిదశ
వందితు సాత్యవతేయుఁగొల్చెదన్.

౨౯. వైకుంఠుఁడు.

వైకుంఠలోకమున కధిపతియగు హరి.

చతుర్దశమనువులు (౧౪) ప్రతిమన్వంతరమందు మన్వవతారంబులనొంది స్వకీయతేజఃప్రభావంబున నవ్రతిహతంబై లోకసంరక్షణంబుఁ జేయుచుండు హరిరూపములు.

చతుర్దశమన్వంతరములలోని హరి యవతారములు (౧౪)—వీరిపేర్లు:—యజ్ఞుఁడు, విభువు, సత్యసేనుఁడు, హరి, లోక హరిమేధస్సు, వైకుంఠుఁడు, అజితుఁడు, వామనుఁడు,

సార్వభౌముఁడు, ఋషభుఁడు, విష్వక్సేనుఁడు, ధర్మసేతువు, స్వధాముఁడు, యోగేశ్వరుఁడు, బృహద్భానుఁడు. వీరు వరుసఁగ 14 మన్వంతరములలో జగత్పాలనంబుఁగావింతురు. వీరిలో యజ్ఞహరి నైకుంఠ వామనులు పూర్వముదాహరింపఁబడిన వారైనను, ఋషభుఁడాయుష్మంతున కంబుధారియందుఁ బుట్టినహార్యనతారముగాన నాభికొడుఁగు ఋషభదేవునికంటె భిన్నుఁడు. కాన నివియన్నియు 23 అవతారములు.

మఱియు సృష్టివిషయతపస్సును, బ్రహ్మమును, ప్రజాపతులును, లోకముల సృజించునెడను, ధర్మమును, విష్ణుండును, మనువులును, ఇంద్రాది దేవగణంబులును, ధాత్రీపతులును, లోకమునుఁ బాలించునెడను, నధర్మమును, శ్రీరుద్రుండును, నురగంబులును, రాక్షసులు మున్నగువారును, లోకనాశము గావించునెడను, నానాశక్తివిలసితుండైన భగవంతుని మాయావిభూతులేగాని యొండుగాదు.

౮. అవతారరహస్యజ్ఞానము.

ప్రథమస్కంధ తృతీయాధ్యాయములోని 23-32 శ్లోకములలో భగవదవతారరహస్యజ్ఞాన మిట్లు వర్ణింపఁబడె.

ఊటయుడుగని సరస్సునం గాలునలమాడిక సత్త్వనిధియగుహరియవతారంబుల సంఖ్యాకంబులై ప్రవర్తిల్లు.

ఋషులు మునులు సురలు మనువులు ప్రజాపతులు మున్నుగా నెల్లవారు హరివిభూతివిశేషంబ కాని యొండు కాదు. ఇయ్యవతారంబులలోఁ గొన్ని హరియంశములుగను కొన్ని యంశాశములుగ నున్నవి. సైత్యవ్యాకులంబైన లోకమునకుఁ బ్రతియుగమున సుఖముఁ గూర్పఁగ యధోపయోగముగ జ్ఞానక్రియాశక్తులకు సమావేశము గలిగించుచుండు. వసుదేవునకు దేవకీదేవియందతరించిన శ్రీకృష్ణుఁడన్ననో యట్లుగాక సర్వపరిపూర్ణుఁడై యావిష్కృతసకలశక్తివిలసితుండై సాక్షాన్నారాయణుండ యగు. ఈయవతారరహస్యంబుఁ దెలిసిన నరునకు ముక్తిగల్గునని భగవద్గీతాభాగవతములు నొక్కిచెప్పుచున్నవి. రూపహీనుఁడై చిదేకరసుఁడైన యాత్మునకీ స్థూలసూక్ష్మరూపములు భగవంతుని మాయాగుణములగుమహదాదులచే నాత్మస్థానమునఁ గల్పితంబు లయ్యె. ఈరెండు రూపములు నాత్మనియం దవిద్యాకల్పితంబుల కాని వా స్తవములుగానని సమ్యగాత్మజ్ఞానమునఁ బ్రతిపాధముఁ గావింపఁబడు నప్పుడు జీవుఁడు జ్ఞానైకస్వరూపమగుబ్రహ్మంబ యగు. సంసారచక్రమునం గ్రీడించు సర్వజ్ఞుఁడగు నీశ్వరుని మాయాదేవి యావరణవిక్షేపము లొనర్పకయు పరమంబు గాంచి విద్యారూపమునం బరిణ

మించి సదసద్రూపం బగుజీవోపాధిని నీఱుచేసి యుపర మంబుఁగాంచునేని యప్పుడతండు బ్రహ్మస్వరూపసంప న్నుఁ డని తత్త్వవిదులెఱుంగుదురు. పెక్కులేల? అప్పు డతఁడాత్మీయనుగు పరమానందరూపమునఁ బూజితుం డగు. జీవునకు జన్మాదులు మాయాకార్యంబు లైనవిధం బునఁ నే, యంతర్యామి యగునీశ్వరునకును గర్తృత్వంబు లేకున్ననుం, గర్మంబులును, జన్మాదులు లేకున్ననవతా రంబులును, వేదరహస్యంబులై చెల్లుచుండునని పెద్దలు వర్ణింతురు. ఈశ్వరుం డీవిశ్వమునకు సర్గస్థితులొనర్చుచుఁ దాను వానిం దవులక యింద్రియాదులను నియమించుచు వానివిషయములం గ్రహించుచు, నందు జీవునిలె సక్తుం డు గాఁడు. స్వాతంత్ర్య పారతంత్ర్యములే యీశ్వరు నకు జీవునకును విశేషమై యుండెడు. దీనివివరము ప్రథ మాదిస్కంధప్రబోధచంద్రోదయ సంకల్పసూర్యోదయా దులందుఁ జూడు నగు. అనతారములను నుపన్యాసము లలో ఆనిబెసెంటమ్మగారీజ్ఞానమును ఏనోహారముగ వివ రించిరి. ప్రపంచరక్షణములోఁ బ్రకింత శ్రమముచేయుట కీశ్వరునకుఁ, బ్రపంచమునందును, దానినివాసులయందును, గల నిర్హేతుకజాయమానకటాక్షముగాక వేఱొండుగా దని వృద్ధులిట్లు సెలవిచ్చిరి.

పరోపకృతికై వల్మీ తుల యిత్వాజనార్దనుఁ,
మత్వాచోపకృతిం గుర్వీమనతారాఁదశాగ్రహీత్.

అట్లే దేహదేహీయులపై నహంకారమమకారములు మాని లోకోపకారరూప మగుభగవత్సేవ యనుభక్తిఁ జేసినచో శ్రీహరి యనుగ్రహించు నని బ్రహ్మనారదున కిట్లు చెప్పెను.

చ. ఇతరము మాని తన్ను మది
నెంతయు నమ్మి భజించువారి నా
శ్రితజనసేవితాంఘ్రి సర
సీరుహుఁడైన సరోజనాభుఁ డం
చితదయతోడ నిమ్నపట
చిత్తమునం గరుణించునట్టివా
రతులదురంతమై తనరు
నవ్విభుమాయఁ దరింతు రెప్పుడున్.

మఱియు బ్రహ్మశివనారదసనకాదులును ప్రహ్లాద స్వాయంభువమనుశతరూపా ప్రాచీనబర్హిశుకయమాంగధ్రువాదులును, నామాయాస్వరూప మెఱుంగుదురు. మఱియు నైలముచికుంద జనకగాధిరఘుసగరాంబరీషగయయయాతి మాంధాతార్జునతథన్వంతి దేవదేవవ్రతబలిదిలీపధూర్త

రయుసోభరిభూరిమేణోదంకశిబిదేవల పిప్పలాదోద్ధవపరాశ
రవిభీషణహనుమదత్తాద్యుద్ధార్జునమేణవిదురశ్రుతదేవలోనగు
మహాత్ములుగూడ విష్ణుమాయ నెఱిగి యతిక్రమింప
నేర్తురు. పెక్కులేల? భాగవతులంగొలిచి తదీయశీలము
నేర్చినమాత్రముననే స్త్రీశూద్రహూణశబరపుల్కసాదుల
కీమాయాస్ఫూర్తిసంభవించి దాఁటఁ గలదన. గురూపసత్తి
శాస్త్రాభ్యాసములతో భగవంతుని నిరంతరభజించు పుణ్యా
త్ములఁ జెప్పనలయునె ?

-ఈ ద్వితీయ ప్రథమస్కంధసారము. ఈ-

నైరాగ్యము ప్రథమస్కంధమందు సూతశౌనకా
దులు, నారదవ్యాసులు, శుకపరీక్షితులు, గురుశిష్యులుగ
నుండి, శ్రీమద్భాగవతము నీలోకములోఁ బ్రవర్తింపఁజేసి
న ట్లగపడుచున్నది. వీనికి నైరాగ్యతారతమ్యముచే నరు
సఁగ మందమధ్యమోత్తమత్వము నిర్ణయింపఁబడినది.
సూతశౌనకాదులు మందనైరాగ్యులనియు, నారదవ్యా
సులు మధ్యమనైరాగ్యులనియు, శుకపరీక్షితులు, ఉ త్త
మనైరాగ్యులనియు, హరిలీలలో బోపదేవుఁడనేకహే
తువులతో నిర్ణయించిరి. అనుబంధము (౧) ను జూఁడుఁడు.
పరీక్షిన్మహారాజు త్తమనైరాగ్యసంపన్నుఁడని నిరూపిం
చుటకై నిష్ప్రతిపక్షమై సమృద్ధమగురాజ్యభోగమును

ద్యజించినారనియు, వ్యాసనారదాదిఋషులు వారి వైరాగ్యమునకచ్చెరువందివారిసమీపమునకువచ్చిరనియు, భాగవతములోఁ జెప్పఁ బడినది. రాజ్యము నిష్పృతిపఱ్ఱ మనుటకై భీష్మనిర్యాణమును, అశ్వత్థామపరాజయమును వర్ణింపఁబడినవి. మఱియు భగవదనుస్మారసమాప్తియుఁ గౌరవపాండవనిర్యాణమును, వైరాగ్యదార్ఢ్యముకొఱకు మొదటిస్కంధములోఁ జెప్పఁబడినవి. కావున నీవైరాగ్య త్రయములో నొకవిధ మగునైరాగ్యము గలవాఁడే భాగవతశ్రవణమందు నధికారియని ప్రథమములో నధికారి నిరూపణము చేయఁబడినది. పరీక్షన్మహారాజు ఋషులను జ్ఞానోపదేశముకొఱకుఁ బ్రార్థించుటచే గురూపసత్తి యావశ్యక మనియుఁ, దీన్నవిరక్తి గలశిష్యునివెదుకుచు గురువతనిని డాయును గాన శుకమహర్షి పరీక్షిత్సమీప మునకుఁ దానె వచ్చె ననియు, మొదటిస్కంధమువలన నరయ నగు. మఱియు మనుష్యశరీర మెత్తినందులకు ప్ర యోజనము లోకోపకారము చేయుటయే యని ఋషు లీతీరున పరీక్షిత్తున కుపదేశించిరి.

శివాయ లోకస్య భవాయ భూతయే
య ఉత్తమశ్లోకపరాయణా నరాః,
జీవంతి నాత్మార్థ మసౌ పరాశ్రయం
ముమోచ నిర్వేద్య కుతః కళేబరం.

చ. ఉత్తమకీర్తులైనమను
జోత్తము లాత్మహితంబు లెన్నడుం
బిత్తములందుఁ గోరరు మా
సించియు లోకుల కెల్ల నర్థసం
పత్తియుభూతియుఁ సుఖము
భద్రముఁ గోరుదు రన్యరఁటా
త్యుత్తమమైనమేనువిభుఁ
డూరక యేల విరక్తిఁ బాసెనో(భా౧-౮౦).

మఱియు నీస్కంధములోఁ బలుచోట్ల శ్రీకృష్ణ స్వరూప రూపగుణమహిమలు, వారిభక్తులగు భీష్మకుంతీ విదురపాండవుల భక్తివై రాగ్యప్రకారములు, శ్రీకృష్ణనారద వ్యాసశుకసూతాదులొనరించిన లోకోపకారములు,సోప స్కరముగ వర్ణింపఁబడినవి గాన నిందు భాగవతశ్రవణాధి కారికిఁ గానలసిన వైరాగ్యము లెస్సఁగ వివరింపఁబడి యదైవ్రత మిట్లుసూచింపఁబడినది.—

శ్లో. ఆదిమధ్యావసానేషు వైరాగ్యాఖ్యానసంయుతమ్,
హరిలీలాకథావ్రాతా మృతానందితసత్సురమ్.

శ్లో. సర్వవేదాంతసారంయ ద్బ్రహ్మాత్మైకత్వలక్షణమ్,
వస్తద్వితీయంతన్నిష్ఠం కైవల్యైకప్రయోజనమ్.
(భా. ౧-౧౩-౧౧-౧౭.)

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

ద్వితీయస్కంధసారము.

శ్లో. శ్రీగురూ్ణపరమానందస్వరూపా నభివాదయే,
తాపత్రయాపహా యేషాం కృపాబ్రహ్మామృతప్రపా..

తే. చేతులారంగ శివునిఁబూజింపఁడేని
నోరు నొవ్వంగ హరికీర్తి నుడువఁడేని
దయయు సత్యంబులోను గాఁదలఁపఁడేనిఁ
గలుగ నేటికిఁ దల్లుల కడుపుచేటు.

౧౦. ద్వితీయస్కంధసంగ్రహము.

సోదరులారా !

ప్రథమస్కంధాంతమందు రాజు ప్రాయోపవిష్టుఁ డైనపు డతనికిఁ గలవిరక్తినింజూచి యచ్చెరువొంది వ్యాస పరాశరమైత్రేయాదిఋషులు తత్సమీపమునకు రాఁగా రాజు వారిని సన్మానించి భగవత్కథలను గీర్తింప మని వేడుకొనఁగ శుకమహర్షి యాదృచ్ఛికముగ నచటి కే

తెంచె ననియు, వారిని రాజు గౌరవించి మృతికాలమునఁ గరుఁ డొనరింపఁదగిన కృత్యముల నడిగినట్లును జెప్పఁబడె ను. దానిపై శుకులు రాజునకు ద్వితీయస్కంధమున మృతి నొందు సరుఁడు సర్వసంగపరిత్యాగముచేసి భగవద్ధ్యాన గుణనామశ్రవణకీర్తనస్మరణాదులను జేయవలయునని యు, నందుకు మొదట ధారణాయోగ మనుష్ఠింపవలయు ననియుఁ గూడ సెలవిచ్చిరి. అది రెండు తెఱంగులు. మొదటిది స్థూలధారణమనంబడు. చతుర్దశ (౧౪) భువనాత్మక బ్రహ్మాండమందుఁ గల సకలపదార్థములు పరమేశ్వరునిశిరఃప్రభృతిపాదాంతావయవము లని భావించుటయే స్థూలధారణము. రెండవది సూక్ష్మధారణము. భగవంతునిదివ్యాయుధదివ్యభూషణసమన్వితం బగుదివ్యవిగ్రహమును మనస్సులో ధ్యానించుటయే సూక్ష్మధారణము. ఈరెంటిచే వశీకృతాంతఃకరణము గలవాఁడే విష్ణుశ్రవణకీర్తనస్మరణాదులనుఁ జేయ నగు ననిచెప్పి ద్వాపరాంతమందుఁ దన తండ్రి యగువ్యాసులచేఁ గావింపఁబడిన శ్రీభాగవతమును శుకులుచెప్పఁదొడఁగె.

తర్వాత శ్రీపరమపురుషుని లీలావతారములు, వారి యమానుషచర్యలు, లోకోపకారకర్మములు, వానిప్రయోజములు, ప్రథమస్కంధములో సూతుఁడు శౌనకాదులకుఁ

జెప్పినదానికంటె వివరముగను, సోపస్కరముగను, భక్తి భావితంబుగను, బ్రహ్మ నారదుల కుపదేశించి గని శుకులు రాజునకుఁ జెప్పిరి. ఆయన తారసంగ్రహ మిదివరలోఁ జేయ బడినది. విష్ణుమహిమ దుర్విజ్ఞేయ మయినను వారిదయ నలననే బ్రహ్మమొదలుసర్వజీవులకు వారియందు భక్తిగలిగి దేహదేహీయులపై నహంకారమమకారములఁ ద్యజించిన చో నామహిమ నరయవీలగునని బ్రహ్మ నారదునకు సెల విచ్చె. భగవదవతారరహస్యజ్ఞానము నలన మాయాతర ణోపాయము, బ్రహ్మశాశ్వ్వము, నారాయణునకు లోకుల పైఁ గలుగు నిర్హేతుకదయామానకటాక్షము, తద్భక్తిస్థి నానశ్యకతయు, లోనగువిశేషములందు సరయనగు. భగవ ద్భక్తియందు దేవాసురమానవవానరాదిసర్వజీవులధికారు లని శుకులు చెప్పఁగ సంతసించి సృష్టిస్థితిలయబంధమోక్ష నియమనప్రవేశవిశేషములనుగూర్చి రా జడుగ శుకు లీ తరున బ్రహ్మనారదసంవాదము ననువదించెను.—

౧౧. బ్రహ్మనారద సంవాదనారము.

దీనిలో మొదట శ్రీమన్నారాయణుఁడు బ్రహ్మకుఁ జేసిన యుపదేశ విధానీతిని వివరింపఁ బడినది. ౨౨ తత్త్వ ములను సృజించి బ్రహ్మాండము నేర్పఱిచి దానిగర్భోదక మందుఁ దా మావేశించి తమనాభియం దొక కమలము

సృజింపఁగ నాకమలము గర్భోదకోపరిభాగమందుఁ దేలు చుండఁగ దానియందు బ్రహ్మదేవుఁ డుదయించి కమలము నకు మూలస్థాన మరయుటకు దానినాళము ద్వారా లో పలఁ బ్రవేశించి బహుకాలము యత్నించినను మూలము నరయఁజాలక నిర్విణ్ణుఁడై తిరిగి కమలగర్భమునుఁ బ్ర వే శించి చింతించుచుండఁగఁ దపస్సుచేయు మను "తప" శ్శబ్ద మొకటి బ్రహ్మకు వినఁబడెను. తదనంతరము బహువర్ష ంబు లు తప మొనరింప నారాయణుఁడు ప్రసన్నుఁడై తనదివ్య లోకమును ముక్తబృందసేవితమును నగుదివ్యస్థానమంటప మును దానిలోని తనసన్నివేశవిశేషమును గనఁబఱిచెను. అందులకు బ్రహ్మ యచ్చెరువొంది భగవంతుని స్తుతింప "నీయెఱఁ బ్రసన్నుండవైన యావైకుంఠలోకమును జూపి తిని. నీవీ బ్రహ్మాండమందుఁ జరాచరములను సృజింపు" మని యానతిచ్చి శ్రీభాగవతార్థసారమును బ్రహ్మ కుపదే శించెను. పిదప లోకములను లోకపాలురను జరాచరభూ తములను బ్రహ్మసృజించి బ్రహ్మమానసపుత్రుఁడగు నార దునకు భాగవతమును సవిస్తరముగ నుపదేశించెను. కడ పటియధ్యాయమందు భాగవతములో వివరింపఁబడిన తొ మ్మిదిలక్షణములు గల లక్ష్యమగు నాశ్రయము, జగత్సృ ష్టియు సూక్ష్మముగ వర్ణింపఁబడెను. సృష్టికిఁ బూర్వమే నారాయణుఁడు వైకుంఠమును బ్రహ్మకుఁ జూపినందున నది

నిత్య (Super Cosmic) మని తోఁచుచున్నది. మఱియుఁ బ్రపంచకాగ్రహమగు తపస్సే సమాధి యనియు, భగవంతుని స్థూలసూక్ష్మరూపముల ధ్యానముచేఁ బ్రపంచకాగ్రత గలుగునని యు, దానిచే భగవత్సాక్షాత్కారము గలుగునని యు, ఈస్కంధముసారాంశ మిదియ యగు. ఇది "అపిసంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం" అను బ్రహ్మసూత్రముయొక్క యర్థము ననుసరించుచున్నది. కావునే వేదాంతకల్పతరు కారులు లిట్లు సెలవిచ్చిరి:—

"అపిసంరాధనేసూత్రా
చ్ఛాస్త్రాధ్యానజా ప్రమా,
శాస్త్రసృష్టి స్మృతా తాం తు
వేత్తివాచస్పతిః పరః" ఇతి.

దీనివిశేషములు సుశ్లోకతబ్రహ్మసూత్రవాక్యములలో నిపు ణింపఁబడినవి.

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

తృతీయస్కంధసారము.

శ్లో. యోనిత్యం యమువాసతే ఒఖిలజనాః
యేనేదమాపాస్యతే
యస్మైకల్కనోత్థనాట్వికకులం
యస్మాదిదం జాయతే
యస్మైశ్వర్యమవేద్యనై జవిభవం
యస్మిన్ హివిశ్వంస్థితం
నందూనే పునరంతికేఒపివిదితం
ధ్యాయామి నారాయణం (పరమేశ్వరం).

౧౨. మూడవస్కంధసంగ్రహము.

మూడవస్కంధములో సర్గమను సృష్టివర్ణింపఁ బడెను. మొదట శ్రీకృష్ణ నిర్యాణకాలమునకుఁ బూర్వము

ఉద్ధవుఁడు వారిచేఁ దత్త్వోపదేశముఁ బొంది బదరీవన మునకుఁబోవుచు, మార్గమధ్యమున మధురనొద్ద నిదురునిం గలసి, యతనికి శ్రీకృష్ణపాండవకౌరవనిర్యాణాదులఁ జెప్పు, నాతత్త్వమును దనకు బోధింపుమని విదురుఁడు ప్రార్థిం పఁ, దనకు శ్రీకృష్ణులు తత్త్వముపదేశించినపుడు భగవ న్మైత్రేయమహర్షి వచ్చినట్లును, విదురునకు దాని నుపదే శింపుమని భగవదాజ్ఞ యయినదనియుఁ, జెప్పి యుద్ధవుఁడు బదరికేగెను దీనిలో విదురోద్ధవుల కును, మొదటిస్కంధము లో సూతశౌనకకుంతీయుధిష్ఠిరాదులకును, సింధ్ర స్రస్థద్వారకాపురస్త్రీలకును, భూదేవికిని, పరీక్షిద్రాజునకును, శ్రీకృష్ణునియెడలఁ గలభక్త్యతిశయవిశేషములు, బహు విధములు వర్ణింపఁబడినవి. ప్రేమమూపమగుభక్తిలో నిండి యున్నవి. ఉద్ధవవిదురసంవాదము కరుణాభక్తిరసములతోఁ బూరితమయియున్నది. పిమ్మట హరిద్వారమున నేకాంతము నఁ గపంబొసరించుచున్న మైత్రేయు నొద్దకేగి, మారివలన భగవదుక్తమగు తత్త్వవిశేషములను విదురుండు లెస్సయ రసె. ఈకథవలన మనకుఁ దెలియఁదగినయంశమేమన:— సద్గురూపాగతమగు తత్త్వము సద్గురూపజ్ఞ లేనిది యితరులకు నుపదేశింపఁగూడదనియు, సద్గురూపన్వేషణము కర్తవ్యమని యు నరయుట. మఱియుఁ బరమేశ్వరునివలనఁ గలిగిన మహా భూతాదిసృష్టిని, హిరణ్యగర్భునిచేఁ జేయఁబడిన చరా

చరసృష్టినిఁ, గాలపరిణామ విశేషములను జెప్పుటయే గాక, భగవత్పరాశరఋషివరుఁడు వినిన విష్ణుతత్త్వమును గూఁడ విదురున కుపదేశించి, యజ్ఞవరాహమూర్తి యన తరించి హిరణ్యాక్షుని వధించిననృత్తాంతమును, గపిలదేవ హూతిసంవాదమును గూఁడ, మైత్రేయులు చెప్పిరి.

౧౩. భూతేంద్రియాది సృష్టిప్రకారములు.

మఱియు, సృష్టిన్యాది చతుర్దశలోకములను సృజించి ప్రజలను సృజించుటకై సనకసనందాదులను బుట్టింపఁగ వారు బ్రహ్మభావనాపరులయి సృష్టికుపయోగింపని వారయిరందున, మరీచి యత్రి ప్రభృతులను, స్వాయంభువ మనువులనుసృజించి, వారిని ప్రజాసృష్టిఁ జేయుఁడని బ్రహ్మ శాసించెను.అప్పుడు భూమి మహోదలాకారాంతమయి పయికిఁ దేలకపోయినందున యజ్ఞవరాహమూర్తియై విష్ణువు దాని నుద్ధరించెను. దానియందు మరీచ్యాదులు చరాచర ప్రపంచమును సృజించిరి. బ్రహ్మకృతసర్గము దశవిధములు, వానిలోఁ బ్రాకృతసర్గములాఱు,వైకృతసర్గములుమూఁడు, ప్రాకృతవైకృతాభయాత్మకసర్గమొక్కటి. సర్గమునకుఁ గాలద్రవ్యగుణములంజేసి ప్రళయము త్రివిధంబు. శ్రీహరి నుండి, ప్రకృతిలోఁగలిగిన గుణములకు వైషమ్య మాపాదించు మహత్తత్త్వంబు సృజించుట ప్రథమసర్గంబు.

ద్రవ్యజ్ఞానక్రియాత్మకం బైన యహంకారసృష్టి ద్వితీయ సర్గంబు, భూతసూక్ష్మసృష్టితోడ మహాభూతములఁ బుట్టించు శక్తి సహకృతం బైన భూతసృష్టి తృతీయసర్గంబు. జ్ఞానేంద్రియకర్మేంద్రియసృష్టి చతుర్థసర్గంబు. వైకారిక నామధేయంబగు దేవసృష్టి పంచమసర్గంబు. మనస్సును దస్మయంబని చెప్పంబడు జీవుల కాకారణవిక్షేపములఁ గా వించు పంచపర్వావిద్యాసృష్టి షష్ఠసర్గంబు. ఈయాఱును ప్రాకృతసర్గములనంబడు. ఇఁకవైకృతములం జెప్పెద:—

ఈ సృష్టిప్రకారం బెల్ల సంసారతాపనివారకం బైనలీల నలరు హరి రజోగుణము గ్రహించినం గలుగుచుండెడిది.

వైకృతసర్గములలో ముఖ్యమగు స్థావరసృష్టి సప్తమ సర్గంబు. మీఁదికి వ్యాపించుట యన్యకృత్యత్వంబు నొందుట యంతస్సంజ్ఞమాత్రం బెఱుంగుట యవ్యక్త స్థితపరిణామంబు మున్నగునానాభేదము లొందుటయు ననునివి నాధారణలక్షణంబులుగా నొప్పస్థావరములు వనస్పత్యోషధీలతావ్వక్సారవీరుట్పర్శ్యంబులని నాఱువిధ ములఁ బనుపుటంజేసి స్థావరసర్గము దనలో షడ్విధంబుల నెసఁగెడిది. ఉష్ణశీతకాలవిచారంబుఁ గానక యూహారాది జ్ఞానమాత్రంబు గలిగి ఘ్రాణేంద్రియమున నర్థములం గనుచు దీర్ఘానుసంధాన శూన్యంబులైన యిరువదియెని మిది తెఱంగుల నొప్పుతిర్యగ్జంతువులు యష్టావింశతివిధం

వైనసృష్టి యష్టమసర్గంబు. గోవు, అజము, మహిషము, కృష్ణసారము, నూకరము, గవయము, దుప్పు, గొఱియ, యుష్ట్ర మనుద్విశఫంబులు తొమ్మిదియు, గర్దభ, మశ్వ, మశ్వతరము, గౌరము, శరభము, చమరి యను నేక శఫంబు లాఱును, కుక్క, నక్క, తోడేలు, పులి, పిల్లి, కుందేలు, ఏదు, సింహము, కోతి, తాబేలు, ఉడుమను పంచనఖంబులు పండ్రెండును, మకరాదులగు జలచర జంతుసముదాయం బొక్కటియుఁ, జేర్చి లెక్కింపఁగఁ దిర్య గ్జంతువు లిరువదియెనిమిదివిధంబులు నౌ ప్పుఁ. ఖచరంబు లగుకంకగృధ్ర బకశ్యేనవాంగసారసాదులగుపక్షిజాతులును దిర్యక్సంతుగణంబు లోన నడియింపఁబడియెను. తిర్యక్సామా న్యసృష్టి యష్టమసర్గంబు. రజోగుణప్రధానులై కర్మ పరులై దుఃఖము సుఖముగాఁ దలఁచు నరుల యర్వా క్కోన్నతం బగుసృష్టి నవమసర్గంబు. ఇది యేకప్రకా రంబు. ఊర్ధ్వాధో నైఋత స్వర్గములనంబడుఁ. దేవసర్గము నైకాదికనామధేయం బనియుఁ బ్రాకృతములలోఁ బంచమం బనియు మున్నఁ జెప్పితింగదా. నవత్కుమా రాదులు దేవభావమునను మనుష్యభావమునను దనరి పూజనీయులవుటఁ జేసి వారిసృష్టి కేవలప్రాకృతంబు కేవల నైకృతంబునుం గాక యుభయాత్మకంబై దశమసర్గమనం బరఁగు. నైకృత మగుదేవసృష్టి దేవసర్గంబు, పితృసర్గంబు,

సర్గంబు, గంధర్వాప్సరస్సర్గంబు, యక్షరాక్షససిద్ధస
ర్గంబు, చారణవిద్యాధరసర్గంబు, కిన్నరకింపురుషాదిసర్గం
బు, భూతప్రేత పిశాచసర్గంబు సనసెసిమిగి విధములఁ
గొప్పెడు.''

౧౯. సృష్టిక్రమము.

ఈసంచికలోఁ సృష్టిక్రమము, దేవతలవిగ్రహాస్తవ
ము, దేవతలకును దైత్యులకును వేదోక్తకర్మోపాసనాజ్ఞా
నములు కలవా? లేవా? యను సంశయము, వేదనిత్యత్వము,
అధికారికుల కర్మములు, ఋషులచర్యలు, సిందు మొక్కటి
బ్రహ్మసూత్రసారములోనుండి సంగ్రహింపఁబడినవి. మను
వులు, దేవతలు, ఋషులు, ప్రతికల్పమునందు సమాన
నామరూపములతోఁ బుట్టి పూర్వకల్పమునందలి, మను,
చంద్ర, వ్యాసాది, నామరూపధాస్థులై జగద్వ్యాపా
రముఁ జేయుచుందురు. వీరందఱు జీవన్ముక్తులయిన
యధికారికపురుషులు, వీరిచేఁ జేయఁబడు సృష్టిక్ర
మము సూక్ష్మముగ విచారింపఁబడును. వేదములను
నమ్మిహిందూమతస్థు లందఱుఁ బ్రపంచమునొక్క సృష్టి
ప్రళయములకు, మొదలుగాని, తుదిగాని లేక, నియత
మగు కాలము గలవియై యనాదులుగ నున్నవని నమ్ము

దురు. హిరణ్యగర్భుఁడగు బ్రహ్మాయాజ్ఞనలనఁ బ్రపంచ సృష్టికలుగును. దానికాలము మహా కల్పమనఁబడును. బ్రహ్మమాన ప్రకార మది నూఱేండ్లు. పిదప నంత (నూఱేండ్లు) కాలము ప్రపంచము నాశము నొందియుండును. దానిని మహాప్రళయమందురు. బ్రహ్మమున కొకదినము, అవాంతరకల్పమనియు, నొక రాత్రి, యవాంతరప్రళయమనియుఁ, జెప్పఁబడును. ఒకదినము 14 మనువుల కాలము. ఒక మనువుకాలమునకు సప్తఋషులు, దేవతాదులు నుందురు. ఒక మనువుకాలము మన్వంతర మనఁబడును. దానికాలము 71 మహాయుగములు. ఒక మహాయుగము కృత, త్రేతా, ద్వాపర, కలియుగముల కాలము. వేయి మహాయుగములు బ్రహ్మమున కొకదినము. వీని వివరములు భాగవతములో విశేషముగ నున్నవి. మహాయుగ కాలము 12000 దివ్యసంవత్సరములు. 4000 కృతయుగము, 3000 త్రేతా, 2000 ద్వాపరము, 1000 కలియుగము. కృత యుగమునకుఁ బూర్వసంధి 400ఏండ్లు, పరసంధి 400ఏండ్లు. త్రేతాయుగమునకుఁ బూర్వాపరసంధులు 300---300. ద్వాప రయుగసంధులు—200—200. కలియుగసంధులు—100 —100. మొత్తము 10000 + 1200 = 2000. మనుష్య మాన మొకయేటికి దేవమాన మొకదినము. మహాసృష్టి

ప్రళయములలో నే నియమము లుండునో, యానియమము లేయవాంతరసృష్టిలయములలోను, మన్వంతరములందును, నుండును. ప్రళయములో బ్రపంచము సర్వనాశమై, శూన్యముగాక దాని బీజములగు వాసనలు లేక సంస్కారములు నిల్చియుండి, మిగిలిన సృష్టిలో దిరిగి వృద్ధినొందును. పూర్వసృష్టికంటె బరసృష్టి యెక్కువ విశేషములు కలదిగనుండును. హిరణ్యగర్భాదులగు నీశ్వరులు పరమేశ్వరానుగ్రహముచే బూర్వసృష్టి వ్యవహారమును నిద్ర నుండిలేచినవానివలె జ్ఞప్తికిం దెచ్చుకొని, ప్రాకృతకల్పములోనిసృష్టినిం జేయుదురు. పూర్వకల్పములో లోకసంరక్షణముగా నీకు జీవులు విశేషముగ గరోపాసనములు చేసినచో నీశ్వరానుగ్రహమున నీకల్పములో సృష్టిస్థితిలయకర్తవుగ జన్మింతువు. కృష్ణయజుర్వేద తృతీయాష్టక ప్రథమపాఠక చతుర్థపంచమ షష్ఠానువాకములలో "అగ్నిర్వా అకామయత" ఇత్యాది నష్టసృష్టి ప్రకరణములో నీ విషయము స్ఫుటముగ వివరింపబడియున్నది. ఈ కల్పములో నగ్ని మొదలు విష్ణువునకు నుండు 37 నామరూపములుగల దేవతలు పూర్వకల్పమునందు నున్న యాయాపేరు లాయాకారములుగల దేవతల యధికారములను గోరి, వారివలెం దామును బరోప

కారమును జేయుచలయును దృఢసంకల్పములతో, నా యయగ్నాదిదేవతలను గూర్చి యజ్ఞకృప్తకర్మోపాసనము లను జేయఁగా నీకల్పములో నాయా దేవతలనామములు ను, రూపములును,బరవులును,గలిగెనని స్పష్టముగ శ్రుతి చెప్పుచున్నది. వీరి నామములు ముందు విపరింపఁబడును. బృహదారణ్యక ప్రథమాధ్యాయ చతుర్థబ్రాహ్మణప్రథ మానువాకముకూడ నీవిషయమును జెప్పుచున్నది. వీరంపఁబడిన్నధికారిక దేవతలయి, జగద్వ్యాపారమునంపుఁ బరమేశ్వరునకు సహాయము చేయుచున్నారు.ఆ ప్రతి పూర్వకల్పములలోఁ జేసిన కర్మానాదులచే, ఋషులు వేద కాండములను గనిపెట్టి శిష్యులకు బోధచేసి, ధర్మాధర్మ ములను ప్రవర్తింపఁ జేయుచున్నారు.వీరిని, కాలఋషు లనుదురు. పూర్వకల్పపుఁగర్మమును, విద్యను, ననుభవ మును, నుత్తరకల్పమునందలి ప్రజలకుఁ గలుపుటకుఁగొం దలు మహాపురుషులను బరమేశ్వరుఁడు నియమింపునని యు,వీరివేర్లు శిష్యులనియు, మత్స్యపురాణములోనున్నది. వారే మనువులుగను,మహర్షులుగను, దేవతలుగను, విశ్వ దేవతలుగను, నానేక పర్యాయములుపుట్టి, తనుకర్మవిద్యా నుభవములను, బ్రపంచముచేయుచు, లోకరక్షణముఁ జే యుచున్నారు. ఈ మన్వంతరములోఁ బ్రజాపాలనాధికారి వైవస్వతమనువు. జ్ఞానోపదేష్ట సనత్కుమారుఁడు. ఈకలి

యుగమందు జ్ఞానోపదేష్ట మైత్రేయమహర్షి. వీరిని బోధి సత్వులనియు బౌద్ధులనుదురు. కైస్తవులనికైస్తవులందురు. ఈయాధికారికిని విశేషములు ముందు వివరింపఁబడును. ఇప్పటికాలపు మనవంటివారికి దేవత లగపడకపోయినను, వ్యాసులు మొదలగు మహర్షులు వారిలోఁ బ్రత్యక్షమున వ్యవహరించినట్లు, స్మృతులయందున్నది. ధర్మోత్కర్షవశ ముననిప్పటికిని నట్టి మహాత్మీయుల దర్శనానుగ్రహములకుఁ బాత్రులగువారు విశేషముగ నున్నారు. నాధ్యాయము వలన నిష్టదేవతాప్రాప్తి కలుగుననియు, బ్రహ్మోపాసనా యోగానుష్ఠానములచే సకలమాహైశ్వర్యములు ప్రాప్తము లగుననియు, యోగశాస్త్రములు, స్మృతులు, బోధింపఁగా వానిని నిరాకరించుట నాహసమాత్రము. మంత్రబ్రాహ్మ ణాత్మకమగు వేదరాశము నెఱుఁగు ఋష్యాదుల నా మర్షత్వము మనశక్తి కంటెదికాదు కదా. కావున వారి మాహాత్మ్యమును బోధించు నితిహాసపురాణములు వేద మూలములు.

౧౫. దేవతలు.

దేవతలకు వేదోక్తకర్మోపాసనాజ్ఞానములు కలవా యను సంగతి విచారింపఁబడును. బ్రహ్మజ్ఞానమందును దదు పాసనంబునందును మనుష్యులకు మాత్రమే కాక దేవత

లకుఁగూడ నధికారము (యోగ్యత) కలదు. దేవతలు వైజసశరీరధారులు; కర్మదేవతలు, ఆజానజానదేవతలు, నని రెండు తెఱఁగులు. కర్మదేవతలు భూలోకమున మానవులయియుండి యజ్ఞదానాది సత్కర్మముల ఫలాభిలాషతో నాచరించుటచే స్వర్గలోకమునకుఁబోయి యచ్చటనున్న యితరదేవతలతో సమానమయిన దేహములనుబొంది వానికంటెఁగొంచెము తక్కువభోగము ననుభవించువారు. ఆజానజాన (నైసర్గిక) దేవత లీకల్పమున జన్మప్రభృతి దేవతలుగఁ బుట్టినవారు; పూర్వకల్ప(సృష్టి)మందు మానవులుగనుండి, యాకల్పమునందు దేవతలనుగూర్చి సత్కర్మోపాసనలనుజేసి, వారి యనుగ్రహముచే నీకల్పమందు వారిసమాననామరూపములతో దేవతలుగఁబుట్టి, లోకపాలనముఁ జేయువారు. వీరిలో నాధికారికులు చంద్రసూర్యేంద్రాదులు. ఈదేవతలకింద్రియాదులు, శాస్త్రజ్ఞానము, కర్మఫలేచ్ఛ, లేనందున, జ్ఞానోపాసనాకర్మముల ననుష్ఠింప యోగ్యత లేదనికొందఱనుదురు. వేదమంత్రము మాత్రమే దేవతయైనందున, హవిర్భోగము, నైశ్వర్యము, బ్రహ్మత్వము, ఫలదాతృత్వముఁ గూడ దేవతలకు లేదను చున్నారు. ఈవాదము ధర్మమీమాంసా శాస్త్రప్రవర్తకులగు జైమిని ఋషుల కిష్టము లేకపోయినను, వారి

యనుయాయులలోఁ గొంతఱి కిష్టము. కాని యిది ప్రమా
ణవిరుద్ధము. ఇంద్రాదిదేవతలు విగ్రహవంతులనియు,
సశ్వమేధాది యాగములు చేసినట్లును, బ్రహ్మవిష్ణు
దేశముపొంది యితరులకుపదేశించినట్లు, ననేకస్మృతిస్మృ
తీతిహాసపురాణములుఁ జెప్పుచున్నది. శిల్పశాస్త్ర
కారులును స్మృత్యాదులలో నున్నప్రకార మింద్రాదిదేవ
తల విగ్రహములు చెక్కుచున్నారు. వేదములలోని విధి
వచనములలో దేవతలకు విగ్రహాదులు చెప్పఁబడకు
న్నను, విధివాక్యములకు బలకరములగు మంత్రార్థవాద
వాదములలో నవి చెప్పఁబడినందున, నవి గ్రాహ్యములు.
కావున వారికి శరీరాదులును, నుత్తమఫలాభిలాషయుఁ
గలవు. కాన నుత్తమ కర్మములందును దహరాదిసగుణ
బ్రహ్మోపాసనమందును, శ్రవణాదినాధ్యమగు నిర్గుణ బ్రహ్మ
జ్ఞానమందును, దేవతలకు నధికారాంతరముగ యోగ్యత
లేదు. మఱియు, వారిలోఁగూడ మనుష్యులలోవలెఁ జా
తుర్వర్ణ్యవిభాగము గలదు. కనుకనే బృహస్పతి ప్రభృతులు
బ్రాహ్మణులనియు, ఇంద్రప్రభృతులు క్షత్రియులనియు,
మరుత్తులు వైశ్యులనియు, గంధర్వాదులు శూద్రులనియు,
స్మృతులం దచ్చటచ్చటఁ జెప్పఁబడియున్నది. జ్యోతిశాస్త్ర
ముగూడ దీని ననుకరించుచున్నది. బ్రాహ్మణక్షత్రియాదిజాతి,
యాయాజీవులయొక్క యదృష్ట (పూర్వకృత పుణ్యపాప)

విశేషముకాని, మనుష్యత్వాదిజాతివంటిది కాదు. ఒక జీవుఁడు బ్రాహ్మణ దంపతులకుఁ బుట్టినచో బ్రాహ్మణుఁడని వ్యవహరింపఁబడుచున్నాఁడు. అటులే క్షత్రియ వైశ్య శూద్రులు, కొన్ని హేతువులచే దమజాతిని మార్చుకొనినట్లు ప్రమాణములు గలవు. విశ్వామిత్రుఁడు, దేవాపి, రాజకుల మం దుదయించి రాజ్యము నడఁచి రాజర్షులయి, తపో మహిమచే బ్రహ్మర్షులయినట్లు భారతము చెప్పుచున్నది. కనుక బ్రాహ్మణత్వ మనునది కేవలము జన్మమువలనఁ గలిగి నదిగాక, సత్కర్మములవలనఁగూడఁ గలుగవచ్చు ననుటకు నిదర్శనములు గలవు. అటులే దేవతలుకూఁ బ్రాహ్మణాది దంపతులకు జన్మింపకున్న, నసూక్ష్మరూప బ్రాహ్మణత్వాది జాతి కలిగి యుండవచ్చును. ఇందులకుఁ బ్రమాణములు భగవద్గీతలు, భారత భాగవతములు, దేవతాధికరణముపై శ్రీభాష్యవ్యాఖ్యయు (శ్రుతప్రకాశాచార్యకృతము), దాని లోనుదాహృతములగు శ్రుతి న్యాయాదులు. —

౧౬. శూద్రులు.

శూద్రులు మనుష్యజాతివారైనను, వేదోక్తోపనయనాది సంస్కారములు వారికి లేవు, గాన నాజ్ఞానమందు వారి కధికారములేదని సూత్రకారులు, భాష్యకారులు, నిర్ణయించిరి. కానియిది సామాన్యనియమము. —విదుర

సూతాదులగు సిద్ధుల కిది వర్తింపదని శంకరాభిప్రాయము.—మఱియు సంవర్గవిద్య శూద్రున కుపదేశింపఁబడినట్లు ఛాందోగ్యోపనిషత్తులో నున్నదిగాని, దానియందు మాత్రమధికార ముండవచ్చు నేమోయని శంకరులు వ్యాసి,సూత్రకారులుమాత్రము శూద్రశబ్దమునకు రూఢిఁ పరిత్యజించి యోగము నంగీకరించి రనియు, వ్యాసిరి. ఛాందోగ్యములో సత్యకామజాబాలునియొక్క జాతిసత్యము పలుకుటనుబట్టి బ్రాహ్మణజాతి యని నిర్ణయింపఁబడినది. అది జాతి విభాగము గుణకర్మములపలనఁ గలుగుటను గీతాభాగవతవాక్యములను బలపఱుచుచున్నది. వానిని ముందుఁ జూడనగు. కాని యేకారణముచేతనో గుణకర్మములకంటె జాతిమాత్రమే ప్రకృతవర్ణ విభాగమున కాధారము. పంచాక్షరీ నారాయణాష్టాక్షరీ మంత్రములు వేదోక్తములయినను నవి యాచండాలాంతము నుపదేశింపఁబడుచున్నవి. భగవద్గీతా భాగవత సూతసంహితాదులలో శ్రుతుల విచారము మెండుగనున్నది. అవి స్త్రీ శూద్రద్విజబంధువులకుఁ గూడ నుపాదేయములు.

౧౭. వేదనిత్యత్వము.

వేదకాలములోనున్న నరులు పంచజనులని (Fifth Race) ఋగ్వేదములోనున్నది. వేదము సృష్టిమొదలు

ప్రళయమునఅకునుండు నాకాశమువలె సాపేక్షిక నిత్యముకాని, యీశ్వరునివలె సర్వదా నిత్యము కాదు. వేద శబ్దము నిత్యముకాని, వైయాకరణులు చెప్పుస్ఫోటము నిత్యముగావనికూడ శంకరులు శ్రుతియుక్తి ఘంజములతో స్థాపించిరి. ఇది రామానుజమధ్వాదులకుగూడ సమ్మతమే. ప్రతిసృష్టిలోను వేదము శిష్టులచే దిద్దివ్యాపింపఁజేయఁబడుననియుఁ, బ్రతిద్వాపరాంతమున వ్యాసులచే విభజనము చేయఁబడుననియుఁ బురాణాదిప్రసిద్ధము. "యుగాంతేఽంతర్హితాన్ వేదాన్, సేతిహాసాన్ మహర్షయః, లేభిరేతపసాపూర్వం, అనుజ్ఞాతాః స్వయంభువా" అను భారతశ్లోకము నరయనగు. వేదార్థము సనాతనమునియు, వానిని బోధించుశబ్దము సాపేక్షికనిత్యమునియుఁ దేలును. ఇప్పుడు ప్రచారములోనున్న వేదములు 5000 సంవత్సరములక్రిందటి వ్యాసులచే విభజనముచేయఁబడినవి. అంతకుఁ బూర్వ మెట్లున్నవో తెలియదు. పూర్వయుగములలోనున్న గ్రంథము లిప్పుడు లేవు. మఱియు శబ్దము నిత్యమనిన, ఆకృతిలేకజాతి (archtypes)ని బోధించునది నిత్యముగాని వ్యక్తినిబోధించునది కాదని శంకర మతము. వేదవిభాగములు ద్వాదశస్కంధములోను మత్కృతవిద్యారణ్యచరిత్రములోను జూడనగు.

౨౧. ఋషికోటులు, వారిన్యాసాంశములు.

సగుణనిర్గుణ బ్రహ్మ సాక్షాత్కారులగు బ్రహ్మర్షులు, ప్రారబ్ధశరీరములు విడిచినవెంటనే మఱి కొని బొందుదురు. కాని కొందఱు దేవతలు, ఋషులు, బ్రహ్మ సాక్షాత్కారము గలిగిన పిదప, వారిశరీరములు పోయినతర్వాత, మఱికొన్ని శరీరములను బొంది, ప్రపంచమందు స్వనామాంకితమున్న ఋగ్యజుస్సామాథర్వ వేదేతిహాస పురాణములలోఁ జెప్పఁబడుచున్నది. అదియెట్లన: — బ్రహ్మాండమందు, అపాంతరామాఖ్యపురాణాది వేదప్రవర్తకుఁడుగనుండి, విష్ణునాజ్ఞలను ద్వాపరాదులయుగసంధియందుఁ గృష్ణద్వైపాయనుఁడుగఁబుట్టి వేదములను దిరిగి ప్రవర్తింపఁజేసెను. వసిష్ఠుపుత్రుఁడు బ్రహ్మానుసపుత్రుఁడయ్యెను, సిబిచక్రవర్తిశాపములనఁ బూర్వదేహమును గోలుపోయి, బ్రహ్మజ్ఞుఁడై మిత్రావరుణులకు మానసపుత్రుఁడయ్యెను. భృగ్వాదిఋషులు బ్రహ్మానుసపుత్రులయ్యెను, నగుణదేవయజ్ఞమందుఁ దిరిగిపుట్టిరి. వీనిపుత్రులు మాఱులుకూడ బ్రహ్మానుసపుత్రులయ్యెను, వీరందఱికి వరమిచ్చి వారికిఁగుమారనామధేయమిడఁబుట్టిరి. ఇట్లే వసిష్ఠనారదాదులుగూడఁ గొన్నికొన్ని కారణములచేఁ బూర్వదేహములనువదలి దేహాంతరములనుబొందినట్లుకన్పట్టుచున్నది. వీరిలోఁగొందఱు పూర్వదేహముపోయిన తర్వాత

నింకొకశరీరమునుధరించుచున్నాడు. మఱికొందఱు పూర్వదేహముండఁగనే, యోగప్రభావముచే ననేకవిధశరీరములను ధరించుచున్నారు. వీరందఱకు సకల వేదార్థములు భాగవతులచే దెలియును. ఈయైశ్వర్యములు ప్రపంచరక్షణార్థమై పరమేశ్వరునిచే నియమింపఁబడిన వేఱువేఱ నానావ్యష్ట్యధికారములు కలవారైయున్నందున, నాయధికారము సమాప్తినొందుటకు నాశరీరముతోడ గాని యితరశరీరములతోడ గాని, తనయధికారమును నడుపుచుందురు. శరీరేంద్రియములకు హేతువగు ప్రకృతిని స్వాధీనపఱచుకొనుటచే నొక దేహమునుండి మఱియొక దేహమునకు, నొకగతినుండి మఱియొకగతికిఁ బోయినప్పుడు, స్వేచ్ఛతోడ బోవుదురు. అనేకశరీరములను క్రమముగ నైనను, లేక నేకకాలమున నైనను సృజించి, వానియందుఁ దమజీవైతన్యమును ప్రవేశపెట్టుదురు. వీరు, సులభులలె, జాతి స్మరులు గాను వీరయన వీరికి మొదట నుపక్రమించఁబడిన కర్మశేషము విదేహాద్యవస్థలకు నుండును. ఈయధికారములు ననుభవించుచుండఁగ, వీరు జీవన్ముక్తులయినను, నా యధికారానంతరము విదేహముక్తులగుదురు. వీరి కిట్టిమహాపదవి, యీకల్పమున గలుగుటకుఁ బూర్వకల్పమందు వీరు చేసిన యత్కృష్ట పుణ్యకర్మాది విశేషములు పూర్వమునఁ జెప్పియుం

టిమిగన. వీరికిని సామాన్యజీవన్ముక్తులకును సహా స్రాంశమువారయున్నది. వీరు కేవల లోకోపకారార్థము సృష్టిస్థితి సంహారకార్యములందుఁ బరమేశ్వరునకు సహా యము చేయుచున్నారు. ఇట్టివారిలో 37 గురుదేవతలను నష్టచేష్టలోఁ ద్వైస్త్రీయస్తుతివర్ణించినది. వారెవరన:—

అగ్ని, ప్రజాపతి, సోముఁడు, సూర్యుఁడు, బుధుఁడు, బృహస్పతి, దేవాసురులు, పితరులు, అర్యముఁడు, భగుఁడు, సవిత, త్వష్ట, వాయువు, ఇంద్రాగ్ని, పౌర్ణమాసి, మిత్రుఁడు, ఇం ద్రుఁడు, ప్రజాపతి, ఆపః (సరణుఁడు), బ్రహ్మ (పుణ్య కీర్తిని గోరుచాఁడు), విష్ణువు, వసువు, ఇంద్రుఁడు, అజుఁడు, అహిర్బుధ్న్యుఁడు, పూషుఁడు, అశ్వినులిర్వురు, యముఁడు, అమావాస్య, చంద్రుఁడు, అహోరాత్రులు, ఉషానక్తంబు, సూర్యుఁడు, అదితి, విష్ణువు. వీరిలోఁ గొందఱు జీవుల కర్మా నుసారముగ సుఖదుఃఖముల నిత్తురు, కొందఱు వేరువిధముల సృష్టిస్థితిలయకర్మములను జేయుదురు. రాజోద్యోగస్థుల వలె నీశ్వర నియుక్తములగు వ్యాపారములు సతిబాగ్రత్తతోఁ జేయుదురు. ఇట్లు బద్ధజీవులకు జ్ఞానోపదేశము నిమిత్తము సిద్ధేశులగు ఋషులు గుప్తవేషములతోఁ సంచరింతు రని శ్రీభాగవతమందలి చిత్రకేతూపాఖ్యానములో (6-స్క-o. 15 అ.) నున్నది. వారెవరన:—

"సనత్కుమారులు, నారదుఁడు. ఋభు, ఆంగిరసుఁడు, దేవలుఁడు, అసితుఁడు, అపాంతరతముఁడు, వ్యాసులు, మార్కండేయుఁడు, గౌతముఁడు, వసిష్ఠుఁడు, భగవంతులగు పరశురాములు, కపిలుఁడు, బాదరాయణి (ణుఁడు), రోమశుఁడు, చ్యవనుఁడు, దత్తుఁడు, పతంజలి, పరాశరుఁడు, మైత్రేయుఁడు, భరద్వాజుఁడు, వారుణి, దేవశిరాబోధ్యుఁడు, పంచశిఖుఁడు, హిరణ్యనాభుఁడు, కౌసల్యుఁడు, శ్రుతదేవుఁడు, ఋతధ్వజుఁడు. ఈమహాత్ములు వ్యాపారము లోకులకు సుఖమును గలుగఁజేయుటయే. ఇట్టి జ్ఞానోపదేష్టలగు దేవతలు, ఋషులును, గలరని, బృహదారణ్యకములోనుగాఁగల వేదములందును, విష్ణుపురాణసూతసంహితాద్యార్ష గ్రంథములందును, నున్నది. పితృయాన దేవయానములలో నుండు నాధికారికులగు రెక్కలేల పితృదేవతలు, రెక్కలేల మునులు, భూలోకములోఁ గర్మజ్ఞానాభివృద్ధికొఱకుఁ బుట్టుచున్నారని విష్ణుపురాణములోను, యాజ్ఞవల్క్యస్మృతిలోను, నున్నది. నిర్గుణబ్రహ్మజ్ఞాన సగుణబ్రహ్మోపాసకులు ముక్తిఁ బొందిన పిదప, లోకోపకారార్థము సర్వలోకములందు సంచరించుచుఁ దమయనుభవమును జనులకు వెల్లడిఁజేయుచు వారిని భవసాగరమునుండి తరింపఁజేయుదురని త్రైత్తిరీయభృగువల్లిలోఁగూడ నున్నది. భగవంతులగు మహావిష్ణువుగూడ శ్రీరామ

కృష్ణాద్యవతారముల నెత్తి ధర్మసంస్థాపనము చేయుదు రని శ్రుతిస్మృతిప్రసిద్ధము. శ్రీమహావిష్ణువు సనాతనర్షి యగు నారాయణావతారమెత్తి హిమవత్పర్వతదక్షిణ పార్శ్వమందున్న బదరికాశ్రమమందు లోకహితార్థమై యీ కల్పాంతమునఱకుఁ దపస్సుచేయుచున్నట్లు భారత భాగవత ప్రసిద్ధము. ఆయాశ్రమముసకుఁ జేరువను త్తర ముఁ శంబళగ్రామమనియు, కలాపగ్రామమనియు, రెండు ఋషివాటికలు గలవు. వానిలోనున్న ఋషులకుఁ లోక రక్షణార్థము తపస్సుచేయుచున్నారు. వారిలోనిర్వఱు సూర్యసోమవంశస్థులగుమరు దేవాపియను మహానీయులు రాజన్యులయి కలాప గ్రామములో నుండిరి. వారి తపోమహిమచే నిష్పుడు బ్రహ్మర్షులయి యున్నారు. వారి వలన రాఁబోవు కృతయుగసృష్టిధర్మములు ప్రవర్తింపఁ బడును. దానికిఁ గావలయు యత్నమిప్పటినుండి చేయు చున్నారు. ఈవిషయములో భాగవత విష్ణు కల్కిపురాణ ములు ప్రమాణములు. శ్రీకృష్ణపరాశరులనాఱోచ్చి ష్యులయినట్టియు, భగవద్వ్యాససమానులనగు మైత్రేయర్షి సనాతనధర్మమునరసి కలియుగంబున జగద్గురు పదంబు నధిష్ఠించియున్నట్లు విష్ణుపురాణ భాగవతములు చెప్పుచున్నవి. వారియాశ్రమముహిమవత్పర్వతమున కుత్త రమని వారి శిష్యులు సెలవిచ్చిరి. మరుదేవాపిఋషులు

దివ్యజ్ఞానసమాజము నీలోకమున స్థాపించి బ్రహ్మజ్ఞాన మును వెల్లడిచేయుచు ధర్మసంస్థాపనముం జేయుచు న్నారు. ఋషులలోఁ గొందఱు బ్రహ్మలోకాదై శ్వర్య ముల నపేక్షించినచో నాయైశ్వర్యములనొంది యాలో కములందు సత్సంగమాదులచే వానియందు విరక్తి యుఁగలయి జ్ఞానమునొంది కైవల్యమునుబొందుదురు.

౧౯. ఆఋషులు, వారివర్యలు.

ఋషులలోఁ గొందఱు బ్రహ్మయొక్క మానస పుత్రులై యున్నారు. శ్లో. 'మరీచి రత్రిర్భగవాఁ అంగి రాఃపులహాఃక్రతుఃపులస్త్యశ్చ వసిష్ఠశ్చప్రేతే బ్రహ్మణ స్సుతాఃఁ అని హరివంశములోని సప్తమాధ్యాయ గతాష్టమశ్లోకమును,శ్లో. 'మరీచి రత్ర్యంగిరసౌపుల స్త్యం పులహంక్రతుం, ప్రచేతసంవసిష్ఠంచ భృగుం నారదమే నచ. పతీఁ ప్రజానాం అసృజత్ మహర్షీ నాదితో దశ,' అనుమనుస్మృతి ప్రథమాధ్యాయగతశ్లోకమును, నీయర్థమును జెప్పుచున్నవి. సనకసనందనాదులుకూడ బ్రహ్మవలనఁ బుట్టినారని పురాణములందుఁ జెప్పఁబడి యుండుటయేగాక బృహదారణ్యప్రథమాధ్యాయ చతుర్థ బ్రాహ్మణమునందు 'సైషా బ్రహ్మణోతిసృష్టిఃఁ అనునాఱవ

వాక్యమునందు సనకాదుల సృష్టి బ్రహ్మావలననయినదని
సంగ రామానుజభాష్యములో స్పష్టముచేయబడియున్నది. శంకర
భాష్యమును విమర్శించినను నీయర్థము సంభవముగాఁ గన
పడ్చినట్లు తోఁచుచున్నది. ఈఋషులలో మొదటి నుదీ
చ్యాదిఋషులు ప్రాయశః ప్రవృత్తి ధర్మమును, అనఁగా
స్వర్గాద్యనుభవాది సామాన్యధర్మమును, బ్రవర్తింపఁ జేసిరని
యు, రెండవ 'సనకసనందనాది ఋషులు నివృత్తి ధర్మ
మును, అనఁగా నాత్మజ్ఞానఁగూర్చుటవలన విశేషధర్మమును,
బ్రవర్తింపఁ జేసిరనియు, గీతాభాష్యారంభగ్రంథమునందు
శంకరులు స్పష్టపరి. మఱికొందఱు ఋషులు పూర్వోక్తమరీ
చ్యాది ఋషులయొక్క సంతతి వారైయున్నారు. వారు
పరాశర వేదవ్యాసవసిష్ఠాత్రేయ ప్రభృతులు. వీరలందఱు
కూడఁ దమ తపఃప్రభావముచే హిరణ్యగర్భునిచేఁ బ్రకటి
తములుకాకయున్న వేదములనొక్క సుంస్కృతబ్రహ్మణ భా
గముల నధ్యయనము లేకయే గ్రహించి లోఁ బులోఁ బ్ర
కటించిరి. ఇదియే ఋషిశ్వము. "యుగాంతేంతర్హితాన్
వేదాన్ సేతిహాసాన్ మహర్షయః, లేభిరే తపసా పూర్వం
అనుజ్ఞాతాస్స్వయంభువా" అను స్మృతి వచనమిందుకుఁ
బ్రమాణము. వేదములందుఁ బ్రతిపాదింపఁబడిన నామధే
యములు గల మను, వసిష్ఠ, యాజ్ఞవల్క్య, పారాశర్య,
జనక, అజాతశత్రుప్రభృతులు, అధికారికపురుషులు. వీరు

ప్రవాహనిత్యులుగాఁ బ్రతికల్పమునందు జన్మించి పరమేశ్వరానుగ్రహముగా ధర్మజ్ఞానములను లోకములందుఁ బ్రవర్తింపఁ జేయుచున్నారు. వీరిలోఁ గొందఱుసిష్ట సనకాదులు శాపాదులచేఁ బూర్వదేహములను విడిచి, ఊర్ధ్వశ్వేతులందు సమానసామసూపములతో జన్మించి పూర్వమునలె ధర్మజ్ఞానములను ప్రవర్తింపఁ జేయుచున్నారని, 3.3.32 యావదధికారసూత్రభాష్యమునందు వ్రాయఁబడియున్నది. రెండవతెరగటి ఋషులలో శిక్షకులాశ్రమాదులు, బ్రహ్మణపురుషులకు బ్రాహ్మణస్త్రీలయం దవతరించిరను, వ్యాసాదులు జాత్యంతరస్త్రీలయం దవతరించిరను, ఉత్పత్తి ప్రళయములఁ బ్రాహ్మణత్వము కలవారుగానే స్మృతీతిహాసపురాణములందు వ్యవహరింపఁబడుచున్నారు. మనుదేవాపి విశ్వామిత్రాదిఋషులు, ఉత్పత్తి మొదలుకొని క్షత్రియజాతిలోనుండిరను, వసిష్ఠవిశేషముచేత నంతర్గతమైన బ్రాహ్మణత్వమును బహిర్గతముగాఁజేసి బ్రహ్మర్షులై యున్నారు. కావున బ్రాహ్మణత్వమునునది యదృష్టవిశేషసంయోగమే కాని కేవలజాతిగాదు. ఈయర్థము దేవతాధికరణములోని "తదుపర్యపి బాదరాయణ స్సంభవాత్," అను సూత్రమునకు రామానుజభాష్యవ్యాఖ్యాన శ్రుతప్రకాశికలో సయుక్తికముగా వ్రాయఁబడియున్నది.వీరందఱు నాధికారికపురుషులని యావదధికార సూత్రభాష్యములోఁ

జెప్పియున్నారు. ఆధికారికులనఁగా లోకమునందు సామాన్యనిశేషరూపధర్మస్వీయప్రవర్తనార్థమై పరమేశ్వరునిచే నియమింపఁబడినవారు. వీరలాయాకాలములందు లోకులకు ధర్మజ్ఞానముల నుపదేశించుచు నిజరూపముతోఁగాని రూపాంతరములతోఁగాని పరమేశ్వరునివలె సంచరించుచున్నారు. పరమేశ్వరుఁడు శ్వేతద్వీపమందు నిజరూపముతో నారదాదులకుఁ దత్త్వోపదేశమును జేసిరని శాంతిపర్వనారాయణీయములోను, మత్స్యనరసింహకూర్మాదిరూపములతో నైనస్వీతాదులకు నుపదేశించిరని భారతభాగవతమత్స్యపురాణాదులయందును, జెప్పఁబడియున్నది. అట్టులే నారదాదులుఁగూడ లోకులకు ధర్మజ్ఞానములను నిజరూపముతోను రూపాంతరములతోను,నుపదేశించుచు సంచరించుచుందురు. ఈయర్థము శ్రీభాగవత షష్ఠస్కంధ 15- అధ్యాయములో, శ్లో ''క్వాయుష్మాంజ్ఞానసంపన్నో మహిష్ఠశ్చ మహీయసాం, అవధూతేన వేషేణ గూఢావివసమాగతో.చరంతిహ్యవనేనాకామంబ్రహ్మాణభగవత్ప్రియాఃమాదృశాంగ్రామ్యబుద్ధీనాం బోధాయోన్మత్తలింగినః. కువాయో నారదబుధ్ధురంగిదాదేసలోసితః'' (6-15-15) ఇత్యాది శ్లోకములును, దశమస్కంధ 3-వ యధ్యాయమునందు, శ్లో. ''మహాద్విచలనం నృణాం మాదృశాం దీనచేతసాం, నిశ్రేయసాయ భగవన్ నాన్యత్

ధాకల్పతే క్వచిత్." అని గర్గమహర్షి నిగూఢార్థ నందునిచేఁ జెప్పఁబడిన శ్లోకమును, బ్రతిపాదించుచున్నవి. నారదసన త్కుమారాది దేవర్షులును యాజ్ఞవల్క్య భృగుశ్వేత కేతుప్రభృతి బ్రహ్మర్షులును, జనకాజాతశత్రు ప్రవాహ ణాది రాజర్షులును, సధికారస్థానములయందుండి, ధర్మ జ్ఞాన ప్రవచనపరులై యున్నారు. బృహదారణ్య ఛాన్దో గ్యాదివేదాంతములు, భృగుయాజ్ఞవల్క్యాదులు బ్రహ్మ జ్ఞాన ప్రవర్తకులైనట్లును, పరాశరస్మృతి ప్రథమాధ్యాయ 15-వ శ్లోకము, దాని వ్యాఖ్యయు, వసిష్ఠగర్గనారదాదులు ధర్మశాస్త్రప్రవర్తకులైనట్లును జెప్పుచున్నవి. ధర్మజ్ఞాన ప్రవర్తనాధికారమందు నియుక్తులైన పూర్వోక్తమహా ర్షులు ప్రతికల్పమునందు నావిర్భవించి సమాన నామ రూప వ్యాపారములు గలవారై యుండుటవలననే యనాదిసిద్ధములైన పదములయందు వీరినామధేయ ములు కూర్పఁబడి, వారిచే జరిగింపఁబడిన వ్యాపారములు ప్రతిపాదింపఁ బడియున్నవి దేవతాధికరణములోని 'శబ్ద ఇతిచేన్నాతఃప్రభావాత్ ప్రత్యక్షానుమానాభ్యాం' అను సూత్రభాష్యమునందు, ఇంద్రాదిదేవతానాచక శబ్దములు జాతివాచకములుగాని, వ్యక్తివాచకములుగావు; వ్యక్తివా చకములైనచో దత్తదవ్యక్తి వినాశానంతరము, తత్త ద్వాచకములగు నింద్రాదిశబ్దములర్థశూన్యములై యప్ర

మాణములగునని, నిరూపింపఁ బడియున్నది. ఇది యుక్త మే; లోకమునందు దేవదత్తుఁడను వానికిఁ గుమారుఁడు కలిగినపుడు వానికి యజ్ఞదత్తుఁడని నామమునుంచుదురు. యజ్ఞదత్తుఁడుండుటకు నామమస్థిరమైయున్నవాని మరణాంతర మానామమస్థిరత్వమునుగును గదా! ఈన్యాయముచేతనే వేదములయందుఁ గల ఋషివాచకశబ్దములు గూడ జాతివాచకములే యని నిశ్చయింపవచ్చును. ఛాన్దోగ్యములోని 'సద్విద్య' 'భూమవిద్య', కఠవల్లిలోని నాచికేతవిద్య', తైత్తిరీయములోని 'భార్గవీవిద్య', బృహదారణ్యకములోని 'అక్షరవిద్యా' ప్రభృతివిద్యలు, నిర్గుణవిద్యలనఁబడును. వీనినిఁ బ్రకటింపఁజేసిన యుద్దాలకశ్వేతకేతులు సనత్కుమారనారదులు బృహత్యుషనశ్చికేతులు, భృగువరుణులు, జనకయాజ్ఞవల్క్యాదులు నిర్గుణవిద్యానిష్ణులనియు, అక్షరవిద్య, దహరవిద్య, శాండిల్యవిద్య, పంచాగ్నివిద్య, మొదలగు సగుణవిద్యలను ప్రవర్తింపఁజేసిన పిప్పలాదమోపకోసలాదులు సగుణవిద్యానిష్ణులనియు, నిర్ణయింపఁ దగియున్నది. దహరవిద్యారంభమందుఁ బ్రజాపతి యావిద్యను ప్రవర్తింపఁజేసి నట్లగపడకపోయినను, దహరవిద్యాశేషమైన ప్రజాపతివిద్యయందుఁ బ్రజాపతి ప్రవర్తకుఁడని హెలియఁబడుచున్నందున దహరవిద్య ప్రజాపతిచేతనే ప్రవర్తింపఁజేయఁబడినదని నిశ్చయింపఁ దగియున్నది. వీరిలో

శ్వేతకేతువు నిర్గుణసద్విద్యయందును, సగుణపంచాగ్ని విద్యయందును, బ్రవర్తకుఁడైనట్లు కనఁబడుచున్నను, సగుణవిద్య, నిర్గుణవిద్యాప్రాప్తికి సాధనమైనందున ముందుగా సగుణమనుష్ఠించి తర్వాతనిర్గుణవిద్యానిష్ఠుఁడైనట్లు చెప్పిన విరోధము లేదు. శ్లో.'నిర్విశేషం పరం బ్రహ్మ నాశ్రిత్యస్త మనీశ్వరాఃయేనుందాఁ తేనుకంప్యం తేసవిశేషనిరూపణైఃవశీకృ తేమనస్యేసంసగుణబ్రహ్మసేవనాత్,తదేవావిభవేత్ సాక్షాదపేతోపాధికల్పనం'అని కల్పతరువులో సగుణవిద్య నిర్గుణవిద్యాప్రాప్తికి సాధనమనిన్యాయఁబడియున్నది.సత్యసంకల్పత్వాదులు, అస్థూలత్వాదిసత్యత్వాదులు నిరూపకధర్మములు. వీనినుపసంహారించుకొని చేయఁబడు నుపాసనము నిర్గుణవిద్యయనఁబడును. వీనిని, సత్యకామత్వ, సత్యసంకల్పత్వాదినిరూపిత నిరూపవిశేషణములను, నుపసంహరించుకొనిచేయఁబడు నుపాసనము సగుణవిద్యయనఁబడును. నిర్గుణబ్రహ్మనిష్ఠులైన శ్రీశుక, వైశంపాయన, యాజ్ఞవల్క్య ప్రభృతులు తత్త్వజ్ఞానమును, పరీక్షిత్, జనమేజయ, జనకాదులకు నిశ్రేయకముగ నుపదేశించినందున, వీరికిపరిహితాచరణమే యవశ్యమని యభిప్రాయము కల్గియున్నట్లు కనఁబడుచున్నది. కాణ్వనేగి. 12అ.3-4'యేత్వక్షరమనిర్దేశ్యమను శ్లోకములందు, అక్షర బ్రహ్మోపాసకులకు ''సర్వభూతహితే రతాఃఅను విశేషణ మియ్యఁబడి

యున్నది. హితమునఁగాఁ దత్కాలమందుఁ గటువుగానుండి యుత్తరకాలమందు సుఖకరమైనది. నిర్గుణనిష్ఠులు సర్వ భూతహితపరులై యుండుట స్వభావము. "అమానిత్వాది"గుణములు, ఆచరించువుఁడఁ బ్రయత్నసంపాద్యములై నందున సాధనములనియు, నాసూఁతులకున ప్రయత్నసిద్ధములయినందున స్వభావములనియు, మధుసూదనస్వామివారు గీతోపోద్ఘాతములోఁ జెప్పియున్నారు. కావున సాధనమైన సగుణవిద్య సనుష్ఠించువారును సాధ్యమయిన నిర్గుణవిద్య సనుష్ఠించువారును బరహితాచరణములగువారలై యుండుట యాసశ్యకము. గీ. (18-63-69.శ్లో. "య ఇదం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి, భక్తిం మయిపరాం కృత్వా మామేవైష్యత్యసంశయః. నచతస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః, భవితానచమేతస్మాదన్యః ప్రియతరో భువి." అను వచనములయందు భగవత్ప్రాప్తిజ్ఞానము నుపదేశించుటయే భగవదనుగ్రహసంపాదక కృత్యముల లోను శ్రేష్ఠోత్తమమనియు, నట్లుపదేశించువారలే యత్యంతభగవదనుగ్రహపాత్రు లగుదురనియు, సతివిశదముగాఁ జెప్పఁబడియున్నది. కావున సజ్జనులైన వారు యథాశక్తి పరహితాచరణపరులై యుందురుగాక (ఇది బల్లారిలో 1914-సం॥ ఆగష్టు నెలలో జరిగిన దివ్యజ్ఞానసభయందు నేనిచ్చిన యుపన్యాససంగ్రహము).

౧౪. శ్రీవరాహావతారము - జయవిజయులకు రాక్షసజన్మకర్మములు.

సృష్ట్యనంతర మీకల్పాదియందు హరికల్పాది యందు హరి శ్వేతవరాహావతారమెత్తి హిరణ్యాక్షుని సంహరించి భూమిని నీటినుండి యెత్తెను. వరాహదేహము యజ్ఞస్వరూపముగ వర్ణింపబడెను. యజ్ఞవరాహమూర్తి చరమోపదేశ మీతనిచే వరాహపురాణములో నున్నది:—'స్థితేమనసి సుస్థాస్థే శరీరేసతి యోనరః, ధాతు సామ్యస్థితే స్మ్మర్తా విశ్వరూపంచమాంనిజం. తతస్త్యక్త్వా యమాణం తు కాష్ఠపాషాణసన్నిభం, అహం స్మ్మరామి మద్భక్తం నయామి పరమాం గతిం'. శ్రీరామకృష్ణచరమోపదేశములతో దీని నమన్వింపనలయు. అనంతరము హిరణ్యాక్షహిరణ్యకశిపులగు రాక్షసోదరుల పూర్వజన్మము వర్ణింపబడినది. వారుభగవల్లోకపాలకులగు జయవిజయులు. సనకాదులగు బ్రహ్మపుత్రులను వైకుంఠపురమునకు బోనీయకుండిన హేతువున వారిశాపముచే జయవిజయులసురయోనులందు మూడుజన్మముల హిరణ్యాక్షహిరణ్యకశిపు, రావణకుంభకర్ణశిశుపాలదంతవక్త్రులను, వరుసగా బుట్టి హరిచే హతులయిహరిని గ్రహమును,ముక్తినొందిరి. ఈకథనలనం దెలియదగిన దేమన:— భగవత్సేవకులుసయితము బ్రహ్మవేత్తలనసమానించినచో దుర్లభనొందుదురు గాన బ్రహ్మవిదపచారము

సర్వవిధములఁ బరిత్యాజ్యము. భగవద్భక్తులను నిష్కారణము శపించుటచే సనకాదులు ప్రహ్లాదుఁడగ నసురయోని యందుఁ బుట్టి తండ్రిచే జేయఁబడిన యష్టకష్టములం బడసెను. కాన భాగవతాచారము సర్వవిధములఁ ద్యాజ్యమని యుఁ దెలియఁగను. జయవిజయులు ద్వేషభక్తి మూఁడుజన్మములందుఁ గలిగి తదనంతరము హరిసాయుజ్యము నొందిరి. ఏల యన ; జయవిజయులు, సకామభక్తులు సనకసనందనాదులు నిష్కామభక్తులు. హిరణ్యాక్షు, హిరణ్యకశిపులు జన్మమందు వరాహనృసింహరూపమొందిన భగవంతునిచే మడిసిరను, మున్నీ బొందక రావణకుంభకర్ణులుగఁ బుట్టి త్రేతాజన్మమందు శ్రీరామరూపుఁడగు భగవంతునిచేఁజంపఁబడిరను మున్నిబొందక మరిగ శిశుపాలదంతవక్త్రులుగఁబుట్టి శ్రీకృష్ణులగుభగవంతులచేఁజంపఁబడి, సాయుజ్యము నొందిరనట్లు చెప్పఁబడినది భగవంతునిచే మృతినొందినవానికి ముక్తి యవశ్యము గలుగవలసియుండఁగ ప్రథమద్వితీయజన్మములలో వారికి ముక్తి లేకుండుటకును మూఁడవజన్మాంతమందు ముక్తి గలుగుటకును సంశయింపఁబడగు. ప్రథమజన్మమందు భగవంతునిచే మృతినొందినను వరాహనృసింహరూపములందు, హిరణ్యాక్షహిరణ్యకశిపులకుభగవత్ప్రతిపక్షులేకుండెను కాన వారికి ముక్తి లేకున్నను భగవత్కృతమృతి యఁగుపుణ్యప్ర

భాసముచే నారు కారణకుంభకర్ణులుగ జన్మ మొంది వై
లో క్యాధిపసంపదనుబొందిరను శ్రీరామచంద్రులచే మృతి
నొందినపుడు మూడశ్రీరాములు భగవంతుడనుజ్ఞానము
వారికిలేకుండను. తర్వాత నాపుణ్యప్రభావముచే సకల
రాజవంశోత్కృష్టమగుచేది (సూరిత్=Surat) రాజవంశ
మందు ప్రభాపైశ్వర్యసంతులయి వారు శిశుపాలదంత
వక్త్రులుగ బుట్టిరి. శ్రీకృష్ణరూపముతో నున్న భగవం
తుండు పీతాంబరధారీత్యాదిసకలభగవల్లక్షణప్రాకట్యము
గలిగియున్నందున నామూర్తియందు బూర్వవాసనా
సిద్ధమగుదీవ్రభక్తిచే నన్నానసభోజనాదిసమయము
లందు మూడ శ్రీకృష్ణభావనావిశేషముచే, శ్రీకృష్ణప్ర
యుక్తములగుచక్రగదలచే మృతి నొందినపుడు, ద్వే
షాదిదోషములు నశించి కేవలశ్రీకృష్ణరూపమందు భగవ
త్ప్రీతిపట్ల గలిగి ప్రేమభక్తిపరాశులయి యుండిరి గాన
వారియొక్క చక్రగదాహతిచే సాయుజ్యముక్తి సిద్ధించె
నని పరాశరులయభిప్రాయము (విష్ణుపురాణ-4-అం-౯-
అ). దానిని భాగవత మనుసరించుచున్నది. ''జన్మత్ర
యానుగుణితనైరసంరబ్ధయా ధియా, ధ్యాయం స్తన్మయ
తాం నీతో భావోహి భవకారణం' (భా10-74-47.శ్లో.)

''మధుభైత్యాంతకుమీఁదిమత్సరమునఁ
మత్తిల్లి జన్మత్రయా

వధి నేప్రొద్దుఁ దదీయరూపగుణది
వ్యధ్యానపారీణధీ
నిధి యూటఁ శిశుపాలభూవిభుఁడు:దా
నిర్ధూతసర్వాఘుఁడై
విధిరుద్రాదుల కందరానిపదవిఁ
వే పొందె నుర్వీశ్వరా".

ఆంధ్రభా. 10. 799.

ఇందుచే సమ్యగ్భక్తినుఁన భగవత్తత్త్వజ్ఞాన మోక్షములవశ్యము గలుగునని తేలును. శ్రీకృష్ణచైతన్యులును వారియనుయాయులును గూడ నట్లే తలంచిరి. ఈవిషయము లోనివిశేషములు దశమస్కంధసారములో వివరింపఁబడుచు. మఱియు నరనారాయణులే కృష్ణార్జునులుగ నవతరించి భూభారమును దొలఁగించిరని వర్ణింపఁబడినది:—

"తావిమౌ వై భగవతో హరేరంశావిహాగతౌ,
భారస్యహాయుచ భువః కృష్ణౌయదుకులూద్వహౌ".

(4-1-59)

మఱియు నరనారాయణావతారమందుఁ దమవైరాగ్యమును భంగపఱుపవచ్చిన రంభాద్యప్సరసల కాతిథ్యాది

గౌరవములు చేయుటచేఁ గామక్రోధజయమును గనుపఱిచి నట్లు,నిష్కారణముగ జయవిజయుల నాగ్రహించి శపించిన సనకాదుల కాతిథ్యాది సత్కారములొసంగి తేనియలొలుకు మాటలతోఁ బ్రశంసించుటచేఁ గోపజయ మిక్కడ భగవంతు లగపఱిచిరి. మఱియు లక్ష్మీశాపమువలనను, సనకాదులలో సంతర్యామిగ నుండిన భగవంతుని శాపము వలనను, జయవిజయులకు గాఢసజన్మము వచ్చినట్లుగూడ భగవంతులు సనకాదులతో నెలవిచ్చిరి. సనకాదులు తమ నడతకు సిగ్గుపడిరి. భగవన్న్యాయ మట్టిమహాత్ములకుఁ గూడ దురత్యయము.

౨౧. కపిలగీత.

ప్రథమమనునగుస్వాయంభువమనువుచేఁ జేయఁబడిన సృష్టియందు నామనుపుత్రికయగు దేవహూతినిఁ గర్దమ ప్రజాపతి పరిణయమాడి యామెవలనఁ దొమ్మిదికొమరిత లను నొకకొడుకును గనెను. ఆకొమరుఁడు భగవదవతార మగుకపిలమహర్షి. వారు తండ్రికిఁ బత్వోపదేశముఁ జేసి తల్లికి సాంఖ్యయోగభక్తినై రాగ్యముల నుపదేశించిముక్తిని బొందించిరి. వీనిలో భక్తియోగమాత్రము సంగ్రహిం పఁబడును.ఇతరవిషయములుగూడనమూల్యములు. వానిని

మూలమునఁ దెలియనగును. తల్లిదండ్రులుమొదలఁ గొడు
కులు జ్ఞానాధికు లైనపుడు వారినులను బోధసరియనగునని
యీ యుపాఖ్యానమునలనఁ దెలియనగు. భక్తిప్రకార
మేమన :—

"స్వభావగుణభేదమునం జేసి పురుషులయభిప్రాయ
భేదంబున భక్తియోగంబు బహుప్రకారములు నొప్పు.
ఎట్లంటిని, హింసనొండె దంభమునొండె మత్సరము
నొండె సంకల్పించి క్రోధియై భేదదర్శనమునఁ జేయఁబడు
త్రివిధభక్తియుఁ దామసమనంబడు. విషయములఁ గోరి
యొండె యశమునఁగోరియొండె ఐశ్వర్యమునఁ గోరియొండె
భేదబుద్ధితోఁ బ్రతిమాదులు సర్చించుట రాజసభక్తియనఁ
బరఁగి యిచ్చాభేదమునఁ ద్రివిధంబగు. పాపక్షయార్థం
బొండెఁబరమేశ్వరప్రీత్యర్థమొండె శాస్త్రానుసరణార్థమొండె
భేదమతిఁజేయంబడు త్రివిధభక్తియు నాత్వికమనంబ
రఁగు. ఈతొమ్మిదింటిలోఁ నుత్తరోత్తరంబు శ్రేయంబు.
మఱియు శ్రవణకీర్తనాది భేదమున నవవిధం బైన భక్తి
యోగము పూర్వోక్త నవభేదములం గుఱించిన నెనుబది
యొక్కండు భేదములయ్యెడు. ఇవి యెల్ల సగుణభక్తి
ప్రకారంబులు. సముద్రమునం గంగోదకంబునకుం బోలె
నాగుణములు విస్మంతన సర్వగుణాశ్రయుండైన నాపై
యవిచ్ఛిన్నముగ మనస్సునకుఁ బ్రసక్తిగలుగ ఫలాపేక్ష

యు భేదదర్శనంబునుం గానక ప్రవర్తించుట నిర్గుణభక్తి యోగమునకు లక్షణంబు. అట్టి నిర్గుణభక్తియోగంబుఁ గొన్నవారు సాలోక్యముఁగాని సమానైశ్వర్యముఁ గాని సామీప్యముఁగాని సాహప్యముఁగాని సాయుజ్యముఁ గాని యిత్తునన్నను మన్నేవాసక్తులై యభిలషింపరు. త్రిగుణములఁ బతిక్రమించి బ్రహ్మభావంబుఁ బడయ నుపాయంబైన యీయోగాంతికభక్తియోగం బియ్యది. ఫలాభిసంధిమాని యనుష్ఠించిన నిత్యనైమిత్తికకామ్యాత్మకస్వధర్మము, శ్రద్ధాసమన్వితంబై నిష్కామంబై యహింస్రం బైనపూజావిధానము, మదీయప్రతిమాదర్శనస్పర్శనపూజాస్తుతినమనాదికంబు, భూతములయెడ మద్భావనంబు, ధైర్యము, వైరాగ్యము, మహాత్ములయెడ బహుమానంబు, దీనులయెడ గారుణ్యం, బాత్మతుల్యులయెడ మిత్రత్వంబు, శమము, నియమము, మాధ్వాత్మికానుశ్రవణము, నామసంకీర్తన, మకుటిలశ్వ, మార్య సంగ, మసహంకారిము, మున్నగు భాగవతగుణములు సేవించినవాని పరిశుద్ధచిత్తము శ్రవణమాత్రమునఁ దత్క్షణంబ నన్నుఁ బొందు. వాతపైరితంబై గంధము వన నెలకొనుపువ్వులనుండి ఘ్రాణేంద్రియముం జేరుచందమున యోగరతంబై నిర్వికారంబైనచిత్త మాత్మఁజేరు. భూతాత్మఁడగు నేను సర్వభూతములలో నుండుదు.

ఇయ్యర్థంబెఱుంగక మస్త్యుఁడు ప్రతిమార్చనంబుఁ గావించు. సర్వభూతములలో నంతర్యామియైన నన్నీశ్వరుం డ్యజించి ప్రతిమలనర్చించిన నాపూజభస్మహోమతుల్యం బయ్యెడు. పరకాయముల వసించు నాయెఱ భేదబుద్ధిం జేసి ద్వేషించు భూతవైరియైన మానికి ఎనశ్శాంతి యెన్నఁడుం గలుగదు. భూతనింపకుఁడు నానావిధద్రవ్య సంభారములసంపాదించి క్రియాయోగమునం బ్రతిమల నెంత పూజించినం దాను నేను సంతుష్టుఁ జెందను. సర్వ భూతసృష్టియైన యీ సతతిలో నుండుదు నని యెందాఁక నెఱుంగ కుండు నందాఁక నరుఁడు స్వధర్మమునఁ జ్లై ప్రతి మాదుల నర్చింపఁ బగు. తనకుం బరునకు నించుకేనియు భేద మెంచుభిన్నదర్శనుని కేను మృత్యుస్వరూపుఁడ నై యత్యంతభయముఁ గావింతు. కావున సర్వభూతాల యుం డై భూతాత్ముఁ డై ననన్ను దానమానములను మిత్ర త్వమునను సమదర్శనముననుం బూజించుట కర్తవ్యంబు. అచేతనంబులకంటెఁ జేతనావంతంబులు వానిలోఁ బ్రాణ వృత్తియుతంబులు వానిలో జ్ఞానవంతంబులు వానిలో నింద్రియవృత్తిమంతంబులు వానిలో స్పర్శవేదులకంటె రసవేదులు వానికంటె గంధవేదులు వానికంటె శబ్దవే దులు వానికంటె రూపభేదవేదులు వానికంటె నుభయ తోదంతము లైనయశ్వాదులు. పాదహీనంబుల కంటె

బహుపాపంబులు వానిలోఁ జతుష్పదంబు లగుజంతు వులుం బ్రసక్తమంబున నుత్తమంబులు. వానికంటెఁ బక్ష్యాదులగు మనుష్యులు శ్రేష్ఠములు. మనుష్యులలోఁ జతుర్వర్ణ్యంబులందును బ్రాహ్మణులు శ్రేష్ఠులు. బ్రాహ్మణులలో వేదవాదులును వారిలో సద్బ్రహ్మజ్ఞానవంతులును వారిలో సంశయచ్ఛేదకులగు మీమాంసకులును వారిలో స్వధర్మానుష్ఠానపరులును వారిలో నిష్కామ లగుముక్తసంగులు నుత్తరోత్తరముగ నుత్తములు. సర్వకర్మములను బత్తులమూను దేహమును నా కర్పించినయతండు నా కన్యనహితుండు గావున నందఱిలోఁ నుత్తముఁడు. అట్టికర్మత్యాగాభిమానరహితుఁడై న సమదర్శనుకంటెఁ నొండొక్కయుత్తముని నే నెఱుంగను. ఈశ్వరుఁడు జీవకలచే నందఱిలో నున్నవాఁ డని సర్వభూతములను బహుమానించుచు మెలిక్కవలయు. మనుపుత్రీ! భక్తియోగము నష్టాంగయోగముం జెప్పితి. నారెంటిలో నొక్కటి నట్టిపురుషుండు పురుషోత్తముం బ్రాపించు". ఈయధ్యాత్మోపదేశానంతరము దేవహూతి ముక్తిఁ జెందెను.

"దయాస్తిసర్వభూతేషు సర్వంకృష్ణ మయంజగత్,
యోజానాతిమహాజ్ఞానీ సభక్తోవైష్ణవోత్తమః."

హరిః ఓం.

శ్రీ గురుభ్యో నమః.

చతుర్థస్కంధసారము.

శ్లో. అజ్ఞాన నాశనేవక్షుం
దీక్షీతంభ స్తరక్షణే,
వటమూలా శ్రయంశ్రేష్ఠం
దక్షీణామూ ర్తి మాశ్రయే.

శ్లో. శ్రీహరింపరమానంద
ముపదేష్టారమీశ్వరం,
వ్యాపకంసర్వలోకానాం.
కారణం తం నమామ్యహమ్.

---

౨౨. నాల్గవస్కంధసంగ్రహము.

సోదరులారా !

నాల్గవస్కంధములో విసర్గము వర్ణింపఁబడిను. మొదట స్వాయంభువమనుసృష్టివర్ణనములో నత్రిమహర్షికి ననసూయకు బ్రహ్మవిష్ణు మహేశ్వరులంశముల సోమదత్త దూర్వాసుల యుత్పత్తి, పిదప దక్షుఁడుమొదలగు ప్రజాపతులచేఁ జేయఁబడిన విసర్గమనుకార్యసృష్టియు నాలుగు చరిత్రములలో వినరింపఁబడినవి.

౨౩. దక్షాధ్వరనాశము.

మొదటిది సతీదేవి చరితము. ఆమె తండ్రియగు దక్ష ప్రజాపతి దేహాభిమానుఁడై కేవలకర్మజడుఁడై తత్త్వవిముఖుఁడైనందుననను, భాగవతనిందాపరుఁడైనందుననను, నాతనికిఁ బుత్రికావియోగము, యజ్ఞభంగము, స్వరూపవైరూప్యముం గలిగె. కానఁ బరమభాగవతోత్తముఁడగు శివునినిందసర్వదాసర్వథాపరిహర్తవ్యమని వైష్ణవాదులు గట్టిగనరయనగు.

"హసంతి యస్యాచరితంహిదుర్భగాః
స్వాత్మరతస్యావిదుషస్సమీహితం॥" (3-14-28)

అను కళ్యవాక్యమును పఱపవలదు. భగవత్ప్రసాదము చేతను, భాగవతానుగ్రహముచేతను, దక్షుఁడు తిరిగియజ్ఞ ముఁను స్వరూపమును బడసెఁగాన నాయుభయానుగ్రహ ములను నెన్నిపాళ్లనఁబడి సంపాదింపవలయు. మఱియు సతీదేవి నందీశ్వరాదుల చారిత్రములవలన వేద్యాంశ ములు లెస్సగలవు. భగవదర్పణలేని యజ్ఞకర్మము నిష్ప్ర యోజనమనియుఁ, బాపకరమనియు, భాగవతము పలు చోట్లఁ జాటించుచున్నది. మఱియు భాగవతమందు శివ కేశవుల మాహాత్మ్యము, దక్షయజ్ఞనాశ త్రిపురసంహార సముద్రమథనాదికథలలో, సోపస్కరముగ నిర్ణింపఁబడి నది. వీనిలో దుర్వాసనిగ్రహము, త్రిలోకరక్షణము, మహా దేవుఁడుచేసిరనియు, నందులకు వారిపత్నియు లోకమాత యగు పార్వతి, వారి పరమమిత్రుఁడగు శ్రీహరియు, దేవతాదులు, కడుసహకారులనియు, నరయనగు. భాగ వతమందనేకస్థలములలో శివుఁడు హరిభక్తాగ్రేసరుఁ డని యున్నను, నావచనములు "నహినిందా" న్యాయాను సారమన్వయింపనగు. "బ్రహ్మాదయోయత్కృతసేతు పాలాఃయత్కారణం విశ్వమిదంహిమాయా, ఆజ్ఞాకరీ యస్యపిశాచచర్యా అహో విభూమ్నశ్చరితం విడంబనం"= "ఎవ్వానికరుణబ్రహ్మాదులాత్మవైభవములఁ దనరుదురెవ్వఁ డీవిశ్వమునకు హేతువెవ్వనియాజ్ఞకు మాయలోఁబడు; ఎవ్వఁడు తీవ్రవైరాగ్యమును సూచించుటకుఁ బిశాచ

చర్య ననుకరించు నట్టివాఁడు శివుఁడని కశ్యపుఁడు దితితోఁ జెప్పి (3-14-29) దక్షునితో హరియిట్లుపలికెఁ:—

"అహంబ్రహ్మాచశర్వ శ్చజగతఃకారణంపరం,
ఆత్మేశ్వరఉనప్రత్యక్స్వయంచృగవిశేషణఃం.
ఆత్మమాయాంసమావిశ్యసోఽహంగుణమయాంద్విజ,
సృజన్రక్షన్హరన్ విశ్వంవద్రేసంజ్ఞాంక్రియోచితాం.
త్రయాణామేకభావానాం యోనపశ్యతిసైభిదాం
సర్వభూతాత్మనాంబ్రహ్మ్ సశాంతిమధిగచ్ఛతి."
(4-7-50-54)

= బ్రహ్మవిష్ణు మహేశ్వరు లొకచేయనియు, సృష్టిస్థితి లయవ్యాపారములకొఱకుఁ బేళ్లువేఱుగఁ బెట్టికొనిరని యుఁదేలును. ఇట్లే దశమాదిస్కంధములలో నున్నది. సముద్రమథనోపాఖ్యానములో:—

"నతేగిరిత్రాఖిలలోకపాల
విరించనైకుంఠసురేంద్రగమ్యం,
జ్యోతిఃపరం యత్రరజస్తమశ్చ
సత్వం న యద్బ్రహ్మ నిరస్తభేదం."

"గిరీశా సత్వరజస్తమోగుణరహితంబై నిరస్తభేదంబై బ్రహ్మాత్మకంబై వెలుంగు నీపరమజ్యోతిస్సు సకలలోకపాలు

రకును సురేంద్రునకును బ్రహ్మదేవునకును విష్ణుదేవునకును గమ్యంబుగాదు"అని ప్రజాపతులు శివునిస్తుతించినట్లున్నది. విష్ణ్వాధిక్యము భాగవతముసందు నిశేషముగఁ జెప్పఁబడినను బూర్వోక్తన్యాయానుసారముగ శివకేశవులకుఁ దత్త్వములో భేదమించుకయయిసలేదని యరయనగు. దశమస్కంధహరివంశములలోఁగూడ నట్లేయున్నది.

౨౪. ధ్రువోపాఖ్యానము.

రెండవది ధ్రువోపాఖ్యానము. ధ్రువుఁడు బాలుఁడయ్యును,దుర్లభఫలమును గోరినవాఁడయ్యును, శ్రీనారదోపదేశముచే శ్రీ వాసుదేవద్వాదశాక్షరీమంత్రమును బడసి భగవంతుని నారాధించి వారియనుగ్రహముచే సార్వభౌమత్వమును బిదప నత్యుత్తమ మగువిష్ణుపదమును బొందెను. ధ్రువనారదవిష్ణుస్వాయంభువమన్వాది సంవాదములలో వేదాన్యాంశములు మెండుగనున్నవి.ధ్రువుని సుకృతవిశేషముచే సతనితల్లి యగు సునీతిగూడ ధ్రువస్థానమును బొందెను. కాన బాల్యదశయందైనను భగవద్భజనాదికమానశ్యకమనియు, నది భాగవతునకు మహాఫలదాయకమే కాక భాగవతదేహసంబంధులకుఁ గూడ మహాఫలప్రద మనియు నరయనగు. ధ్రువుఁడుత్తానార్థి రూపభక్తుఁడు.

ధ్రువప్రహ్లాదపృథ్వాంతముల నలన బాల్యమందుఁ గూడ నధ్యాత్మవిద్య నేర్చుకొన నగు నని తేలును.

౨౫. పృథూపాఖ్యానము.

మూఁడవది పృథూపాఖ్యానము. పృథుచక్రవర్తి వేణునిభావసుతనమునలన హార్యనుగ్రహమునఁ బుట్టెను. వేణుఁడు వేద నైదిక విద్వేషి. కాన నతనిని బ్రాహ్మణులుశాపమునభస్మముఁజేసిరి. పృథుచక్రవర్తి ప్రజలను పుత్రులనలెరక్షించివారికి నర్థకామములు భగవదర్పణ పురస్సరముగఁజేయనగు నని యుపన్యసించి, వారికి గ్రామ పట్టణాదులను నిర్మించి, భూమిలోని సస్యములను వృద్ధి పఱచి, చక్కఁగఁ బ్రజాపాలనముఁజేసిరి. తదనంతరము భగవదనుగ్రహముచేత సనకసనందనాదు లనునివర్తించి నపుడు సనత్కుమారుఁ డతని కిట్లు తత్త్వముపదేశించెను.—

"ఆత్మేశ్వరంబు లగుదేహాదులమీఁద నైరాగ్యంబు, నిర్గుణబ్రహ్మంబు పైనత్యంతరతియు,ననుటే నరులకుఁ బార మార్థికశ్రేయంబునకు హేతువని శాస్త్రములందు సమ్యగ్వి మర్శమున నిశ్చితంబయ్యె. అట్టివిరక్తి సహకృత బ్రహ్మాభి

రతిశ్రద్ధాయోగంబునను భగవద్ధర్మాచరణంబుననుదత్త్వార్థ
విచారంబునను యోగేశ్వరోపాసనంబునను నిరంతర
హరికథాశ్రవణంబునను రాజసతామసగోష్ఠీపరిత్యాగం
బున నర్థకామాపరిగ్రహంబునను హరిగుణకీర్తనం బెడఁ
బాయనివిశ్వాసనంబున నాత్మసంతోషంబుసను
హింసావర్జనంబునను శమాదిసంపాదనంబును నాత్మ
హితానుసంధానంబునను, హరిచరితస్మరణసుఖానుభవం
బునను నిష్కామయమనియమానుష్ఠానంబునను మాద్గాం
తరానింద్యనంబునను యోగక్షేమార్థక్రియారాహిత్యంబు
సను శీతోష్ణాదిద్వంద్వసహనంబునను భాగవతులకుఁ
గర్ణపూరంబైన హరిగుణశ్రవణంబున నెనసకమెసఁగిన
భక్తియోగంబుననుం గలుగు. బ్రహ్మరతినిష్ఠయెవ
నేని పురుషుఁ డాచార్యోపదేశంబునఁ దీవ్రవైరాగ్య
విజృంభముంజేసి నిర్వీర్యంబైన యహంకారమును
బంచాత్మకంబై జీవులకావరణంబుఁ గావించు. దాని
నాత్మోపశమంబైన యగ్నియరణిం బోలె సహించెడు.
దానను పాధికగ్రంథగుడుఁ బర్వణముబైన కర్తృత్వ
భోక్తృత్వాదులం బరిహరించి ద్రష్టృదృశ్యభేదప్ర
తీతికారణంబు నశించినకతన స్వప్నానష్టయందు నేన్య
నేనకభేదప్రతీతులగురాజభృత్యాదులం బ్రత్యేకంబు
గోచరింపఁజేయుప్రతిపత్తియాస్వప్నము నశించినం దోడన

నశించు విధంబున భేదదర్శనంబునిష్ఠాంబగుటయుఁ బురుషుండు బాహ్యములగు ఘటాదుల నాభ్యంతరములగు సుఖదుఃఖాదులనుం గనుంగొనఁడు. ఉపాధియగునం తఃకరణమొక్కఁడుండిన ద్రష్టయగునాత్మని పృశ్యనుగు నింద్రియాత్మవిషయంబు నేఁడుభయసంబంధహేతువైన యహంకారమును భిన్నభిన్నముగఁ బురుషుండు సూడఁగాని యయ్యుపాధి లేకుండిసంగాదు. జలము నర్పణము మున్నగు ప్రతిబింబనిమిత్తములుండినంగదా బింబప్రతిబింబభేదముఁ జూచుట లోకమున నసంభవనీయోచరం బగుచుండు.—ధర్మార్థకామములు మూఁడును గాలభయసంయుక్తంబులై యనిత్యములవుటం జేసి మోక్షమొక్కండే పరమపురుషార్థంబు. పరులైన బ్రహ్మాదుల కును గుణత్రయాతీతంబగుటంబట్టి యనఘులనంబడు నస్మదాదులకును గాలవిక్రమంబునఁ బ్రధ్వంసంబునొందయ వలయుటంజేసి యాత్యంతికక్షేమరూపం బైన నిత్యత్వంబులేదు. కావున నోనరేంద్రా దేహేంద్రియప్రాణబుద్ధ్యహంకారముల నావృతంబులై స్థావరజంగమంబులలో నంతర్యామియై నాక్షియై ప్రత్యక్ప్రకాశితయై పరిచ్ఛిన్నుండైన వెలయు పరమాత్ముండు నేనయని తాదాత్మ్యానుసంధానమున నెఱుంగుము. ఉత్కృష్టనికృష్ట

రూపమునను గార్యకారణాత్మకప్రపంచమునను దనరు నీవిశ్వ
మోహనియందు రజ్జువునందు ప్రతీతికరీతి మాయామోహ
ముసం దోచి వివేకమున నిరాకృతిం గాంచునట్టి నిత్య
ముక్త శుద్ధబుద్ధ సత్య స్వరూపమునఁ గర్మమలిన ప్రకృతిం
బరిభవించు పరమాత్మ నాశ్రయించెద. అట్టి యదైవ
తాపరోక్షజ్ఞాన మశక్యమగునేని భక్తి నలనరింపుము."
ఈ యుపదేశానంతరము పృథుచక్రవర్తి తన భార్యా
పుత్రాదులను, రాజ్య భృత్యాదికము సర్వమును, సన
కాదులకు 'మీవస్తువు మీకిచ్చుట యెక్కువగాదా' ని,
రాజునకు భృత్యుండు రాజకీయములగు తాంబూలాది
పదార్థంబులచేనుపచారంబులు చేసినవడవున, సమర్పిం
చెను. పిదప రాజునకు దానిని వారు తిరిగి యియ్యఁ రాజ్యము
చేసి కొంతకాలమునఁ దీవ్రమై రాగ్యభక్తిజ్ఞానములు
గలిగి పుత్రునకు రాజ్యమిచ్చి, వనమునకువెళ్లి తపస్సుచే
దేహముఁ ద్యజించెను. భగవదర్పణపూర్వకధర్మాచరవలనఁ
ణము, ప్రజారంజనము, ధర్మజ్ఞానబోధయు, సతనిచర్య
లెలియనగు. సర్వకర్మములు భగవదర్పనరూపముగఁ జే
యుటచేఁ బృథుచక్రవర్తియర్చనభక్తినిష్ణుఁడని ప్రసిద్ధి
నొందెను.

౨౬. ప్రాచీనబర్హికథ.

నాల్గనదిప్రాచీనబర్హికథ. ప్రాచీనబర్హియను రాజుతన పదుగురుకుమారులను సృష్టినిమిత్తము తపస్సునకుఁబంపి, గర్మనిష్ఠుఁడై జ్యోతిష్టోమాది కర్మములనాచరించుచుండఁగ నారదమహర్షి కర్మనిష్ఠనుండి యతనిని దొలఁగించి జ్ఞాననిష్ఠనుబోధించుటకై కర్మములనుదూషించి యాత్మస్వరూపమునుజన్మకర్మపరంపరాసూపమగు నవిద్యావిలాసమును సంసారానర్థకమును దెలియఁజేయుఁ బురంజనోపాఖ్యానమతిచిత్రముగ ననోవదేశముగా నర్ణించి పిదప దాని యంతరార్థమును విప్పి చెప్పిరి. ఆత్మ, సిద్ధుఁడైనను బుద్ధీంద్రియాద్యభిమానముచే నాస్వరూపమును మఱచి, నానావిధదుఃఖముల ననుభవించుచు నెడతెగని సంసారమునముునుఁగు ననియు, నాయభిమానం బుడిగినచో ముక్తుఁడనియును నారదుఁడుపదేశించిరి. దీనిచే శ్రౌతస్మార్తకర్మనిష్ఠసంసారహేతుననియు, జ్ఞాననిష్ఠ మోక్షహేతుననియు స్పష్టము. పురంజనోపాఖ్యానమతివిపులముగను సోపస్కరముగను యుక్తిభూయిష్ఠంబుగను సంసారవిరక్తిదార్ఢ్యముకొఱకుఁ జెప్పఁబడినది. కాన దానిని మఱవ వలదు. రాజునకుఁ గర్మవిషయమయి కొన్నిసంశయములుండ వాని కీతీరున సమాధానము చెప్పిరి:—

"నరేశ్వరా! పురుషుఁడు మనఃప్రధానమైన లింగశరీరము

తోడంగలిసికర్మములఁ జేయుఁగావునఁ గర్తారంభకమగునా
లింగశరీరమునఁ జేయూన్మృతకర్మఫలములంగుడుచు. స్వప్న
మందుఁజాగరదేహము జీవించియున్ననుదానివిడిచి తత్తా
లకల్పితంబైనజాగరావస్థాన శరీరసదృశ దేహాంతరమున్బ్ర వే
శించి జాగరదేహాభిమానమువిడిచి మనస్సున సంస్కా
రాహితంబైన కర్మఫలముం గుడుచువిధమునం గర్తోప
స్థాపితంబైన దేహాంతరంబెట్టి తత్కర్మఫలములఁ బురు
షుండనుభవించు. కర్తారంభకమగు మనఃప్రధానలింగశరీర
మెల్లపు డొక్కటియే కావునఁ గర్తృభోక్తృశరీరభేదమని
తలంపం బనిలేదు. స్థూలశరీరభేదంబ కించిత్కరంబు. వీరు
నావారలు నే నిట్టివాఁడ ననియహంమమాభిమాన
ముతో నేదేహమునఁ బురుషుఁడు కర్మమాచరించు నట్టి
యహంకార గృహీతమగు కర్మంబే, దేహాంతరోత్పత్తికార
ణంబు గావునఁ గర్తృత్వ భోక్తృత్వధర్మములు రెండును
భిమానసన్నిధాపితములవుటం జేసి యభిమానకారణం
బైనమనస్సుప్రధానముగా నమనులింగదేహమున కన్నింటి
లో[illegible]కహేపమున సమన్వయము గలిగినకతనం గర్తృ
త్వంబునందును భోక్తృత్వంబునందును దేహభేదము
చూపట్టదు. తత్తత్పూర్వకర్మబద్ధకర్మక్షయావసానమునై యల్ప
కాలభోగ్యములగు తత్తత్స్థూలదేహములం గర్మనాకల్ప్య
ఫలమనుభవించుట యశక్యంబు గావునఁ బ్రధానలింగశరీ

వైకృతంబే కర్తృత్వభోక్తృత్వములు యెడనైక్యాపాదకం
బని యెఱుంగుము. ఇంద్రియవ్యాపార జ్ఞానకర్మరూపము
లగు చిత్తవృత్తుల నొకప్పుడు చిత్తమున కనుమతియొనర్చు
విధమునఁ జిత్తవృత్తులను బూర్వజన్మకర్మమనుమితంబు
యెయ్యెడు. ఈ దేహమున నొకప్పుడేదియుఁజూచియు వినియు
నెఱుంగని విషయములు స్వప్నమనోరథాదులం బురుషుఁ
డూహాపూమున నేస్వకారమునం బనుపుదిఁ గనుంగొను
నయ్యర్థంబరిసి యతండు తాను దేహాంతరమునఁ బూర్వ
మప్పుడే నొకప్పుడు శ్రద్ధారూపము తప్పక కారములుగనర్థము
ననుభవించి యుండెనని యుఁ దదారంభకమగు కర్మం
బును దాను నుండెనని యుఁ గల్పంబను మీయంబగును.
అనుభూతవిషయమును మనస్సు గ్రహింపనేరదు.
కావున నష్టియర్థంబులయెడఁ బూర్వకర్మానుమానంబపరి
హార్యంబయ్యెడు. ఉచ్చనీచజన్మంబులఁ బొందువానిక
భావిరూపములు మనస్సు తెలుపుచుండెడు. మనోధర్మము
లగు సౌందర్యకార్పణ్యాదిగుణములుం బూర్వసృష్టియను
మింపఁబడియెడు. స్వప్నానుసరింబులందు మనస్సునం
గేవలాసంభావితంబు లగు పర్వతాగ్రమునందు సము
ద్రసన్నిభము సగిలు నక్షత్రప్రకాశ మాత్మశిక్షేపము
మున్నగు గొన్ని యత్యంతాదృష్టశ్రుతములు దోచుంగాని
దేశకాలక్రియాశ్రయంబులగునవి యెల్ల నిద్రాదిదోష

ముగం ప్రతీక్షిణోచ్చారంబులుగు నని యను మించుటూ
పెప్పడు. ఇంద్రియనోచ్చారంబులన్నియుఁ బ్రమానుకోపమున
మనస్సున నచ్చుచుఁ బోవుచుండఁ గావున నీస్రీ డొక
స్త్రీ తన్ను మహారాజుగాఁ దలంచుటయు, సంచ్చుడొక
స్త్రీ నన్ను స్త్రీగాఁ దలంచుటయుఁ, బొసఁగఁ జనుఁ
గావున మనోధర్మ్మ ప్రవృత్తింబోసి యసంభవంబు దేనికిం
గలుగదు. జనులుం అు నమస్కారంబులు గావున మనో
ధర్మ్మముం గంటకు నవినాభూతములై యుండు. నవ్వె న్నిక
నిష్ఠంబై భగవద్ధ్యానసంబైన మనస్సునందుఁ బుత్ర
మంత్రములు రాహూపరాగంబెట్లు లేదో యట్లు లేదగంబెట్లు నీక
కాలసంయోగముకొందిన మాఅంగుండ జూపట్టుగాని
శుద్ధమనస్సున సర్వనియమస్వరూపంబను యమ్మహ్మము
యోగిప్రత్యక్షంబు. మనోబుద్ధీంద్రియకర్మగుణప్రాణాహం
కరణామంబైన లింగశరీరి మనాదియై యెందాఁకనుండు
సంసారి నహంసుమాభిమానకార్యంబైన స్థూలదేహా
నుబంధముపుగము నెఁడబాయదు. సుషుప్తియూర్ధ్వసం
శారమృత్యుప్రజ్ఞావినమయంబులు నీంద్రియవిషూరము
లుంకోసి యహంకారముంజీవం ప్రకాశింపదు. మూర్ఛితము
గర్భాభ్యక్షయందును బాల్యకుమారనీంద్రియపుష్కలత్వంబు
లేనికతన సమాధాస్యనాఁడు చంద్రరూపం బెట్లుం
బట్టులు యౌవనదశందోఁచు నహంకార మభివ్యక్తిఁబొగ

యదు. అగ్నము లేకుండినను విషయములం జింతించువానికి స్వప్నమున నవర్థ సంసంబుమాత్రం. సంసారానుసృతియు డుగదు. ఇవ్విధమున లింగదేహము పంచతన్మాత్రాత్మకంబును, త్రిగుణాత్మకంబు బోధశక్తివికారాత్మకంబును, చైత న్యాపాదకుండైన యప్పురుషుండు జీవుండనంబడు. పురుషుండీలింగదేహమున నొక్కస్థూలదేహముం డ్కించి దేహాంతరంబుం గొని దీని మూలమునసే హాస్పదోపభయసుఖదుఃఖము లనుభవించు. జాగ్రత్స్వప్న త్సృణముసు నాకల్యముగం బట్టగొనుసంతకుం బూర్వ స్మృణముం నిర్గంనసవిధిముసం బుసుషుండు ప్రయమూ ణుండయ్యం బూర్వదేహాంభంకర్మానుసమున నన్య దేహాప్తిగలుగు సంతకుం బూర్వదేహాభిమానంబు విమిషించు. పూర్వ కర్మములుండిన కారణంబునసే పురు షుండింద్రియములం బూర్వోపభుక్తములం జింతించుచుం గర్మము లొనర్చుటంజేసి మనస్సు భూతములకు సంసా కారణంబనియు నన్యయుండుసంతకు దేహాదులకుం గర్బంధము గలుగుననియు నెఱుంగుము. ఇవ్విధమున బూర్వ పూర్వకర్మం బుత్తరోత్తర దేహములకుం బ్రారం భకమగుటంజేసి యనుమానప్రమాణగోచరంబైన కృతనాశ్య మనిశ్యమనియు, నెప్లు కాలాంతరమున ఫలమి చ్చునసియు, సంశయింప బసిలేదు. కర్మప్రవాహమున సర్వంబుపపన్నమయ్యెడు. కావున నవిద్యాదినాశంబుం

గోవు నాజగంబెల్ల సృష్టిస్థితిలయకారణనాసుదేవా
త్మకం బని తలంపోసి సర్వవిధములు నాహారసిద్ధిం పుమని
యట్లు జీవేశ్వరతత్త్వంబు నిరూపించి నాచీన బర్హిని
వీడుకొని నారదుండు సిద్ధలోకంబునకుం జనియెను. అటం
ప్రాచీనబర్హియుఁ బ్రజాసృష్టినధిరూఢంబులం బుత్రులసియు
నుంచి తపోవనక్షేత్రమునకు గలాపగ్రామంబున కరిగి ముక్తిం గుం
ఠాయేకాగ్రచిత్తముసం సోవించచు నాంబుజంబు భజి
యించి యసమసత్త్వంబునఁ బడసె." ఈబ్రహ్మసత్రమున దివ్యదాస
నామాజకులకు బ్లావిష్కర్మ, బెంబ, భుజ్యుల
గాస్ల, బహుయుక్తులతోను, సృష్టాంతములతోను, బహు
గ్రంథములలో నెలవిచ్చిరి. బ్రహ్మశ్రీ నంజుండప్ప రామ
చర్యగాస్లగుమనసోపరులు తెలుఁగుగుఁ నావిషయము
నాగ్రంథములలో స్పష్టపఱచిరి. కాఁ దాని సిచటవివ
రింప లేదు.

౬౭. ప్రాచేతసులకథ.

ప్రాచీనబర్హిపుత్రులగు ప్రాచేతసులు సముద్రంబునకుం జను
చుండ నుద్ధత భగవంతుఁ డగు రుద్రదేవుండు ప్రత్యక్ష
మయి పురాగీతయగునారాయణస్తోత్రమును వారికుపదే
శించెను. ఆమంత్రజపముచే విష్ణునాభోకాంక్షముగలిగి
సృష్టికర్మనుండుఁ బ్రవర్తించిరి. ఇందుచే మహాపురుషాను
గృహీతమగు మంత్రము భగవత్సాక్షాత్కారమును గలు

గఁజేయుఁడనియు, పూర్వజన్మసుకృతవిశేషముచే నీ జన్మ మందు మహాపురుష మాత్ర వేశముగలుగుటనియుఁ దెలి యనగు. వాఁడు గృహాష్టాశ్రమమునందుండి రాజ్యముఁజేసి నారదులచే నిట్లనుచు సనత్కుమారోపదేశమునుబొందిరి :—

"హరి సర్వకారణకారణంబుగాఁ బున నశేషదేహులకాత్మ్యుఁడు, కాలస్వరూపుఁడుఁ సర్వగుఁడు, సర్వతేజో నిధి స్థిరుఁడు, సర్వగుణస్వరూపుఁడు, ఉపాధిభేదంబులం బల్వి వికల్పుఁడు, నిర్వికల్పుఁడు, భేదాభేదస్వరూపుఁడు, సర్వాత్మకుఁడు, సర్వహేతుఁడు, జనాదినిధనాంతుఁడు, నిత్యానందమాత్రుఁడు, చిద్ఘనుఁడు, సగుణాపరమాత్మనాఁ బ్రకాశ్వ భాసమున భజియింపఁబడు. సర్వభూతదయ, యదృచ్ఛాలాభసంతుష్టి, సర్వేంద్రి యోపశాంతి, యనునీవియలనుండిచికొన్నఁగేశవుండు పరి తోషంబునొందు. ప్రమాణలెల్లనిర్ణయంబగుఁగాఁబోలు వాయు సాధుచిత్తమునసింతరభావనోపహతుండైన భక్తులకుఁ శుం డైన యట్లుండుఁ తద్గతాకాశంబు రీతిఁగనఁబడి యెయ్యుఁ గడుఁ. అన్నిధంబున హరినిధ్యానించి తత్తత్తిం గాంచిరి అంత విదుఁడు బహువిధంబులగుమోక్షమార్గంబు లా ఖ్యానికాప్రాయమున నుపదేశించిన భగవంతులును, జగద్గురువులును, నగు మైత్రేయులకు నాష్టాంగప్రణామ మర్పించి సెలవు తీసికొని జ్ఞాతులగుపాండవులను జూచుటకు హస్తినాపురమున కేగెను.

హరిః ఓమ్.

శ్రీ గురుభ్యో నమః.

పంచమస్కంధసారము.

చరణౌ శరణంకుర్మః శ్రీమన్నారాయణప్రభోః,
అపి శ్రీవిశ్వనాథస్య పరమాసంపరాంశజాః.

సోదరులారా:—

పం. పంచమస్కంధసంగ్రహము.

అయిదవస్కంధములో, సృజింపబడిన లోకముల మర్యాదా పాలనమున్నది. ఇందు వివరింపబడినది. ఏకర్మ ముచే నెవరేలోకములో నెంతవఱకుండునాయనో యా యేర్పాటున్నది. మొదట భూలోకములో జంబూ ద్వీపములోనుగాంగల యేడుద్వీపములుగలవనియు, వానిని స్వాయంభువమనువుకొడుకగు ప్రియవ్రతుని వంశపు రాజులు పాలించిరనియు, వర్ణించి, దేవలోకమును దేవతలు

పాలించువిధము, పాతాళలోకమును రాజసులేలుతెఱఁగును, బిదప శుకులు రాజునకుఁజెప్పిరి.

౩౯. ప్రియవ్రతుని చరిత్ర.

జంబూద్వీపమునకో దొప్పదిఖండము లేర్పడియున్నవి. దానినిం బ్రియవ్రతునిఁ గొడుకగు నాభిపరిపాలించెను. ప్రియవ్రతుఁడు మొనట సగ్గాహ్మస్థ్యాశ్రమనిష్ఠుఁడై, తర్వాత గృహస్థుఁడై, పిదప సన్న్యసంబరితాశ్రమముఁ జేసి, పరిపాకజ్ఞానముచే ముక్తుఁడైనట్లు వ్రాయంబడినది. ఇందు నలను సగ్గాహ్మస్థ్యనిష్ఠుఁడైనను గృహాశ్రమము సనలంబించి యజ్ఞములగు లోకులను ఋజుమార్గంబునఁ బ్రవర్తింపఁ జేయుట కర్తవ్యమని యుపయోగము. దీనికి ధ్రువనృపతు ప్రాచేతసాదులు గూడ దృష్టాంతములు.

౪౦. ఋషభ చరిత్ర.

ప్రియవ్రతసంశ్రయము దుసయించిన ఋషభదేవుఁడు భగవదవతారము. బహుకాలము జంబూద్వీపాధిపత్యముఁ జేసి బ్రహ్మవర్తమందు సకలజనుల కిధ్యాత్మవిద్యనుపన్యసించి పిదపఁ దా నవధూతవేషమునొంది బాలోన్మత్తపిశాచములవలె సంచరించుచుఁ బరిపూర్ణబ్రహ్మనిష్ఠుఁడిట్లుండవలయునని యవధూతాశ్రమధర్మమును బ్రవర్తించిరి. ఈయాచారముం జూచి కొందఱు మందజ్ఞులు

వైనాదిమతములను గల్పించిరి. సాధ్యాసన్నలలో నుండఁ బగిసఫర్మమును నాధనానన్నలలోఁ గనఁబఱుచుచున్నాఁడు.

౩౧. జడభరతకథ.

భూమినేలుదీవులుగఁ బ్రియవ్రతుఁడు జేసుకొని,దానిని దనయేడుగురు కొమరులకు నిచ్చెను. నాభి యను కొడుకు జంబూద్వీపమును పాలించుచుండఁ బ్రతని కొమరుఁడగు ఋషభ నాఁడు దాని నేలి నూఱుగురుకొడుకులఁ గనెను. జ్యేష్ఠ పుత్రుఁడగు భరతుఁడు భూమిలోని యర్ధభాగము భరతవర్షమునిచ్చెను. అంశకు ముందుదాని పేరు నాభవర్ష మందురు.ఆభరతుఁడు పంచమభాగనామఁడు భగవత్ప్రీత్యర్థ ముగ ననేకయజ్ఞములు జేసి శుద్ధచిత్తుఁడై కొడుకులకుఁ దనరాజ్యము విభజించి సాలగ్రామక్షేత్రమందుఁ దపమొ నరించి యచట హరిణశిశుసంగముచే హరిణజన్మ మొంది భగవత్ప్రీతముచే జాతిస్మరుండై మృగ శరీరానంతరము బ్రాహ్మణజాతియందుఁ బుట్టి యూరజన్మ మందు లోకసంగమునకు భయపడి జడునిసలె సంచరించు టచే జడభరతుఁడనుపేరు నొందెను. అట్టిసమయములో సౌవీరరాజగు రహూగణుఁడు కపిలాశ్రమమునకుఁ బోవు చో బతనిని వెట్టిబోయిగఁ బట్టుకొని శిబికావాహకునిగ (సవారిబోయలు) నేర్పఱుచుకొని, యటుతరువాయి బతని

వలనఁ దత్త్వోపదేశమును భవారణ్యోపదేశమునుబొంది కృతార్థుఁడై చనెను. సంసారి, పర్తకుఁడనియు, సంసారము వలన దుఃఖముగలుగుననియు, విశ్రాంతిఁబొందినచోసుఖము గలుగుననియు, హరిభక్తివలన జ్ఞానమునొంది సంసారాట వినిదాఁటవలసినదనియు, మనుష్యజన్మమందు భాగవత సమాగమము గలుగుఁ గాన నితరజన్మములకంటె నది శ్రేష్ఠమనియు, జడభరతుఁడు బోధించెను. ఈచరిత్రము జ్ఞాని యన్యసంగముచేయఁగూడదనియు, జ్ఞానాశేషమును వెలుపలికిఁ దెలుపక సంచరింపనలయు ననియుఁ, దెలుపును. భవాటవినిర్ణయము, తత్త్వోపదేశము, సొంపుగనున్నవి.

3వ భారతవర్షము.

మఱియు, భారతవర్షమువలె, మేరు మొదలగువర్షము (దేశము)లుగలవు. వానిలోనుండు హరియవతారముల యొక్కయు, వారి భక్తులయొక్కయు, మర్యాదాపాలనం బును, కృత్యములును, నిర్ణయింపఁబడినవి. అయావర్షంబున కొకహరియవతారముగలదు. వారిభక్తులు వానిమంత్ర ముల జపించుచుఁ గొలుతురు. వారాదేశవాసుల క్షేమము కొఱకుఁ దపంబుఁ జేయుదురు. మన జన్మభూమి యగు భారతవర్షంబునకు నారాయణుఁడు దేవత, నారదుఁడు భక్తుఁడు. వారు మనసంరక్షణమునకును, వృద్ధికిని, దపంబు కల్పాదినుండి చేయుచున్నారు.

33. ఇతిహాసములు.

సప్త నామము. — కేవల నామము. — భక్త నామము. —

C శ్రీ శ్రీనివాసము — సంకర్షణుడు — భక్తుడు
౧ భక్త ప్రహ్లాదము — మాయా శ్రీ వరుడు — భక్త ప్రహ్లాదుడు
౨ హరిశ్చంద్రము — సత్యసంధుడు — సత్యసంధుడు
౩ పాండవ ము — కాలుడు దేవుడు — ధర్మజ్ఞుడు
౪ కేతుమహాత్మము — సుకాన్సర్ వరము — దయాశీలుడు
౫ దయార్ద్రము — కూర్మము — ఆదర్శముడు
౬ పాండవ్ యుద్ధ ము — యజ్ఞవరాహ రూపము — భూతోద్ధారి
౭ ప్రహరకుసుమము — శ్రీ వామన దండ్రుడు — వామనుండెడు.
౮ కింపురుషవర్ష ము

కింపురుషవర్షములో శ్రీ వాసుదేవాను భార్యతోను, బిడ్డలతోను, భక్తసంఘములతోను వామనుండెనితోను, నుండి, చూడబడును వర్ణింపబడును. దానిని యు త్తరకోసలుని వాడుదురు. ఇది యుగములో శ్రీ వామనమూర్తి భక్తులు భారతఖండ ములలో నొండుగను వచ్చి.

3వ. సూర్యాదిగోళములవర్ణనము.

అనంతరము సూర్య చంద్ర నక్షత్రమండలముల వివరము, తత్సంస్థానక్రమము వివరింపఁబడి పిదప స్వర్గ పాతాళనరకలోకములుశేషములు గూడ నొక్కి వక్కాణింపఁబడినవి. మొదట నర్చిరాదిమార్గక్రమంబున బ్రహ్మలోకంబు సాధించి యతనితోఁడ గల్పాంతమున ముక్తి నొసవింపఁజాలిననిన్ను క్రమమార్గంబు బోధించి, యటఁ బ్రకృతిలయంబుఁ గానక భోగార్థంబు మాటిమాటికి దేహారంభముతో స్వర్గాదిభోగములఁ గల్పింప నోపుప్రవృత్తి పథంబున ధర్మలక్షణంబులయిన నానాసరకములను శుకులుగాజనకుబోధించెను. వానివివరము మత్కృత బ్రహ్మసూత్రసారమునఁ జూడనగు. పిదప స్వాయంభువ మన్వంతర చరిత్రమును ప్రియవ్రతోత్తానపాదులవంశంబులను ద్వీపవర్ష గిరిసరిత్సముద్రాదిలక్షితం బైనక్షితిమండలంబునఁ గలుగులక్షణంబును పన్నివేశంబును జ్యోతిర్గణలోకస్వరూపంబు నధోలోకముల ప్రకారంబును నయ్యీశ్వరుం డెట్లు సృజించి పాలించె నాభంగియు వివరింపఁబడెను.

హరిః ఓమ్.

శ్రీ గురుభ్యో నమః.

షష్ఠస్కంధసారము.

చ. ఏవిభునందనార్చనము
లేవిభుచింతయు నామకీర్తనం
భేవిభులీల లద్భుతము
లెప్పుడు సంశ్రవణంబు సేయ దో
షావళిఁ బాసి లోకము శు
భాయతవృత్తిఁ జెలంగునండ్రు నే
నావిభునాశ్రయించెదన
భూఘనివర్తనుభద్రకీర్తనున్.

శ్లో. గురుర్ భాగవతాన్ విష్ణో
రవతారాన్ భజామ్యహం,
కృష్ణం వందే కృపాసింధుం
గోపీనాం ప్రాణవల్లభం.

సోదరులారా!

౩౫. ప్రస్తుతస్కంధసంగ్రహము.

ఈ యాఱవస్కంధములోఁ బ్రోషణము వివరింపఁబడెఁ. అనఁగా భగవంతుఁడు మర్త్యస్వర్గపాతాళలోకములలోనున్న తనభక్తులను రక్షించు ప్రకారము వర్ణింపఁబడెను.

౩౬. ఆజామిళోపాఖ్యానము.

నానాయాతనలకు మూలంబైన నరకంబులం బడక తప్పించుకొనుకు బ్రహ్మచర్య తపశ్చర్యానుష్ఠానసత్యశౌచ చాంద్రాయణాదిప్రాయశ్చిత్తములు మన్వాదిధర్మశాస్త్రములలోఁ జెప్పఁబడినవి. వానిం జేయువా రవిద్వాంసులగుటం జేసి యవి పాపహరములయినను, నాత్యంతిక ముగఁ బాపక్షయమును జేయనేరవు. నేఁటియాత్రాదికమునలన నంతకుముందుఁ జేసినపాపము పోయినను, బిదపఁ దిరిగిఁ బాపముఁ జేయనిచ్చగలుగును. సుతియుఁ, బాపముఁ జేయును. కావఁ బాపకర్మముఁ జేయవలయునను నిచ్ఛ యను వాసన, మన్వాదులచేఁ జెప్పఁబడిన ప్రాయశ్చిత్తముచేఁ బోవదు. కానఁ బాపమునకుఁ బునఃప్రవృత్తిగలుగకుండ మూలధ్వంసంబుఁ గావింపఁగ జ్ఞానమొక్కండె పరమప్రాయశ్చిత్తంబు. తత్త్వజ్ఞులకొఱకు వాసుదేవపరాయణులయిన కొందఱు జ్ఞానాఖ్యమగు కేవల (అనన్య)

భక్తిచే సూర్యుఁడు హిమంబు నెట్లట్లుపాపముల మూల మట్ట సర్దిహింతుఁడు. తనప్రాణములను శ్రీకృష్ణున కర్పించిన భక్తుఁడు భాగవతసేన నఖిలపాపములను బాపవాపనలను హరించినట్లు, నరుఁడు తనున్నమున్నగువానిచే హరింపఁజాలఁడు. పుణ్యనదు లితరపావనశ్వంబుఁగలిగింపఁజాలియు సురాభాండంబునకు శుద్ధిఁగావింపనికైవడి బుషి ప్రోక్తనానాప్రాయశ్చిత్తములు నియమమున నాచరించినను విష్ణుసరాజ్ఞునకు శుద్ధిఁగావింపనేరవు. కాన భక్తినలనఁ జిత్తశుద్ధియు,ననుభవజ్ఞానమును,నలవడు.భగవద్భక్తిగాని, భాగవతిభక్తిగాని, వృద్ధికాఁగా. దానికి విరోధములగు రజస్తమోగుణప్రయుక్తములగు మనోవాక్కాయకృత్యములు మూలములతోఁ గశించి, చిత్తము యొక్క స్వభావమగు సత్వము వృద్ధినొందఁగఁ జిత్తము శుద్ధియగును. అప్పుడు గురూపదేశముచే సంకురించిన బ్రహ్మాత్మైక్యజ్ఞానము నాధనాభ్యాసముచే ననుభవజ్ఞాన ముగఁ బరిణమించు. కాన వాసనలతోఁగూడిన పాపమును విష్ణుభక్తిపోఁగొట్టు ననునంశమును నజామిళో పాఖ్యానమను ప్రాచీనకథ ప్రదర్శించుచున్నది. మఱియు మన్వాదికృత ప్రాయశ్చిత్తములు వ్యవస్థితములు,వర్ణాశ్రమ భేదప్రయుక్తములు. భగవద్భక్తియందు సర్వప్రాణులు నధికారులు. మన్వాదికృతప్రాయశ్చిత్తములవలన నాత్మ

జ్ఞానము కలుగదు. మానుదేనభక్తివలన విరక్తిజ్ఞానములు పుట్టును. ఈభక్తి నరుఁడు చరమకాలమందుఁ జేసినచో నది క్రమముగ ముక్తిదాయకమనియుఁగూడ నీకథవలనను, గీతాష్టమాధ్యాయమువలనను, నరయనగు. అట్టిభక్తికి ముఖ్యకారణము భగవత్కృపాలేశము, లేక భాగవతుల దయ, యని నారదు లీతీరున సూత్రము రచియించిరి:— "ముఖ్యతస్తు మహత్కృపయైన భగవత్కృపాలేశాద్వా". నారదాదులకు మహాస్థల యనుగ్రహమువలన హరిభక్తి నృద్ధియయినది, గోపికలకు భగవద్దయచేతనే యయినది. కానన శ్రీశంకరాచార్యులు, "దుర్లభం త్రయమేవై తద్దేవానుగ్రహహేతుకం, మనుష్యత్వంముముక్షుత్వం మహాపురుష సంశ్రయః" అని మహత్కృపయనుగ్రహము గలుగుట దుర్లభమని చెలవిచ్చిరి.

అజామిళోపాఖ్యానమునలన నింకొక విషయము గ్రహింపనగు. విష్ణునామములందు హరిశక్తులన్నియు నున్నవి. వానిని వినినతోడనే హరికృపగుణాదులు జ్ఞప్తికివచ్చి, యట్టిగుణాదులను సంపాదించుటకు భక్తుడు యత్నించును. ఆయత్నముచే దానికివిరుద్ధములగు దుష్టసంకల్పాదులు నశించును, వీనివివరములు Mr. A. Besant's 'The Path of Discipleship and In the Outer Court'

లోనగు నింగ్లీషు గ్రంథములలోను బ్రహ్మశ్రీ నంజుండప్ప గారయ్యగార్లి తెలుఁగుగ్రంథములలోను నరియునగు. చానఁబోవు నప్పుడు హరినామ కీర్తనాదికము పాప క్షయకరమని విష్ణుదూతలచేతను, యమునిచేతను, యమ దూతల కీకథలోఁ జెప్పఁబడినది. యాదృచ్ఛికమగు నామ కీర్తనమునకే యింత ఫలమున్నపుడు శ్రద్ధాభక్తులతోఁ గూడిన నామకీర్తనాదికమమితఫలదాయకమని యో చించనగునని కూడ నీకథలనుఁ జెలియుచున్నది. హరినామ కీర్తన ప్రభావము జెప్పిన భాగవతపురాణ మనఁగ నిది యొక్కటియే యనుమాట లేదు. ఇవి కేవలస్తోత్రవాక్యములని తలంపవీలులేదు. ఆవాక్యములు సన్నిధినిఁ గర్మాదివిధాయక వాక్యములు గఁబడవు. నామకీర్తనమవశ్యకర్తవ్యమని విధినిఁ గల్పించికొని యీవాక్యములావిధికినర్థవాదము లని నిశ్చయించవలయునని శ్రీధరస్వామియెడలను భాగ వతవ్యాఖ్యాతలు సెలవిచ్చిరి. శ్రీకృష్ణచైతన్యుల యభిప్రా యమేమన:—'నామాన్యకారి బహుధా నిజసర్వశక్తి స్తత్రార్పితానియమితః స్మరణేన కాలః, ఏతాదృశీతవ కృపాభగవన్మమాపి దుర్దైవ మీదృశమిహాజనినానురాగః. కలియుగమందు హరిసంకీర్తన మావశ్యక మని భారతభాగవతముల వలనను, మహారాష్ట్రభక్తుల చరిత్ర ములవలనను, శ్రీశంకరాచార్యకృత విష్ణుసహస్రనామ

భాష్యములవలనను, శ్రీకృష్ణచైతన్యాదుల యాచారములవలనను, స్పష్టము. "సకృన్మనః కృష్ణపదారవిందయోర్నివేశితం తద్గుణరాగి యైరిహ, న తేయమంపాశభృతశ్చ తద్భటాన్ స్వప్నేపి పశ్యంతిహిచీర్ణనిష్కృతాః." (భా. 6-1-19). దీని యనేకార్థము లారసియాచరించి ధన్యులగుదురుగాక.

౩౭. భాగవతుల లోకపాలనరీతి.

శ్రీమైత్రేయ, విదుర, ఉద్ధవ, నారదాంగిరస, వ్యాస, శుక, సూత, నారాయణ, సనత్కుమార, విష్వక్సేన, యమ, హర్యాదినవజాయం తేయులచరిత్రలవలన ముఖ్యముగ మనమరియుం దగిన విషయమేమనగా:—భగవంతుం డనని భక్తులకుం గూడ సగపడకుండ లోకోపకార మెట్లుచేయుచున్నాడో, యట్లే వాని భక్తాగ్రేసరులగు భాగవతులు గూడ సామాన్యజనులకగపడక యవ్యక్తచిహ్నములతో లోకమున సంచరించుచు, యోగ్యులగు శిష్యులకు భక్తి జ్ఞాన కర్మ వైరాగ్యము లుపదేశించి వారిమూలమునలో కోపకారముం జేయుదురు. అందులకే వారు జీవించుట. కావున వారి త్రోవ ననుసరించుటమనకుం గర్తవ్యము, జన్మసాఫల్యము. ఈవిషయము తృతీయస్కంధసారములోం జూడనగు. జీవన్ముక్తులగు నాధికారికులు భాగవత

త్తోత్తములు. స్థూలసూక్ష్మరూపంబైన యీవిశ్వమెల్ల భగవద్రూపంబనియు సయ్యది యెల్లప్రమకు వ్యతిరిక్తంబు గాదనియుం జూచుచు నప్రతిహతాభినివేశతం జేసి సుర సిద్ధ సాధ్య గంధర్వ యక్ష నర కిన్నర నాగ ముని చారణ భూత విద్యాధర ద్విజ గో లోకంబుల లోకరక్షణార్థముఁ ద్రిస్మృతుడగు.

"అవ్యాహతేష్ట గతయస్సుర సిద్ధసాధ్య
గంధర్వ యక్షనరకిన్నర నాగలోకాన్,
ముక్తాశ్చరంతి మునిచారణ భూతనాథ
విద్యాధర ద్విజగవాంభువనానికామమ్."

(భా. 11-2-23)

"జనస్యకృష్ణాద్విముఖస్య దైవా
దధర్మశీలస్య సుదుఃఖితస్య,
అనుగ్రహోయేహచరంతినూనం
భూతాని భవ్యాని (సుంగళకర = పరోపకార
శీలాని) జనార్దనస్య." (3-5-3)

"విష్ణోర్బలాత్యా స్వభృత్యార్థ కృచ్ఛ్రంతి." (3-4-25)

నారదం ప్రతిధ్రువవాక్యం.

"నూనంభవాన్ భగవతో యోంగజః పరమేష్ఠినః,
వితుదన్నటతేవీణాంహితాయజగతోఽర్కవత్" (4-8-41)

యమవాక్యం.

"ప్రాయేణభూతా ఇహవై మనోహరా
శ్చరంతి సద్రూపగుణస్వభావాః,
భూతానిపిష్టోన్నరపూజితాని దుర్దర్శలింగాని
రహంతి నశ్చక్తినుతః పరేభ్యో
మోహో మత్తాశ్చనథ సర్వతశ్చ." (6-3-17-18)

చిత్రకేతువాక్యం.

"ఏతే (మైత్రేయాదయః) పరేచసిద్ధేశా
శ్చరంతి జ్ఞానహేతవః." (6-15-19)

విదేహవాక్యం.

"విష్ణోర్భక్తాహిలోకానాం పావనాయ చరంతిహి"
(11-2-28)

వీరందఱు యోగమహిమచే నంతర్భాన బహిర్భావములను బొందఁగలరు. భాగవతాది పురాణములలో భగవంతులు, భాగవతులు, నాధికారికులు, నరులకుఁ గనపడిబోధించి తిరిగి యంతర్భావముఁ బొందినట్లున్నది. అట్టి సిద్ధులెట్లు గలుగునో దానివివరములు యోగశాస్త్రమందును, దివ్యజ్ఞానసమాజకుల గ్రంథములందును వ్యక్తీకరింపఁబడినవి. కానియాధికారికులగు దేవతలయొక్కయు, భాగవతులగు నారదాదులయొక్క నడ

తలలో నొకభేదము గలదని వసుదేవుఁడు నారదునకుఁ జెప్పెను:—'దేవచరితము భూతములకు సుఖమును దుఃఖమునుంగావించు. అచ్యుతాత్ములగు మీయట్టినాధువుల చరిత్రయన్నచో కేవలసుఖార్థమె: 'భూతానాం దేవచరితం దుఃఖాయచసుఖాయచ, సుఖాయైవహి సాధూనాం త్వా దృశానుచ్యుతాత్మనాం'(11-2-౫). ఇట్టిసాధువులును, ఆధికారికులును, సగుమహాత్ములు, వైష్ణవమనుపు, ఇంద్రుఁడు, మైత్రేయుఁడు, మనువు, దేవాపి, క్రిస్టు, మహమ్మదు, లొనగువారు. వారిప్పటికిని లోకోపకారముఁ జేయుచున్నట్లువారిశిష్యులగు బ్లావెట్సీ సుబ్బారావు ఆల్కాటు ఆనిబిసెంటు లెడ్బీటరులొనుగాఁగల మహాత్మయులనెడి పదమువినియుంటిమి గద. మనలోఁ గొందఱకు వారిలోఁ గొందఱుదర్శనము గూడ నిచ్చిరిగదఁ.మన యిష్టదేవతనుగూర్చి ప్రార్థించిన, భగవంతుల శిష్యులగు భాగవతులలో నొకనుగాని కొందఱుగాని మనయక్కఱలను దీర్తురు. ఇప్పుడు జరుగుచున్న ఐరోపా ఘోరయుద్ధములోను, జలాగ్నిలయముల లోను, సట్టిమహాత్మయులు వచ్చి మృతినొందువారి కుపశమనముఁ జేయుదురని లెడ్బీటరుగారు (The Invisible Helpers, In the Inner Life and The Hidden Side of Things) లొనుగాఁగల గ్రంథములలో వ్రాసిరి. దానిని భారతభాగవతాది గ్రంథములుగూడ బలపఱుచుచున్నవి. దేవాపిమున్నగుమహాత్మలీపనిని ఐరోపాయుద్ధములోఁ జేయు

చున్నారు. ఈరణములో బ్రిటిషు ఫ్రెంచివారిపట్టున ధర్మా భివృద్ధికొఱకు లోకోపకారము చేయుచున్న దైవీసంపత్తు గలమహాత్ములు సహాయము చేయుచున్నారు. అధర్మాభి వృద్ధికొఱకుఁ బోటుపడు నాసురసంపత్తిగలరాక్షసులు జర్మ నువారికి సాయపడుచున్నారు. 'ధర్మోజయతి,' యనున్యా యానుసారముగఁ దుదకు మనబ్రిటిషు ఫ్రెంచి లోనగువా రేజయములనే పొందుదురని మహాత్ములశిష్యులు సెలవిచ్చిరి. దానిని బాహ్యసూచనలుగూడ బలపఱుచుచున్నవి. ఈ యన్ని హేతువులచే భగవంతుఁడగు పతంజలిఋషి యోగ శాస్త్రమందు "ఈశ్వరప్రణిధానాద్వా వీతరాగవిషయం వా చిత్తం," (1-1-23,237) అనుసూత్రములలో నీశ్వరుని గాని కృష్ణద్వైపాయనాదులగుమహాత్మలనుగాని ధ్యానిం చినఁ జిత్తమందు రజస్తమములు పోయి చిత్తము శుద్ధ సత్త్వమయమయి యేకాగ్రత నొందునని సెలవిచ్చిరి. కాన మహాత్ములగు మైత్రేయమహర్షి మున్నగు ఋషు లను, వారిశిష్యులను, మనోవాక్కాయములచే సేవించి వారియాజ్ఞానువర్తులయినచో సకల పురుషార్థములు సమ కూడు,జన్మసాఫల్యమగు,లోకమునకు మహోపకారమగు.

౩౮. దక్షోపాఖ్యానము.

చాక్షుషమన్వంతరమందు దక్షుఁ డ్రజాపతి పదుగురు ప్రచేతసులకు మారిషయందు జన్మించి సృష్టిచేయుటకై తపంబుఁజేసి భగవదనుగ్రహంబున హర్యశ్వులను పదివేలమంది కొడుకులఁగనెను. వారు నారదునివలనఁ దత్త్వోపదేశముఁ బొంది నివృత్తిమార్గపరులయిరి. తిరిగి శబలాశ్వులగు పదివేలమంది దక్షునకుఁ గలిగిరి. వారుగూడ నారదోపదేశము నొంది నివృత్తిపరులైరి. అంతనలిగి దక్షుఁడు నారదునకు శాపమిచ్చెను. తదనంతరము దక్షుఁడు అసిక్నియందు షాటితులను గని వారిచేతనఁ జరాచరప్రపంచమును బుట్టించెను. ఇది మైథునసృష్టి. ఇంతకుఁబూర్వము మానససృష్టి—సంకల్పమునఁ జేసి సృష్టిజరిగెను. ఊర్ధ్వకథలనఁ బ్రవృత్తిపరులకు నివృత్తిమార్గ ముపదేశింపఁగూడదని యరయనగు. దక్షోదంతస్తోత్రములలో నద్వైతతత్త్వసుంపుగ నర్ణింపఁబడెను.

౩౯. ఇంద్రోపాఖ్యానము.

దేవలోకాధిపతియగు నింద్రుఁడైశ్వర్యగర్వముచేఁ దన పురోహితుఁడగు బృహస్పతియెడ ననాదరముఁ జేసి నందున నతఁడింద్రునిఁ ద్యజించెను. అందుచే ననురులింద్రునిరాజ్యము కొల్లఁగొనిరి. అపుడు దేవతలసుకుఁడగు విశ్వరూపునిం బురోహితుఁగ నియమించుకొని, యతని

వలన హయగ్రీవ బ్రహ్మవిద్యయగు నారాయణకవచమును గ్రహించి, దానిచే నసురులను జయించి తమరాజ్యమును దిరిగి సంపాదించిరి. తదనంతరము విశ్వరూపుఁడు యజ్ఞములను జేయించునప్పుడు స్వత్యక్షముగ దేవతలకుఁ బరోక్షముగ దైత్యులకు హవిర్భాగములనిచ్చెను. అందుచే నింద్రుఁడు కోపించి విశ్వరూపునిఁ జంపెను. దానివలన బ్రహ్మహత్యాదోషమింద్రునకుఁ గలిగెను. దీనిని భూజల వృక్షస్త్రీలయందుఁ బ్రవేశపెట్టి వారికింద్రుఁడు సుఖముల నొసంగెను. విశ్వరూపునితండ్రియగు త్వష్టయాభిచారిక ముఁజేసి యింద్రసంహారార్థమై వృత్రాసురునిఁబుట్టించెను. వాని జయించుటకు శ్రీ హరియాజ్ఞచే నారాయణ కవచనిష్ణాతుఁడగు దధీచిని ప్రార్థించి వానియస్థులచే వజ్రాయుధమును నిర్మించుకొని వృత్రుని నింద్రుఁడు సంహరించెను. వృత్రుఁడు భగవత్తత్త్వమును బోధించుచు మడిసెను. కాన హరియనుగ్రహముచే నింద్రుఁడు వృత్రుని సంహరించి దేవతాసార్వభౌమత్వమును దిరిగి సంపాదించెను. వృత్రుఁడు భగవత్సేవను భాగవతత్వైకైంకర్యమును గోరెను. ఈ కథవలన నైశ్వర్యవంతులయినను గుశుద్ధిక్రూరముఁ జేయఁగూడదనియు, సాధుహింసఁ జేయఁ గూడవనియు, నాపత్కాలమందుఁ గూడ భగవద్భాగవతానుస్మరణము, కైంకర్యమును జేయవలయుననియు నరయనగు.

౪౮. చిత్రకేతూపాఖ్యానము.

వృత్రాసురుఁ డసురయోనియందుఁ బుట్టినను, భగవద్జ్ఞానము గలుగుట కతనిపూర్వజన్మము చిత్రకేతుచరిత్రముఁ జెప్పఁబడినది. చిత్రకేతు వనుమహారాజు, కొడుకు చావునకు దుఃఖించుతఱి నారదాంగిరసులచే జ్ఞానోపదేశమునొంది వారి యనుగ్రహమున సంకర్షణ విద్యనుబొంది తదుపాసనమున విద్యాధరాధిపత్యము నొంది పెక్కాసనసంచారముఁ జేయఁగ శ్రీదక్షిణామూర్తిపార్శ్వులు సనత్కుమారములను జూచి పరిహసించి పార్వతీశాపమున వృత్రాసురుఁడుగఁ బుట్టెను. కాని చిత్రకేతుఁడు చిత్తవికారము నొందలేదు. కాన, భగవన్నిష్ఠులయినను, భాగవతోత్తములగు మహాత్ముల నాక్షేపింపఁగూడదని తెలియవచ్చు. భగవన్నైత్యాదులగు సిద్ధేశ్వరులు గూఢరూపముతో లోకోపకారముఁ జేయుటకుఁ బ్రపంచమంతటను దిరిగిన కర్మభక్తిజ్ఞానవైరాగ్యములుపదేశింతురనిన్యాయపాఖ్యానములో(భా 6-14 అ) స్పష్టముగనున్నట్లెదిదటలోఁ జెప్పియుంటిమిగద. మఱియుఁ జిత్రకేతువు సంపత్తులలో నాపత్తులలో నేకరూపముగఁ జిత్తవికారము లేనివాఁడుగనున్న ధీరుఁడని మహాదేవుఁడు స్తుతించెను. ''వికారహేతౌసతి విక్రియంతే యేషాంనచేతాంసితవీరధీరాః'' యను కాళిదాసవాక్యము స్మరణమునకుఁ దెచ్చికొని ప్రవర్తింపవలయు.

౪౧. సవిత్రాదివంశమును సప్తమమాసగర్భిణీపుంసవనవ్రతాంతర్గతములు.

పిదప సవిత్రాదిప్రభృతుల వంశమును, సప్తమమాసగర్భిణ జన్మప్రకారంబు, విష్ణుప్రీతికరంబగు పుంసవనవ్రతవిధానమును, వివరింపఁబడెను.

శ్లో. చేతోదర్పణమార్జనం భవమహా
దావాగ్నినిర్వాపణం
శ్రేయఃకైరవచంద్రికావితరణం
విద్యావధూజీవనం
ఆనందాంబుధివర్ధనం ప్రతిపదం
పూర్ణామృతాస్వాదనం
సర్వాత్మస్నపనం పరం విజయతే
శ్రీకృష్ణసంకీర్తనమ్.

హరిః ఓమ్.

శ్రీగురుభ్యోనమః.

సప్తమస్కంధసారము.

శ్లో. క్వాహం బుద్ధ్యాది సంశుద్ధః
క్వచ భూయా మహాస్థన,
దీనబంధో దయాసింధో
భక్తిం మే సృహణే దిశ.

శ్లో. చరణం స్మరణం ప్రేమ్ణా
తవదేవసుదుర్లభం,
యథాకథంచిన్మృహణే
మమభూయాదవార్నిశమ్.

శ్లో. ప్రహ్లాద నారద పరాశరపుండరీక
వ్యాసాంబరీష శుకశౌనక భీష్మదాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వసిష్ఠ విభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి.

సోదరులారా

౪.౨. సప్తమస్కంధసంగ్రహము.

సప్తమస్కంధాదిలో, "ఊతులు" వర్ణనముగలదు. ఊతులనఁగఁ బూర్వజన్మకర్మము ననుసరించి, నేనుకర్తను, నేను భోక్తను, నాను సంస్కారములుగు వాసనలు. వర్ణాశ్రమధర్మముల వివరముగూడ నీస్కంధాంతమందుఁ జేయఁబడి. ఈస్కంధములోని 15 అధ్యాయములలోఁ గర్మభక్తిజ్ఞాన వైరాగ్య ముక్తిస్వరూపములు సహేతుకముగను, మనోహరముగను, సంక్షేపముగను, వర్ణింపఁబడినను గాన నది పఠనీయము, మతీయు నాచరణీయము. వాసనలు రెండువిధములు:—అశుభములు, శుభములు. వీని వివరములు యోగవాసిష్ఠములోను, జీవన్ముక్తివివేకములోను, జూడఁదగు. క్రమముగ నవి మహాత్ముల నిగ్రహానుగ్రహములచేఁ గలిగి పురుషప్రయత్నముచే జీవయవృద్ధుల నొందుఁ గాన సత్సంగ మవశ్యకర్తవ్యము. జయవిజయులు భగవద్ద్వారపాలకులయ్యును, బ్రహ్మమానసపుత్త్రులగు సనకాదులశాపముచే నసురవాసనలనుబొందిరి. అసురబాలకుఁడైన ప్రహ్లాదునకు నారదానుగ్రహమున శుభవాసనలబ్బెను. పూర్వజన్మపుణ్యాపుణ్యకర్మము లీజన్మమందలి

శుభాశుభవాసనలకుఁ గారణములు. కానఁ జిత్తకేతువు "దేవైర్మాయాయయాపోహ్యక్షం పూర్వదిష్టం హితమస్యశత్" అని భవానితోననెను (6-17-7). ఏఁబదవస్కంధములోని మొదటిపది యధ్యాయములలో శుభాశుభవాసనలకారణ స్వరూపఫలములు నిర్ణయింపఁబడినవి కడపటి యయిదధ్యాయములలోఁ బుణ్యాపుణ్య కర్మకారణ స్వరూప ఫలములు వినిరింపఁబడినవి.

౪౩. ప్రహ్లాదచరిత్రము.

మొదటిది ప్రహ్లాదచరిత్రము. అదిసుప్రసిద్ధముగద. ప్రహ్లాదకథ భగవన్మహత్త్వనిరూపణములలో సత్యుత్తమము. ప్రేమభక్తియే యతని స్వరూపము. సనకసనందనాదులు ప్రహ్లాదులుగ జన్మించిరని చెప్పియుంటిమి గద. వారిశుభవాసన కుద్బోధము గలుగుటకును, "ఆచార్యవాన్ పురుషోవేద" యను న్యాయపరిపాలనముకొఱకును, నారదోపదేశము ప్రహ్లాదునకు గర్భమున నుండఁగనే చేయఁబడెను. అతని గుణవిశేషము లనేకవిధముల వర్ణింపఁబడినవి. తండ్రి యెన్నిబాధలుపెట్టినను, సహించి విష్ణుసర్వవ్యాపకత్వాదిగుణముల నీతీరున వర్ణించెను:—

మ. కలఁ డంభోధిఁగలండుఁ గాలిఁగలఁ డా
కాశంబునం గుంభినిం

గలఁ డగ్నిఁ దిశలం బగల్లనిశల్
ఖద్యోతచంద్రాస్మల్
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలిం
గవ్యక్తులంబంతటం
గలఁ డీశుండు గలండు తండ్రి వెనకం
గానేల నీ నాయెఱఁ.

క ఇందుంగలఁ డందు లేఁడని
సందేహమునలదుచక్రిసకోపగతుం
డెందెందువెదకిచూచిన
నందందేకలఁడు దానవాగ్రణివింటే.

పిదప స్తంభంబున నిస్సహారినింజూపెను.

మ. అంభోజాసనుఁ డాదిగాఁగఁ గృణప
ర్యంతంబువిశ్వాత్మఁ డై
సంభావంబుననుండుస్తోడవిపుల
స్తంభంబు నందుండఁడే
స్తంభాంతర్గతుఁడయ్యునుండుటకునే
సందేహమున్ లేదు ని
ర్దంభత్వంబునఁ నేఁడు గానఁబడుఁ బ్ర
త్యక్షస్వరూపంబునన్.

వ. అంత.

మ. హరిసద్భావకృతుల్ గలండనుచుఁ బ్ర
హ్లాదుండుభాషింప స
త్వరుఁడై యెందును లేడు లేడని నుతుల్
దైత్యుండు తర్జింప శ్రీ
నరసింహాకృతి నుండెనచ్యుతుఁడు నా
నాజంగమస్థావరో
త్కరగర్భంబుల సన్నిదేశముల ను
ద్దండప్రభావంబునన్.

అంతకుఁ బూర్వము హిరణ్యకశిపుఁడు ఘోరతపంబొనరించి బ్రహ్మవలన సకలైశ్వర్యఫలములు నొంది వాని ననుభవించె. ఆయైశ్వర్యమదముచేఁ దానే యీశ్వరుఁడనని భ్రమఁజెందెను కాని యితరలౌకికాలౌకికవిషయములన్నియుఁ దెలిసినవాఁడె. హిరణ్యాక్షుఁడు పోయినందులకు దితిశోకించిన నామెకుఁ జక్కఁగవిరక్తి నుపదేశించి యూరడించెను. ప్రహ్లాదచరిత్ర, విష్ణుపురాణములోను భాగవతములోను యోగవాసిష్ఠములోను మనోహరముగ వర్ణింపఁబడెను. గుణోపసంహారన్యాయము ననుసరించి యీ మూఁడువర్ణనలు మనకు గ్రాహ్యములు. "యస్య ప్రసాదాదహమేవవిష్ణుః మయ్యేవ సర్వంపరికల్పితంచ, ఇత్థంవిజానామిసదాత్మరూపం తన్మాంవిధూయాపహ్మం ప్రణతో ఽస్మి నిత్యం" (వాక్య వృత్తౌ.) "విముంచతి యదా కామాన్ మానవో మనసిస్థితాన్, తర్హ్యేవపుండరీకాక్ష

భగవత్సాన్నిధ్యకల్పకమే," (భా 7-10-10), "నామవిష్ణుః విష్ణుర్నామయేత్" (యోగవాసిష్ఠే) అని యీ వర్ణనలు ప్రహ్లాదుఁడైన ట్లని చెప్పినను, నతఁడు భగవత్సాక్షాత్కార సాయుజ్యములందును లోకోపకారకత్వములయందును బద్ధకంకణుఁడై.—

"ప్రాయేణ దేవ మునయస్స్వవిముక్తికామా
మౌనంచరంతి విజనేపరమార్థనిష్ఠాః,
నైతాన్విహాయ కృపణాన్విముముక్షు ఏకో
నాన్యంత్వదీయచరణాత్ భయతోనుపశ్యే." (7-9-44)

"దేవా, మునులు తమ ముక్తిని గోరువారై విజన ములందుమౌనముఁబూనిదివ్యమందసుగానియితరులకు మేలుగలుగఁజేయుమని యత్నింపరు. దీనులగు లోకులను విడిచినాము క్తినిగూర్చమే నేనుకోరను. సంసారమునఁదిరుగుడువడుచునాదీనజనులకు నీవుతక్కినింకొక్కని శరణంబని తలంపను" ఇట్లు శ్రీనరసింహ దేవునిస్తుతించినట్లు భాగవతము లోనున్నదికాన నతఁడు స్మరణదాస్యభక్తులకు దృష్టాంతము. అతఁడు కావించిననృసింహస్తోత్రము భాగవతములో స్తవరాజము. అదిమనసామాజికులు నొక్కిచెప్పు భగవత్సాక్షాత్కార్యమును లోకసేవను విశేషముగను ననువదించుచున్నది. దానిలో నభిజనధనవిద్యాదులకంటె భగవద్భక్తి యావశ్యకమనియు భగవదర్పణపురస్సరముగఁ గర్మ

ములఁ జేయనగునదియు, భగవదర్పణముతోఁ జేయు పూజాదికము భక్తునియందలి ప్రేమచే భగవంతుఁ డంగీకరించి మాపూజాదిస్థలము జీవుల కెంతేఁ గావలయినో యంతఁ బంచిపెట్టునుగాని తాననుభవింపఁడనియు, భగవద్ధ్యానస్మరణము, భాగవతసాంగత్యము, భక్తసకు ముఖ్యముగ నుపాదేయములనియు, బహుమనిశేషములున్నవి. నరములు కోరునుని సృపింహదేవుఁడుగఁ దనకు నరములకఁ బోలదనియు, లోకముకంటె విలక్షణమగు నాత్మభక్తిత్వమున్నదియుఁ, గామలోభాదులు లేకుండఁ జేయుమనియుఁ, దనకపకృతినొనర్చిన తండ్రిని క్షమించి యతనికి మంచిగతి నిమ్మనియు, నడిగెను. మఱియు, ముక్తిశనకక్రమలేదనియు నాత్మత్యాగపూర్వకపరోపకారముకొఱకుఁ దను భూమి పడి దీనులగు తనప్రజలు ముక్తులయ్యెడువఱకు యత్నించి నరహరి యనుగ్రహమున ననన్యచింతతోఁ వారికి ముక్త సంపాదించెదనని నిశ్చితాభిప్రాయము సెలవిచ్చిన మహాభాగవతులగు ప్రహ్లాదులగుణములు నాకల్యముగ వర్ణింపఁ నలవియే? కొన్నిహరిభక్తిభూమికలలో వర్ణించితిని. హరియందును, సర్వభూతములందును నేకభావముగల మహాత్ముఁడు. వానిచరిత్రములన నరయనగు కొన్ని విశేషములు హరిభక్తి భూమికలలో వివరించితి. భగవన్నింద్యము, భాగవతాపచారము, నరాసనర్థకరములని హిరణ్యకశిపు నడత

వలనఁ దెలియనగు. హిరణ్యాక్షు హిరణ్యకశిపుల జన్మకా రణ మిదివఱలో వివరింపఁబడె. వారివైరభక్తిస్వరూపఫల ములు దశమస్కంధనారములోఁ జూడనగు.

౪౫. వార్ష్యనుగ్రహంబున రుద్రునకీర్తి యతిశయించుట.

శ్రీహార్ష్యనుగ్రహమున రుద్రునకుఁ ద్రిపురసంహారము లబ్ధమయినట్లును, రుద్రునకీర్తి యతిశయించినట్లును, నిర్ణయిం పఁబడినది.

౪౬. నారదాగమనాదులు వివరించుట.

నారదులు ధర్మరాజునకు సాధారణాసాధారణధర్మ ములఁగు సర్వాశ్రమధర్మము లుపదేశించి గుణములచేత ముఖ్యముగ నర్జునునిర్ణయముఁ జేయనగునని యాతీరున సెల విచ్చిరి:—(భా 7-11-34). "యస్య యల్లక్షణంపోక్తం పుంసో వర్ణాభినూచకం, యదన్యత్రాపినృశ్యేత తత్తేనైవ వినిర్దిశేత్. శమాదిభిరేన బ్రాహ్మణాది వ్యవహారోముఖ్యః నజాతిమాత్రాటత్యాహ—యస్యేతి. శ్రీధరటీకః:—పవర్ణం బున కేలక్షణంబు సెప్పఁబడియె నయ్యదియితరులలోఁ గన్ప ట్టునేని దాన నతనిఁ దద్వర్ణయోగ్యుంగా సిద్ధాంపఁదగు." మఱియు, "తన కులధర్మముఁ విడిచి దానన్యవృత్తిఁ జరించుచో, పనినడిసేనఁజేసి పరిపాకము వొందకయెవ్వఁ డేని చచ్చిన మఱుమేనునైన నది సిద్ధివహించుఁ దదీయ

నేనఁ బొసినఁ, గుల ధర్మగౌరవము సిద్ధినహించునెయెన్ని మేనులక్?''

గఒ. ఆత్మానాత్మవిభాగము.

నారదులీతీరున ధర్మరాజున కాత్మానాత్మవిభాగమును ముపదేశించిరిఁ:— '' సంకల్పసంజనంబునఁ గామమును, గామత్యాగమునఁ గ్రోధమును, దృశ్యపదార్థములం గనర్థ విమర్శమునలోభమును, వస్తువిచారమున భయమును, నాత్మానాత్మవివేకమున శోకమోహాములను, నాధునేన నంబున దంభమును, మౌనమున యోగాంతరాయము లయిన లోకవార్తాదులను, దేహాద్యభిమానత్యాగమున హింసను, గృహచే భూతములవలనిదుఃఖమును, సమాధిచే దైవిక సుఖదుఃఖములను, ప్రాణాయామాదిబలమున దేహజన్యదుఃఖమును, నాత్వికాహారాదిసేవనంబున నిద్ర ను, సత్త్వమున రజస్తమస్సులను, నుపశమమున సత్త్వ ముని,గురుభక్తిచే సర్వమును,జయింపవలయు.జ్ఞానదీపము నిచ్చిన నాయొడ్డభగవత్స్వరూపుఁడైన గురువు నామాన్య మానవుండను ననసూయబుద్ధిచేసిన వానిచదువు కుంజరశౌచం బురీతి నిష్ఫలంబు. లోకము మనుష్యమాత్రుఁగాఁదలఁచు నీకృష్ణుఁడే నాయొడ్డభగవంతుఁడ''ని నారదులు బోధించె. ఈబోధయొక్కయు, భగవంతులుద్ధవున కుపదేశించిన వర్ణాశ్రమబోధయొక్కయుఁ దాత్పర్యమే మన:—వర్ణా

శ్రమధర్మములను నిష్కామముతోను, నీశ్వరార్పణబుద్ధి తోను, నాచరించినచో గర్మబంధముక్రమముగ బాసి, భగవద్భక్తిచేకురు. కాననే శ్రీశంకరభగవత్పాదులు కర్మ యోగరహస్య మీశ్వరశరణాగతి యని చరమశ్లోకప్రతీక లో వ్రాసిరి. కావుననే శ్రీకృష్ణులు బోధదేవులు వర్ణాశ్రమ ధర్మ విచారఫలము క్రమక్రమముగ గర్మత్యాగమనియు, సర్వకర్మత్యాగపూర్వకమైన భూతదయయు, భగవచ్ఛర ణాగతియు, మానసముఖ్యధర్ములనియు, నుపదిశిరి. కాన నట్టి మహాఫలదాయకములు గాని ప్రకృతవర్ణాశ్రమ ధర్మాభాసలు సంకరములు, పరిహాస్యస్పదంబులు. అవి మాత్రంగాని మనకు మేలు గలుగదని మహాత్ములయాశయ ము. ''శరీరమును రథముగా, నింద్రియములను రథ్యములుగా, నింద్రియప్రేరకంబైన మనస్సును బగ్గములుగా, శబ్దాది విషయముల గంతెన్న దేశములుగా, బుద్ధిని సారథిగా, జీవుము నీశ్వరకృపామహాబంధనముగా, దశవిధప్రాణము లనుయుముగా, ధర్మాధర్మాభిమానములు జక్రములుగా, జీవునిరథికుగా, బ్రణవమును ధనుస్సుగా, శుద్ధజీవుని శర ముగా, బరబ్రహ్మమును లక్ష్యముగా, బెట్టలు నిరూపిం తురు. రాగము, ద్వేషము, లోభము, శోకము, మోహము, భయము, మదము, మాన, మవమాన, మసూయ, మాయ, హింస, మత్సరము, రజస్సు, ప్రమాద, మాకలి,

నిత్య మున్నగురిజస్తమఃప్రకృతికంబులును, సత్త్వస్వభావ ములునగు నవి యెల్లశత్రువులు. ఇంద్రియాదిపరికరనికరం బెల్ల నాత్మవశమున నిలుప నశరీరరూపంబైన రథము నెందాఁక నరుఁడు నహింసు నందాఁక మహాశ్వేవానిశాతం బైన జ్ఞానఖడ్గముంబూని యచ్యుతాంఘ్రిబలమున నజాతులం నిరసించి యాత్మానందమున సంతోషించు. అప్పుడుపశాంతుఁ డై రథాదికమగు నీపరికరమునెల్ల నువేక్షింపఁజను. తప్పిన నసదింద్రియములును రథ్యములు, నసద్బుద్ధియును సారథియు నాప్రబుద్ధు నుత్పథమునకీడ్చి విషయశత్రువులయొద్దఁజేర్చు. ఆశత్రువు లధికమృత్యుభయంబై మోహాంధంబైన సంసార కూపమున రథ్యసారథులతో నాతనిఁద్రోచు. ప్రవృత్తమునివృత్తమునన, నైదిక కర్మంబు ద్వివిధంబు. ప్రవృత్తమునం బుసరాపృత్తియు, నివృత్తమున మోక్షంబు నుంగలుగు. శ్యేనాదిహింసకర్మంబు ప్రవృత్తియము. కామ్య మత్యాశ్వస్తియు క్తంబైన యగ్నిహోత్రాదికంబు. దర్శ పూర్ణమాసములు, చాతుర్మాస్యము, పశుయాగము, సోమ యాగము, వైశ్వదేవము, బలిహరణ మనునవి యిష్టమునఁ బరఁగు, ప్రవృత్తికర్మమునాఁబడు. దేవాలయారామకూప తటాకాదినిర్మాణము పూర్తలక్షణంబైన ప్రవృత్తంబు. దేహాంతరారంభకమగు పుంసోదాశాద ప్రవృత్తపరిణామము, ధూమరాత్రికృష్ణపక్షదక్షిణాయ నా భి మా ని దే వ త లు,

సోమలోకము, దర్శ, మోమధి, వీరుత్తులు,అన్నము, శేతస్సు నను క్రమముసం బ్రవృత్తకర్మమార్గము పునర్భవకారణం బగు. వీనిలో ననుక్రమంబునఁ జొచ్చి తత్తత్సాన్నిధ్యముఁ బొంది మగిడి నిష్కామాదిశ్మశానాంతములైన సంసారముల సంస్కరించుచున్న దివ్యజుఁడు ప్రవృత్తకర్మమున నీలోక మునంబుట్టు. జ్ఞానదీపములగు నింద్రియములలోఁ స్వకర్మ ములు సయ్యింద్రియములను సంకల్పమూలమగు మనస్సు నందును,వికారాన్వితంబైన యస్మన్మనస్సును విద్యాలక్షణం బైన వాఙ్మనసందును, దాని నన్నసమామ్నాయంబునం దును, దాని సర్వాత్మకంబైన యోంకారంబునందును, నయోంకారమును బిందువునందును, దాని నాదమం దును, దానింబ్రణమందు, నాసూత్రాత్మని బ్రహ్మమందును, సమన్వయించి,నుగ్ని,సూర్యుఁ డమాపూర్వాహ్ణ శుక్లపక్ష పూర్ణిమో త్తరాయణాభిమానిదేవతలు నను మార్గము నంజొచ్చి బ్రహ్మలోక మధిగమించి స్థూలోపాధి యగు విశ్వునకు సూక్ష్మలయంబుఁ గావించి సూక్ష్మోపాధి యగు తైజసుండై,సూక్ష్ముం గారణమున లయించి, కారణో పాధియగు ప్రాజ్ఞుఁడై కారణస్వరూపమును సాక్షిస్వరూపం బున సమన్వయించి, తురీయుఁడై సర్వలయమున నాత్ముఁడు ముక్తుఁడగు. అట్లు బ్రహ్మలోకం బధిగమించినవారికి నాలు గుగతులు గలుగు. ఆలోకమును సాధించిన సగుణ

బ్రహ్మోపాసకులు బ్రహ్మలోకంబు నడసి యాబ్రహ్మతో ముక్తి నొందుట యొకటి. అట్టి సగుణ బ్రహ్మోపాసకులలోను, నిర్గుణ బ్రహ్మజ్ఞానులలోను, గొందఱకు నంతకుముందు వారుచేసిన ప్రకృష్టకర్మోపాసనలనుబట్టి వే ఱొకకల్పమునఁ బుణ్యతారతమ్యమున నాధికారికపదంబు లభించుట యుఱకయొకటి. అశ్వమేధయాజులు, సత్య బ్రహ్మోపాసకులు, బ్రహ్మలోక మధిగమించి హిరణ్యగర్భవిలయాంతర మీ మాననసృష్టి(కల్పము)లో జన్మింపరు. ఇది మూఁడవది. భగవద్భక్తులై బ్రహ్మలోకంబు గతించినవారి కచ్చటి కొచ్చినప్పుడు దానినిభేదించి విష్ణుపదం బాకోరిహించుట నాల్గవది. నిర్గుణజ్ఞానికి దేహావియోగకాలమందే ముక్తి. నాలగ్రామమందు విష్ణుబుద్ధిని, భోపాణమందు శివబుద్ధిని వలెఁ, జేయు ప్రతికోపాసకులు విద్యుల్లోకము నర్చిరాదిమార్గమున నేగుదురు. ఇయ్యది దేవయానంబు, నివృత్తకర్మగమ్యంబు. ప్రవృత్తకర్మపరుఁడానుపూర్వితో మగిడిమగిడి పుట్టువిధమున నివృత్తినిష్ఠుఁడైన యాత్మయాజి యుపశాంతాత్ముఁడాత్మస్థుఁడు గావునఁ బునరావృత్తి నొందఁడు. వేదబోధితంబులైన యీపితృయాన దేవయానములరెంటిని శాస్త్రపరిశీలనంబున నెఱిఁగిన యతఁడు దేహస్థుఁడయ్యు మోహాముం బొరయఁడు. దేహములకాదిని గారణరూపమున నంతమున నవధిరూపమునను వెలుపల భోగ్యరూప

మునను లోపల భోక్తృరూపమునను బర మపరమునను దనరి జ్ఞానజ్ఞేయంబులు, వచన వాచ్యంబులు, తనుఃప్రకాశంబులును, దానయై జ్ఞాని తనకంకె లాతిన స్తువుంగానక యప్పుడు పరమాత్మయై వెలయుఁగావున మోహమెట్లు లేదయు? ప్రతిబింబము వాస్తవముగాదని తర్కనిరోధముఁ నిశ్చితంబై యున్నను, వాస్తవంబని తోఁచురీతి నింద్రియాగోచరవిషయంబెల్ల దుష్టుంబు గావున నాభాసరూపమున నర్థమని వికల్పితంబగు. అయ్యది పారమార్థికంబుగాదు. పృథివ్యాదిపంచభూతములు యైక్యబుద్ధ్యాలంబనములగుపమై యవ్యయమగు దేహాదికము సంఘాతారంభకపరిణామములలో నొక్కటిగాని, సంఘాతముగాని, తద్వికారముగాని, తత్పరిణామముగాని, తత్వత్యంతభిన్నముగాని, తదనిష్టముగానికాదు. కావున మృషాభూతము. మహాభూతములనయవిద్రవ్యములు గావున సూక్ష్మేన్ద్రియములు లేకుండిన నుండవు. అవయవి లేకుండిన చోనవయవములు నుండఁజాలవు. పరమాత్మస్వరూపమునకు వాస్తవభేదము లేకుండినను, బూర్వరూపారోపనావశ్యముఁజేసి భ్రాంతిగలుగు. ఆభ్రాంతి యవిద్యయుండునంతకునుండు. అయ్యవిద్య దొలఁగినఁ దానుందోఁపనతొలంగు. స్వప్నమున నొండొకస్వప్నము జాగరంబును గాంచురీతి, సర్వము మిథ్యయై యున్నను, శాస్త్రముపిధినిషేధములబోధించు. ఆత్మతత్త్వానుభవమున భావా

ద్వైత క్రియాద్వైత ద్రవ్యాద్వైతములనఁ ద్రివిధా
ద్వైతము నాలోచించి, మునివస్తువునెడ భేదబుద్ధి త
దధికారభేదమునఁ గల్గు భేదబుద్ధి, సత్కర్మసాధితఫల
మాశ్రేక భోగ్యమనుబుద్ధి, యనుమూఁడు స్వప్నములను
జాగ్రదాద్యవస్థాత్రయమును నిరసించు. పటమునకుఁ
దంతువులకు నైక్యమె ల్లప్పు భేదము మిథ్యగావున నుత్ప
త్తికిఁ బిన్నటఁ గార్యకారణంబులు రెండునొక్కటియే
యని యాలోచించుట భావాద్వైతము, మనోవాక్కాయ
కృతమునైన సర్వకర్మములను సాక్షాత్పరబ్రహ్మమునందు
సమర్పించుట క్రియాద్వైతము. తనకును జాయా సుతా
దులకు నితర ప్రాణులకు దేహము పంచభూతాత్మకత్వమున
నొక్కటేయనియు భోక్తృపరమాత్మస్వరూపమున నొక్కఁ
డేయనియు నభేదమాలోచించి యందఱి యర్థ కామ
ములు నొక్కటిగాఁ జూచుట ద్రవ్యాద్వైతము. ఎన్నని
కెయ్యది, దేనినెండెన్నినివలన నిష్కృతిగాకుండు, నవ్వి
ధంబు దప్పకుండ నరుం డనాపన్నమయంబుగఁ గర్మము
లాచరింపవలయు ఇవి యాదిగాఁ గలుగు వేదచోదిత
కర్మముల నర్తించు నరుఁడు గృహాశ్రమంబునుండియుఁ
గృష్ణునిమీఁదిభక్తియోగముఁదద్గలింగాంచు." మఱియు,

లౌకికాలౌకికకర్మములనన్నియు భగవదర్పణ పుర
స్సరంబుగ భగవత్ప్రీతికొఱకుఁజేసి భగవదనుగ్రహముఁ
బడసి సంసారబంధమోచనంబు నొందవనుచుఁజెప్పి

పూర్వకల్పమందలి తనగంధర్వజన్మముఁ జెప్పి, శ్రీకృష్ణభక్తి యాత్యంతిక పురుషార్థదాయకమనిచెప్పి, యిట్లు నారదులు నిగమించిరి:—

ఉ. "ఏపరమేశుచే జగము లీ
సచరాచరకోట్రిశో సము
ద్దీపితమయ్యె నేవిభుని
దివ్యకళాంశజుఁబ్రగర్భగా
రీపతిముఖ్యదేవమునిబృందము లెవ్వఁడంతుఁ
జ్యుతుండాపురుషోత్తముండు
కరుణాంబుధి కృష్ణుఁడుపోన రేశ్వరా!

అఖిలాధారుఁడ జాదిదుర్లభుఁడు బ్రహ్మంబైన విష్ణుండు నీ
సుఖమందర్చితుఁడై నివాసగతుఁడై
మత్స్యాకృతిఁ నేవ్యుఁడై
సఖుఁయై చారకుఁడై మనోవచనతుఁడై
సంబంధియై మంత్రియై
సుఖదుండయ్యె భవన్మహోమహిమఁ
దాఁజోద్యంబుధాత్రీశ్వరా"

౪౭. కర్మబ్రహ్మ విచారము.

మఱియు, కర్మబ్రహ్మవిచార మిదివఱలో నేను జేసిన శ్రీవిద్యారణ్య చరిత్రములో నిట్లు సంగ్రహించితిని:—

"మనచర్యకు సంస్కృతమునఁ బేసు కర్మ - అదిలౌకికము, అలౌకికము, నని రెండువిధములు. లౌకికమన, మనము చేయుభోజనమజ్జనాదులు.అలౌకికము,శ్రౌతము,స్మార్తము, అని రెండు తెఱఁగులు. శ్రౌతము వేదోక్తము,స్మార్తము స్మృతిపురాణేతిహాసాద్యుక్తము. ఈయుభయకర్మములు నిత్య, నైమిత్తిక, కామ్యము, లని త్రివిధములు.ప్రతిదినము బ్రాహ్మణాదినగ్నులు,బ్రహ్మచర్యాద్యాశ్రములు,తప్పక చేయ నలసిన దని శ్రుతిస్మృత్యాదులలోఁ జెప్పఁబడిన కర్మములు నిత్యములు; ఆధాన సంధ్యానంతనాదులు నిత్యములు. అమావాస్యాగ్రహణాదినిమిత్తము బురస్కరించుకొని చెప్పఁబడు శ్రాద్ధకర్మాదికము, పాపపరిహారక మగు ప్రాయశ్చిత్తకర్మము, నైమిత్తికములు. ఫలముకోరి చేయునది కామ్యకర్మ. సృష్టికొఱకుఁ జేయుకారీరవారుణజపాదులు కామ్యములు. మఱియు నలౌకికకర్మము ప్రవృత్తినివృత్తి రూపములుగ నున్నది సంసారసంబంధముగలది ప్రవృత్తి, దానిని శుకాచార్యాదులంగీకరించిరి. నివృత్తి సంసారసంబంధము లేనిది, దానిని సనకాదులు స్వీకరించిరి. మఱియు సర్వకర్మము, మానసికము, వాచికము, కాయికము, నని యుఁ గూడ నగు. కర్మ, ధర్మ, శబ్దములు ప్రాయికముగాన లౌకికకర్మార్థమందు శ్రౌతస్మార్తగ్రంథములలో వాడంబడు ను. ఈకర్మకు ఫలముకలదు. ఆఫలమైహిక మనియు, నా

ముష్మికమనియు,ద్వివిధము.అష్టకాదినాధ్యమగు పుష్ట్యాది ఫలమైహికము.ఆముష్మిక మభ్యుదయము, నిశ్రేయసము, అనిరెండు తెఱఁగులు.అభ్యుదయమనఁగాఁ బారత్రికస్వర్గాది భోగము. నిశ్రేయస మనమోక్షము. కర్మమభ్యుదయము నకు సాక్షాత్సాధనము. కర్మవలనఁ జిత్తశుద్ధి యుదయించి తదనంతరము తత్త్వజ్ఞానముపుట్టిదానిపరిపాకముచే మోక్షము కలుగును,గాన నిశ్రేయసమునకుఁ బరంపరాకారణము కర్మము. ధర్మమునాల సుఖము,జ్ఞానమును బుట్టు, జ్ఞానము వలన మోక్షముఁ బొందును, అని స్మృతికూఁడ జెప్పుచున్నది.సర్వాశ్రమములచేఁ నుష్ఠింపఁబడు నిత్యకర్మలనబ్రత్యవాయ (పాప) పరిహారము, పుణ్యలోకప్రాప్తి, బ్రహ్మజ్ఞానేచ్ఛ, కలుగు నని, స్మృతిస్మృతిమీమాంసాన్వయసిద్ధాంతము. నిత్యకామ్యకర్మములఁ జేసినచో ఫలదాయకములు గాన నవి తద్విషయములో సమములయ్యును నిత్యములు చేయనిచోఁ బాపమునిచ్చును గాన కామ్యములకంటె భిన్నములు.సర్వమొసఁగునవి నిచ్చునపుడుఁ జేయుక తప్పని కర్మలు గాన నిత్యములనంటివే. నైమిత్తికములు కూడఁ దప్పని సరియే. నిత్యనైమిత్తికకర్మానుష్ఠానమునలనఁ జిత్తశుద్ధి కలిగి జ్ఞానోత్పత్తికలుగును గాని, రాగప్రయుక్తములయిన కామ్యకర్మలను జేసినచో జ్ఞానేచ్ఛకలుగదు. నిత్యకర్మము సంకల్పభేదముచే సంస్కారము,వివిదిపాజనకము, నని రెండు

విధములు గలది. శ్రుతిస్మృతులలో విహిత మనిచెప్పం బడుకర్మ సంస్కారము. నిషేకాదిశ్మశానాంతసంస్కార ములు, వృష్టాంతములు. తానుచేయుకర్మము(లౌకికమయిన వలౌకికమయినను సరె) తనకు వైఫ (చేయుక తప్పదు) మనియు, దానిఫలమీశ్వరునకర్పణము చేయఁబడుఁగాక, యది తనకక్కఱలేదు, అని యెనఁబడు కర్మముఁ జేయునో యది వానికిఁ సత్త్వజ్ఞానేచ్ఛను బుట్టించును. కాన మోక్షేచ్ఛగలవాఁ డీశ్వరార్పణబుద్ధిచేఁ గర్మముఁ జేయు నగు. ప్రపంచము లో మానవజాతిచేయు కర్మనాధారణము, అనాధారణము, నని ద్వివిధము. సత్యము, దయ, క్షమ, శమసూయ, శుచిత్వము, అనాయాసము, మంగళము, అకార్పణ్యము, శమము, దానము, అహింస, గురుశుశ్రూష, తీర్థసేవ, ఆలోభత్వము, దేవపూజ, మొదలగునవి మానవనాధారణధర్మములు. ఆయాయి వర్ణములకు, ఆయాయి ఆశ్రమములకు, శ్రుతిస్మృతులలోఁ జెప్పఁబడినపూర్వోక్త ధర్మములు, అనాధారణములు. ఇవి యన్నియు నీశ్వరార్పణ బుద్ధితో ముముక్షువుచేఁ జేయఁబడినచో మోక్షనాధనము లగు చిత్తశుద్ధిజ్ఞానములను బుట్టించు. మోక్షమనునిశ్రేయసమన, నాత్మస్వరూపము తానని యెఱుఁగుట. స్థూలదృష్టిచేఁ జూడ, లోకములో నాత్మ, యనాత్మ, యను రెండువస్తువులు తెలియుచున్నవి. బుద్ధిమొదలు దేహము

వఱకు నుండు ప్రపంచ మనాత్మ యనఁబడు. తదితరము, దానికి నాధారము, ఆత్మ:—ఆయాత్మ యొక్క యాథార్థ్యమును గుఱుపడేఁ శాస్త్రజన్యజ్ఞానముచే నుత్తమాధికారు లరి యుదురు. ఆత్మయే జిజ్ఞాసుని జస్వరూప మని యఱయుట మోక్ష మని యద్వైతుల నిశ్చయము. అదిజన్య ముకాదు. ఆత్మ నిత్యము. ఆత్మంతరూపస్యము, దానినిజస్థితిని దెలియు టయే మోక్ష ప్రాప్తి. దాని మఱుంగు దెలియకుండుటచే ననాత్మయగు జగము దానికంటె వేఱనియు, నదితాను, తనది యనియు, భ్రమగలుగు. ఆత్మకంటె జగము వేఱు కాదనియు, జగమునకు నాత్మయాధారి మనియు, లెస్సగ ననుభవమునకుఁ దెచ్చికొనవలయు. ఆత్మకు, ననాత్మకు సంబంధమును దెలుపుటకు మృత్పట రజ్జుసర్ప దృష్టాంత ములు శ్రుతులలో నున్నవి. కుండఁ జేయుటకు ముందు, చేసిన తర్వాత, కుండ పగిలిపోయిన తర్వాత,—మూఁడుకా లములలోను—దానికి హేతువగుమన్ను మన కగపడుచున్నది. మట్టి వికారమేకుండ. మట్టి స్వరూపము తెలిసినచో దాని యాకారవిశేషమే కుండయనియు, మట్టికంటె వేఱు కాదనియు, లెస్సగఁ దెలియ నగు. అటులే యీజగత్తు యొక్క సృష్టికిఁబూర్వము, స్థితికాలమందును, ప్రళయ మందును, జగత్తు నాత్మకంటె వేఱుకాదు. ఆత్మయొక్క యాకారవిశేషమే యని యఱయఁదగును. దీనిని 'పరిణా

మవాదము' అని శాస్త్రజ్ఞులందురు. అనఁగాఁ గారణము తన రూపుమాఱి కార్యరూప మగుట. పాలు పెరుఁగయిన ట్లు, మన్ను కుండయయినట్లు—ఇట్టిసంబంధ మీశ్వరునకు జగత్తునకునున్నదనినచోఁ బ్రతి పలుసులోనునీశ్వరుఁడై తన్న మున్నది బోధించినచో, నుపాసకులకు 'ఆత్మైవాసన్సర్వ భూతానీ'యను న్యాయము ననుసరించి సర్వప్రపంచవిషయ ములందు సోహంబ్రహ్మము, సర్వము తన స్వరూప మను జ్ఞానము, నహింసాభూతదయాసత్యగుణాదులు సలుపఁడును. అందుకొఱకు నీవాదము ననుసరించి మృష్టమృష్టాం తము శ్రుతులలోఁ జెప్పఁబడెను. ఇది వ్యాసహార భూమిలో నున్నమవశేషను బోధించుచున్నది. దీని సాధన ములు భగవద్గీతా ద్వాదశాధ్యాయాదులలోఁ జూడఁగఁగు. ఈ దృష్టాంతములలన నింకొక సంగతిఁ దెలియఁగఁగు. కార్య ము కారణముకంటె భిన్నరూపము గలదిగా స్థూలదృష్టుల కగపడినను నిజస్వరూపము విచారించినచోఁ గార్యము కారణమును విడిచి యగపడదు గాన కారణజ్ఞానము కలు గఁ గార్యము కారణరూపమే యని తెలిసి గ్రహించుటయే నిజమయిన తెలివి. అటులే సత్పదార్థ మగు నాత్మను దెలి యఁగఁ గార్య మగుప్రపంచ మాత్మను విడిచియుండదు. కాన ప్రపంచము యొక్క నిజస్వరూప మాత్మయే యని తెలిసి గ్రహించుటయే నిజమయిన తెలివి. ప్రపంచము

వికారము, నామమాత్రముగలది, సత్యముగాదు, అని చెప్పులకు ఘటము వికారము, నామమాత్రము వ్యవహారమునకుఁ గాను ధరించినది, సత్యము కాదు, అని "మృత్తికేత్యేవ సత్యం వాచారంభణం వికారో నామధేయం" అని ఛాందోగ్యములో సోపస్కరముగ నున్నది. పరమార్థము విచారించినచో, సనాత్మయగు ప్రపంచమునకు నాత్మను విడిచి వేఱుస్థితి లేదు. ఈయర్థమును స్ఫుటముగ బోధపఱుపుటకు మహోపనిషత్తులోనగువానిలో రజ్జుసర్పభ్రాంతముస్వీకరింపఁబడి.పురుషుఁడు త్రాటినిజూచి పామని భ్రమసడినపుడు నిజముగా బామును జూచినపుడు కలుగు భయకంపాదులు గలుగుచున్నవిగద—అటులే మనకు మన దేహము మన మనియు, దేహసంబంధులగుబంధువులు, స్నేహితులు, చరాచరాత్మకప్రపంచము, మనవియనియు, నృశంసశాస్త్రము మున్నంతసేపుకు వానియందు మోహము పోదు. అది సర్వానుభవసిద్ధమే. దేహాదులు సప్తిస్థానియములు. అనఁగా నాత్మచైతన్యమును మన మెఱుంగక దానిని దేహము దేహసంబంధమగు సర్వప్రపంచము నని భ్రమయుటలన వానినశేమయితిమి. సర్పముకాదు, రజ్జు నని తెలిసినయాప్తుఁడు చెప్పినతోడనే, భయకంపాదులుడిగి యది నిజముకా దనుజ్ఞానము మన కంకురించును. అటులే గురూపదేశశాస్త్రజ్ఞానములచే బ్రపంచము

మనము కాదు, మనది కాదు, అదియు, మనము, నాశ్వస్వరూపమేయని యనుభవము కలిగినచోఁ బూర్వావస్థ నిజము కావని తెలియదా? మనకు భ్రమలేక పూర్వము, భ్రమయున్నప్పుఁడు, అది నివాణమయిన తరువాతను, రజ్జువునలె నాశ్మ యున్నదిగాని సర్పము లేదు, ప్రపంచము లేదు,—అయినను, సర్పమునలెను, జగత్తునలెను, రజ్వాత్మలు, మనకగపడినవి. కాన నదిఁ'బనర్మిథ్యా' మనిశాస్త్రజ్ఞులందురు. అనఁగా నొకవస్తువు తనస్వరూపముచేతనే యింకొక స్వరూపముతోఁ గగపడుట విపర్యము. త్రాడు పామునలె గానుపించుట తనస్వరూపము మాఱి యింకొకటిగ నగపడుట పరిణామము—మన్నుకుండగమాఱినట్లు. ఈరెండువాదములు శ్రుతిసిద్ధములయినను విపర్యము పరమార్థతత్త్వమును బోధించుననియు, పరిణామము, ఉపాసనార్థమనియు, శంకరులు సూత్రభాష్యాదులలో స్థాపనచేసిరి. ఈరెండుదృష్టాంతములవలన మనమరయఁగను నంశమేమనఁ 'గారణములేనిది కార్యముకలుగదు, ఆధారము లేనిది భ్రమ గలుగదు. అనఁగా మన్నులేనిది కుండను జేయలేము, త్రాడులేనిది పాము అనిభయపడము,' అనుజ్ఞానము. కాన సర్వప్రపంచమునకుఁ గారణము, లేక యధిష్ఠానము, నగునొకటి యుండవలయు. దానికి 'సత్', 'తత్', 'బ్రహ్మ'

'ఆత్మా' అని వేదనామములు. కారణమును విడిచి కార్య ముండనిరీతి, అధిష్ఠానమును విడిచి భ్రమలేని రీతి, నాత్మ ను విడిచి జగత్తుండదు, అని తెలియవలెను. ఇందుకే యు ద్వైతులు జగత్తు మిథ్యయనియెరగరు. అసఁగా బ్రహ్మా కంటె జగత్తు వేఱుగ సృష్టిస్థితిలయములు గలదిగా దని తాత్పర్యము. అయితే బ్రహ్మకంటె వేఱుగ మన యింద్రి యములకు గోచరించు చున్నది కాన జగత్తు స్థితికాల ములో బ్రహ్మకంటె వేఱుగా నగపడుచున్నది. కాన నేజగత్తు బ్రహ్మకంటె వేఱా, కాదా, యని చెప్పుట య గ్నికి దాహకశక్తినలె సాధ్యము కాదనియు, నుభయులసం బంధ మనిర్వచనీయమనియు, శాస్త్రయుక్తులతో నద్వై తాచార్యులు స్థాపించిరి. మఱియు, 'మిథ్య' యనఁగ శశ విషాణమువలె శూన్యమని కాదు, బ్రహ్మకంటె వేఱుగ నుండదు, అనియు, వ్యవహారకమనియుఁ, దెలియ నగు. దీనినిందెలియక, పూర్వులలోఁ గొందఱు భ్రమపడినారు. కాననే యద్వైతులు శ్రుతియుక్త్యనుభవములచే బద్ధా వస్థ వ్యావహారికమనియు, ముక్తావస్థపారమార్థికమనియు, నుడివిరి. పూర్వోక్తభ్రమ మనకనాదిగఁ గల దని మన యనుభవమే చెప్పుచున్నది. దానిని శ్రుతిస్మృతులు వ్యక్తీ కరించినవి. ఆభ్రమకుఁగారణ మగు సజ్ఞానము నవిద్య యం

దును. దానినివృత్తియేమోక్షమనియు, లేక మోక్షఫలమనియు, సందును. దాని యానరణ విక్షేపాదివిశేషములను బంచదశిలోఁజూడ నగు. ఆత్మయొక్కట్టియె త్రికాలాబాధ్యమగు సత్పదార్థమని చెప్పుటచే జీవులుకూడఁ జైతన్యస్వరూపులగుటఁజేసి యాత్మస్వరూపులే యనియును, అవిద్యోపాధిసంబంధముచే నాత్మ పలువిధములుగఁ గనఁబడి, వానికి బంధమోక్షములు జలచంద్రనృత్తిద్రోణములవలె లభ్యములగుననియు, బ్రహ్మాత్మైక్యానుభూతాకారమువలన నజ్ఞానము సంసారమును నశించి యానందస్వరూపుఁడగు ననియు, నద్వైతసిద్ధాంతము. ఏపనిని—లౌకికకర్మగాని లేక యలౌకికకర్మగాని—చేసినను, మనోవాక్కాయము లేకీభవింపఁజేసి, ఫలాభిసంధిలేక తనకు నైధమని యెంచి, యీశ్వరునందు నిత్యకర్మము దానిఫలమును సమర్పించి కామ్యకర్మాచరణముందుఁ గలిగిన దృష్టాసక్తిఁ దానిని జేయఁగ నట్టిధన్యునకు, పాపహరమై యహంమమతలు తగ్గి యతఁడు లోకోపకారము చేయ నగు. దానంజేసి తనకు శ్రేయస్సగు. రజస్తమోగుణములు తగ్గి సత్త్వము వృద్ధియై, జ్ఞానోదయమునకుఁ దగిన యవస్థ యతని కొక జన్మమందుఁగాని యనేకజన్మములయందుఁ గాని, చేకూఱు. మఱియు భక్తివైరాగ్యములతోఁగూడిన జ్ఞానము వృద్ధిఁ

బొందఁగ, సాధనసంపత్తి స్థిరీకరణముకొఱకు, నాత్మస్వరూపము తెలియఁగ, సుఖమునొందు మని శ్రుతిశిరస్సులు, భగవద్గీతాభాగవతములు, వ్యాసనూత్నములు, నొక్కి చెప్పుచున్నవి. వీనిలోని సూక్ష్మలేశము లీతీఱున శంకరులు, మాధవాదులుం, దమతమ భాష్యాదులలో వ్రాసిరి. ఐహికాముష్మిక విషయభోగములనుండి విరక్తి, సగుణ నిర్గుణోపాసనము, నత్త్వజ్ఞానము, మోక్షమునకు సాధనములని యుపనిషన్మతము. ఈ మూఁటిలో నిరక్తి ప్రథమ భూమిక. అది లేనిది తక్కిన రెండులనఁబడవు. భక్తినలన విరక్తిజ్ఞానములు గలుగునని భాగవతమతము. ఉపాసనకే భక్తియోగ మని భగవద్గీతా భాగవత నామము. భక్తి విరక్తులు లేనిది జ్ఞాన మంకురింపదు. జ్ఞానము లేనిది మోక్షము దొరకిదు, కాన విరక్తి, భక్తి, మోక్షమునకుఁ బరంపరాకారణములనియు, జ్ఞాన ము నాత్యంతికకారణ మనియు, శంకరసిద్ధాంతము. కాని జ్ఞానావస్థలోఁ గూడ భక్తివిరక్తు లావశ్యకములే. ఆ రెండు జ్ఞానమును స్థిరీకరణముఁజేయుటకుఁ గడు సహకారులు. ఈరహస్యమును శంకరులుభగవద్గీతలోని 10 వ యధ్యాయములోని 11 వ శ్లోకములోని " జ్ఞాన దీపేన భాస్వతా " అను రూపకముయొక్క యవయవము

లన్నింటిని వివరించు సవసరిమిందు వ్యక్తీకరించిరి. దీనినే మాధవులు పంచకశీజీవన్ముక్త్యాదిప్రకరణములలో విస్తరించిరి."

మ. తపము తేజము శ్రుతము సౌం
దర్యంబు నుదోగము
న్నిపుణత్వంబు బ్రతాపపౌరుషములు
న్నిస్థాబలప్రజ్ఞలుక
జపయోగంబులుఁ జూలవీశ్వరభ
క్తినంతుష్టికై యంతి యూ
ధపుచందంబున భక్తసేయవలయున్
దాత్పర్యసంయుక్తుఁడై.

హరిః ఓమ్

శ్రీగురుభ్యోనమః

అష్టమస్కంధసారము.

ఉ. నల్లనివాఁడు పద్మనయ
నంబులవాఁడు మహోరుగంబులు
న్నల్లును దాల్చువాఁడుఁ గడు
విప్పగువక్షమువాఁడు మేలుసై
జల్లెడువాఁడు నిక్కుగభు
జంబులవాఁడు యశంబు దిక్కులం
జల్లెడువాఁడు నైనరసు
శేఖరుఁ డీవ్రత మీకభీష్టముల్.

ఓ. అష్టమస్కంధసంగ్రహము.

సోదరులారా!

అష్టమస్కంధములో మన్వాదులచే బ్రకాశితములగు సద్ధర్మములు వర్ణింపఁ బడినందున దానిని మన్వంతరమను

దును. ప్రతిమనువుకాలములో మనువు,మనుపుత్రులు, సప్త ఋషులు, ఇంద్రులు, సురలు, వేఱువేఱుగ హరిశాసనం బున నానున్వంతరంబుల నడుపుదును. యజ్ఞాదులగు పురుషోత్తమావతారములను జన్మకర్మాదులు, మొదటి రెండు స్కంధములలో సంక్షేపముగఁ జెప్పఁబడినవి. తత్ప్రేరితులైనరమనువులు వారి పుత్రాదులు జగత్పాలన కార్యము లొనర్తురు. చతుర్యుగాంతమునం గాలగ్రస్త ములైన ధర్మప్రవర్తక శ్రుతిగణంబులకెల్ల స్వస్వరూపసు ప్రచారంబుసేయుదును. అటఁ జతుష్పాదోపశోభితంబైన ధర్మమును వారిని దేశముసుంజేసి మనువులుభువిలోఁ బ్రవర్తింపఁజేయుదును. మనుపుత్రులయిన రాజులు మన్వం తరాంతంబుదనుక యథాభాగముగ ధర్మముఁ బ్రజల నేలుదురు. సురలు మున్నగువారు యజ్ఞభాగములు భుజింతురు. ఇంద్రులు భగవంతుఁడిచ్చిన త్రైలోక్య రాజ్యలక్ష్మి ననుభవించుచు మల్లోకంబు లేలుదుఁ దఱి లోఁ వాసఁగురియుదును. వారిసి ద్ధేశ్వర రూపంబులై త్తి ప్రతియుగంబునందును ఋషిరూపమునఁ గర్మంబును, యో గేశరూపమున జ్ఞానమును, నుపదేశించు. మఱియు బ్రహ్మ ప్రజాపతిరూపమున సర్గమును, రాజరూపమున దస్యు సంహారపూర్వకనాధుపక్షణమును, గాలరూపమునలయ

మున్నుం, గావించి భిన్నభిన్నరూపముల నాజగదీశ్వరుండు దోఁచు. నామరూపాత్మకంబైన మాయచే విమోహితులైజనులు నానాశాస్త్రనిరూపితుండైన యప్పరమేశ్వరుం గానలేరు.

౪౯. వైవస్వతాదిమన్వంతరములు.

మొదటనాల్వయంభువునాల్వురోచిషోత్తమతామసులను నలుగురు మనువులచరిత్రము సంగ్రహముగఁ జెప్పఁబడె. ఆమన్వంతరములలోనిసుయజ్ఞ, విభు, సత్యసేన, హరి రూపములతో భగవంతుఁడగు విష్ణు వవతరించి లోకపాలనముఁ జేసెను. ఈమనువు లాధికారికులు. నాల్గవ మన్వంతరమందు హరి గజేంద్రమోక్షణముఁ గావించె. ఆచరిత్రము సుప్రసిద్ధము. అందలిగజేంద్రస్తోత్రము సంస్కృతాంధ్రములందు ముద్దులు మూటగట్టుచున్నది, సర్వాస్తికమతస్థులకు సమ్మతము. గజేంద్రుఁడార్త భక్తుఁడు. పురుషప్రయత్నము పూర్తిగఁ జేసినపిదప స్వప్రయత్ననిరపేక్షపూర్వకపరప్రవృత్తిప్రార్థనారూపమగు శరణాగతి గజేంద్రుఁడు చేయుటచే శ్రీహరి యతనిని రక్షించెను.

48. కైవత మన్వంతరము.

అయిదవదియగు రైవతమన్వంతరములో వైకుంఠ లోకకల్పము జరిగెను. భగవంతులు వైకుంఠావతార మెత్తిరి. మూడవ స్కంధములోఁ జెప్పఁబడిన సనకస నందాదులు నెల్లప్పలోకము పంచమమన్వంతరమున వైకుంఠ మూర్తిచే నిర్మింపఁబడిన వైకుంఠలోకముగాని ద్వితీయస్కంధములో బ్రహ్మకు నారాయణుఁడు చూపిన వైకుంఠముగాదు. అదినిత్యలోకము, దానినే పరమపద మనెదరు.

49. చాక్షుష మన్వంతరము.

చాక్షుషమన్వంతర మాఱవది. అందుభగవంతుఁడజి తుఁడుగ నవతరించెను. అందుసముద్రమథనమున పుంప రముగ్రుంక శ్రీహరికూర్మరూపమెత్తి దానిఁ బైకెత్తెను. ఈకథకు వ్యాప్తివిశేషము. ఈమన్వంతరమందుఁ బలి త్రిలోకాధిపత్యము నొందఁగనింద్రుఁడు దుర్బలుఁడై భగవ దుపదేశమున నతనితో సంధిఁజేసికొని, యుభయులు, వారియనుచరులు, సముద్రమథనముఁజేసిరి. అం దుద్భ వించిన హాలాహలమును భగవంతుఁడగు మహాదేవుఁడు పార్వతి యనుమతితో మ్రింగి త్రిలోకములను రక్షించె.

లోకరక్షణమందు వారికిఁగలయభినివేశ మమితమని యిది నఆలో వర్ణింపఁబడినది. భగవంతులు, భాగవతులు, నెన్ని పాట్లైనను బడి జగద్రక్షణముఁ జేయుదురుగాన వారి కర్మమనుసరించుట మనకుఁబరమధర్మము, శ్రేయస్కరము. అదియే హరిపూజలలోశ్రేష్ఠము. విషాదాంతరి మనేకనస్తు వులు పాలకడలిలోఁబుట్టి తుదకమృతము పుట్టఁగ దాని గ్రహించులకు సురాసురులు పోరాడ శ్రీహరి మోహినీ రూపమున దానినిఁ బంచఁగ శివుఁడామోహమును మో హించి విష్ణుమాయయని గ్రహింప నా మోహ మంత స్థానమయ్యె. కానవిష్ణుమా యామోహమగు కామమును జయించుట భాగవతోత్తములకుఁగూడ నసాధ్యమని యరసి దాని జయముకొఱకు భగవచ్ఛరణాగతియే యుపా యమని యెంచి దానినాచరింపనగు.

౫౨. వైవస్వతమన్వంతరములో బలిబంధనము

వైవస్వతమన్వంతర మేడవది. అది యిపుడు జరుగు చున్నది. శ్రీమన్నారాయణనాభికమలములో బ్రహ్మ పుట్టెను. బ్రహ్మమానసపుత్రుఁడు మరీచి. అతనికొడుకు కశ్యపుఁడు. అతనికి నదితియందు వివస్వతుఁడను సూర్యుఁ డుదయించె. అతనికి సంజ్ఞయందు శ్రాద్ధదేవుఁడగు వైవ

స్వతుఁడుపుట్టె. ఇతఁడిప్పటిమనువు. పూర్వకల్పమంన తఁడు ద్రవిడేశ్వరుఁడగు సత్యవ్రతుఁడు. ఈమన్వంతర మం దింద్రాకాదులాగై వస్వతుని పుత్రులు, వసురుద్రాది త్యాదులు దేవతలు, కశ్యపాత్రి వసిష్ఠాదులు సప్తర్షులు, పురందరుఁ డింద్రుఁడు. కశ్యపాదితులకు భగవంతుఁ డుపేం ద్రుఁడగు వామనరూపమున నుదయించి త్రివిక్రమావ తారము నొందెను. అపుడు బలిచక్రవర్తిని బంధించి స్వర్గ మింద్రున కిచ్చెను. సంపద్విపత్తులలోఁగూడ సత్యమును, ధర్మమును, సన్మార్గమును, హరిభక్తియు, బలి తప్పలేదు. కాన నతనికి సుతలములో నాధిపత్యమిచ్చి యతనిసన్ని ధిని భగవంతుఁ డుండి సావర్ణియగు భవిష్యన్మన్వంతర ములో నతనికి నింద్రపదవి నొసంగెను.బలిచరిత్రము సుప్ర సిద్ధము, కీర్తనీయము,నాచరణీయము. ఈమన్వంతరములో బలి భక్తిజ్ఞానవైరాగ్యయుక్తుఁడై పాతాళలోకములో రాజ్యాధికారమందు హరిచే నియుక్తుఁ డయ్యెను. ఆత్మ నివేదన భక్తికి బలి దృష్టాంతము.

౧౩. చతుర్దశమన్వంతరములు.

ఇప్పుడు జరుగుచున్నది శ్వేతవరాహకల్పము. ఇంత కుఁబూర్వము పాద్మకల్పము. శ్వేతవరాహకల్పములో

సగము పైన నొకగంట కాలమయినది. ఈ కాలములో లోక వాలసము జీయుటకు హరిచే నియమింపబడినవాడు పదు సలుగురు మనువులు. ప్రతిమనువు పాలించు కాలము మన్వం తర మనబడు. ప్రతిమనువునకు సహాయులుగ సప్తర్షులు దేవతలు మనుపుత్రులు గలరు. వారుగూడ హార్యవతార ములు. వీని వివరములు భాగవతాది పురాణములలో విశే షముగనున్నవి. వానికి మన సమాజపువారు చెప్పు (Rounds, Races &c.) గల సంబంధమును బ్రహ్మజ్ఞా నులగు సుబ్బారావు అనిబెసంటు లెటిబీటుగాస్ల లోసగు వాని కొంతవ్రాసిరి. కాన నిందు వ్రాయలేదు. దాని రహ స్యజ్ఞానము దుర్విజ్ఞేయము. మతీయునుపదేశసాధ్యము.

భూతకాలమనువులు. 6.	మనుకాలములో హరి యనతారములు.
1 స్వాయంభువుడు	యజ్ఞుడు
2 స్వారోచిషుడు	విభువు
3 ఉత్తముడు	సత్యసేనుడు
4 తామసుడు	హరియనుహరిమేధస్సు
5 రైవతుడు	వైకుంఠుడు
6 చాక్షుషుడు	అజితుడు

ప్రస్తుతమనువు

7 వైవస్వతుఁడు	వామనుఁడు

రాఁబోవుమనువులు. 7.

8 సావర్ణి	సార్వభౌముఁడు
9 దక్షసావర్ణి	ఋషభుఁడు (ఆయుష్మత్పుత్రుఁడు)
10 బ్రహ్మసావర్ణి	విష్వక్సేనుఁడు
11 ధర్మసావర్ణి	ధర్మసేతువు
12 రుద్రసావర్ణి	స్వధాముఁడు
13 దేవసావర్ణి	యోగేశ్వరుఁడు
14 ఇంద్రసావర్ణి	బృహద్భానుఁడు

ఈయేడుగురు రాఁబోవుమనువులు, భగవదవతారములు. వారిచేలోకపాలనము జరుపఁబడును.

౫౩. మత్స్యావతారము.

పూర్వకల్పమందు హయగ్రీవుఁడు వేదములు నెత్తుకొనిపోయినపుడు భగవంతుఁడు మత్స్యావతారమెత్తి వాని నుద్ధరించెను. తిరిగి చాక్షుషమన్వంతరాంతమందు సత్యవ్రతునకు జ్ఞానోపదేశముకొఱకు తనమాయచే నొక ప్రళయమును గనపఱచి, సత్యవ్రతుని, సప్తర్షులను, నావ నెక్కించి, వారికి బ్రహ్మతత్త్వము శ్రీహరి మత్స్యరూప

మున నుపదేశించిరి. అప్పుడు హరిని గురు ప్రభ
రూపములుగ సత్యవ్రతుండు స్తుతించెను. ఆ సత్యవ్ర
వైవస్వతమనువు. ఆసప్తర్షులే కళ్యవాదులు.

ఉ. ఎవ్వనిచే జనించుజగ
మెవ్వనిలోపలు నుండు లీనమై
యెవ్వనియందు డిందుఁబర
మేశ్వరుఁడెవ్వఁడు మూలకారణం
బెవ్వఁడు నాదిమధ్యలయుఁ
డెవ్వఁడుసర్వముఁ దానయైన వాఁ
డెవ్వఁడు వానినాత్మభవు
నీశ్వరునే శరణంబువేఁడెదన్.

హరిః ఓమ్.

శ్రీగురుభ్యోనమః.

నవమస్కంధసారము.

శ్లో. శ్రీదేవీ యస్యభార్యాఖగపతిగరుడః
యస్యవాహాః ఫణీంద్రః
శయ్యాయస్య నాభౌసరోజం యన్నాంఘ్రిలగ్నాః
విధిముఖ విబుధాః
యస్యశ్రీముక్తసంఘైః పరిచరణవిధిః
శాస్త్రతః సుప్రసిద్ధః
సోయం రామాఖ్యవిష్ణుః దిశతుతవసుఖం
మంగళం మంగళానాం.

1వ. నవమస్కంధ సంగ్రహము.

సోదరులారా.!

నవమస్కంధములో నీళానుకథనము వర్ణింపఁబడినది. ఈశులనఁ బ్రభువులగు రాజులు. శ్రీరామకృష్ణులు స్వయమీశ్వరులు. ఇతను లీశ్వర నియోగముచేఁ బుడమి

నేలురాజులు. ఈవై వస్వతమన్వంతరములో నీభూమినేలిన ఏర నూర్యసోమవంశపురాజులచరిత్రములు సంగ్రహముగనిందుఁ గూర్పఁబడినవి.

౪౫. అంబరీషహరిశ్చంద్రులచరిత్రములు.

వానిలో నంబరీషహరిశ్చంద్రశ్రీపరశురామశ్రీరామకృష్ణాదులు చరిత్రములు సుప్రసిద్ధములు. ప్రతిరాజు చరిత్రమువలన మనపరియఁదగిన సుగుణవిశేషములనేకములు గలవు. వానిని జక్కఁగనరిసి ప్రస్తుతము బొగుఁజేసికొనవలయు. వానిని గ్రంథవిస్తరభీతిచేనిందుసంగ్రహింపలేదు. అంబరీషుని నఘతకుఁగడుఁ గచ్చెరువొందినతనికిఁ గారముఁ జేసిన దూర్వాసుఁ బ్రస్తుతించిరి:— ''అహో అనంత దాసానాం మాహాత్మ్యందృష్టమద్యమే, కృతాగసోఽపియద్రాజ్ఞ మంగళాని సమీహసే''=''అపకారముఁ జేసినవారికిఁగూడ భాగవతులుపకారముఁజేయుట కడు నాశ్చర్యంబు—'' (9-5-14). మఱియు, శ్రీహరి, భక్తపరాధీనుఁడనియు, వారుభయులు, నొకరినివిడిచి యొకరుండలేనియుఁ, జెప్పి సాధువులందుఁ బ్రయోగించిన కృత్తిప్రయోక్తకుఁ జెఱుపు గలుగఁజేయునని యిట్లు శ్రీహరి దూర్వాసులకుఁ దెలిపిచ్చిరి:— ''తపోవిద్యాచవిప్రాణాం నిశ్రేయ సకరేఉభే, తేఏవదుర్విసీతస్యకల్పేతే కర్తురన్యథా''(9-5-73)దీనివలన.

వినయము సర్వశ్రేయస్సాధకమని తెలియనగు. హరిశ్చం
ద్రునిసత్యవాక్యపాలనతితీక్షాదు లాబాలగోపాలప్రసిద్ధ
ములు.

౫౬. శ్రీపరశురామ శ్రీరామాద్యవతారములు.

శ్రీపరశురాములు అవ మహాయుగములోని కృత
త్రేతాయుగ సంధికాలములో బ్రాహ్మణకులమున దుద్భవిం
చిరి. వారియందు విష్ణు వావేశించి యధర్మశీలురగుక్షత్రి
యుల నిరువదియొక్కమాఱు సంహరుమాపి ధర్మసంస్థాపన
ముఁజేసిరి. అవన మహాయుగాంతర్భావమగు త్రేతాయుగ
మం దావిష్ణువే

తే. "చటులదానవగహనసై శ్వానరుండు
రావణాటోపశైలపురందరుండు
నగుచులోకోపకారార్థ మవతరించి
రాముఁడై చక్రిలోకాభిరాముఁడగుచు,"

క్షత్రగృహస్థధర్మపాలనములు చక్కఁగఁజేసిరి, కాన

శ్లో. "త్యక్త్వాసుదుస్త్యజసురేప్సిత రాజ్యలక్ష్మీం
ధర్మిష్ఠ ఆర్యవచసాయదగాదరణ్యం,
మాయామృగందయితయేప్సిత మన్వధావత్
వందే మహాపురుష తే చరణారవిందం."

(11-5-34.)

౫౭. శ్రీరంతిదేవ చరిత్రము.

చంద్రవంశస్థులలో సంకృతి కొడుకగు రంతిదేవరాజు. లోకమునను బరలోకమునను నిట్లు కీర్తింపబడు. "అమి తాన్నదానముచే రాజ్యముం గోలుపోయి, బిచ్చమెత్తుచు, దైవోపలబ్ధంబైన యప్పటప్పటి యన్నమిచ్చుచు భుజించుచు నిష్కించనుడై సకుటుంబముగా క్లేశముగుడుచు నతనికి నలుబదియెనిమిది దినములు జలపానంబేనియు లభింపక కడచె. అతడొక్కనాడు ప్రాతర్వేళలభించిన ఘృత పాయససంయావతోయములఁ గుటుంబసహితముగా భుజింపఁ దలఁచి యాఁకటను బిపాసను గంపించుచుండ నతని కతిథియై యొక్క ద్విజుండు సనుదెంచె. అయ్యతిథి నాదరించి యందఱితోఁ బారిగలఁడన్న సమభావముతోఁ దనకులభించినదానిలో సగము నయ్యతిథికి శ్రద్ధతోఁ బెట్టిన నతండు భుజించి యరిగె. అట్లతిథిపూజఁ గావించి యారంతిదేవుఁడు శేషాన్నముఁ గుటుంబార్థము పంచికుడువంబోయిన నొక్కశూద్రుఁ డేతెంచిన, వారిందలఁచుచునం దతనికిఁ బెట్టి శేషముఁదాను గుటుంబముతో భుజింపఁబోయె. ఇంతలో నొక్కండు కుక్కలతోడ నరుదెంచి రాజన్యా, యాఁకొన్న నాకును నాకుక్కలకు నాహారంబు వెట్టుమని యడుగుటయు నాతిథ్యావశిష్టము నతనికిని వాని శునకము

లకును బహుసన్మానపుస్సరంబుగం బెట్టి, శ్వానములకును వాని యజమానునికిని మ్రొక్కి. అట నొక్కనికిఁ బర్యాప్తంబై మిగిలియున్న పానీయమాత్రముఁ ద్రాఁగబోవు నంతలో నారంతిదేవు నొద్దకుఁ జండాలుఁ డొక్కఁడే తెంచి, దేవా, త్రావనీరు లైనంబాపి యైన నాకిమ్మని దైన్యంబు గదుర నడుగుటయు నాని దీనత్వంబుసకుఁ గరుణించి యత్యంతసంతప్తస్వాంతుఁడై రంతిదేవుఁ డిట్లమృతవాక్కులు పలికెను. ఈశ్వరుల యణిమాద్యష్టసిద్ధులను మోక్షమునుం గోరను. మఱి సకల భూతములకు సుఖంబు గూరఁ దదీయదుఃఖముఁ గుఱుపఁగోరుదు.

ఉ. అన్నము లేదు గొన్నినధు
రాంబువు లున్నవి త్రావుమన్న రా
వన్నశరీరధారులకు
నాపద వచ్చిన వారి యాపదల్
గ్రన్ననమాన్చి వారికి సు
ఖంబులు సేయుటకన్న నొండుమే
లున్నదె నాకు దిక్కు పురు
షోత్తముఁడొక్కఁడ చుమ్ము పుల్కనా !

దీనుఁడైన ప్రాణికి జల మిచ్చి జీవితంబుఁ గాపాడుదు నేని నాకు తుట్పిపాసలును శరీరశ్రమభ్రమంబులును

వైన్యక్లమశోకవిమోహవిషాదంబులను దీఱునని పలికి, తాను 'జావనుండియుఁ బరమకృపాభరితుండై యాచండాలునకప్పానీయంబిచ్చె. అట్టియెడ ఫలాశ్రులకు ఫలములొసఁగు బ్రహ్మవిష్ణు మహేశ్వరులు ముప్పురు నతనికిఁ గానుపించి యేము నీచిత్తముఁ బరీక్షింప నిట్లు మాయఁ గావించితి మని చెప్పిన నారంతి దేవుఁడు వారికి మ్రొక్కి నిస్సంగుఁడై నిస్పృహుఁడై భక్తియోగమున భగవంతుని పై మనసువెట్టె. నిష్కామత్వమునఁ జిత్త మీశ్వరునిపై నిలిపిన యారాజర్షికి గుణమయంబైన యీమాయ స్వప్నముపోలె వనకుఁ దాన తోలంగె. అతఁ డొక్కండే కృతార్థుఁడయ్యెననుట గాదు, తత్సంసర్గమునం దదను వృత్తు లంతయును నారాయణపరాయణులైన యోగులై కృతార్థులైరి." కాన సర్వభూత హితాచరణము వలన విష్ణుమాయా తరణ మగు.

౫౮. శ్రీమదేవాపిమహర్షులు.

సూర్యనంశస్థుఁడగు శ్రీరామచంద్రులకొడు కగు కుశునివంశమునందు శీఘ్రునకుఁ బుట్టిన మరుమహారాజు యోగసిద్ధుఁడై యిప్పటికిని హిమవత్పర్వతోత్తర ప్రాంత ములం దున్నకలాపగ్రామంబునఁ దపంబొనరించుచుండును. అతఁడు, నశించిన క్షత్రియకులమునకుఁ గలియుగాంత మునఁ బునర్భవం బొనర్చెడు. సోమవంశమున నుత్పన్నుఁ

డైన ప్రతీప మహారాజునకు మొదటికొడుకు దేవాపి. అతఁడు గూఢమరువునలె వనమునకుఁబోయి యోగ నిష్ఠఁబూని యిప్పుడు కలాపగ్రామమునఁ దపమొనరించుచున్నాఁడు. రాఁబోవు కృతయుగారంభమునఁ బ్రక్షీణసోమనంశము నకుఁ బునరుపపాదనంబుఁ గావించెడు ననిభాగవత నవమ స్కంధంబున నున్నది. ద్వాపరస్కంధములోను, కల్కి పురాణములోను, వీరుభయులు కలియుంగాతమున వర్ణా శ్రమధర్మములం గ్రమ్మఱఁ దొల్లింటియట్లుకృతయుగసృష్టిం జేయుటకుఁ గల్కిదేవునిచే నియుక్తు లయిరని యున్నది. వీరాసృష్టి కిప్పటినుండి కృషిచేయుచున్నట్లు వారిశిష్యు లగు బెసంటు లెడ్బీటరుగార్లు ప్రకటించిరి. కుచిన ద్వీప రాంతమునకుముందే వీరురాజన్యులయి, పిదప బ్రహ్మర్షు లయిరని భారత స్త్రీపర్వాదులం దున్నది. వీరు జీవన్ముక్తు లయిన తరువాత స్వేచ్ఛగా బహుజన్మము లనేకదేశములం దెత్తిలోకోపకారము చేయుచున్నా రని వారిశిష్యు లగు బ్లావెట్స్కీ సుబ్బారావు బెసంటు లెడ్బీటరు గార్లనలనఁ దెలిసినది. వీరివుపరి యాజ్ఞానుసారమునఁ వీరిశిష్యులగు బ్లావెట్స్కీ ఆల్కట్టుగార్లు 1875 నవంబరు 17 వ తేదిన అమెరికా దేశపురాజధాని యగున్యూయార్కు పట్టణ ములో మన దివ్యజ్ఞాన సమాజమును స్థాపించిరి. వారి యాశీఃప్రభావమువలనను, సహాయము వలనను, వారిశిష్య

ప్రశిష్యులయత్నముల వలనను, వారి సాక్షాచ్ఛిష్యులగు ఆనిబెసంటమ్మగారి యధ్యక్షనాధిపత్యమునను సర్వోత్కృష్టముగా నీలోకమునందది 40 ఏండ్లనుండి వ్యాపించి జగత్తునకుఁ గడుమేలుచేయుచున్నది. 40 సంవత్సరములలో మనసమాజమునకు 23 దేశములలోఁ బ్రధానోపశాఖలు, ఇంచుమించుగ 1000 శాఖలు, సుమారు 26000 సమాజికులు,గలరు. మహాత్ముల యనుగ్రహము వలన నింక నన్నివిధముల వృద్ధినొందు లోకమునకు సుత విద్యాసాంఘిక రాజకీయాది సర్వవిషయములలో నది మేలుచేయుగాక యని వారిని మనసావాచాకర్మణా, ప్రార్థించెదము.

శ్లో. త్యక్త్వాసుదుస్త్యజసురేప్సితరాజ్యలక్ష్మీం
ధర్మిష్ఠఆర్యవచసాయదగాదరణ్యం,
మాయామృగందయితయేప్సితమన్వధావ
ద్వందే మహాపురుషతే చరణారవిందం.

చ. సారముకంసనైరి పదసారసచారు తరార్చనంబుసం
సారమునందు నిందుధర సన్నుతిగాఢతమాంధకారని
స్తారము, వీనికిం దగినసద్గురు సేవయెకారణంబుగా
కారయనింతకంటెను శుభావహమైన విశేషమున్నదే.

౪౯. శ్రీబలరామకృష్ణులు.

చంద్రవంశశాఖ యగు యదువంశరాజులను వివరించి విష్ణ్వంశసంభూతులగు శ్రీబలరామకృష్ణులు వసుదేవు నకు జన్మించిరని వర్ణింపఁబడెను. బ్రహ్మాదులకుఁగూడ నూహింపఁజాలని, యద్భుతచర్యలను వాసుదేవుఁడు బల దేవ సమన్వితుఁడై యొనర్చి లోకరక్షణము కావించె నని యిట్లు సూచింపఁబడెను.

సీ. సోదరోత్తమవిను డై త్యాంశములఁ బుట్టి
నరనాథు లతులసేనాసమేతు
లగుచు ధర్మేతరు లై ధాత్రి బెక్కు బా
ధలనలయించుట ధరణి వగలఁ
బొందుచు వాపోవ భూభారముడుపుట
కై హరిపరుఁడు నా గాయణుండు
చెచ్చెరఁ దనసితాసితకేశయుగమున
బలరామకృష్ణరూపములఁ దనరి
తే. యదుకులంబున లీలమై నుదయ మగును
భవ్యయశుఁడగు వసుదేవు భార్య లైన
రోహిణియు దేవకియు ననుగ్రహపవతుల
యందు నున్మత్త దైత్యసంహారి యగుచు.

హరిః ఓమ్

శ్రీగురుభ్యోనమః

దశమ స్కంధ సారము.

శ్లో. పుంజీభూతం ప్రేమ గోపాంగనానాం
మూర్తీభూతం భాగధేయం యదూనాం,
ఏకీభూతం గుహ్య విత్తం శ్రుతీనాం
శ్యామీభూతం బ్రహ్మమేసన్నిధత్తాం.

ఉ. అరయన్ శైశవనుపుత్రుపై విదురుపై
నకూరుపై కుబ్జపై
నరుపైఁ ద్రోనదిపైఁ గుచేలునిపయిన్
నందవ్రజ స్త్రీలపైఁ
బరగంగల్గు భవత్కృపాభరము మా
పైఁగొంతరానిమ్ము నీ
చరణాబ్జంబుల నమ్మినాఁడజగదీ
శా! కృష్ణ! భక్తప్రియా!.

శ్లో. చిదానందాకారం జలదరుచిసారం శ్రుతిగిరాం
వ్రజస్త్రీణాంహారం భవజలధి పారంకృతధియాం

విహంతుంభూభారం విదధదవతారం మురారహో
మహోవారంవారంభజతకుశలారంభకృతినః.

---

౬౦. దశమస్కంధ సంగ్రహము.

సోదరులారా!

దశమస్కంధములో ౯౦ అధ్యాయములు గలవు. వానిలో నిరోధము వర్ణింపఁబడినది. సృజింపఁబడిన దుష్ట రాజాదుల, సంహారమే నిరోధము లేకలయము. లయము నాలుగువిధములు:— (౧) చతుర్ముఖబ్రహ్మయొక్క దినాంతమందనఁగ దేవయుగ సహస్రాంతమందు జరుగు సంహారము నైమిత్తికలయము. (౨) ఆబ్రహ్మముయొక్క యాయుష్యాంతమందు మహదాది సప్తప్రకృతులు వాని యన్ని వికారములతోఁ బ్రధాన మగు నవ్యక్తమందలి లయము ప్రాకృతికలయము. (3) ప్రతిక్షణమందు నస్మదాదు లగు సర్వభూతములకుఁ గలుగు నవయవ పరిణామమగు హ్రాసము నిత్యలయము. (౪) తత్త్వజ్ఞానముచే జీవులుపాధినాశమునొంది బ్రహ్మముతో నైక్యము నొందుట ముక్తి యను

నాత్యంతికలయము. మొదటి మూఁడు ౧౨ వ స్కంధము లోను, నాల్గవది యగుముక్తి, ౧౧ వ దానిలోను, వివరింపఁబడినవి. ౧౦ యవదానిలో మొదటి నైమిత్తికలయ ములో నొకభాగమగు నిరోధము వర్ణింపఁబడెను.ఆ లయ మునకు నిమిత్తమేమనఁగ భూలోకములో దుష్టరాజా దులు ప్రబలి ప్రపంచమును బాడుచేయుటయే. అట్టి భూభారము నపనయించుటకు విష్ణువు ధర్మహాని గలిగి నప్పు డనేకరూపముల నవతరించి దుష్టసంహారముఁ జేసి శిష్టరక్షణమును, ధర్మసంస్థాపనమును, జేయునని శ్రుతి స్మృతి పురాణాదులు ఘోషించుచున్నవి. ఈదుష్టసంహార రూపమగు నిరోధమునైమిత్తికలయమని చెప్పకున్నను, సర్వశాస్త్రప్రమాణసిద్ధమే గాన నడియనవశ్యమంగీకార్యమే. ఈ నిరోధము మూఁడనస్కంధమునుండి వరాహాద్యనతారములలో వర్ణింపఁబడి నప్పటికి నీస్కంధ ములో ముఖ్యముగ శ్రీకృష్ణచరిత్రరూపముగ వివరింపఁ బడెను. ౧౦, ౧౧ వ స్కంధములలోఁ బ్రవృత్తి నివృత్తి ధర్మరూపము లగుసర్వనృత్తులను నిర్వికల్పకసమాధి యగు నిరోధసమాధిలో లయింపఁ జేసినఁగాని జీవుఁ డన్యథా రూపమును వదలి స్వరూపస్థితి యగు ముక్తా (బ్రహ్మ) వస్థను బొందఁ డని వర్ణింపఁబడెను.

౬౧. శ్రీకృష్ణావతారనిమిత్తములు.

ఈ నాలుగు లయములకు నాశ్రయ మగు పరబ్రహ్మమును నిరూపించుట కీప్రళయముల వర్ణనముఁ జేయఁబడె. పరమపురుషుని సకలావతారములకు ముఖ్యకారణము భగవద్గీతా చతుర్థాధ్యాయములోని 6-9 శ్లోకములలో భగవంతు లర్జునునకుఁ బ్రదేశించిరి. శ్రీకృష్ణావతారమందుఁ గూడ వాసుపూతనాదులగు ననేక దుర్మార్గులను గోకులాదులందు సంహరించి సన్మార్గులగు దేవకీవసుదేవాదుల యిక్కట్లుబాపి యద్భుతగార్హస్థ్యాది ధర్మమాచరించి, ముచుకుందోద్ధవాదులకు ధర్మార్థికామమోక్షము లుపదేశించినట్లు, భాగవత దశమైకాదశస్కంధములలో వర్ణింపఁబడినది. కాననే భీష్మాచార్యులు శరతల్పమునందుండి శ్రీకృష్ణుల నిట్లుస్తుతించిరి:—

శ్లో. "యం దేవం దేవకీ దేవీ వసుదేవాదజీజనత్,

భౌమస్య బ్రహ్మణో గుప్త్యై తీస్తమగ్నివారణిః.

తే. అరణి నగ్ని మొడమురణి దేవకియందు

విప్రకర్మయజ్ఞవేగగుప్తి

కై జనించె నెవ్వఁ డవ్వసుదేవనం

దనుభజింతు నేకతానమూర్తి.

ఈయర్థమునే భగవద్గీతాభాష్యోపక్రమమందు శ్రీశంకర భగవత్పాదాచార్యు లీ తీరునవివరించిరి:—

"వేదోక్తము లగుప్రవృత్తి నివృత్తిధర్మములనాచరించుచు, వారికిఁ జాలకాలము కామమెక్కువయి, వివేకవిజ్ఞానము పోవుటంజేసి ధర్మమధర్మముచేఁ గప్పఁబడి, యధర్మము వృద్ధినొందఁగ, జగత్స్థితిని బరిపాలింపనిచ్చగించి యానారాయణుఁ డనుపేరుగల విష్ణువు బ్రాహ్మణధర్మము రక్షించుటకు వసుదేవునిసలన దేవకియం దావిర్భవించె. ఏలయన: బ్రాహ్మణధర్మము రక్షింపఁబడినచో వైదికధర్మము పాలింపఁబడును. ధర్మబోధకులగు విప్రులధర్మము చక్కఁబడినచో సర్వవర్ణాశ్రమ ధర్మములు సవరింపఁబడును. మఱియు నాభగవంతునకు జననమరణములు లేనప్పటికిని, అతఁడు భూతముల కీశ్వరుఁ డైనను, నిత్యశుద్ధబుద్ధముక్తస్వరూపుఁ డైనను, జ్ఞానైశ్వర్యశక్తిబలవీర్యతేజములతో నెల్లపుడు కూడికొనినప్పటికిని, త్రిగుణస్వరూపము, విష్ణుసంబంధము, గల తనమాయయగు మూలప్రకృతిని వశపఱుచుకొని, తనమాయచే దేహముగలవాని వలెను, జన్మించినవానివలెను, లోకానుగ్రహము చేయుటకుఁ గావతరించెను. తనకు దానివలనఁ బ్రయోజనము లేకున్నను లోకమున కుపదరించుననుతలంపుతో నష్టమునధర్మము శ్రీకృష్ణు లుపదేశించిరి."

కుంతీదేవి శ్రీకృష్ణావతారహేతువుల నీతీరున నూహించి వతని స్తుతించె. 'నిన్నుఁ (శ్రీకృష్ణుని), గాలస్వరూపుఁగను సర్వనియామకునిఁగను, నాద్యంతరహితునిఁగను, నీవు నిమిత్తమాత్రం బైయుండ భూతజాలమునకుఁ దమలోఁబర స్పరకలహంబు గల్గుఁగాని నీయెడ నెట్టినైష మ్యముదోఁపని సమప్రవర్తనుఁగను నెఱింగెద. మనుష్యచర్యల ననుకరించుచు నీవు సేయుదలఁచువాని నెవ్వరు నెఱుంగరు. నీకెల్లరు సములే....నీయవతారమునకు నిమిత్తముం బలువురు పలుదెఱంగుల నూహింతు రెట్లంటేని కొందఱు యుధిష్ఠిరునకుఁ గీర్తిగావింపఁగననియుఁ, గొందఱు మలయమునఁ జందనతరువువోలె యదువంశంబున నవతరించుటంజేసి తద్వంశమునకు వన్నె పెట్టఁగ ననియు, గొందఱు పూర్వజన్మంబులందుసుతపఃపృశ్నిగూపంబులం బ్రార్థించిన దేవకీవసుదేవులకోర్కలు నెఱవేర్చుచు లోకములకు మేలు గావింపను దానవాంశంబునఁ బుడమిలోనం బుట్టినవారలఁ దెగటార్వఁగననియు, గొందఱు భూభారమునంజేసి సముద్రమధ్యమున నావవోలె నలజడిపడు భూదేవిభారము హరింపఁగననియు, గొందఱు బ్రహ్మదేవుని ప్రార్థనంబున లోకక్షేమమొనరింపఁగననియుఁ, గొంద ఱవిద్యాకాలకర్మముల నీసంసారమున నిడుములు గుడుచువారికి శ్రవణస్మరణయోగ్యము లైనదివ్యలీలలు చూపఁగ ననియుఁ,

దలంతురు. కౌరవపుర స్త్రీ లిట్లూహించిరి:—"స్వకీయాత్మ వలన లోకములఁ బుట్టించుచుఁ బ్రోచుచుఁ దుదిఁ ద్రుంచు నట్టి యేకరూపుఁ డైనయీశ్వరుఁడే యితండనియు నెప్పు డేనియును ధర్మము నైశ్వర్యమును సత్యప్రతిజ్ఞను యథోపదేశకర్తృత్వంబును గల సద్భుతకర్మములనుం బ్రకటించుననియు రహస్యార్థప్రతిపాదకులగు పెద్దలు వేదములందును రహస్యాగమములందు నెన్నఁనిసత్కథలం బొడము దు రట్టిపుణ్యకీర్తినుం డితండే", ఇట్లే దశమస్కంధములోఁ బలుచోట్ల శ్రీకృష్ణావతారనిమిత్తములు కర్మములు ప్రయోజనములును వర్ణింపఁబడెను. పూర్వగ్రంథములోఁ జెప్పిన భగవదితరావతారకారణాదులఁగూడ నిచట నన్వయింపఁదగు.

౬౬. శ్రీకృష్ణావతారనిమిత్తము

ఈ ప్రళయములకు నాశ్రయ మగు పరబ్రహ్మమును నిరూపించుటకు నీప్రళయనిర్ణయముఁ జేయఁబడెను గదా. అనేకావతారములు ధర్మగ్లాని నిమిత్తక నిరోధములకుఁ గర్తలయినను, శ్రీకృష్ణావతారము పరిపూర్ణమేలయన నితరావతారములయందు వారిచే సంహరింపఁబడినవారికి ముక్తి గలుగలేదు. కాని పూతనా, తృణావర్త, వత్స, బక, అఘ, ధేనుక, అరిష్ట, యమళ, కేశి, వ్యోమ, ప్రలంబ, కువలయా

వీడ, చాణూర, కంస, నాళ్వ, శిశుపాల, దంతవక్త్ర, నరక కాశీరాజ, పౌండ్రకవాసుదేవాదులకు శ్రీకృష్ణునియందు ద్వేషభక్తిగలవారియినను, వారిని సంహరించి, తనయందమితప్రేమభక్తి చేసిన గోపికాదులకువలె, వారికి ముక్తినిచ్చెనని విష్ణుపురాణములోనున్నది. ఇతరావతారములలో విష్ణుపీశక్తినిజూపలేదు.

''అహోబలీయం స్తనకాలకూటం
జిఘాంసయాపాయయదప్యసాధ్వీ
లేభేగతిందాత్र्యుచితాం తతోన్యం
కంవాదయాళుం శరణం భజేమ'' (భా. 3-2 23.)

ఆబ్రహ్మస్తంబపర్యంతము గలజీవకోట్లలోని భక్తులకును నానందమిచ్చిరి.

''అవతారాస్సంత్యనేకే
సరసిజనయనస్యసర్వతోభద్రాః,
కృష్ణాదన్యోకోవా
ప్రభవతి గోగోపగోపికాముక్త్యై''
(కృష్ణకర్ణామృతే)

ఈమహోత్తర మయిన కర్మము భగవంతునిపరమదయాళుత్వమును జెప్పకచెప్పుచున్నది.

౬3. కామభయాదిభక్తులవివరము.

సప్తమస్కంధప్రథమమందు హిరణ్యాక్ష హిరణ్యకశి

వుల పూర్వజన్మకథను వివరించుటలో, 'కామభయమువై నా దులలో' దేనిచేత నైనను శ్రీకృష్ణునియందు మనస్సునుంచి భక్తిఁజేసిన గోపికా కంస చైద్యాదులు ముక్తిఁబొందిరని వర్ణింపఁబడినది. ఈవిషయము దశమైకాదశస్కంధములలోఁగూడ నున్నది. కాని యిది మీమాంస్యము. ''కామాద్వేషా ద్భయాత్స్నేహా ద్యథా భక్త్యేశ్వరే మనః ఆవేశ్యేదం హిత్వా బహవస్తద్గతిం గతాః. గోప్యఃకామాద్భయాత్కంసో ద్వేషాచ్చైద్యాదయో నృపాః, సంబంధాద్వృష్ణయస్స్నేహా ద్యూయం భక్త్యా వయం నృప'' (భా. 7-1-31-32) అని నారదులు ధర్మరాజుతోఁ జెప్పుటచే భయ వైర కామ సంబంధస్నేహరూపములు గల భక్తిప్రారబ్ధ కర్మప్రాబల్యముచేఁ గొందఱికుమాత్రమే గలుగుననియు, నది యందఱకు సాధ్యముగాదనియు, నితరసాధనరూప మగుభక్తి యితరు లగు నరసామాన్యులందఱు భగవంతునియందుఁ జేయనగు ననియు, నిశ్చయముగ నరయనగు. గోపికలు కామరూప మగుభక్తిని, కంసుఁడు భీతిరూపమగు భక్తిని, శిశుపాలాదులు కోపరూప మగు భక్తిని, యాదవులు జ్ఞాతిసంబంధరూప మగు భక్తిని, పాండవులు బంధుస్నేహరూప మగుభక్తిని, శ్రీకృష్ణునందుఁ జేయునట్టి ప్రారబ్ధఫలమునకుఁ బూర్వ జన్మములందు వారొనరించినపుణ్య పాపకర్మములే కారణ

ములు. కృష్ణోపనిషత్పరికారము ఋషులు మొదలగువారు గోపికలుగఁ బుట్టి భగవత్సాంగత్యసౌఖ్యము నొందిరి. కంసనైద్యాదులభయమై రాదులుగూడ వారి పూర్వార్జిత కర్మములయొక్క ప్రారబ్ధఫలమని భాగవతవిష్ణుపురాణాదులు నుడువుచున్నవి. వీనిలోఁ గామసంబంధస్నేహములనురాగరూపమయిన భక్తిని బుట్టించును. ప్రతిదినమందుఁ గల భీతివైరములు తీవ్రక్రోధరూపమగు భక్తిని బుట్టించును. భక్తి నిప్పువంటిది. దానితోఁ గలిసిన యితరవస్తువుల మాలిన్యమును బోగొట్టును. నిప్పులోఁ బుటమువేట్టినకొలఁది మలముపోవును, బంగారముయొక్కపచ్చయొక్కవయి నిజకాంతిని వెలిగించును. అగ్నిజ్వాల ప్రజ్వలించినకొలఁది కష్టములుపొడి యగు. ఈయగ్నిసాదృశ్యము వలన నరయఁదగిన విశేష మేమనఁ:—భక్తిహెచ్చును, దానివిశేషణములగు కామము, భయము, వైరాదులు, నశించి, వీని విశేష్యమగు ననన్యభక్తిమాత్రము నిలిచి నప్పుడే యాత్మజ్ఞానము స్ఫురించి భక్తుఁడు ముక్తుఁడగు. దానివిధాన మిట్లు భగవంతు లుద్ధవున కుపదేశించిరి:—

శ్లో. యథాఽగ్నినా హేమ మలంజహాతి
ధ్మాతంపునస్స్వం భజతేచ రూపం,
ఆత్మాచకర్మానుశయం విధూయ
మద్భక్తియోగేన భజత్యథోమాం.

యథాయథాఽఽత్మా పరిమృజ్యతేఽసౌ
మత్పుణ్యగాథా శ్రవణాభిధానైః,
తథాతథాపశ్యతి తత్త్వసూక్ష్మం
చక్షుర్యథైవాంజన సంప్రయుక్తం. (11-14-25-26)

పూర్వజన్మ పుణ్యవిశేషములవలన గోపికలు సాక్షాద్భగవత్సాంగత్యముగలవారైరి. ఆ సత్సంగమునగ్ని సర్వకాల సర్వావస్థలలో వారుచేయు ప్రేమలోని విశేషణ మగుకామమలమును కూర్పులేకుండఁ గాల్పఁగ, విశేష్యమగుప్రేమ యనునానందమాత్రము స్ఫుటముగఁ బ్రకాశించినది. అదియే సాధ్యభక్తి, లేక ప్రేమభక్తి. అది స్ఫురించిన క్షణమే భగవత్తత్త్వ జ్ఞానానుభవ మంకురించును. కనుకనే భగవంతులు గోపికలభక్తి నిట్లు ప్రశంసించిరి:—

శ్లో. మత్కామారమణంజారం మత్స్వరూపావిదోబలాఃl
బ్రహ్మమాం పరమంప్రాపు స్సంగాచ్ఛ్రుతసహస్రశఃl
(11-12-13)

దానికి హేతువు వారిసంతతానుధ్యాన మనుభావన మే యని యిట్లు నుడివిరి:—

శ్లో. కేవలేనహిభావేన గోప్యోగావో నగామృగాఃl
యేన్యేమూఢధియోనాగాస్సిద్ధామామీయురంజసాl
(11-12-8)

దీనినే పలుమాఱు "భావోహి భవకారణం" అని దశమములో వర్ణించిరి. భావమనఁగ భావనము = అనుధ్యానము ; భవమునకు = ధ్యేయాకార జన్మమునకు, కారణం = హేతువు. పురుగు, సాలీఁడు చంపునని భీతిచే దానినే నిరంతరముఁ దలఁచుటచే సాలీ డైనటితనివృష్టాంతము, భాగవతసప్తమాది స్కంధములం దున్నది. కాన సంతతము దేనిని ధ్యానించిన నదియగును. ఇది ఛాందోగ్యశ్రుతిని, దత్కృతున్యాయమును, ననుకరించుచున్నది. గోపికలు తన నమితప్రేమతో ధ్యానించినవిధము భగవంతు లిట్లు సెలవిచ్చిరి.

తరల. తగవుధర్మముఁజూడనొల్లక
తల్లిదండ్రుల బంధులన్
మగల బిడ్డలఁ బాసివచ్చిన
మన్నిమక్తల మిమ్ము నేఁ
దగదు పాసితిఁ దప్పనైపుఁడు
తద్వియోగభరంబునన్
వగలఁ బొందుచు మీరలాడిన
వాక్యముల్ వినుచుండినన్.

ఉ. పాయని గేహశృంఖలలఁ
బాసినిరంతరమత్పరత్వముం

జేయుచు నున్నమీకుఁ బ్రతి
సేయయుగంబుల నైన నేరనట్
బాయక గొల్చుమానసము
ప్రత్యుపకారముగాఁ దలంచి నా
పాయుటఁ దప్పుగాఁ గొనక
భామినులార కృపఁ జేమింపఁ జేఁ"

(10-1081-82)

కాననే నారదాదులగు మహర్షులుగూడ గోపికలను భాగవతోత్తములని వర్ణించిరి. వారికి భగవన్మాహాత్మ్య జ్ఞానము లెస్సగఁ గలదనియు నుడివిరి.

శ్లో. తానావిదఁ మయ్యనుషంగబద్ధ
ధియస్స్వమాత్మానమదస్తథేదమ్,
యథా సమాధౌమునయోబ్ధితోయే
నద్యఃప్రవిష్టాఇవ నామరూపే. (11-12-12)

ప్రియతముఁడైన యేను బృందావనంబున నుండు నెడ నాతోడి క్రీడల ఋణార్థముగఁ దోఁచినచేలు వారికి నాయెడఁ బాటునం గల్పితుల్యంబులయ్యె. అప్పుడు నాపై మతినెలకొల్పి యహంకారాస్పదం బైనయాత్మదేహ మును మమతాస్పదపతిపుత్రాదుల నీలోకంబు నాలోకం బునుం దెలియక సమాధినిష్ఠు లైనమునులట్లు నామరూ

పముల నెఱుంగక యబ్ధిజలములందు నదులెట్టు లట్టులు నాలోఁ బొచ్చిరి; అని భగవంతులుగూడ గోపికలు తమతో నైక్యము పొందిరని సెలవిచ్చిరి. అది ముండక శ్రుతిని, నిర్వికల్పకసమాధినిష్ఠుల ధర్మమును, ననుసరించు చున్నది.

ఇఁక కంసుని భయభక్తిని విచారింతము.

శ్లో. ఆసీనస్సంవిశన్ స్తిష్ఠన్ భుంజానఃపర్యటన్ పిబన్,
చింతయానోహృషీకేశ మపశ్యత్తన్మయం జగత్.
(10-2-26)

ఏమిపనిచేయుచున్నను, గూర్చుండినను, నడచుచున్నను, నిలుచున్నను, భోజనము చేయుచున్నను, అటు నిటుఁ దిరుగుచున్నను, నీళ్లు త్రాగుచున్నను, శ్రీకృష్ణుని సదా చింతఁజేయుటచే జగత్తంతయు శ్రీకృష్ణరూపముగ నగ పడెను. కంసుఁడు భగవంతునిచేహతుఁ డై

శ్లో. సనిత్యదోద్విగ్నధియాతమీశ్వరం
పిబన్నదన్వీవిచరన్ స్వపన్శ్వసన్,
దదర్శ చక్రాయుధ మగ్రతోయత
స్తదేవరూపందురవాపమాప. (10-41 40)

కంసుఁ డెల్లప్రొద్దును దినుచుఁ ద్రావుచు నడచుచుఁ గూ ర్చుండుచు శ్వాసము విడుచుచు నుద్విగ్నచిత్తంబునఁ

జక్రాయుధుం దలంచుచుండినకతమున నయ్యీశ్వరతత్త్వ జ్ఞానము స్ఫురించి దానితోసాయూప్యంబునొందె.' అట్లే శిశుపాలదంతవక్త్రులుగూడ నైరభక్తిచే ముక్తిఁబొందిరి:—

శ్లో.జన్మత్రయానుగుణితవైరసంరబ్ధయాధియా,
ధ్యాయం స్తన్మయతాం నీతో భావోహిభవకారణం.'
(10-74-47)

శిశుపాలుఁడు మూఁడు జన్మములనుండి గలిగిన తీవ్ర క్రోధమునంజేసి శ్రీహరినేధ్రువ్వుఁ 'దదీయరూపగుణదివ్య ధ్యానపారణధీనిధియౌట'హరి సాయూప్యంబు నొందె. సంతతధ్యానముచే ధ్యాతధ్యేయాకారము నొందె. శిశుపాలతేజ మెట్లుభగవంతునియందుఁ బ్రవేశించెనో యట్లే దంతవక్త్రసాళ్వపౌండ్రక వాసుదేవుల తేజముగూడఁ జొచ్చె (10-78.50-&66-24). ఇట్లే రజస్తమ ఆవిష్టులయిన పూతనాఘాదులుగూడ భగవంతునిచే హతులుకాఁగా ముక్తులయిరి.

శ్లో.'అఘోఽపితత్స్పర్శనధౌతపాతకః,
ప్రాపాత్మసామ్యం త్వసతాం సుదుర్లభం. (10-12-39)

శ్లో.అహోబలీయం స్తనకాలకూటం
జిఘాంసయాపాయయదప్యసాధ్వీ
లేభేగతింధాత్र్యుచితాం'ఇత్యాది. (3-2-23-24)

కాన శిశుపాలాదులు సామీప్యాదిసగుణముక్తిని బొందిరని బలిభగవంతునితో నిట్లనిరి:—

శ్లో.'సాలోక్యంచాపిసామీప్యంసామీప్యమథసాత్మతాం,
ప్రాప్తాస్తేపుండరీకాక్ష భావోహిభవకారణం.'
(10-85-42)

ఈ యుభయభక్తులగతికి హేతు వీతీరున నారదులు ధర్మరాజుతో నెలవిచ్చిరి: —

శ్లో.'ఏనఃపూర్వకృతం యత్తద్రాజానఃకృష్ణవైరిణః,
జహుస్తేఽపి తదాత్మానఃకీటాఃపేశస్కృతోయథా.

శ్లో.యథాయథాభాగవతా
భక్త్యాపరమయాఽభిదా
నృపాశ్చైద్యాదయస్తస్మిన్
హరే స్తచ్చింతయా యయుఃం. (7-10-41-42)

కృష్ణవైరు లయిన యీరాజులు పూర్వపాపంబులను వానినిరంతరచింతచే నిర్దహించి మేనుసాలించి భ్రమరకీట న్యాయమున హరితాదాత్మ్యం బధిగమించిరి.భాగవతులు భగవంతుని యనన్యభక్తిచే నెట్లట్లు చైద్యప్రభృతులు వైరకృతచింతనంబున హరితాదాత్మ్యంబుఁ బొందిరి. కాననే

మ. కామోత్కంఠత గోపికల్ భయమునం
గంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్
సంబంధులై వృష్ణులుం
ప్రేమన్ మీరలు భక్తి నేము నిదె చ
క్రింగంటి మెట్లైన ను
ద్దామధ్యానగరిష్ఠుఁడై నహరిఁ జెం
దఁ వచ్చు ధాత్రీశ్వరా.

అని నారదు లనిరి. కాని దీనిలో మనము గ్రహింపవ
లసినవిశేషము నారదులే వసుదేవున కిట్లు సెలవిచ్చిరి.—

శ్లో. త్వమనుష్యేతాఁ మహాభాగ
ధర్మాఁ భాగవతాఁ శ్రుతాఁ,
ఆస్థిత శ్శ్రద్ధయాయుక్తో
నిస్సంగో యాస్యసేపరం. (11-5-45)

వైరేణయం నృపతయ శ్శిశుపాలపౌండ్ర
సాల్వాదయోగతి విలాసవిలోకనాద్యైఃి,
ధ్యాయంత ఆకృత ధియశ్శయనాసనాదా
తత్సామ్యమాపు రనురక్త ధియాంవునఃకిం?
మాఽపత్యబుద్ధిమకృథాఃి కృష్ణేసరాత్మ నీశ్వరే,
మాయామనుష్యభావేన గూఢైశ్వర్యే పరేఽన్యయే.
(11-5-48-49)

మహాభాగా, నీవును నిమిచక్రవర్తి యాచరించిన భాగవతధర్మములను శ్రద్ధతో నాచరించి నిస్సంగుఁడవై పరమగతింబడయుము. శిశుపాలసాళ్వపౌండ్రాదులు వైరమునం గృష్ణగతి విలాసాదులఁ దలంచి ముక్తులైరఁట. సర్వదానురక్తులైన మిమ్ముఁ జెప్పవలయునే ? మనుష్యభావమున గూడి శ్వశ్యూడై చూపట్టుసర్వాత్ముఁ డీశ్వరుఁడునగు కృష్ణుఁడు నీపుత్రుఁడని సాధారణమతి నేయునలదు." చతుర్ముఖబ్రహ్మ, శ్రీకృష్ణులతో గోపకులభక్తి నిట్లు వర్ణించిరి.

మ. నినుహింసించినపూతనాదులకు ముక్
నీమేటిసంకేత మి
చ్చిన నీకుం బురదారపుత్ర గృహగో
స్త్రీప్రాణదేహాదులె
ల్లను వంచింపక యిచ్చుగోపకులకున్
లక్ష్మింపనేమిచ్చెదో
యనిసందేహము దోఁచుచున్నది ప్రప
న్నాసీకరతోమణీ. (10. 575.)

భగవంతు లక్ష్మునునకుఁ గూడ "మన్మనాభవ, మద్భక్తో, మద్యాజీ, మాంనమస్కురు" అని రెండుపర్యాయములు నొక్కిచెప్పిరి. కాన మనము శ్రీకృష్ణునియందు రక్తి పూర్వకభక్తి నుంచవలయును గాని వైరాదిరూప

మ. కామోత్కంఠత గోపికల్ భయమునం
గనుండు నైక్రియా
సామగ్రిక్ శిశుపాలముఖ్యనృపతుల్
సంబంధు లై వృష్ణులుం
ప్రేమన్ నీరరు భక్తి నేము నిడె చ
క్రింగంటి మెట్లైన ను
ద్దామధ్యానగరిష్ఠుఁడై నహరిఁ జెం
దఁ వచ్చు ధాత్రీశ్వరా.

అని నారదు లనిరి. కాని దీనిలో మనము గ్రహింపవ లసినవిశేషము నారదులే వసుదేవున కిట్లు సెలవిచ్చిరి.—

శ్లో. త్వనుప్యేతాఁ మహాభాగ
ధర్తాఁ భాగవతాఁ శ్రుతాఁ,
ఆస్థిత శ్శ్రద్ధయాయుక్తో
నిస్సంగో యాస్యసేపరం. (11-5-45)

నైరేణయం నృపతయ శ్శిశుపాలపౌండ్ర
సాల్వాదయోగతి విలాసవిలోకనాద్యైఃి,
ధ్యాయంత ఆకృత ధియశ్శయనాసనాదా
తత్సామ్యమాపు రనురక్త ధియాంపునఃకిం?
మాఽపత్యబుద్ధిమకృథాఃి కృష్ణేసర్వాత్మ నీశ్వరే,
మాయామనుష్యభావేన గూఢైశ్వర్యే పరేఽవ్యయే.
(11-5-48-49)

మహాభాగా, నీవును నిమిచక్రవర్తి యాచరించిన భాగవతధర్మములను శ్రద్ధతో నాచరించి నిస్సంగుఁడవై పరమగతింబడయుము. శిశుపాలసాళ్వపౌండ్రాదులు వైరమునం గృష్ణగతి విలాసాదులఁ దలంచి ముక్తులైరఁట. సర్వదానురక్తులైన మిమ్ముఁ జెప్పవలయునే? మనుష్యభావమున గూఢైశ్వర్యుఁడై చూపట్టుసర్వాత్ముఁ డీశ్వరుఁడునగు కృష్ణుఁడు నీపుత్రుఁడని సాధారణమతి నేయునలదు." చతుర్ముఖబ్రహ్మ, శ్రీకృష్ణులతో గోపకులభక్తి నిట్లు వర్ణించిరి.

మ. నినుహింసించినపూతనాదులకు ముక్తిం
నీమేటిసంకేత మి
చ్చిన నీకుం బురిదారపుత్ర గృహగో
స్త్రీప్రాణదేహాదులె
ల్లను వంచింపక యిచ్చుగోపకులకున్
లక్ష్మింపనేమిచ్చెదో
యనిసందేహము దోఁచుచున్నది ప్రప
న్నానీకరహస్యమణీ. (10. 575.)

భగవంతు లక్ష్మునకుఁ గూడ "మన్మనాభవ, మద్భక్తో, మద్యాజీ, మాంనమస్కురు" అని రెండుపర్యాయములు నొక్కిచెప్పిరి. కాన మనము శ్రీకృష్ణనియందు రక్తి పూర్వకభక్తి నుంచవలయును గాని వైరాదిరూప

భక్తి నెప్పుడును జేయకూడదు. యుధిష్ఠిరాదులగుపాండవులు గూడ నట్లుచేసినపరమభాగవతులని ప్రథమాది స్కంధములలో నిట్లు స్తుతింపఁబడిరి:—

శ్లో. మనసాధారయాఽమూసు రైవ్యకుంఠచరణాంబుజం,
తద్ధ్యానోద్రిక్తయాభక్త్యా విశుద్ధధిషణాంపరే.
(1-15-47)

శ్లో. సారథ్యపారిషదసేవనసఖ్య
దౌత్యవీరాసనానుగమనస్తవనాదిష్వఖి
స్నిగ్ధేషు పాండుషు జగత్ప్రణతింస్మవిష్ణో
ర్భక్తింకరోతి సృపతి శ్చరణారవిందే. (1-16-17)

మ. జలజాతప్రభవాదులుఁ మసములోఁ
జర్చించిభాషానళిఁ
బలుకఁ లేని జనార్దనాహ్వయపర
బ్రహ్మంబు నీయింటిలోఁ
జెలి యై మెనమఱంది యై సచివుఁ డై
చిత్ప్రియుం డై మహా
ఫలసంధాయకుఁ డై చరించుటది నీ
భాగ్యంబు రాజోత్తమా. (7-386)

౬౮. శ్రీకృష్ణలీలలు.

(౧) గోకులలీలలు:— శ్రీకృష్ణచర్యలు లీల లనఁబడు. అవి గోకుల,మధురా,ద్వారకాలీల లనిమూఁడు తెఱఁగులు.

ఇవి యన్నియు నాబాల గోపాలవిదితములు— వీనిలో గోకులలీల లయిదు విధములుగ విభజింపఁబడినవి.

(౧) ప్రాకట్యము—బ్రహ్మాదిదేవతాస్తుతి, భగవదవతారము, వసుదేవదేవకీస్తుతులు, శ్రీకృష్ణులు చతుర్భుజాకారమున నావిర్భవించి నందగృహములో ద్విభుజములతోఁ బెరుఁగుట. బ్రహ్మము నిర్గుణమయి సత్యస్వరూపుఁడయినను జగత్సృష్టిస్థితిలయకర్తయయి, జన్మాదులు లేనివాఁడయినను గోకహితార్థ మవసరమునచ్చినపుడవతరించి, దుష్టసంహారపూర్వకశిష్టపాలనము సేవించుచుండును. వానిదివ్యజన్మకర్మములను శ్రవణాదులఁగావించినచో దానివలన విరక్తిజ్ఞానముక్తులు గలుగుననియు, భక్తి సహకృత జ్ఞానమే శాశ్వత ఫలదాయక మనియుఁ, దదితరము కాదనియు, బ్రహ్మాదులు శ్రీకృష్ణుని స్తుతించిరి. (౨) బాల్యము—జన్మప్రభృతి ౫ఏండ్లవఱకుఁ గలలీలలు. పూతనావారణముమొదలు వత్సాపహారణము దనుక. పిదప బ్రహ్మస్తుతి. ఇదిదశమస్కంధస్తోత్రములలో నుత్తమము. దీనివిశేషములను శ్రుతిగీతవివరములోఁ జూడనగు. (3)పౌగండము. ౭ ఏండ్లనఱుకుఁ గలలీలలు—బలరామకృతధేనుకవధ మొదలు శ్రీకృష్ణకృత నందమోక్షణము వఱకును, దదుపరి శ్రీకృష్ణులు గోపకులకు, గుణాతీతులకు వేద్యంబగు సత్యజ్ఞానానంత మగు బ్రహ్మమును గనపర్చిరి.

(ర) కైశోరము-రాసక్రీడాదివర్ణనము, ౯-వ యేడు. (ళ) యౌవనము, లేక ప్రౌఢి ౧౦-౧౧ వ యేళ్లు.అరిష్టసంహారము మొదలు నక్రూరునితో శ్రీబలరామకృష్ణుల మధురాగమన ము కంసవధనఱకు. అక్రూరస్తవము సర్వమత సామరస్య మును బ్రకటించుచున్నది:— "కొందఱు సాధుయోగు లధ్యాత్మాధిభూతాధిదైవనామీ యై యంతర్యామి మహా పురుషుఁగా నిన్నుఁగొల్తురు. కర్మయోగులైన కొంద ఱింద్రాదినానాదేవతారూపముల నిన్నే త్రయీ విద్య (వేదము)చే నానాయజ్ఞంబుల నారాధింతురు. జ్ఞానులైన కొందఱు సర్వకర్మములు నీయందు సన్న్యసించి యుప శమంబుగొని జ్ఞానస్వరూపుఁడైన నిన్ను జ్ఞానయజ్ఞమున ధ్యానింతురు. శైవ వైష్ణవదీక్షలం బొందిన కొందఱు తదా గమోక్తప్రకారముల బహుభేదముల నానామూర్తి నేకమూర్తినిగా నిన్నుపాసింతురు. అందఱును దత్తద్దేన తా నామభేదమున భిన్నమతు లై నానాదేవతాభక్తు లై సర్వదేవతామయుం డైన నిన్నే పూజింతురు. వర్ష ముగురియ జలపూర్ణములై పాఱునానానదులయ్యా యి మార్గములఁదుది సముద్రమునే చేరుచందమున భిన్నభిన్న ప్రకారంబులైన పూజలన్నియుఁ దుది నిన్నే చేరును. సత్త్వము, రజస్సు, తమస్సును నివి మూఁడును బ్రకృతిగుణములు. బ్రహ్మాదిస్థావరాంతంబు లైన భూ

నందు లన్నియు నందుఁ బ్రోతంబులు. అయ్యది నీయం
మండెడు. "శ్లో. యంశైవాఃసముపాసతేశివ ఇతి, బ్రహ్మేతి
వేదాంతినఃబౌద్ధాఃబుద్ధఇతి, ప్రమాణపటవఃకర్తే
తినైయాయికాఃఅర్హన్నిత్యథజైనశాసనరతాఃకర్మేతి
మీమాంసకాఃసోఽయంవోవిదధాతువాంచితఫలంత్రై
లోక్యనాథోహరిఃఁ

౬౫. సర్వాదర్శన సామరస్యము.

ఉత్తరమీమాంసాశాస్త్రమందు, సాంఖ్యయోగు
లచేఁ జెప్పఁబడినపురుషప్రకృతి మహదాదు (25) లగు
నిరువదియైదుతత్త్వములు,బ్రహ్మాధీనములుగా వనుట మా
త్రమునిరాకరింపఁబడినదిగాని, వాని స్వరూపములు నిరా
కరింపఁబడకపోఁగా, భగవద్గీతలతోఁస్పష్టముగనంగీకరింపఁబడి
నవి. తర్క, పాశుపత, శాస్త్రములలోఁ నీశ్వరుఁడు కేనల
నిమిత్తకారణ మనుట మాత్రము, గొన్నియుక్తులు, దురా
చారములు, నిరాకరింపఁబడినవిగాని, పశుపతిస్వరూపా
దులు, యమాదులు, నిరాకరింపఁబడలేదు. పాంచరాత్ర
మందు జీవాదులకు జన్మములోనుఁగాఁగల స్వల్పాంశ
ములు మాత్రము నిరాకరింపఁబడినవి. బౌద్ధ, జైన, మత
ములలోఁగూడఁ గొన్నియంశములు గ్రహింపఁబడినట్లు
బ్రహ్మసూత్రసారములో వ్రాసియుంటిమి గదా. జనుల

యోగ్యతల ననుసరించి వేదములు, ధర్మశాస్త్రములు, పురాణములు, భారతము, వేదాంగములు, ఉపవేదములు, శామిక, కాపాల, లాకుల, పాశుపత, సోమ, భైరవాద్యాగమములు, విష్ణు, బ్రహ్మ, బుద్ధా, ర్హతాద్యాగమములు, నితరశాస్త్రములు, ప్రపంచములో నీశ్వరాదులచే నిర్మితములు. ఇవియన్నియు నాత్మతత్త్వమును వ్యక్తపఱచుటకు నేర్పఱిచినవి గాని నవి సోపానక్రమముగ నుపకారకములు గాని, సర్వథాత్యాజ్యములు గావని నూతసంహితలో నున్నది. అట్లే వాత్సాయనాది సర్వశాస్త్రములలో వేద్యాంశములు గలవని సుశేశ్వరాచార్యులు విద్యారణ్యులుగూడ వ్రాసిరి. ఇట్లనేకమహనీయు లప్పుడప్పుడు జనులయోగ్యతల ననుసరించి యాత్మతత్త్వము ననేకభాషలలో ననేక కాలములలో ననేక దేశములలో ననేకజాతులకు ననేకవిధములఁ బ్రకటించిరి. వానిలోఁగూడ నుపాదేయాంశములు మెండుగా నున్నవి. దీనికిఁ గారణ మేమన: వివిధమతకర్తలు సర్వజ్ఞులైన మహాత్ములగు, జగద్గురువులు, లేక వారిశిష్యులు గాన వారు లోకమును వంచించుటకు నిట్టి విరుద్ధాభిప్రాయములను వెల్లడిచేయరు. దేశకాల నిమిత్తాదులను, శిష్యుల యోగ్యతలను,బురస్కరించి, వారిచిత్తములను, విషయవాసనలనుండి మఱలించి, సర్వభూతదయను బోధించి, తుదకు

నాత్మజ్ఞానమె యజ్ఞానానాశకమని యుపదేశింతును. కనుకనె బోధసారికాగు లిట్లు నుడివిరి:—పదము, పదార్థము, వాక్యార్థము, మహావాక్యార్థము, క్రమముగ వ్యాకరణ తర్కమీమాంసావేదాంతశాస్త్రములనలనఁ గలుగును. అద్వైతులలో మతభేదము లున్నట్లు (సిద్ధాంతలేశసంగ్రహము జూడనగు) మోక్షవాదులలో భేదములుండ నోపు. "లయే మంత్రే హరేర్నామ్ని భక్తేనంశ్యే హరేర్మతే, మత్తైక్యమస్తి సర్వేషాం యే బుధామోక్షమార్గగాఃఁ." మన దివ్యజ్ఞానసమాజికులతలంపుగూడ నిట్టిదే.

శ్లో. కృపాసముద్రం సుగతస్యమిత్రం
సదావసంతంగిరిరాజపార్శ్వే
జగద్గురుం సర్వమతాదిమూలం
నమామి మైత్రేయమగాధబోధం.

ప్రకృతమనుసరింతము.

ఈయయిదులీలలలో ననేకస్తుతులు గలవు. వానిలో బ్రహ్మదేవతావసుదేవదేవకీగోపికాదిస్తుతులు భావగర్భితముగను, హృద్యముగను, భక్తిజ్ఞానవైరాగ్యభరితముగను,సోపస్కరముగను,నున్నవి. ఈలీల లన్నిటిని వర్ణించుచు శ్రీకృష్ణుఁడు మనవలెఁ గర్మబద్ధుఁడగుజీవుఁడుగాక యంతర్యామియైనను లోకహితార్థము జీవునివలె నటించు

చున్నాఁడని శ్రీశుకులు రాజున కీతీరున నెలవిచ్చిరి:—

శ్లో. కృష్ణ మేన మవేహిత్వ మాత్మానమఖిలాత్మనాం,
జగద్ధితాయసోఽప్యత్ర దేహీవాభాతిమాయయా.

స్తుతిలీలయందు శ్రీకృష్ణునిదివ్యమహిమ వర్ణింపఁబడి, యతఁడు దేవుఁడుగాని నరుఁడుగాఁడని నిర్ణయింపఁబడెను. దేవతావనుచేనదేవకీబ్రహ్మాక్రూరగోపికాస్తుత్యాదులు భగవంతునిస్తుతించినట్లు పలుచోట్ల నిశ్చయమందున్నది. స్తుతిస్తుతిలో బహువిశేషము లున్నవి. గ్రంథవిస్తరభీతిచే వానిని వ్రాయలేదు. ఈగోకులలీలలలో (1) మొదటియేఁట (ఆవలించు)జృంభణకాలములలోను, (2) రెండవయేఁట మృత్భక్షణకాలములోను యశోదకు శ్రీకృష్ణులు విశ్వరూపమునుజూపిరి; (3) చతుర్ముఖబ్రహ్మకు నాఱవయేఁట ననేకబ్రహ్మాండాత్మక మగురూపము లగుప్రపంచములఁ జూపిరి; చతుర్భుజాకారులగు హరిరూపములనేకములఁ జూపిరి, (4) గోపులకు భగవన్నిజస్వరూపమును శ్రీవైకుంఠముఁజూపిరి; (5) 10 వయేఁట నక్రూరునకు వైకుంఠసంస్థానమును, బ్రహ్మోదాదులతోఁగూడఁజూపిరి. మూఁడవలీలలో భగవత్ప్రేమ సవిస్తరముగవర్ణింపఁబడినది. దుర్వృత్తులను జంకక సంహరించి సద్వృత్తులను నృద్ధిఁజేయు మని మనకుఁజెప్పి చూపుటకు

శ్రీకృష్ణులు పూతనాదులను గీటడంచి గోపగోపికాపాం డవములచుకుందోద్ధవాదులు నను గ్రహించిరి.

౬౬. మధురాలీల.

విద్యాభ్యాసము మొదలు, ఉద్ధవ ప్రజగమనము, గోపికలమోదాస్పు, కుబ్జాక్రూరగృహావర్శనము, అక్రూరుని హాస్తినాపురముసకుంబంపుట, జరాసంధసంహారధ, ముచికుందస్తుతి, లోనుగాగలవిమధురాలీలలు. గోపికలకుగల శ్రీకృష్ణభక్తి నుద్ధవుడు చూచి యాశ్చర్యమునొంది వారి మహిమను విశేషముగ బ్రశంసించెను. ''కింమధురం ? అతిమధురం ద్రాక్షాపి మధురం మధురాదపి కిం మధురం ? మధురానాథస్య గాన మతిమధురం.''

౬౭. ద్వారక లీల.

రుక్మిణీవివాహము, ప్రద్యుమ్నోత్పత్తి,మాయావతి చేవాని పెంపు, శంబరవధయము,శమంతకాహరణము,సత్యభామాకాళిందాది వివాహములు, నరకాసురవధ, పారిజాతాపహరణము, రుక్మిణీసత్యోక్తి, రుక్మివధ (బలరామకృతము), బాణపరాజయము, ఉషాపరిణయము, నృగశాపవిమోచనము, బలరాముడు యమునానుండి కాలువలద్రవ్వుట, కాశీపౌండ్రకద్వివిదవధయము,సాంబవివాహము, బలరామకృతకురుపరాభవము, సాల్వశిశుపాలదంతవక్త్ర

పల్వల సంహారము, బలరామకృతసూతనాశము, శ్రీకృష్ణా
ద్భుత గార్గ్యప్రస్థ్యము, కుచేలోపాఖ్యానము, కురుక్షేత్ర
మునందు గోపికాసమావేశము, వారికి నాత్మబోధ,
శ్రీకృష్ణభార్యలకును ద్రౌపదికిని జరిగిన సంవాదము,
వారిప్రేమ, భక్తి, నసుదేవమజ్ఞము, దేవకీ మృతపుత్రదర్శ
నము, శ్రుతదేవబహులాశ్వోపాయోపేక్ష్యము, శ్రుతిగీతలు,
బ్రాహ్మణపుత్రాహృత్యాదులు, శ్రీకృష్ణకీర్తిప్రశంసలు, ద్వా
రకాలీలలు. శ్రుతదేవాది యుపేక్ష్యులలో నేకకాలమందు
నొకయగారిలోనే భగవంతులు వారింతో నచ్చిన మును
లును ఋషులునుగూడి, శ్రుతదేవునింటను, బహులాశ్వు
నింటను, గడిచిరి. మఱ్ఱునాడు బహులాశ్వులగుటయేగాక
జీవులకుఁదెలియకయే వారికి భిన్నరూపములఁగల్పించిరి. శ్రీ
కృష్ణుల యఘటనాఘటనాసామర్థ్యము వారికే దెలి
యును. వేదస్తుతికే శ్రుతిగీతయని పేరు.

ఆ. బ్రహ్మగీత, శ్రుతిగీత.

వేదాంతశాస్త్ర పమ్మతముగను, సారవంతముగను,
నారికేళపాకయుక్తముగను, సర్థగౌరవముగలదిగను, గఠిన
పదాన్వయభూయిష్ఠముగను, నున్నది శ్రుతిగీత. బ్రహ్మస్తుతి
భావగర్భితముగను, భగవన్మాహాత్మ్యద్యోతకముగను,
హృద్యముగను, మనోహరముగను, భక్తిజ్ఞాన వైరాగ్య

భరితముగను, నున్నది. బ్రహ్మస్తుతిలోఁ గొంతసంగ్రహించితి. "సర్వదేహుల కాత్మగావున జీవసమూహపదపర్యాయమైన 'నారము' నకయనముగుటంజేసి హరి 'నారాయణుండు' నంబరఁగుదువు. సర్వదేహులకుఁ బ్రవర్తకుఁడవు గావున 'నారమున'కు నీవలన నయనము గలుగుకతంబునను 'నారాయణుండు'గుదువు. మఱియు సకలలోకనాథుఁడవై యీనారమున నింతువు గావునను 'నారాయణుండు' వగు. నసనినలనుఁ బుట్టిన చతుర్వింశతితత్త్వములును జలంబును 'నారము'లు నాఁబడు. అవ్యయవియయనంబుగాఁ బడయుటంజేసి 'నారాయణుండు'వని కొందఱు కల్పింతురు. జగదాశ్రయుం డైనభగవచ్ఛరీరంబు సత్యమగునేని బ్రహ్మకేల కానఁబడదు? కమలనాళమార్గంబున నాజలంబెల్ల వెదకి యట్లు దానిం గానక మగిడి స్థానంబునేరి తపమునల్పి నప్పుడు లేచి కానంబడెనే? లోలుఁడే దానొక్కరుండయియుట వల్ల తత్పాలకనూపములు నసేకుండై యూహాపంబులఁ దోచినవారండఱును జతుర్భుజాదిలాంఛనములం దనరారబ్రహ్మకుఁ జూపె. దీనింజూడ నారాయణుండు పరమైశ్వతబ్రహ్మం బని నిశ్చయం బెట్లుగలుగకుండు? తనయోగమాయచే ననేకావతారములు లెస్సి సృష్టిస్థితి లయక్రీడలఁ

గావించుఁ గావున, నసత్యరూపంబు స్వప్నసదృశంబు నిరస్తప్రతిభాసంబు బహుదుఃఖభూయిష్ఠంబు నగునీజగంబెల్ల నిత్యసుఖబోధాత్ముఁడనంతుఁడు నగునీయందే మాయాయోగమున నుత్పత్తిలయములం గాంచుచు సత్యంబురీతిని జేతనావంతంబుమాడ్కినిం దోఁచెదు. గురుఁడగుసూర్యునిసలనం గలిగినజ్ఞాననేత్రంబున సర్వాత్మలకాత్ముఁడై సనిన్నద్వితీయుఁడనియు నాత్ముఁడనియుఁ బురుషుఁడనియుఁ బురాణుఁడనియు నద్వయుఁడనియు నుపాధిముక్తుఁడనియు సత్యుఁడనియు స్వయంజ్యోతియనియు ననంతుఁడనియు సిత్యుఁడనియు సజాతీయుఁడనియు నజస్రసుఖుఁడనియు నిరంజనుఁడనియుఁ బూర్ణుఁడనియు నమృతుఁడనియుఁ బ్రత్యగాత్మస్వరూపమున నెఱుంగు వాఁ డసంసారముఁ బేరిటి యనృతనాగరంబుఁ దరింతురు. ఆత్మనాత్మగా నెఱుంగనివారి కయ్యజ్ఞానమున నీజగంబు రజ్జుసర్పిభ్రమంబు రీతిందోఁచు. జ్ఞాననంతుం డా భ్రాంతి నిరసించి సత్యస్వరూపంబెఱుంగు. త్రాడుసూచి పామని వెఱచినవాఁ డదిపాముగాదని నిషేధించునంతకు దానిం ద్రాడుగా నెఱుంగఁ జాలని విధంబున నజ్ఞానాధ్యస్తంబైన జడాత్మభావంబు నపవదింపక యాత్మజ్ఞానంబు నాతండెట్లొందఁ జాలునే ? నీపాదారవిందధ్యానంబునం

జేసి గాని యీపరమార్థజ్ఞానంబు వశముజాలఁడని" బ్రహ్మ శ్రీకృష్ణుని స్తుతించెను. శ్రీశుకులు బృహదారణ్యానురోధముగఁ బరీక్షిత్తునకు శ్రీకృష్ణతత్త్వముపదేశించిరి.—

"రాజేంద్రా, సర్వజంతువులకు నాత్మప్రీతియే యధికంబు. తన్నిమిత్తంబునఁ బుత్రవిత్తాదితెరవస్తుప్రియత్వంబు గలిగెడు. దేహులకుఁ దమతమ కాత్మయసి యహంకారాస్పదంబైన దేహమునందెంత యంతప్రేమంబు నుమతాస్పదంబు లైన పుత్రవిత్తాదులపయిం గలుగదు. ఇట్లర్థంబు దేహాత్మవాదులకును దుల్యంబు. దేహము జీర్ణమగుచుండినను జీవితాశ బలీయంబై యుండుటంజూడ దేహము నహంకారాస్పదము గాక మమతావిషయంబు యగునేని యాత్మవోలెఁ బ్రియంబుగాఁ దని తలంపనలయు. కావునం బరికించిచూచిన నెల్ల దేహులకు నాత్ముండే పరమప్రియుండు. చరాచరాత్మకంబైన యీజగ మెల్లఁదదర్థంబు. అట్టి యాత్మలకెల్లనాత్ముండు కృష్ణుండుకాని లాతిఁగాఁడు. అతండును, లోకహితార్థంబాత్మ మాయాయోగమున దేహివోలెఁ దోఁచెడు." ఇత్యాది రహస్యజ్ఞానము గూఢాపస్తవలనఁగాని గలుగదని శ్రుతి నొక్కిచెప్పుచున్నది. సర్వస్తుతులలో బ్రహ్మతత్త్వము, భక్తిజ్ఞానవైరాగ్యము

లును, బహువిధములు వర్ణింపఁబడినవి. శ్రుతిగీతల రహస్యము కేనల గురుశాస్త్రికసమధిగమ్యము.

౬౯. శ్రీకృష్ణప్రవృత్తిధర్మాచరణఫలము.

నరులు ప్రవృత్తిధర్మము ననుష్ఠించుచు ముక్తిని సాధించు మార్గమువిశేషముగ ౯౦ అధ్యాయములలో శ్రీకృష్ణచరిత్రరూపమున భగవద్భావ రాయణులు వర్ణించిరి. తమయవతార నిమిత్తముంగూర్చి నారదులకు భగవంతు లీతరున సెలవిచ్చిరి:— 'బ్రహ్మణ్ ధర్మస్యనాహాం కర్తాతదనుమోదితా తచ్ఛ్రుత్యై లోకమిమమాశ్రితః పుత్రమాఖనః (భా 10-79-40.)=బ్రహ్మన్, ధర్మముకాని బ్రహ్మన్యయు గర్తయు ననుమోదితయు నగునేను లోకశిక్షార్థంబు ధర్మముంగొనియెద. నూహామొందకుము. "ఇత్యాచరంతంసద్ధర్మా న్నాదిష్టాగృహమేధినాం"(41), "ఏవంమనుష్యపదవీ మనువర్తమానో నారాయణోఖిలభవాయ గృహీతశక్తిః" (44)=జగత్సృష్ట్యాదులలో అనేక రూపములుధరింపఁగలుగు నారాయణుఁడు మానవవేష విడంబనంబుఁగోరి గృహస్థసద్ధర్మంబాచరించెను. దశమస్కంధాంతమందుఁగూడ భగవదవతార ధర్మప్రదర్శనోద్దేశము నిట్లు శ్రీశుకాచార్యులు వర్ణించిరి:— "ఇత్థంపరస్యనిజధర్మ (వర్త) రిరక్షయాత్తలీలాతనోస్తదనురూప

విడంబనాని,కర్మాణికర్మకిమణాని యదూ త్తమస్యస్మరాయా
దమమ్యపదమోరనువృత్తిమిచ్ఛ్ర" (భా 10. 90.53.)=
ఇవ్విధంబునఁ దనధర్మ (ప్రవర్తన) రక్షణార్థము లీలావ
తారి మెత్తి హరి దానికిఁదగిఁకర్మము లాచరించిరి.
ఆకర్మముల ననుకరించువారి పాపకర్మములు నవి బో
గొట్టును. కాన శ్రీకృష్ణులస్వతంత్రము ననుసరింప నిచ్ఛ
యించువా రాకర్మములను విసర్జింపుదురు, భగవంతుఁడాచ
రించినట్లు భాగవతులుగూడ నాచరింపవలయును, ఇది తా
త్పర్యము. "యేషామహంప్రియఆత్మానుతేశ్చ సఖా గురు
స్సుహృదఃs"(భా 3.25.38),"యద్యదాచరతిశ్రేష్ఠ స్తత్తదే
వేతరోజనఃs,సయత్ప్రమాణంకురుతే లోక స్తదనువర్తతే",
(గీ. 3. 21.)"మమవర్త్మానువర్తంతే మనుష్యాఃపార్థసర్వశఃs,
నమాంకర్మాణిలిప్తన్తి నమేకర్మఫలేస్పృహా. ఇతిమాం
మోభిజానాతి కర్మభిర్నసబధ్యతే, ఏవంజ్ఞాత్వాకృతంకర్మ
పూర్వైరపి ముముక్షుభిఃs.కురుకర్మైవతస్మాత్త్వం పూర్వైఃs
పూర్వతరంకృతం" (గీ. 4. 11. 14.), మొదలగు శ్లోకము
లలో భగవంతుఁడర్జునునకు నుపదేశించిరి. దానివలన
నహంకార మమకారములను విడిచి ఫలాపేక్షలేక లోకో
పకారకము లగు లౌకికాలౌకికకర్మములను భగవదర్పణ
పురస్సరముగఁ జేసినచో గర్మబంధము పోవు నని తేలును.

దానిచే మాయాతరణ మగునని భగవంతులు కుచేలున కీతీరున సెలవిచ్చిరి: — ''కేచిత్కుర్వంతికర్మాణి కామైరహతచేతసః, త్యజంతఃప్రకృతీర్దైవీ ర్యథాహంలోకసంగ్రహం''='' ఏను దుది లోకసంగ్రహార్థంబు కర్మాచరణంబుసేయుగతి మనంబులఁ గామమోహితులుగాక నర్థియై యుక్త కర్మంబు లాచరించి ప్రకృతిసంబంధంబులు బాసి భవ్య నిష్ఠఁ దవిలియుండురు కొందఱు త్తములు భువిని.'' ఇట్లు చేయుటయే నిష్కామధర్మాచరణము జన్మసాఫల్యమగు. కాననే పరీక్షిన్మహారాజు ప్రాయోపవేశముఁ జేసి దేహత్యాగముఁ జేయ నుద్యుక్తుఁడుకాఁగ మహర్షులీతీరున సెలవిచ్చి దానినివారించిరి: — ''శివాయలోకస్యభవాయ భూతయేయఉత్తమశ్లోకపరాయణానరాః, జీవంతినాత్మార్థమసాపరాశ్రయంమోచకుతశ్చకళేబరం(?)(భా1-4-12)= ఉత్తమకీర్తు లైనమనుజోత్తము లాత్మహితంబు నెన్నడుం, జిత్తములందుఁ గోరరు వాసించియు లోకులకెల్ల నర్థసం,పత్తియు భూతియుఁ సుఖము భద్రము గోరుదు రన్యరక్షణా,త్యుత్తమ మైనమేను విభుఁ డూరకయేలవిరక్తిఁ బాసెనో?'' ''అముష్యపదయోరనువృత్తిమిచ్ఛఁ'' లోను గాఁగలశ్లోకములయర్థము నీవాక్యములు వివరించుచున్నవి.

మతీయు, శ్రీకృష్ణప్రవృత్తిధర్మములన నింకొక సంగతిగూడ నరయనగు. "కర్మాణిపుణ్యనివహాని సుమంగళాని గాయజ్జగత్కలిమలాపహరాణికృత్వా", 'బిభ్రద్వపుస్సకలసుందరసన్నివేశం కర్మాచరద్భువినుమంగళమాప్తకామః, ఆస్థాయధామ రమమాణఉదారకీర్తిః సంహర్తుమైచ్ఛతకులంస్థితకృత్యశేషః", "శ్రద్ధాతుమత్కథాశ్రవ్ణేసుభద్రాలోకపావనీం గాయన్ననుస్మరన్కర్మ జన్మచాభినయన్మునిః(11-11-22.), "యేకోపితాస్సుబహుపాండుసుతా స్సపత్నైర్దుర్ద్యూతహేళనకచగ్రహణాదిభిస్త్రీ, కృత్వానిమిత్తమితరేతరతస్సమేతా హత్వాన్వపాన్నిరవరుత్తిభిరాగనిర్హ్రుతశ్రీ" (11-1-2). ఇట్లేయేకాదశస్కంధగత శ్లోకములవలనఁ దేలిన విషయమెమనఁ:— శ్రీకృష్ణులొనర్చిన కర్మములను శ్రవణకీర్తన స్మరణాభినయనాదులఁజేసినవారు పుణ్యములను సంపాదించుటయేగాక, కలియుగములోఁ బుట్టుటకు హేతువు లగు జన్మముతోనచ్చిన పాపములనుగూడఁ బోఁగొట్టుకొనుదురు.మతీయు, నాప్తకాముఁడైనను, శ్రీకృష్ణులు "చక్కనివారిన్నెల నెరసక్కెములాడెడు చక్కనయ్య యై,"సర్వోత్కృష్టములగు సకలకల్యాణగుణములను లోకములోఁ గనపఱచుటకుఁ

గతం బేమన: లోకు లంతయు వానిని గమనించి యట్లాచ రింతు రను తలంపే. కాన లోకోపకారబుద్ధితో నేయా చర్యలు శ్రీకృష్ణు లొనరించి రని శ్రీశుక శంకర శ్రీధరాదుల తలంపు. వాని ననుకరించుటచే నహంకార మమకారము లును, గామాదులును, నశించి, జీవులు ధన్యులగుదురు. కాన నిట్టి యుత్తమధర్మమును జెప్పి,చేసి, చూపిన మహా త్ములు దేవకీసందనులు. "ఏకంశాస్త్రం దేవకీ పుత్రగీతం, ఏకో (పుత్రః) దేవకీపుత్రఏవ, ఏకోమంత్రం దేవకీ పుత్రనామా, కర్మాప్యేకం దేవకీపుత్రసేవా." మతియు భారత యుద్ధమునకును, యాదవ నాశమునకును, పాండ వయాదవులు నిమిత్తమాత్రము లనియుఁగూడ శ్రీకృష్ణు లు సెలనిచ్చిరి (భా 11-1-2). కాన, "తేనవినాతృణాగ్ర మపి నచలతి" యను న్యాయమున, కేనోపనిష దుత్తర భాగార్థమును, శ్రీకృష్ణాచార మనుసరించినది. కాన వారి కైంకర్యము, వారికి నర్పింపఁబడిన యఖిలాచారతయు, వారి శరణాగతియు, సర్వదా సర్వథాకర్తవ్యములు, సర్వ శ్రేయస్కరములు, సర్వలోకోపకారకములు. వారిచర్య లనుగూర్చి లోకోపకారశ్రేష్ఠులగు ఆనీబెసంటమ్మగారు (Mrs. Annie Besant.)(18)ఏండ్లక్రిందనిచ్చిన యమూ ల్యోపన్యాసముయొక్క తెనుఁగును దీసియనుబంధముగ

నచొచ్చెత్తించితి. దాని విశేషములను గ్రహించి యానందించి సరోపకారముఁజేసి ధన్యులగుదురు గాక.

శ్లో. వంశీవిభూషితకరా న్నవనీరదాభాత్,
పీతాంబరాదరుణబింబఫలాధరోష్ఠాత్,
పూర్ణేందుసుందరముఖారవిందనేత్రాత్,
కృష్ణాత్పరంకిమపి తత్త్వమహంనజానే.

శ్లో. కృపాసముద్రం సుగతస్య మిత్రం
సదానసంతం గిరిరాజపార్శ్వే
జగద్గురుంసర్వ మతాదిమూలం
సమాశ్రయామైత్రేయు మగాధబోధం.

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

ఏకాదశస్కంధసారము.

శ్లో. ధ్యేయంసదాపరిభవఘ్నమభీష్టదోఽహం
తీర్థాస్పదంశివవిరించినుతంశరణ్యం,
భృత్యార్తిహంప్రణతపాలభవాబ్ధిపోతం
వందేమహాపురుషతే చరణారవిందం.

చ. నగుమొగముఁ సుముధ్యమును
నల్లనిమేనును లచ్చికాటప
ట్టగునురమున్ మహాభుజము
లంచితకుండలకిర్ణముల్ మదే
భగతియునీలవేణియుఁ గృ
పారసదృష్టియుఁ గల్గువెమ్మఁ డి
మ్ముగఁ బొడనూపుఁగాతఁ గను
మూసినయప్పుడు విచ్చినప్పుడున్.

సోదరులారా!

౭౦. ఏకాదశస్కంధసంగ్రహము.

౧౧ - వ స్కంధములో ముక్తిసాధనములు వివరింపఁబడెను. తత్త్వజ్ఞానముచే జీవు లుపాధినాశమొంది

తమ యున్యధారూపమును నదలి, బ్రహ్మాత్మో నైక్యరూప మగుస్వరూపస్థితిని బొందుటయేము క్తి యగు నాత్యంతి కలయము. దీని నీతీరున ద్వాదశస్కంధములోని ర-వ యధ్యాయములో శుకులు వినరించిరి:— "ప్రపంచ మాద్యవంతముగాన నసదార్థంబు, ప్రకాశమానంబయ్యు వికారప్రపంచంబు ప్రత్యగాత్మ ప్రకాశహీనంబగు నేని యణుమాత్రంబేనియు నసిరూప్యంబు. నిరూపణీయం బగునేని చిద్రూపంబున నాత్మసమంబై స్వప్రకా శంబగు. సత్యమగు నాత్మస్వరూపమునకు నానా త్వముఁ దలఁచువాఁడవిద్వాంసుఁడగు. ఘటాకాశ మహాకాశములకు నాకాశస్థజలస్థ సూర్యులకును బా హ్యాంతరవాయువులకు నెట్లట్లు జీవబ్రహ్మస్వరూపంబులకు నానాత్వం బుపాధికృతంబు. సువర్ణ మొక్కఁడయ్యు రచ నాభేదములం గటకకుండలాదిభేదముల వ్యవహరింపఁబడు నట్లు భగవంతుఁడహంకారోపహితజనులచే వ్యపహార మార్గములందు వ్యవహరింపఁబడియెడు. అర్కప్రభవంబై యర్కప్రకాశితంబైనమేఘు మర్కాంశభూత మగుచక్షు న్సున కావరణంబు గలిగించువిధమున, బ్రహ్మకార్యంబై బ్రహ్మప్రకాశితంబైనయహంకారము జీవునకు బ్రహ్మ స్వరూపంబు నావరించు. అర్కప్రభవమగుమేఘము

దొలఁగినఁ జతుర్ముఖ రవింజూచు నట్లాత్మోపాధి యగు నహంకారము విచారమునఁ జెడినఁ బ్రహ్మాత్మానుసంధానంబుగలుగు. ఇట్లు వివేకఖడ్గమున మాయామయమహంకారరూప మగునాత్మబంధనంబుఁ ద్రెంచినయఁతం డచ్యుతాత్మానుభవుం డై స్వరూపనిష్ఠుం డగు. ఇయ్యది యాత్యంతికప్రళయంబు." మఱియు, దశమములో శ్రీకృష్ణుల సృష్టి ప్రక్రియ వివరింపఁబడిన స్థూలస్కంధములో వారి నిత్యధర్మము విశదీకరింపఁబడి, నారదుఁడు నుద్ధవునకు సంగ్రహముగను, శ్రీకృష్ణులుద్ధవునకు విపులముగను, కర్మజ్ఞాననిష్ఠలతోఁ గూడి సభక్తిముక్తులు నుపదేశించిరి. దశమస్కంధమందు భూభారనివారణముకొఱకు యదువంశాదులలో నిజాంశావిష్ణు లగుదేవతల ననతరింపఁజేసి సృష్టిమార్గము ననలంబించి నిజకథాశ్రవణాదిపరులగు భక్తులకుఁ బరమానందహేతువు లగుభగవల్లీలలను బ్రదర్శించి యేకాదశమందుఁ బ్రకృతిప్రకాశ మగుయోగమాయావైభవము నుపసంహరించి, స్వభక్తులకు నివృత్తిపూర్వకముగ నాత్మతత్త్వమునుపదేశించి, క్రీడార్థమై యవతరింపఁ జేయఁబడిన దేవాంశసంభూతు లగుయాదవరాజులను మోసలయుద్ధవ్యాజముచే సంహరించి వారి వారి యథాధికారస్థానములకుఁ బొందించి బ్రహ్మాద్య

నుగ్రహార్థము శ్రీకృష్ణులు వైకుంఠాధిరోహణముఁ జేసి నట్లు నిర్ణయింపఁబడెను.

౭౧. హంసోద్ధవసంవాదాధ్యాయసంగ్రహము.

11 వస్కంధములో 31 అధ్యాయములు. మొదటి దానిలో యాదవకులనాశము వైరాగ్యముకొఱకుఁ జెప్పఁబడినది. ఒకటిమొదలయిరవధ్యాయములలోఁ గర్మనిష్ఠయుఁ బదియేడవాదిలో జ్ఞాననిష్ఠయుఁ జెప్పఁబడినవి. ఉభయనిష్ఠలు భక్తిలోఁ జేఁబీ యుఁబడ్డవి. వసుదేవునకు నారదులు 2, 3, 4, 5 అధ్యాయములలో హంసమార్గోపాఖ్యాన పూర్వమున భాగవతధర్మములు తొమ్మిదీతీరున నుపదేశించిరి:—నిమిచక్రవర్తి తొమ్మిదిప్రశ్నలువేసెను, ఋషభదేవునకు జయంతేయమందుఁ గలిగినవారిలోని తొమ్మిది కొడుకులు వరుసగ జవాబిచ్చిరి.

ప్ర (1). భగవన్నిష్ఠధర్మములెయ్యవి ?

ఉ. కవి.—సద్వికర్మములు— లౌకికములుగాని యలౌకికంబులుగాని— భగవదర్పణపురస్సరముగఁ జేసిన నవి భాగవతధర్మములగు. శ్రవణాది సాధనభక్తిపరిపాకమునను సాధ్యభక్తి, భగవత్సాక్షాత్కారము, నితరమందువిరక్తి, యేకకాలమందలవడు, తదనంతరము ముక్తిగలుగు.

ప్ర (2). భాగవతలక్షణము లెట్టివి? వానిభేదము లెట్టివి?

ఉ. మొ. తనకు సర్వభూతములయందును భగవద్భావమున సమన్వయమును, బ్రహ్మోపాధిస్థానంబైనఁ దనయందు సర్వభూతసమన్వయమునుం జూచునతఁడు త్తమభాగవతుఁడు (గీ. 6-29-30). ఈశ్వరునిపైఁ బ్రేమము దద్భక్తులపై మైత్రియు మూఢులపైఁ గృపయుఁ బగవారిపైఁ నుపేక్షయుఁ దనర్చు నతఁడు మధ్యమభాగవతుఁడు. ఇది, తారతిమ్యోక్తిసము లేనిది ముక్తిగలుగవనిచెప్పు రామానుజ మధ్వమతములకు విరోధము. మార్కండేయులు శివుని "భగవత్యచ్యు తే భక్తిం తత్పరేషుయథాత్వయి" (భా. 12-10-34) అని భగవంతునియందు భాగవతులయందు సమానభక్తిని గోరెను. అది యుత్తమ భక్తిలక్షణము. నందుఁడు, గోపికలు, నుద్ధవుని శ్రీకృష్ణునివలెఁ బూజించిరి. ప్రబుద్ధుఁడు నిమికితీరుననే చెప్పెను.

"ఏవంకృష్ణాత్మనాథేషు మనుష్యేషుచసౌహృదం
పరిచర్యాంచోభయత్ర మహత్సునృషుసాధుషు"

(భా. 11-3-33.

శ్రీకృష్ణుఁడే యాత్మయు నాథుఁడును ననుభక్తుల యందు సౌహృదమును, స్థావరజంగమప్రపంచములందుఁ

బరిచర్యను, విశేషించి స్వధర్మశీలులయెడను, నంతకంటె భాగవతులకును, సేవజేయవలయును, అని మధ్యమభాగవతలక్షణముఁ జెప్పె హరిభావనం బ్రతిమల శ్రద్ధతోఁ బూజించుచుఁ దద్భక్తులగు నితరులయెడ నట్టిభావన లేని వాఁడు ప్రాకృతభాగవతుఁడు. వాఁడిప్పుడే భక్తి నారంభించినవాఁడు క్రమముగ నుత్తముఁడుగాఁ గలఁడు. జన్మకర్మవర్ణాశ్రమములను హేతువులచే నీదేహమున నహంభావము దల పనివాఁడును, విత్తమునెడ స్వీయపరకీయభేదమును, నాత్మనెడ స్వపరభేదమును, జేయక సర్వభూతసముఁడైన శాంతుఁడు భాగవతోత్తముఁడనం బరగు. (గీ 6-32)

ప్ర. (3) మాయ యన నెట్టిది ?

ఉ. అంతరిక్షుఁడు —నిర్గుణబ్రహ్మంబునందు నాత్మస్వరూపవిపర్యయంబు దేనంగలుగు, నయ్యది భగవంతుని మాయ యనంబడు. దానిచే నీశ్వరుఁ డిజగంబును సృజంచి పాలించి లయింపఁ జేయును. అదిత్రిగుణాత్మకమైనను దానిం దాఁటందగు.

ప్ర. (4) మాయాతరణమెట్లు ?

ఉ. ప్రబుద్ధుఁడు — ఈప్రపంచమందు నగపడు పదార్థమంతయు నసత్తగుమిథ్య, ఆత్మమాత్రమేసత్తు, అను

విషయమై, యుక్తిసహిత శ్రుతిస్మృతి విచారముతో గురూపసత్తిలోనగు సాధనములచే భగవత్తత్త్వజ్ఞాన మును సంపాదించి, లోకోపకారకర్మములనుజేసి, భగవంతుని శరణాగతిఁ జేసినచో నమఁడు వైష్ణవమాయను దాఁటు నని శ్రుతిస్మృతులు నొక్కిచాటుచున్నవి.

ప్ర (5) నారాయణుఁడనుపేరుగల బ్రహ్మమను పరమాత్మ స్వరూపమెట్టిది ?

ఉ. పిప్పలాయనుఁడు — జగజ్జన్మస్థితిలయకర్తయు, శుద్ధ బుద్ధముక్తస్వరూపుఁడును, మనోవాచామగోచరుఁడును,నవస్థాత్రయము నందనుస్యూతమయి కర్తృత్వాదిదోషములచే నస్పృష్టమగు సగుణనిర్గుణబ్రహ్మమే, నారాయణుఁడు. కనుకనే నారాయణశబ్దముభయ బ్రహ్మపరముగ శ్రీశంకర భగవత్పాదాచార్యులు భాష్యత్రయములోనుపయోగించిరి. అస్మత్కృతబ్రహ్మ సూత్రసారములోఁ జూడనగు. విత్తైషణాదులను విసర్జించి పద్మనాభచరణైషణనలవరించికొని దానం బెచ్చుపెరిగిన సాధ్యభక్తిచే గుణకర్మజాతంబు లైన రజస్తమంబులను చిత్తమలంబుల నెప్పుడు నరుఁడు హరించు నప్పు డాశుద్ధచిత్తమునందు నిర్మలలోచనము లకు సూర్యప్రకాశం బెట్లట్లునాత్మరూపమగు నారాయణతత్త్వము సాక్షాదుపలబ్ధంబగు.

ప్ర. (6) కర్మమనఁ నెట్టిది ?

ఉ. ఆవిహోత్రుఁడు:—వేదములలోను, పాంచరాత్రముల లోనుఁ, జెప్పఁబడిన భగవదర్చనసహితంబై సకర్మంబు ఫలాపేక్షవిడిచి యీశ్వరార్పణపూర్వకంబుగా నాచరించు నతఁడు పాపకర్మనాశము గావించెడు. సర్వలోకసమాశ్వమచ్యుతారాధనమని ప్రహ్లాదునితలంపు.

ప్ర. (7) అవతారముల విపర మేమి ?

ఉ. ప్రమిళుఁడు:—ప్రపంచజోపముగొఱకుఁ బురుషాద్యవతారములు హరి యెత్తును. వారిలీలలు సంగ్రహముగఁ బ్రథమస్కంధనారములో నిర్ణింపఁబడినవి.

ప్ర. (8) హరిభక్తిలేనివారిగతి యెట్టిది?

ఉ. చమసుఁడు:—స్త్రీ శూద్రాదులగు నజ్ఞానులకు హరి భక్తి నుపదేశింపవలయు. హరిభక్తిలేక వేదాదుల లోని యర్థవాదవాక్యములను నమ్మి పశుహింసతోఁ గూడిన కర్మములను జేసినవారి నాపశువులు పరలోకమునఁ దినును. శ్రీకృష్ణులుగూడ నుద్ధవున కిట్లే బోధఁ జేసిరి. కాన యజ్ఞములలో జపయజ్ఞము=బ్రహ్మయజ్ఞము, వారివిభూతియని సెలవిచ్చిరి. శ్రౌతకర్మములను గూర్చి బ్రహ్మసూత్రసారములోని ౧౭౨ - ౭౪ వ పుటలను జూడుఁడు.

ప్ర. (9) యుగభేదములచేఁ గలిగిన భిన్నహరిపూజావిధి యెట్టిది ?

ఉ. కరభాజనుఁడు:—శ్రీహరి కృతయుగంబున శుక్లవర్ణుఁ డై చతుర్బాహుఁ డై జటావల్కలాలంకృష్ణాజినోపవీతాక్షమాలాదండకమండలుధరుం డై యొప్పు. అప్పుడు మనుష్యులు శాంతులు నిరై్వరులు సమదర్శనులు నై తపమునను శమదమంబులను దేవుని బూజింతురు. అద్దేవదేవుఁ డప్పుడు హంసుఁడు, సుపర్ణుఁడు, వైకుంఠుఁడు, ధర్ముఁడు, యోగీశ్వరుఁడు, అమలుఁడు, ఈశ్వరుఁడు, పురుషుఁడు, అవ్యక్తుఁడు, పరమాత్ముఁ డని, వ్యపదేశింపఁబడు. త్రేతాయుగంబున రక్తవర్ణుఁడు, చతుర్బాహుఁడు, త్రిగుణమేఖలుఁడు, హిరణ్యకేశుఁడు, త్రయ్యాత్ముఁడు, స్రుక్కుస్రువాద్యుపలక్షణుఁడు, నై వెలయు. మనుజు లప్పుడు ధర్మిష్ఠు లై బ్రహ్మవాదు లై త్రయీవిద్యచే సర్వదేవమయుం డై నహరి నారాధింతురు. విష్ణువు యజ్ఞుఁడు, సృశ్నిగర్భుఁడు, సర్వదేవుఁడు, ఉరుక్రముఁడు, వృషాకపి, జయంతుఁడు, ఉరుగాయుఁ, డనఁ బరమేశ్వరుండుపరఁగు. ద్వాపరయుగంబున భగవంతుఁడు, శ్యామవర్ణుఁడు, పీతాంబరుఁడు, చక్రాద్యాయుధధరుఁడు, శ్రీవత్సకౌస్తుభాదిపరిష్కృతుఁడు, నై వెలయు. మహారాజ లక్షణలక్షితుం డై నయధోక్షజుని

మత్స్యాలు జిజ్ఞాసువు లై వైదికాగమచూర్ణముల నర్చిం తురు. వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, నిరుద్ధ, పద వాచ్యుఁడు, భగవంతుఁడు, నారాయణుఁడు, ఋషి, పురుషుఁడు, మహాత్ముఁడు, విశ్వేశ్వరుఁడు, విశ్వుఁడు, సర్వభూతాత్ముండు, నగునీకు మొక్కిదు సని నామం బు లుచ్చరించి నానాతంత్రవిధానములు జగదీశ్వరులఁ బూజింతురు. కలియుగంబునఁ గృష్ణవర్ణుండై నకృష్ణుని, సాంగోపాంగాస్త్రపార్షదుం డైనవానినామసంకీర్తన యజ్ఞముల మతిమంతులు పూజింతురు. ఇంద్రియ కుటుంబాది పరిభవము వారించి యభీష్టము లొసంగి భృత్యార్తిని నిరసించి భక్తసంసారసాగరంబునకు నావయై శివవిరించి నుతుండై శరణాగతరక్షణప్రవణుం డై గంగాదితీర్థాస్పదుం డై పరమపావనుం డై యెసంగు నీపాదారవిందము నోమహాపురుషా ప్రణమిల్లుదు, అని యుత్తరమిచ్చె.

ఈయాగ్నభసంవాదములోనే దొమ్మిది ప్రశ్నోత్తర ములలోను భగవత్తత్త్వము, మాయాస్వరూపము, తత్త రణోపాయములు, కర్మభక్తిజ్ఞాన వైరాగ్య కారణస్వ రూపఫలములు, సంక్షేపముగను సుందరముగను వర్ణింపఁ బడినవి.

ధ్యానయజ్ఞార్చనకీర్తనములు కృత త్రేతా ద్వాపర కలియుగములందుఁ గ్రమముగ ననుష్ఠించినవారు భగవదనుగ్రహ పాత్రు లగుదురు. శ్రౌత కర్మ ప్రాబల్యము త్రేతాయుగమునుండి పచ్చ్చుచున్న ట్లొక్కడను శ్రీ యుద్ధవగీతలలోను, జెప్పఁబడినది. కాన మధ్యనచ్చి మధ్య సంతరించుచున్నది. దానివలన లోకమునకుఁ గానలసిన ప్రయోజనమయిన ట్లగపడుచున్నది. భాగవతములోఁ బలుచోట్ల పశుప్రయుక్తకర్మము నిషేధింపఁబడినది. బౌద్ధాదిమత ప్రాచుర్యముచేతనో, మఱి యేకారణముచేతనో, దాని యందుఁ జాలకాలమునుండి నైముఖ్యత మనపెద్దలకే గలిగె. హరిభక్తికి భగవన్నామంకీర్తనమే కలియుగములో ముఖ్యసాధనమని శ్రీధరకృష్ణచైతన్యాదులు తెలంపు. అది భాగవతము ననుసరించుచున్నది. జితమాయునకుఁ భాగవత ధర్మములు ముఖ్యలక్షణములు. భాగవతోత్తమునకు మాయాజయమానుషంగికముగ నలవడు. ఈతొమ్మిదింటిలో 1, 2 ప్రశ్నల కుత్తరము లుత్తమభూమికలు; 2, 3, 4, 5, 6 ప్రశ్నలజవాబులు మధ్యమభూమికలు; 7, 8 సవాళ్ల జవాబు లధమభూమికలు; 8, 9, ప్రశ్నలకు త్తరము లధమాధమభూమికలు. 2, 3, 4, 5, అధ్యాయములలో నాలుగు భూమికలు వివరింపఁబడినని. కాన, భాగవతులతోఁగూడి

తొమ్మిది భాగవత ధర్మముల సభ్యాసముఁ జేసినచో వైష్ణవ మాయను జయించి ముక్తి నొందనచ్చును. 11,12,స్కంధములకు బమ్మెరపోతనగారు చేసిన తెనుఁగు గచ్చుపడలేదు. వారిశిష్యులు చేసినదిస్థితిస్వల్పము. కొన్నిచోట్లది స్ఖాలిత్య భూయిష్ఠము. కాన మూలమును, దానికి బ్ర॥ వెంకట రంగశాస్త్రులవారు రచియించిన తెనుఁగు నవనమును, బఠించి మనసనిదిధ్యాసములఁ జేసి కృతార్థులు గండు.

౭౨. ఉద్ధవగీతలు.

ఆఏకాదశాధ్యాయములో శ్రీకృష్ణులు నారాయణలోకమునకు వచ్చుని బ్రహ్మాదిదేవతలు స్తుతింప భంగిపడిపించినట్లును, బిదప నుద్ధవుఁ డధ్యాత్మవిద్యను జెప్పుమని భగవంతునిప్రార్థించినట్లును, నున్నది. ఏడవఏకాదశాధ్యాయమునుండి 29 వ యధ్యాయము వఱకు సమాసవ్యాసరూపముగ శ్రీకృష్ణుఁ డతని కుపదేశించిరి. అది భగవద్భక్తులకును, భాగవతదశమస్కంధములకును, వివృతిగ నున్నది. మూలముఁ జదివినఁగాని యీయమూల్యవిషయములు మనస్సునకు బాగుగ నెక్కవు. అయినను గొంత సూచించెదను. సత్యధ్యేయమందును భక్తి పూర్ణముగ నున్నది. ముక్తి కంటె లోకసేవలోఁ జొక్కువగ యత్నింపవలయుననియు

నున్నది. లోకమంతయు భగవచ్ఛరీరము, భగవదాలయ మనియు, దానిని వారినిపలె గౌరవింపవలయుననియు, నాయుభయులకు భేద మూహంతయుఁ జేయక సేవఁజేయ వలయుననియు నుపదేశముయొక్క ముఖ్యసారము. విష్ణు నారద ప్రహ్లాద పృథు బలి వృత్రాదులయాచారముగూడ దాని ననుకరించుచున్నది. కాన లోకసేవను భగవచ్ఛే వాగూపముగఁ జేసినచో భక్తులకు ముక్తిగలిగి వారిజన్మ సాఫల్యమగు, లోకమునకు మేలుగూడ నగు.

౭౩. ఉద్ధవప్రశ్నలు.—౨౨.

ఈగీతలలో నక్కడక్కడ నుద్ధవుఁడు 22 ప్రశ్నలఁ జేసెను.

ప్ర (1). సత్సంగోపాయము లేవి?

ఉ. అసత్పరిహంచత్యాగము, సంగత్యాగము, ఎల్లప్పుడు నాత్మోపాసనము.

ప్ర (2). సత్సంగాసంగము లెట్టివి?

ఉ. సంగాసంగము లాత్మకు స్వతస్సిద్ధములుగ లేవు, భ్రాంతికల్పితములు. స్వప్నమందు సుప్తుఁడు బద్ధుఁడైన ట్లగపడినను నిద్రలేచినపిదప బద్ధుఁడుకాఁడని తోచి నరీతిని సంగాసంగము లుండు. ఈయుపదేశములోను,

జాయం లేయోపాఖ్యానములోను, ముఖ్యముగ నద్వైత తరీతిగనే యాత్మతత్త్వ ముపదేశింపఁబడెను. ద్వైత విశిష్టాద్వైతములుగూడ నక్కడక్కడ గనఁబడు.

ప్ర (3). సత్పురుషలక్షణ మెట్టిది?

ఉ. భక్తులు పరస్పరము శ్రీకృష్ణకథాసక్తిగలిగి యుండుటయే. భక్తరక్షణాలీలలం దాసక్తిగలిగి యానందించుటయే (గీ. 10. 9.)

ప్ర (4). భక్తు లెవరు?

ఉ. నిష్కామరూప మగుప్రేమ భక్తిఁ గలవారు.

ప్ర (5). జీవతత్త్వ మెట్టిది?

ఉ. స్వసృష్టజేహాదులందుఁ బ్రవేశించినా నను నభిమానముగల యీశ్వరుఁడే జీవుఁడు.

ప్ర (6). దోష మగపడుచున్నను విషయము దాళయేల?

ఉ. రజఃప్రాబల్యముచే సత్త్వము కప్పఁబడి విషయము దోషమును దెలియకపోవుటవలన నాళగలుగు.

ప్ర (7). హంసస్వరూపాదిసంవాదములలో ముఖ్యాంశ మేమి?

ఉ. విషయములయొక్కయుఁ, జిత్తముయొక్కయు, నిగ్రహము.

ప్ర (8). శ్రేయస్సులలో నుత్తమమేది?

ఉ. అవ్యభిచారముగఁ (పరాకులేక యెల్లపుడు) జేయఁబడు ననన్యభక్తి శ్రేయస్సులలో నుత్తమము.

ప్ర. (9) ధ్యానయోగ మెట్టిది?

ఉ. సూపము లేని బ్రహ్మాముసందు రూపకల్పననుజేసి మృచ్ఛిలాదారూపాదిప్రతిమలందును, హృదయాత్మయందును, భగవద్ధ్యాననమె ధ్యానము.

ప్ర. (10) అణిమాదిసిద్ధు లన నెట్టివి?

ఉ. ధ్యేయవస్తువుతో ధ్యాతయొక్కతాదాత్మ్యము(సమానగుణము) గలవాఁడగుట సిద్ధి. యోగశాస్త్రకారులనాత్మలనే యాలంబనంబుగ ధ్యానముఁ జేసినచో నమితఫలము గలసిద్ధులలనడు నసిరి. భగవంతులాత్మగుణాలంబమునసే యాఫలములు గలుగునని సెలవిచ్చిరి.

ప్ర. (11) భగవద్విభూతి యెట్టిది?

ఉ. ఇంద్రాదు లగుసమస్త భూతములయందుఁ, దారతమ్యమున నుండుభగవంతుని సత్త్వవికారము విభూతి. కాని ఆత్మతత్త్వమా బ్రహ్మస్తంబపర్యంతము సమముగ నే వ్యాపించియున్నది. (గీ. ౫-౧౮-౧౯.)

ప్ర. (12) వర్ణాశ్రమధర్మముల నెట్లాచరించిన భగవద్ధర్మమునృద్ధినొందు?

ఉ. మెల్లమెల్లగఁ గర్మత్యాగముకొఱకే ధర్మములు చెప్పఁ బడినవి. క్రమముగ నిష్కామధర్మము సభ్యసించి తుదకు "సర్వధర్మాన్ పరిత్యజ్య" అనుదాని సభ్యసించుటకు ధర్మములు చెప్పఁబడినవి. మోక్షము పరమప్రయోజన ధర్మము. ముఖ్యము భగవదభక్తిరూపమగు ధర్మమే. అదియే తుదకుఁ బోయినగు.

ప్ర. (13) జ్ఞానాదు లెట్టివి?

ఉ. జ్ఞానాదులు రెండువిధములు. ఉపాదేయములు, హేయములు. "ధర్మోమద్భక్తికృత్ప్రోక్తః, జ్ఞానంచైకాత్మ్యదర్శనం, గుణేష్వసంగోవైరాగ్యం", ఇవి యుపాదేయములు. అవితథములు హేయములు.

ప్ర. (14) యమాదు లెట్టివి? నియమాదు లెట్టివి?

ఉ. యమములు 12. అహింస=పరపీడావర్జనము; సత్యము= హితప్రియయథార్థభాషణము; అస్తేయము = పరుల సొమ్ముమనస్సులోనైనను గ్రహించుసంకల్పము లేకుండుట; అసంగము=దేనియందు నాసక్తి లేకయుండుట; హ్రీ=అకార్యమందసహ్యము; అసంచయము = అపరిగ్రహము; ఆస్తిక్యము = శాస్త్రోక్తమందు విశ్వాసము; బ్రహ్మచర్యము= స్త్రీసంబంధాదిరాహిత్యము, మౌనము =వృథాలాపరాహిత్యము, స్థైర్యము=ధర్మమందు

సత్యసంకల్పత్వము ; అమ=అపరాధియందుఁ గూడఁ క్రోధము లేమి ; అభయము = భయము లేకుండుట. నియమములు 12. శౌచము— బాహ్యశౌచము, ఆభ్యంతరశౌచము, అని రెండు తెఱంగులు. మృజ్జలాదులచే నొడలును శుద్ధిపఱచుట బాహ్యశౌచము. అంతఃకరణమునకు భగవచ్చింతనాదులచేఁ గర్మములం దనాసక్తి యాభ్యంతరశౌచము. జపము=గాయత్ర్యాదుల నితరులకు వినఁబడకుండఁ బలుమాఱు నుచ్చరించుట. తపము; హోమము; శ్రద్ధా = సచ్ఛాస్త్రములలోఁ జెప్పఁబడిన విషయమందలి యాదరము, ఆతిథ్యం=అతిథిసత్కారము ; భగవదర్పణము=దేవపూజ; తీర్థాటనము = తీర్థయాత్ర; పరాక్షేమ=పరోపకారము లొఱకుదేహాదివ్యాపారము; తుష్టి=తృప్తి; ఆచార్యసేవనము = గురుసేవ. మోక్షేచ్ఛగలవానికి యమములు ముఖ్యములు ; కామ్యకర్మనిరతునకు నియమములు ముఖ్యము. స్వస్వనిత్యాచరణములఁ జేయువారి సంకల్పానుసారముగ యమనియమము లభ్యుదయమోక్షము లొసంగును.

శమాదులకుఁ బ్రసిద్ధార్థములకంటె భిన్నములయిన లక్షణములు భగవంతుఁడొక్కఁడున కీతనువ సెలవిచ్చిరి.

యజ్ఞము. భగవద్భక్తితో చేయజ్ఞము జేయనగుఁగాని కర్మమనుబుద్ధితో జేయఁగూడదు. జ్ఞానోపదేశమే దక్షిణగాని యజ్ఞమందు ఋత్విక్కులకు యజమానుఁడిచ్చు హిరణ్యాదికము గాదు. ఏలయన, జ్ఞానోపదేశముచే యజ్ఞస్వరూపుఁడగుభగవంతుని ప్రాప్తి దొరకొనుగాన నదియే దక్షిణ. నిత్యమించుకంత గష్టసాధ్యమగు మనస్సు నరికట్టుటకుఁ బ్రాణాయామమవశ్యకము గాన నాప్రాణాయామమే బలము. భగవన్ శ్రీకృష్ణుల యైశ్వర్యము. భగవద్భక్తియే యుత్తమలాభముగాని పుత్రాదికముగాదు. ఒకయాత్మ మఱియొకయాత్మకంటె భేదమను జ్ఞానము లేకుండుటయే విద్య. అనఁగా నాత్మయొకటియనుజ్ఞానమే నిజమయిన విద్యగాని, సామాన్యజ్ఞానమాత్రము విద్యకాదు. అకార్యములయం దసహ్యశ్రద్ధగాని సిగ్గుమాత్రమేగాదు. నిరపేక్షము మున్నగు గుణము లలంకారముగాని కీటాదులుగావు. సుఖము విషయసుఖదుఃఖములను జెందకుండుటయేగాని, వానిభోగముగాదు. దుఃఖము విషయభోగాద్యపేక్షయేగాని, యగ్ని దాహాదికముగాదు. బంధమునుండి మోచనము గలుగునుపాయ మరయువాఁడు పండితుఁడు; లేదా బంధమోక్షములస్వరూపమును నిజముగ నరయువాఁడు పండితుఁడు.

మూఢుఁడు దేహాగేహాదులందు 'నేను, నాఁవి' యను నభిమానముగలవాఁడుగాని, ఘాతకుఁడుగాఁడు. సన్మార్గి మన, భగవత్ప్రాప్తిని బొందించు నివృత్తిధర్మమేగాని, ముక్తులేని నుగాఁ గలప్రదేశముగాదు. దుర్మార్గి మనఁ బ్రత్యవాయమును గలుగఁజేయుఁ బ్రవృత్తిధర్మమేగాని, చోరాదిభీతి గలశ్రోత్రగాదు. స్వర్గ మన సత్త్వగుణోద్రేకముఁజేయు నదిగాని, యింద్రాదిలోకముగాదు. నరక మనఁ దమోగుణోద్రేకముఁ జేయునదిగాని, క్రూరాత్ములలోకముగాదు భగవద్భాపు డైనగురువే బంధువుగాని, సోదరాదులుకారు. సకలధర్మస్వరూపుఁ డైయాశలేనివాఁడేని గురువైనపుడింక సతనికంటె బంధువెవఁడు? గృహము భోగస్థానమగుమనుష్యశరీరమేగాని, మోక్షలోనగునిల్లుగాదు. ఆఢ్యుఁడుగుణవంతుఁడే గాని, ధనవంతుఁడు గాఁడు. దరిద్రుఁడు సంతోషములేనివాఁడుగాని, ధనము లేనివాఁడుగాఁడు. కృపణుఁడజితేంద్రియుఁడగుశోచనీయుఁడుగాని, దీనుఁడు గాఁడు. విషయములం దాసక్తిలేనివాఁడు స్వతంత్రుఁడు గాని, రాజు స్వతంత్రుఁడుగాఁడు. గుణాసక్తుఁడు స్వతంత్రుఁడుగాడు. పైఁజెప్పినశమాదిగుణములకు వ్యతిరేకము లశమాదులు.

ప్ర. (15) గుణదోషము లెట్టివి?

"గుణదోషదృశిర్దోషః" = ఇదిగుణము, ఇదిదోషము, అనుభేదజ్ఞానము దోషము. "గుణస్తూభయవర్జితః" = గుణదోషవిచారము లేకుండుటయే గుణము. అట్టివారికి గుణదోషములు లేవు. వీరే బ్రహ్మవిద్వరిష్ఠులు.

ప్ర. (16) తత్త్వసంఖ్యవ్యవస్థ యెట్టిది ?

ఉ. తత్త్వసంఖ్య వాదికల్పనలచే భిన్నముగాని, నిజ మాలోచించిన నొకటియేతత్త్వము.

ప్ర. (17) క్షేత్ర, క్షేత్రజ్ఞ భేద మెమి?

ఉ. క్షేత్రజ్ఞుడు స్వయంప్రకాశుడు. క్షేత్ర మతనిచేఁ బ్రకాశితము.

ప్ర. (18) దేహసంయోగవియోగము లెట్లు గలుగు ?

ఉ. ప్రపంచమం దభిమానముచే జీవాత్మకు మనఃకల్పితముగ నవి గలఫ్పుగాని, వాస్తవమున లేవు.

ప్ర. (19) అభిమాననివృత్తి యెట్లు ?

ఉ. మనోజయ మభిమానరాహిత్యమునకుఁ గారణము.

ప్ర. (20) క్రియాయోగ మెట్లు చేయనగు ?

ఉ. ప్రతిమలందు భగవదారాధనవిధానమే క్రియాయోగము. శిలాదారులోహమృచ్చిత్రసికతా మనోమణిమయము లని ప్రతిమలు 8 తెఱఁగులు.

ప్ర. (21) సంసారమున కధిష్ఠానము దేహమా? ఆత్మయా? లేక రెండునుగావా ?

ఉ. ప్రకృతిసంసర్గములను నిర్ముక్తుఁ డైనపురుషుఁడు సంసారముఁ బొందుచున్నాఁడుగాన సంసారమున కధిష్ఠానము ప్రకృతిసంసర్గ మనునధ్యాసమే.

ప్ర. (22) పరమభక్తిస్వరూప మెట్టిది ?

ఉ. విశ్వాత్మకుఁడగుపరమేశ్వరుని పూజయే పరమభక్తి. ఇది సత్సాంగత్యముచేఁ గలుగును. జనకుఁడు యాజ్ఞవల్క్యునొద్ద నాత్మోపాస్తిని మొట్టమొదట నుపాసించి పరమభక్తిమూఁగలిగి, తనరాజ్యమును, పుత్రులను, సర్వస్వమును, గురువునకు సమర్పణముఁ జేసెను. ["సోహం భగవతే విదేహాం స్తదాత్మ సమర్పణాన్యా యేతి" భా.] భగవంతునిపలె మనోవాక్కాయములఁ బ్రవర్తింపవలయు. విషయము లనాత్మాలంకారము. సర్వభూతములందు హరిభావనముగలిగి, వానిని గౌరవించి, వానియందుఁగలజీవుఁ డీశ్వరుఁడే యనుస్మృతి, సర్వభూతములకు, నుచ్చనీచభేదము లేక, నాత్మాంగసమస్కార ముఁజేసి, యనూచానాంతరాత్మాదాస్యభిమానత్యాగముఁ జేసికొని, సుఖముఁబొందవలయు. కాన హరికేగాక హరిమయమును, హరిపాదమును, నగు, ప్రపంచము నకుఁగూడ దాస్యనేవచేయుటయే పరమభక్తి. ఉద్ధవుఁడుచేసిన 22 ప్రశ్నలలో భగవంతుఁడు చెప్పినవిష

యములను గూర్చి చేసినవి 6 ప్రశ్నలు. స్వబుద్ధిచేఁ జేసినవి 16 ప్రశ్నలు.

12-వ ప్రశ్నోత్తరమందు బ్రహ్మచర్యగృహస్థాశ్రమములు ఋణాశ్రమములనియు, వానప్రస్థసన్యాసాశ్రమములు ఋణాశ్రమములనియు, రెండువిభాగములు చేయఁబడినవి. ఋణములు మూఁడు:—ఋషిఋణము, దేవఋణము, పితృఋణము. బ్రహ్మచర్యమునందు వేదాధ్యయనముచే ఋషిఋణమును, గృహస్థాశ్రమమందు యాగాదులచే దేవఋణమును, ప్రజోత్పాదనముచేఁ బితృఋణమును, నివర్తించును. 17, 18 అధ్యాయములలో నీయుభయ విధకర్మముల ప్రమత్యాగము చెప్పఁబడినది.

15-వ ప్రశ్నోత్తరములోఁ గర్మమాత్రమందు గుణదోషవ్యవస్థ గలదుగాని జ్ఞానభక్తులయందు లేదనియు, 19 వ ప్రశ్నోత్తరములో మనస్సు నాలుగు విధములుగను, వివరింపఁబడెను. భిక్షుగీతయం దాత్మకు మనస్సు విరోధియని చెప్పఁబడెను. భిక్షులకుఁగూడ మనస్సు విశేషకరముగాన నాత్మ కది శత్రువు. సాంఖ్యమును విచారించుటచే మనోబలము చెప్పివచ్చియినది. శత్రుబలము కనుఁగొనినఁగాని జయోపాయ మరయ వీలులేదు గాన సాంఖ్యము ముందుఁ జెప్పఁబడినది. గుణాగుణములను జెప్పుటచే మనో

భేదములను నిరాకరించిన ట్లయినది. ఇతిగీతలలో మన స్సుతోడ బోరి జయింపవలయు నని చెప్పబడెను. అనేకవిధ విచారములచే మనోజయముఁ జేసి యీసంది మొందవలయు. ఏజస్తమోగుణవృత్తులు మనస్సును, నాశ్రయమగునాత్మను, బరిభవించును. మఱియు, నాత్మను సంసారమందుఁ బ్రవేశపెట్టును. సత్త్వోద్రిక్తచే నిట్టి రెండుగుణవృత్తులు నిశ్శేషముగాఁ బోవును మనస్సు సుఖాలంబనములేనిదై సులభముగ జయింపఁ బడగును. ఇతిగీతోపదేశములవలన మనోజయము చెప్పినట్లయినది. ఈ నాలుగధ్యాయములు 23, 24, 25, 26 అధ్యాయములలోఁ జెప్పఁబడినవి.

ఏ. లోకాత్మతత్త్వపరీక్ష.

ఇఁక లోకాత్మతత్త్వపరీక్ష చేయఁబడును. ఊర్ధ్వపుకిది మొదటఁ జెప్పఁబడినది. లోకములవలనఁ దెలియఁదగిన విషయములను లోకములోని 27 విషయములవలన గురువుల యొద్దఁ దెలిసికొనవలయు. ఆత్మతత్త్వమొకగురువువలన గ్రహింపవలయు. అది యేకప్రకారము. 8 మంది హీనగురువులు, 7-వ యధ్యాయములోనిది, 9 మంది మధ్యమగురువులు 8-వ యధ్యాయములోనిది, 8 మంది యుత్తమ

గురువులు 9-వ యధ్యాయములోను, 1 ఆత్మతత్త్వము దేహాపి వేచనముచే 10-వ యధ్యాయములోను శ్రీకృష్ణులు వివరించిరి.

౨౪-ఆ. పంచభూతములు.

1. భూమి:— కంపాదిహేతువులు గలిగినను భూమి నిస్సంశయముగ నుండునుగానని నేర్చుకొనదగినది.

2. వాయువు:— సర్వత్ర సంచారముగలిగినను, వాయువునకు సువాసన దుర్వాసనలతో సంగము లేనట్లు, నిస్సంగత్వము వాయువునుండి నేర్చుకొనదగినది.

3. ఆకాశము:— చరాచరములతోడ గలసినను, వాస్తవముగ నాకాశమునకు భేదము లేనట్లు, ఆత్మకుం బరిచ్ఛేదరాహిత్యమును జూడనగు.

4. జలము:— స్వచ్ఛత్వ, స్నిగ్ధత్వ, మధురత్వములచే జలమెట్లు దానిలో స్నానము చేసినవారిని పావనముం జేయు, నట్లు స్పర్శ, దర్శన, ధ్యానములవలన మునిశిష్యులను పావనముం జేయును.

" ఈక్షణధ్యానసంస్పర్శైర్మత్స్యకూర్మవిహంగమాః,
పోషయంతిస్వకాపత్యాస్తద్వత్పండిత వృత్తయః."

5. అగ్ని:— తేజోవంతుం డగుటవలన భక్ష్యాభక్ష్యము

లను గ్రహించినను నగ్ని దోషిగానట్లు బ్రహ్మజ్ఞానికిఁ గూడ వానిని దినుటవలన దోషము లేదు.

6. చంద్రుఁడు:— దేహమునకే గర్భాధానాదివికారములుగాని, యాత్మకుఁ గా నని చంద్రుని క్షీణవృద్ధి కళలనలె నరయనగు.

7. సూర్యుఁడు:— జలపూర్ణ ఘటాద్యుపాధిభేదముచే భిన్నుఁడుగఁ గనఁబడినను, వాస్తవముగ భిన్నుఁడుఁ గాన ట్లాత్మ భిన్నుఁడుఁగాడు.

8. కపోతము:— స్త్రీపుత్రాది స్నేహముచేఁ గపోతము నశించునట్లు జ్ఞాని యితరులతోఁ సంగమము చేయఁ దగదు.

౭౮-౫. మధ్యమగురువులు.

9. అజగరము:— అనుష్టప్రాప్తమయినపదార్థమజగరము వలె భుజింపవలయును.

10. సముద్రము:— సదీసరములు గమనాగమనములచే నేమి, కాలనైపరీత్యమునఁగాని, సముద్రమెట్లు చలింపదో యట్లే కామాదులచే క్షోభము నొందఁ గూడదు.

యములను గూర్చిచేసినవి 6 ప్రశ్నలు. స్వోబుద్ధిచేసి
గినవి 16 ప్రశ్నలు.

12-వ ప్రశ్నోత్తరమందు బ్రహ్మచర్యగృహస్థా శ్రమ
ములు ఋణాశ్రమములనియు, వానప్రస్థయతాశ్రమ
ము లనృణాశ్రమములనియు, రెండువిభాగములు చేయఁ
బడినవి. ఋణములు మూఁడు:—ఋషిఋణము, దేవఋ
ణము, పితృఋణము. బ్రహ్మచర్యమునందు వేదాధ్యయన
ముచే ఋషిఋణమును, గృహస్థాశ్రమమందు యాగాదు
లచే దేవఋణమును, ప్రజోత్పాదనముచే పితృఋణ
మును, నివర్తించును. 17, 18 అధ్యాయములలో నీయు
ద్ధవ విధకర్మముల క్రమత్యాగము చెప్పఁబడినది.

15-వ ప్రశ్నోత్తరములో గర్మమాత్రమందు గుణ
దోషవ్యవస్థ గలదుగాని జ్ఞానభక్తులయందు లేదనియు,
19 వ ప్రశ్నోత్తరములో మనస్సు నాలుగు విధములుగను,
వివరింపఁబడెను. భిక్షుగీతయం దాత్మకు మనస్సు విరోధి
యని చెప్పఁబడెను. భిక్షులకుఁగూడ మనస్సు విక్షేపకరము
గాన నాత్మ కది శత్రువు. సాంఖ్యమును విచారించుటచే
మనోబలము చెప్పివచ్చియినది. శత్రుబలము కనుఁగొనినఁ
గాని జయోపాయ మరయ వీలులేదు గాన సాంఖ్యము
ముందుఁ జెప్పఁబడినది. గుణలక్షణములను జెప్పుటచే మనో

భేదములను వివరించిన ట్లయినది. భగవద్గీతలలో మన స్సుఁ బోరి జయింపఁదగు నని చెప్పఁబడెను. అనేకవిధ విచారములచే మనోజయముఁ జేసి యీసంది మొదవలయు. రజస్తమోగుణవృత్తులు మనస్సును, సాత్త్వికమగునాత్మను, బాధింపకుము. మఱియు, నాత్మను సంసార మందుఁ బ్రవేశపెట్టును. సత్త్వవృత్తిచే నిర్గుణ వృత్తులు నిష్ఫలముగాఁ జేసి మనస్సు ముంచఁబడుము లేనిచో సులభముగ జయింపఁ దగు. భగవద్గీతోపదేశములవలన మనోజయము చెప్పివట్లయినది. ఈ నాలుగుంశములు 23, 24, 25, 26 అధ్యాయములలోఁ జెప్పఁబడినవి.

౮౫. లోకాత్మతత్త్వపరీక్ష.

ఇఁక లోకాత్మతత్త్వపరీక్ష చేయఁబడును. ఊర్ధ్వము కిది మొదటఁ జెప్పఁబడినది. లోకములవలనఁ దెలియఁదగిన విషయములను లోకములోని విషయములను గురువుల యొద్దఁ దెలిసికొనవలయు. ఆత్మతత్త్వ ముపగురువులవలన గ్రహింపవలయు. అది యేకప్రకారము. 8 మంది హీన గురువులు, 7-వ యధ్యాయములోను, 9 మంది మధ్యమ గురువులఁ 8-వ యధ్యాయములోను, 8 మంది యుత్తమ

గురువులు 9-వ యధ్యాయములోను, 1 ఆత్మతత్త్వము దేహాది వేచనముచే 10-వ యధ్యాయములోను శ్రీకృష్ణులు వివరించిరి.

౭౮-ఆ. హేయగుణములు.

1. భూమి:— కంపాదిహేతువులు గలిగినను భూమి నిస్పంపముగ నుండునుగాననది నేర్చుకొనదగినది.

2. వాయువు:— సర్వత్ర ప్రచారముగలిగినను, వాయువునకు సువాసన దుర్వాసనలతో సంగములేనట్లు, నిస్సంగత్వము వాయువులన నేర్చుకొనఁ దగినది.

3. ఆకాశము:— చరాచరములతోఁ గలసినను, వాస్తవముగ నాకాశమునకు భేదములేనట్లు, ఆత్మకుఁ బరిచ్ఛేదనాహిత్యమును జూడనగు.

4. జలము:— స్వచ్ఛత్వ, స్నిగ్ధత్వ, మధురత్వములచే జలమెట్లు దానిలోస్నానము చేసినవారిని పావనముఁ జేయు, నట్లు స్పర్శ, దర్శన, ధ్యానములవలన మునిశిష్యులను పావనముఁ జేయును.

" ఈక్షణధ్యానసంస్పర్శైః మత్స్యకూర్మవిహంగమాః,
పోషయంతిస్వకాపత్యాస్తద్వత్పండిత వృత్తయః."

5. అగ్ని:— తేజోవంతుఁ డగుటవలన భక్ష్యాభక్ష్యము

లను గ్రహించినను నగ్ని దోషిగానట్లు బ్రహ్మజ్ఞానికిఁ గూడ వానిని దినుటవలన దోషములేదు.

6. చంద్రుఁడు:— దేహమునకే గర్భాధానాదివికార ములుగాని, యాత్మకుఁ గా వని చంద్రుని క్షీణవృద్ధి కళలనలె నరయనగు.

7. సూర్యుఁడు:— జలపూర్ణ ఘటాద్యుపాధిభేదముచే భిన్నుఁడుగఁ గనఁబడినను, వాస్తవముగ భిన్నుఁడుఁ గాన ట్లాత్మ భిన్నుఁడుఁగాడు.

8. కపోతము:— స్త్రీపుత్రాది స్నేహముచేఁ గపోతము నశించునట్లు జ్ఞాని యితరులతోఁ సంగమము చేయఁ దగదు.

౭౮-౫. మధ్యమగురువులు.

9. అజగరము:— అనుష్టప్రాప్తమయినపదార్థ మజగరము వలె భుజింపవలయును.

10. సముద్రము:— నదీనదముల గమనాగమనములచే నేమి, కాలనైపరీత్యమునఁగాని, సముద్రమెట్లు చలిం పదో యట్లే కామాదులచే క్షోభము నొందఁ గూడదు.

11. మిడత (పతంగః):— అగ్నిరూపముచే మిడత భ్రమ ముఁజెంది దానిలోఁబడి నశించినరీతిని స్త్రీరూపమును జూచి పురుషుఁడు మోహింపఁగూడదు.

12. (మధుకృత్) తుమ్మెద:— తుమ్మెద పూవులలోనిరసము మాత్రము గ్రోలినట్లు మహాత్ములనలన శాస్త్రము విని సార మగు తత్త్వమును గ్రహింపవలయు.

13. మొగఁగజము (ఏనుఁగు):—ఆఁడుయేనుఁగు యొక్క స్పర్శముచేఁ జెడినట్లు మునికాంతాస్పర్శమునలనఁ జెడును.

14. (మధుహా) తేనెటీఁగ:— తేనెను బోగుచేసిన తేనె టీఁగలను జంపి తేనెను దినుబోయకథనలన ధనసంచ యముచేఁ జెడు లుబ్ధునిస్థితి మానవులయు.

15. లేడి:— శ్రవణేంద్రియలోలత్వముచే లేడి చెడి పోయినట్లు శ్రవణేంద్రియలోలుఁడు గాఁ గూడదు.

16. చేప.—చేపనలె విద్వాంసుఁడు తిండి యొక్కువతినఁ గూడదు.

17. పింగళయను భోగపుస్త్రీ:— సంసారమంతత్యాసక్తి నదలుట పింగళ యనుభోగముదాని వృత్తాంతము నలనఁ దెలియ నగు.

౨౪-ఉ. ఉత్తమగురువులు.

18. కురలము:—కురలపక్షి దృష్టాంత మేమన:—మాంస ఖండమును నోటిలోనుంచుకొని పోవుచుండఁగ నిం కొకపక్షితీసికొని పోవును. అట్లే ధనసంగ్రహము మాత్రముచేసిన నసర్థము ప్రాప్తించును. నిర్లోభత్వ మనఁగ సంచయత్యాగము. ఇక్కడి సంచితత్యాగము.

19. (అగ్నికృ) బాలుఁడు:— బాలునిసలె నభిమానరాహిత్యము మునికి నావశ్యకము.

20. పిల్లచేతికంకణము:—చేతిలో నొకకంకణ మున్నయెడల నిశ్శబ్దముగనుండునట్లు సన్యాసి యితరసహవాసము చేయఁగూడదు.

21. (శరకృత్) బాణములను జేయువాఁడు:—బాణములను జేయువానివలె నేకాగ్రచిత్తముతో సన్యాసి యుండవలయు.

22. సర్పము:—చీమలు గట్టినపుట్టలో బాముచేరిన ట్లితరులుగట్టినయింట్లో సన్యాసి యుండవలె.

23. నాలెపురుగు:—నాలెపురుగు దృష్టాంతమునలన నీశ్వరుఁడు ప్రపంచమున కభిన్ననిమిత్తోపాదానకారణ మని యరయనగు.

24. భ్రమరకీటము:—కీటము నిరంతరధ్యానముచే భ్రమరమగునట్లు, మానవుఁడగు ధ్యాత తీవ్రధ్యానముచే ధ్యేయాకారమునొందును.

ఈ 25 గురువుల యుపదేశమువలన సన్యాసికి నంతఃకరణశుద్ధి నొందవలయు.

25. దేహము:—దేహము గురువులలో శ్రేష్ఠము. జన్మాది షడ్వికారము శరీరమునకుఁగాని యాత్మకుఁ గాదని నిశ్చయింపనగు. ఇట్టిదేహమునకు విలక్షణమగు నాత్మతత్త్వము ననన్వయ వ్యతిరేకవిచారముచే జేయనగు.

ఇంతవఱకు 7, 8, 9, 10 అధ్యాయములలో లోకాత్మతత్త్వపరీక్షలు చేయఁబడెను.

౭౫. కర్మభక్తియోగాజ్ఞానములు.

11-వ యధ్యాయములో బద్ధముక్తసాధువులయొక్కయు, భక్తియొక్కయు, లక్షణములు చెప్పఁబడినవి.

12-వ దానిలో సాధువులను, భగవంతుఁడు, భాగవతులు, వారిసాంగత్యము, మాహాత్మ్యము, కర్మానుష్ఠానము, కర్మత్యాగమును, వర్ణింపఁబడినవి.

13-వ దానిలో సత్వోన్నద్ధి, విద్యోదయక్రమము, హంసేతిహాసమందు చిత్తగుణవిశేషవర్ణనమును, గలదు.

14-వ దానిలో ముఖ్యశ్రేయస్సు భక్తియనియు, సాధనములలోఁ గూడిన ధ్యానయోగనిర్ణయమును,గలదు.

15-వ దానిలో ధారణము సనుసరించి వచ్చుయోగసిద్ధులు, శ్రీవిష్ణుపదప్రాప్తికవి విఘ్నములనియు,వివరింపఁబడినవి. పతంజలియోగశాస్త్రములోని సిద్ధులనాశ్రద్ధారణమువలనఁ గలుగును. ఇక్కడఁ జెప్పఁబడిన సిద్ధులాశ్రద్ధారణమువలనఁ గలుగును.

16-వ దానిలో హరియొక్కవిభూతులు, జ్ఞాన వీర్య ప్రభావాదులును, వర్ణింపఁబడినవి.

17-వ దానిలో శ్రీవిష్ణుభక్తినిఁగలిగించు వర్ణాశ్రమధర్మములనడుగ, బ్రహ్మచారి గృహస్థుల ధర్మములను హంసగీతరూపమున శ్రీకృష్ణుఁడుద్ధవునకు సెలవిచ్చిరి.

18-వ దానిలో వానప్రస్థయతుల ధర్మనధికారిస్థస్థితోఁగూడఁ జెప్పఁబడిసది.

19-వ దానిలో మొదటఁ గర్మభక్తిజ్ఞానస్వరూపములు, వాని యధికారులు, కర్మభక్తిజ్ఞానత్యాగము, జ్ఞానికి శ్రౌతస్మార్తకర్మ మగత్యము లేదనుటకు యుక్తి, తర్కములును, వివరింపఁబడెను.

20-వ దానిలో భక్తిజ్ఞానకర్మయోగముల విశేషములు, గుణదోషవ్యవస్థకొఱకు నధికారివిభాగమును, గూడఁ జెప్పఁబడెను.

21-వ దానిలో భక్తిజ్ఞానకర్మయోగములు కనధికారులగు కాములకు ప్రత్యగ్గుణదోషములు ప్రపంచము చేయఁబడెను.

22-వ దానిలోఁ దత్త్వసంఖ్యానిరోధము, పురుషప్రకృతివివేకము, జన్మమృత్యువిధానాదికమును, వివరింపఁబడినవి.

23-వ దానిలోఁ దిరస్కారము సహనముచేఁ దగ్గించునుపాయము, బుద్ధిచే మనస్సంయమనము, భిక్షుగీతారూపమున నిర్ణయింపఁబడెను.

24-వ దానిలో సర్వభావములు జన్మనాశములుగలవి గాన నాశ్మసు లేనియు, సాంఖ్యయుక్తులతో మనోమోహనాశమును, భగవద్భక్తులన నైసర్గిక సుఖదుఃఖాదిద్వంద్వముల జయమును, సాంఖ్యతత్త్వము, వివరింపఁబడెను. మఱియు, నాత్మనిర్గుణుఁడని నిరూపించుటకుఁ జిత్తములోఁ బుట్టిన సత్త్వరజస్తమోగుణవృత్తులుగూడ వర్ణింపఁబడెను.

26-వ దానిలో యోగనిష్ఠ దుష్టసాంగత్యములవలనఁ జెడుననియు, సత్సాంగత్యములవలన ఫలించుననియు, యోగభ్రంశమునకు హేతువులను దగ్గఱ వానియ్యఁగూడదని ఐళగీతలును వినరింపఁబడెను.

27-వ దానిలో దేవతార్చన మనుక్రియాయోగములవలనఁ జిత్తప్రసాదముగలుగుననియు, సర్వకామములు ఫలించుననియు, సంగములతోఁగూడ వినరింపఁబడెను. రాగద్వేషాదులచే వ్యాకులమగు చిత్తముగలసంసారికి నసంగాదులుగలుగులకు శ్రీకృష్ణార్చనము, తదనుస్మృతియు, సనాశ్యమని వివరింపఁబడెను.

28-వ దానిలో సిద్ధవఱులలోఁ జెప్పఁబడినజ్ఞానయోగము సంగ్రహముగ ననువదింపఁబడెను.

29-వ దానిలో నుద్ధవుఁడు మోక్షమునకు సులభోపాయము మఱుగఁగ సిద్ధఋషులలో విస్తరముగఁజెప్పఁబడినకర్మభక్తిజ్ఞానయోగములనారయఁగనిశ్చయధర్మము నీతీరున శ్రీకృష్ణులఁ జెప్పి యుపదేశము ముగించిరి:—అయ్యా, నయోధర్మంబులు పుణ్యావహంబులు పాపహరంబులు గావునఁ బరమమంగళంబులు, వానిని వివరించితి. వానిని శ్రద్ధతోనాచరించుమనుష్యుఁడు దుర్జయంబైనసంసారమును జయించు.నన్నుఁదలంచుచు నాపై సంకల్పాత్మకం బైనమనస్సు

ననుసంధానాత్మకం బైనచిత్తంబునుంబెట్టి మద్ధర్మము లపై నాత్మరతినొంది మెల్లన నాతదర్థము (నానిమిత్తము) సర్వకర్మములు నొనర్పనలయు. ముక్తుం డైనసాధువు లాశ్ర యించిన పుణ్యదేశములు సేవింపనలయు. దేవాసురమనుష్యులలో నాభక్తుడైనవా రాచరించిన కర్మములు గొన వలయు. ఒక్కరుండకాని పలువురితోనంగూడికాని నృత్త గీతాది నుహోరాజైశ్వర్యంబులు నెలయు నాకుర్వయాత్రా మహోత్సవంబులుసేయనలయు. నిర్మలమానసుండై సర్వ భూతములందును దనయందును సభంబులోలె బహిరం తరనానృతుండై నన్నుంగనలయు. ఇట్టి జ్ఞానసృష్టి నాశ్ర యించి సర్వభూతములను మద్భావమునం బూజించుము బ్రాహ్మణ చండాలులందును చోరబ్రహ్మణ్యులందును సూ ర్యస్ఫులింగములందును క్రూరాక్రూరులందును సమదర్శ నంబు నెట్టనతేండు పండితుండు.నరులందు మద్భావమును మిక్కిలి భావించుపుణుషున కచిరంబస్పర్థాసూయాతిర స్కారాహంకారములు పోవును. పరిహసించు స్వజనులను, దేహాభిమానమును, లజ్జను, విడిచి, శ్వచండాలగోగర్దభాది సర్వభూతములకు నంతర్యామీశ్వరబుద్ధి నెట్టి దండప్రణా మం బొనర్పనలయు. సర్వభూతములందును మద్భావంబు లెస్సగలుగున ంతకు మనోవాక్కాయవృత్తుల నిట్లుపా

సింపవలయును. వానికిఁ గ్రమంబున సర్వంబు బ్రహ్మార్పకం బగు. అన్నింట నీశ్వరోపవర్ణనముసం బొడమినవిశ్వ సిద్ధు చూచు సాధకు ముక్తబంధనుండై సర్వోపరతినొందెను. మనోవాక్కాయకర్మంబులు సర్వభూతములందు మద్భావ భావనంబే సర్వోపాయంబులలోనం గడుమేలివెరవు. ని ష్కామునకు మత్కారంభమున నణుమాత్రంబేనియును నంతరాయంబు గలుగదు. సదసద్ధర్ము నిర్ణయం బుగా నాచే నిశ్చితం బయ్యె. నిగ్గుకిధర్మమేనియుఁ గామన విడిచి నా యెడ సర్పించబడునేని ధర్మంబగు. నీకిట్లామూసంబయ్యు లోకమున భయశోకాదులు పలాయనాదిక్లేశములుఁ గలి గించుఁగదా? అసత్య మగుమృత్యుశరీరమున సత్యుఁడమృ తుఁడు నగు నన్నుఁ గాంచలను బుద్ధిమంతులు బుద్ధియుఁ జతురులు చాతుర్యంబు నగు. ఈబోధవలన బ్రహ్మము ప్రాపించు. దీని నాభక్తులగు స్త్రీపురుషుల కెల్లరకు నెన్న బోధించు. బ్రహ్మవిద్యాప్రదున కే నాశ్మదాసంబిత్తు.''

అంత శ్రీకృష్ణుల కిద్ధవుఁడు నాట్టాంగదండంబుఁ గావించి వారియాజ్ఞానుసారమున బదరీనారాయణమున కరిగి యందుఁ దపంబొనరించి ముక్తినొందెను. పిదప యాదవులు సురాపానమత్తులై యన్యోన్యవిహతులయిరి. జరుఁ డను బోయ శ్రీకృష్ణపాదముపై మృగభ్రాంతిని

బాణమేయ భగవంతుఁడు లోచనంబులు ముకుళించి ధ్యానమునంగళంబు, లోకరమణీయము, నగునాత్మదివ్య విగ్రహంబు నాగ్నేయయోగధారణను దహింపకయే దానితోడ శ్రీవైకుంఠలోకమునకు విచ్చేసె.

౭౬ శ్రీకృష్ణావిర్భావ నిర్యాణ వర్ణనలు.

సోదరులారా, పరమపురుషునకు యీదివసకులమున జనించుట మున్నగుచర్యలు నటునకు వేషధారణం బెట్లు లట్టులు మాయావిడంబనం బని యెఱుంగుఁడు. ఈజగం బెల్లఁ దానేపుట్టించి యం దంతర్యామియైచొచ్చి తుది నుపసంహరించి యాత్మమహిమంబున నుపరతుండై యప్ప రమాత్ముండు నెలయుఁగదా? దేవదేవుఁడై హరియవ తారనిర్యాణమును సుఖకరము లగుభాగ్యశీల నుభయ లోకశుభదంబు నైనవానిం గీర్తించుమాకవుఁడు పరమ హంసగమ్యుఁడైన శ్రీకృష్ణునిపై పరమభక్తింబఱచియు. కాన, "శిరస్తనివాస జగత్ప్రణామే సృష్టిస్థితాం పర్మనే భవత్తనూనాం" (భా. 10. 10. 39) అని యిలకూబరమణి శ్రీవ్రులు శ్రీకృష్ణునితో మనవిచేసినప్రకారము జగత్తు భగవదాలయమనియు, జగత్సేవయు, భాగవతసేవయు,

భగవత్సేవయనియు, నరయుసగు. "సఆశిష్యాత్మనశిష్టం యస్య హుమానపురస్సరం, తస్యవత్వానమశ్చక్రేశ్వభక్తశ్చ సపూ యేవిభుఁ"(భా 9.21.6) అని రంతిదేవనుహోగాజు కొక్కొ-ాక మికిని వానిపతికిని భగవద్రూపములని బ్రాహ్మణాగ్ర్యుల కంటె పరిగారవముతో నభిగపత్కారముఁ జేసెను. (గఒ.3-3 పుటలు). ప్రబుద్ధుఁడు నిమికి మాయాతారణలో పాయములను జెప్పటలో "ఏవంకృష్ణాత్మనాధీషు మను మ్యేషుచసోహ్యాత్మం, పరిచర్యాంచోభయత్ర నుహాత్మునృ షునాభుషు" (భా. 11-3 33)=కృష్ణుఁడే యాత్మయనిగాని నాభుఁడనిగాని యెన్నుభాగవతులందును, సితరమానవులం దును,సుహృద్భావము గలిగియుంటనలయు. స్థావరజంగమ ప్రపంచమునకు నేవ (పరిచర్య)ఁజేయవలయు అందులో నరులకు, వారిలో స్వధర్మశీలురికు, వారిలోభాగవతులకు, నధికముగ నేవఁజేయవలయు",నని సెలవిచ్చిరి. ప్రహ్లాదుఁడు గూడ దనతండ్రి బెద్దలయెడ దాసుఁడుగను, తోడబుట్టువులయెడ సోదరుఁడుగను,దీనులయెడ బంధువుగను, గురువుల యెడ భక్తునివలెను బ్రేమఁజూపవల్లు చెప్పఁబడియున్నది. (7-3-5233). పంచభూతంబులు తన్మాత్రంబులు ది క్కులు గిరులదీ సముద్రములు మున్నగునవియెల్ల హరిశరీరమని భావించి యనన్యుఁడై నమ్మింటిని మ్రొక్కవలయు నని కవి

నిమిషిఁ జెప్పెను. (11-2-41.) శ్రీకృష్ణు లుద్ధవున కుపదేశాం తమందు సర్వభూతములందు నాకాశమువలె వెలుపలను లోపలను దాను నిత్యముగ వ్యాపించియున్నాఁడు గాన వానియందుఁ దనభావనతో గౌరవముఁ జూపనలయు ననిసెలవిచ్చి శ్వ చండాల గో గర్ద భాది సర్వభూతములకు లజ్జా హంకారాదులను వసలి నాత్మాంగదండ మాచరింపవలయు ననిచెప్పి బోధ నిఁబంచిరి. కాన నీబోధ సర్వభూత సుహృత్ప్రేమ గలిగినఁగాని బ్రహ్మాత్మైక్యజ్ఞానము గలుగ దనుభగవద్గీతోపదేశమును బలపఱచు చున్నది. కాన, (5,6, 12 అధ్యాయములలో,) "భవభయ మపహర్తుంజ్ఞాన విజ్ఞానసారం నిగమకృదుపజహ్రే భృంగవద్వేదసారం, అమృతముదధితశ్చాపాయయద్భృత్యవర్గాన్ పురుషఋషభమాద్యంవిష్ణుసంజ్ఞంనతోఽస్మి"=భృంగము పుష్పసార ముం బోలె నివృత్తులకు సంసారతాపంబుఁ దీర్ప వేదముల నుండి జ్ఞానవిజ్ఞాన సారామృతం బుద్ధరించియుఁ, బ్రవృత్తు లకు జరామరణాదిభయముఁ దొలఁగింప సముద్రము నుండి యమృతము నుద్ధరించియుఁ, దత్తదధికారానుగుణ ముగఁదనభృత్యులకుఁ గ్రోలనొసంగిన పరమకారుణికుఁడు పురుషోత్తముఁ డాద్యుఁడు వేదకర్తయు నగు విష్ణునామ ముగలవానికి మ్రొక్కుదును.

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

ద్వాదశస్కంధసారము.

శ్లో. యం బ్రహ్మా వరుణేంద్ర రుద్రమరుతః
స్తున్వంతిదివ్యైః స్తవైః,
వేదైస్సాంగ పదక్రమోపనిషదై
ర్గాయంతియం సామగాః,
ధ్యానావస్థిత తద్గతేనమనసా
పశ్యంతి యం యోగినో,
యస్యాంతం నవిదుస్సురాసురగణా
దేవాయ తస్మై నమః.

౭౭. ద్వాదశస్కంధ సంగ్రహము.

సోదరులారా !

ఆశ్రయము 12-న స్కంధములలో నుండు 13 అధ్యాయములలో ముఖ్యముగ వర్ణింపఁబడినది. దాని కంగముగ

నిరోధప్రకారములు పూర్వస్కంధోక్తవిషయములతో సంగ్రహింపఁబడినవి. ఆశ్రయమన బ్రహ్మము, పరమాత్మ, భగవంతుఁడు. "వదంతి తత్తత్త్వవిదః తత్త్వంయజ్ఞాన మద్వయం, బ్రహ్మేతి పరమాత్మేతి భగవా నితి శబ్దతే" (1-2.12) త్రాటియందుఁ బామువలెనెరియందుఁ బ్రపంచము స్ఫురించుచున్నదో యది యాశ్రయ మగు పరమాత్మ. తానానాశ్రయము పాదేయము=తానని తెలియఁదగినది. ప్రపంచము హేయము=నరలి వేయఁదగినది. హేయమగువిషయమును బరిత్యజించి విషయి యగుబ్రహ్మము నేనని తెలియఁదగు.

౭౮. ప్రపంచసృష్టిస్థితిలయవర్ణనము.

పంచార్థవాదములనిర్ణయమూలముగ బ్రహ్మతత్త్వమును బరోక్షముగఁ దెలియఁజేయుట వైస్తరీయాదిశ్రుతులరీతి. ఆన్యాయము ననుసరించి జగత్సృష్టిస్థితిలయాంతర్యామ్యాదిప్రవేశములగు పంచార్థవాదములవిషయ మీపురాణములోఁ జేయఁబడెను. కడచిన 11 స్కంధములలో వివరముగ వర్ణింపఁబడినవిషయ మీస్కంధములో సంక్షేపముగఁ జెప్పఁబడెను. మొదటినాలుగధ్యాయములలో హేయమగుప్రపంచము వర్ణింపఁబడినది. ఒకటి రెండధ్యాయములలో భవిష్యద్రాజుల జన్మస్థితిలయములు, వారిపూర్వులదుర్మార్గములు, వారి యనిత్యతయు, కలియుగ

ములో నాయుర్బలాదులుత్పత్తి దానియంతమందు పురు షుఁడు కల్పక్షయనిమిత్తమై త్రియూరాజులను బరిమార్చి కృతయుగధర్మమును శ్రీమహాదేవాపిమహాస్త్రా ద్వారమున స్థాపనము జేయుటయు, వర్ణింపఁబడినవి. మూఁడవదా నిలో యుగభేదములు, వానిధర్మములు, నాల్గవదానిలో నిత్యనైమిత్తికప్రాకృతికాత్యంతికలయంబులును, నవిస్త రంబుగ వివరింపఁబడినవి. వీనిలో ధర్మోన్లానినిమిత్తక మయినలయమును దశనుసారమందును, నాత్యంతికలయ మనుముక్తిని నేకాగ్రదశనారమందును, వివరించితి. బ్రహ్మాది సర్వభూతములు కల్పక్షయంబులను నూఱ్ఱు దస్సులరియుదురు. దేహధాతు విశేషములరసిన యాయు ర్వేదజ్ఞులకు, భౌతికశాస్త్రజ్ఞులకు, నిది సమ్మతమే. కాల స్రవాహవేగమున నిత్యము హరింపఁబడు దేహాద్యవస్థలు పరిణామిస్రవాహాదులకుంబోలె నుచ్చనీచంబులగు. ఆకా శమునందుఁ జంద్రాదుల గమనాద్యవస్థ లెట్లు లాద్యంత శూన్యంబైనకాలంబునం గలుగు నవస్థలు స్థూలదృష్టు లకుఁ గానఁబడవు. ఇయ్యది నిత్యలయము. చతుర్యుగ సహస్రంబులు బ్రహ్మ కొక్కపనలగు. అయ్యది చతుర్ద శమన్వంతకోపలక్షితం బైనకల్పమనం బరఁగు. దాని తుది నంతకాలము బ్రహ్మకు రాత్రియగు. అప్పుడు భూర్భువస్సువర్లోకంబు ప్రళయంబునొందు. ఇయ్యది నైమి

త్తికప్రళయమును. ఇందు బ్రహ్మయు శేషశయనుండైన నారాయణుండును జగంబుపసంహరించి శయనింతురు. బ్రహ్మకు ద్విపరార్ధాయువు దీతినపిదప మహదహంకారపంచతన్మాత్రలు వానివికారములతో లయించినం గాలవంశంబున నండకోశమెల్ల లయించు. ఇయ్యది ప్రాకృతికలయము. అత్యంతికలయముతప్ప తక్కినలయములలో రాబోవు సృష్టికి హేతువు లగుబీజములగు సంస్కారములు మాత్రము మిగులును. వానికి స్వరూపనాశనమున్నయెడల సాంఖ్యయోగవేదాంత శాంకరరామానుజమతస్థు లందఱు నంగీకరించిన సత్కార్యవాదమునకు భంగము గలుగవలయు. మహాప్రళయములోగూడ నిర్బీజలయము లేదని దేవతాధికరణములో బాదరాయణులు స్థాపించిరి. దానిని భాష్యకారాదులు పురాణములననుసరించి బలపఱచిరి. మూడవస్కంధసారముఁ జూడనగు. ఈపంచలయోపన్యాసమువలన మన మరయఁదగినయంశ మేమన ననిత్యమగుప్రపంచమందాశపదలి సత్యమగునాత్మనేనని తెలిసి ప్రవర్తించి సుఖింపనగు.

౭౯. భగవత్తత్త్వనిరూపణము.

అయిదవయధ్యాయములో పరీక్షిద్రాజఫలదర్శనముచే భగవత్తత్త్వ ముపాదేయ మని వర్ణింపఁబడి, దాని

నరయు నుపాయములగుహారిత త్త్వశ్రవణమననిదిధ్యాస
ములు నూచింపఁబడినవి. హారిత త్త్వశ్రవణమననిదిధ్యా
సములు 5 మొదలు 11 అధ్యాయములలో వివరింపఁబడి
నవి. శుకులు పరీక్షిత్తునకు నై దాఱధ్యాయములలో బ్రహ్మ
త త్త్వమితీరున నుపదేశించి మృత్యు భీతి వారించి
చనిరి:— "ఎవ్వని ప్రసాదమున బ్రహ్మాదు నెవ్వనిక్రోధ
మున రుద్రుఁడుం బుట్టి రవ్విశ్వాత్మకుఁ జేసహరి యుత్తమ
పురాణంబున వర్ణింపఁబడె. రాజేంద్రా,

ఉ. "ఏను మృతుండ నౌదు నని
యింతభయంబు మనంబులోపలఁ
మానుము..... ....."

దేహము ముందులేక నడుమం బుట్టి నశించువిధమునఁ
గాక నీవు ముందులేనివాఁడవు నిష్పాడు నశించువాఁడవు
గావు. బీజాంకురములరీతిం బుత్రపౌత్రాదిరూపమున భావ
నాభావనంబులు జీవుఁడగునీకుఁ గలుగునని తలఁపరాదు.
ఒకసమిత్తునుండి వేఱొకసమిత్తున నగ్ని కల్పట్టువిధమున
నాత్మఁ డొకదేహమునుండి వేఱొకదేహమునకుంబోవు
నంతియకాని భావనాభావనంబు లాత్మునకుఁ గలుగవు.
అయ్యవి సమిత్తునకుంబోలె దేహమునకే యగు. స్వప్న
మునందుఁ దాను దన శిరశ్ఛేదముం గాంచుతెఱంగున
జాగరంబునందు నాత్మఁడు దేహనాశంబుఁజూచు. అయ్యది
యాత్మనాశమనుట భ్రమంబు. ఆత్మఁడు జరామృత్యువర్జి
తుండు. ఘటముపగిలినం దదాకాశము మహాకాశములో

నేకీభవించువిధమున దేహము సచ్చిన, జీవుఁడు బ్రహ్మం
బున నేకీభవించు. మనస్సు దేహగుణకర్మముల నాత్మ
నకు సృజించు. అస్మనంబును మాయసృజించు. అమ్మా య
వాన జీవునకు సంసారంబగు. పైలాధిష్ఠానన ర్తినహ్నిసం
యోగము గలుగునంతకు దీపమునకు జ్వాలాకూపరి
ణామంబు గలుగు విధమున రజస్సత్త్వతమోగుణంబులం
జేసి దేహకృతం బైనసంసారము మనస్సునకుఁ గలుగుఁ
గాని యాత్మునకుఁ గలుగదు. ఆత్ముఁడు జన్మవృద్ధి క్షయాది
రహితుఁడు. దేహమునం బ్రతీయమానుఁ డాకాశముపోలె
నిర్వికారుఁ డనంతుఁ డనుపమితుఁడు విభుఁడు నై స్వప్రకా
శుఁడై స్థూలసూక్ష్మములకుఁ బరుండగు. ఇవ్విధంబున
నాత్ముఁడు దేహాద్యుపాధిస్థితుం డని నీవు మనంబున ననుమా
నప్రమాణసహకృతజ్ఞానమునను వానుదేనానుచింత
నంబునను నిమర్శింపుము. మృత్యువులకు మృత్యు వీశ్వ
రుఁడు నగునాత్ముఁడై ననిన్ను మృత్యుహేతువు లనసర్పిం
పఁజాలవు. కావున విస్రశాసచోదితుండై నతక్షకుండు
నిన్నుదహించుననుట పొసగదు. 'అహంబ్రహ్మపరంధామ
బ్రహ్మాహంపరమంపదం ఏవంసనిశ్చిన్నాత్మాన మాత్మ
న్యాధాయనిష్క లే,= ఏను బరబ్రహ్మంబు పరబ్రహ్మం బేన
యని నిరుపాధికపరబ్రహ్మస్వరూపంబునం దాత్మైకత్వం
బనుసంధించి యుపరతిం జెందుదేని,తక్షకుండు విషజిహ్వాలఁ

గాలుగఱచిన నీశరీరము నీవిశ్వము నాత్మాతిరిక్తంబుగాఁ గనుంగొనవు". దీనిని నిమ్నపాతబుద్ధితో నరసిన శ్రీ శుక్రాచార్యు లద్వైతతత్త్వమును రాజున కుపదేశించిన ట్లగపడు. అది వేదాంతభగవద్గీతా బ్రహ్మసూత్రార్థముల ననుసరించుచున్నది. రాజు సమాధిలోనుండఁగాఁ దక్షకుఁ డతనిదేహమును గఱవఁగ దానినిన్యజించెను. పిదప సూతుఁడు శౌనకాదులకు బ్రహ్మతత్త్వశ్రవణ సిద్ధికొఱకు 'నధ్యాసాపవాదాభ్యాం నిమ్నపంచంప్రపంచ్యతేయను న్యాయానుసారముగా వేదశాఖావిభాగములను, శబ్దోత్పత్తిని, ఆఱనయధ్యాయమందు వివరించెను. శబ్దోత్పత్తి స్థాపము సోపట మఁబడు. అది యవ్యక్తమగు నోంకారము. అది వేదమాత,దానివేరు పరా.పశ్యంతీ,మధ్యమా, వైఖరీ, రూపములు దానిపరిణామములు. వేదశాఖలవివరములు నేఁ జేసిన శ్రీవిద్యారణ్యచరిత్రలోఁ జూడనగు. ఏడవదానిలో వేదోపాంగములగు పురాణముల లక్షణములు, విభాగములు, వర్ణింపఁబడి. కాన నీవిధముగ 5, 6,7, వ యధ్యాయములలోఁ శ్రవణము వివరింపఁబడెను.

౮౦. మననము.

8, 9, 10, వ యధ్యాయములలో మార్కండేయ కథా, విష్ణుమీఁదొ, మాయామీఁదొ రూప మగుమననము

వర్ణింపఁబడెను. 8 వ యధ్యాయములో మార్కండేయు లకు నరనారాయణ దర్శనముచేఁ బరోక్షతత్త్వజ్ఞానము వివరింపఁబడినది. 9 వ యధ్యాయములో మాయాశిశు దేహములోఁ బ్రవేశనిర్గమ వర్ణనముచే సంసారభ్రమము వర్ణింపఁబడినది. చిన్నపిల్లవాని పొట్టలోఁ బ్రపంచమె ట్లిమిడియుండును? (అసంభావనము), తిరిగి ప్రపంచము వచ్చుట (విపరీతభావనము), వీనివలన సంశయభావనము గూడఁగలుగు. ఈమూఁడు 9 వ యధ్యాయములో వివ రింపఁబడినవి. 10వ యధ్యాయములో మననదృఢము కొఱ కును, సంసారభ్రమనిరాసము కొఱకును, శివసాక్షాత్కార మును, వారిచే నపరోక్షతత్త్వజ్ఞానమును, జెప్పఁబడెను. మార్కండేయు లిప్పటికి లోకోపకారముఁ జేయుచుఁ దిరు గుచున్నారు. ఇంక హరిహరమార్కండేయ సంవాదము వలన నరయఁదగిన విశేషములేమన:— బ్రహ్మజ్ఞానము కంటె హరిహరులమీఁద నెట్టు లట్లు భాగవతుల మీఁద దృఢభక్తిఁ ('భగవత్యచ్యుతే భక్తిం తత్ప్రేమ్ణా యథా శివే, 12-10-34.) గలుగునట్లు దానిని సంపాదింపవలయు. సాధువులు, శాంతులు, నిస్సంగులు, భూతవత్సలులు, నిర్వైరులు, సమదర్శనులు, హరిహర బ్రహ్మల కేకాంత భక్తులు, హరునియందు, నచ్యుతునందు, బ్రహ్మయందు,

నణుమాత్రంబేనియు భేదమును, నాత్మపరభేదమును, గాంచ రని శివవాక్యము:—

'న తేమయ్యచ్యుతేఽ జేచ భిదామణ్వపి చక్షతే,
నాత్మనశ్చపరశ్చాపి తద్యుష్మాన్వయమీమహి'(12-10-22).

హరబ్రహ్మాది దేవతలయెదుట దక్షుసకు శ్రీహరి సర్వ భూతాత్ము లేక స్వరూపులు, నీశ్వరులు, సాక్షిమాత్రులు, స్వయంప్రకాశులు, భేదరహితులగు హరిహరబ్రహ్మలలో భేదము గనని యతండు శాంతిం బొందునని బోధించిరి:—

'అహం బ్రహ్మాచ శర్వశ్చ జగతః కారణంపరం,
ఆత్మేశ్వరఉపద్రష్టా స్వయం దృగవిశేషణః.
త్రయాణా మేకభావానాం యో నపశ్యతి నైభిదాం,
సర్వభూతాత్మనాం బ్రహ్మన్ సశాంతి మధిగచ్ఛతి.'
(4-8-50-54.)

కాన జీవైక్యమును, ప్రపంచైక్యమును, ఈశ్వరజీవైక్యమును, భావనముఁ జేయఁగ నన్నిటియందును సమభావమేర్పడి మనస్సు ప్రేమపూరితముగాఁగ స్వస్వరూపత్వముఁ బోయి నైరమున కావంతయయిన యెడమియ్యదు. అట్టి మతము నరులనవలంబించినచో స్వాధీనపరమైన ప్రకృతపాశ్చాత్యఘోరరణమునుమాసి సర్వజనులందుఁ బరస్పరము ప్రేమాభివృద్ధినొంది జగము మేలొందును. కాన మాలా

కారుఁడు శ్రీకృష్ణులను ''నీపాదకమలసేవయు, నీపాదార్చ
కులతోడి నెయ్యము, నితాంతాపారభూత దయయును,
దాపసమందార నాకు దయ చేయఁగదె'' యని యడిగిన
తీరున సర్వభూతములయం దనన్యప్రేమగలుగవలయు నని
వారిని, వారిభక్తులనుఁ, బ్రార్థింపవలయు. మఱియు నలకూ
బరమణిగ్రీవులనలె ''శిరస్తనివాసజగత్పణామే'' యని
ప్రపంచమంతయు భగవదాలయమని గౌరవబుద్ధితోఁ బ్రే
మింపవలయును. మఱియు రంతిదేవమహారాజువలె 'ఆర్తిం
ప్రపద్యే ఽఖిలాతోకభాజాం'='శరీరిధాములకు నాపదగిల్గిన
వారియాపదల్ గ్రస్నఁ మాస్ సుఖంబులు చేయుట కన్న
యొండుమేలున్నదే'=ఇతరభూతములయాపదలను గనుము
వహించి వాని యాపదలను నివారణముఁ జేయుసామ
ర్థ్యము మనకుఁ గలుగునట్లు భగవంతునిశరణుఁ జొచ్చవల
యును. ఇందులకు దృష్టాంతము శ్రీకృష్ణులే గాక గోకుల
ములోని వృక్షములుగూడ:— అని ''వాతాతపహిమావ్
సవాంతః వారయంతినఁ''=ఆచెట్లక్రిందికిఁబిచ్చినవారికి గా
యొండ మంచు దగలకుండఁగ వారించుచు, వానాగాలియొండ
మంచును నవియే సహించుచున్నవి. నిద్రాహారాదులు లేక
యేడురాత్రిళ్లు పగళ్లు భగవంతుఁడొక్కఁ డేలినాఁడ గోవ
ర్ధనమును ధరించి ప్రళయకాలవృష్టినుండి గోకులమును
రక్షింపలేదా? అట్టి మహత్తమమయిన స్వార్థత్యాగపూర్వ

కపరార్థస్వరూప మగులోకోపకారము చేయుటయే భగవదారాధనములలోశ్రేష్ఠమనియు, నదియేజన్మసామగ్ర్యమనియు, భాగవతము నొక్కి చెప్పుచున్నది. కాన నాగర్మమును గట్టిగ నరసి యాచరించి ధన్యులగుదురు గాత.

౨౧. నిదిధ్యాసము—పాంచరాత్రాగమత్వము.

విష్ణుతత్త్వశ్రవణమననములను ధారణము యొక్కయనంతర మది యనుభవమునకు వచ్చునటుకు నిదిధ్యాసమునుధ్యానము చేయవలయు. 11 - వ యధ్యాయములో భగవన్మూర్తితత్త్వము పూజావిధానముతో వివరింపబడినది. తద్ధ్యానసిద్ధికొఱకు సూర్యమండలమందు నారాయణాధిష్ఠానతత్త్వము, సూర్యవ్యూహములు, వర్ణింపబడినవి. ప్రథమస్కంధారంభమునందుఁ జెప్పబడినట్లు సమస్తవిగ్రహస్వరూపంబు నొందినపురుషుని ధ్యానముచే వేదపాంచరాత్రతంత్రములు మన్వ్యం డమన్వ్యం డగునని నుడువుచున్నవి. "అతండు కౌస్తుభవ్యాజమున నాత్మతేజమును శ్రీవత్సనామమునఁ దత్ప్రభను, వనమాలాభిఖ్యను గుణమయం బైనతనమాయను, ఛందోమయం బైన పీతాంబరంబును, వర్ణత్రయాత్మక ప్రణవస్వరూప మగు బ్రహ్మసూత్రమును, సాంఖ్యయోగాత్మకంబు లైనమకర కుండలములను, బ్రహ్మలోకస్వరూపం బైనమకుటమును, బ్రధా

నాత్మకం బై ధర్మజ్ఞానాదిసమన్వితం సత్త్వగుణాభిధపద్మ
స్వరూపం బైనయనంతనామశాసనంబును, నోజస్సహో
బలయుతప్రాణతత్త్వాత్మకగదను, నుదకతత్త్వాత్మకశంఖ
మును, దేజస్తత్త్వాత్మకచక్రమును, నభోనభస్తత్త్వ
మయఖడ్గమును, నమోమయచర్మమును, గాలరూపశార్ఙ్గ
ధనుస్సును, గర్మమయతూణీరములను, నింద్రియశరము
లను, గ్రియాశక్తియుక్తమనోమయరథమును, దన్మాత్రమ
యరథరూపమును, ధరించి వరదాభయదాదిముద్రలఁ దత్త
త్కార్యకరమయరూపము భావించు. సూర్యమండలము
తదీయపూజాస్థానముఁగను మంత్రదీక్ష తత్పూజార్హాసం
స్కారముఁగను, దత్పరిచర్య యాత్మపరిశుద్ధియంబుగను,
భావింపవలయు. ఆభగవంతుఁడు భగశబ్దార్థ మగుషడ్గు
ణంబుల పేరిటిలీలామములును ధర్మయశోనామకచామర
వ్యజనముల నైకుంఠలోకంబు పేరిటి నిష్క్రియాతపత్రమును
ధరించు. బుగ్యజుస్సామరూప మగువేదము యజ్ఞాఖ్యుఁ
డగునప్పురుషుని వహించు. తన్నెప్పుడు నెడఁబాయని
యాత్మశక్తి శ్రీరూపమున నాతనిం గొలిచి యుండు.
తంత్రమూర్తి యగువిష్వక్సేనుఁడు తదీయపార్షదప్రవ
రుండు. అణిమాదిసిద్ధులగునందాము లెనమండ్రు తద్ద
రిపాలకులు. అస్మత్ప్రభుపురుషుండు వాసుదేవసంకర్షణప్రద్యు

మూనిరుద్ధనామములఁ జతుర్మూర్తివ్యూహమునఁ బేర్కొ
నంబడు. మఱియు నధ్యేంద్రియాశయజ్ఞానముల జాగరాది
వృత్తుల విశ్వాత్మైజసప్రాజ్ఞతురీయుఁడైన నెన్నఁబడు. అంగో
పాంగాయుధాభరణసహితుం డైనహరి వాసుదేవాది
మూర్తిచతుష్టయమునం దనరి విశ్వాత్మైజసాదినామచతు
ష్టయముం బొందియు నీశ్వరపదవాచ్యుం డగు. వేదకా
రణంబైన యాభగవంతుఁడు స్వప్రకాశుఁడై స్వమహిమ
పూర్ణుఁడై స్వమాయచే నీవిశ్వమునకు సృష్టిస్థితిలయ
ములం బ్రహ్మాదినామములఁ గావించుచు ననాచ్ఛన్నజ్ఞానుఁ
డయ్యు భిన్ననిరీతిందోఁచు. శాస్త్రము లతఁడభిన్నుఁ డని
యుద్ఘోషించెడు. అప్పరమాత్ముఁడు తత్పరుల కాత్మతా
దాత్మ్యలభ్యుఁడు.

శా. శ్రీకృష్ణా యదుభూషణా పరసఖా
శృంగారరత్నాకరా
లోకత్రోహిసకేంద్రవంశవహనా
లోకేశ్వరా దేవతా
నీకబ్రాహ్మణ గోగణార్తిహరణా
నిర్వాణసంధాయకా
నీకుఁ మ్రొక్కెద్రుంపవే భవలతల్
నిత్యానుకంపానిధీ.

అని వేకుక మేలాంచి యిస్సహాపురుషలక్షణముఁ దచ్చి త్తుఁడై ప్రయత్నుఁడై జపింపుమనఁగఁడు వ్యాసంతర్ధి పర మాశ్వాసింపుఁగు.” పాంచరాత్రమునుగూర్చి బ్రహ్మసూత్ర సారములో నిట్లు వ్రాసితిని.

౮౨. పాంచరాత్రమతమునకు వేదాంతమునకు స్వల్పభేదము

భగవంతులగునారాయణులు చతుర్ముఖబ్రహ్మాదులకు నైగురాత్రి లుపదేశించినట్లు సైన్యవాగమములలోనున్నది కాన నీమతమునకు, పాంచరాత్రమనియును, భాగవతిమత మనియు, సాత్వత మనియుంగ్లేగ్లు. ఇదియంతయు రామా నుజాచార్యులకు సమ్మతము విశేషభాగము శంకరులకుసమ్మ తమని యిట్లువ్రాసితి. ఈసిద్ధాంత మేమన:—వాసుదేవుఁ డొకఁడే శుద్ధజ్ఞానస్వరూపుఁడు, పరమార్థతత్వము, ప్రపంచ మునకభిన్ననిమిత్తోపాదానకారణము. వాసుదేవుఁడు తన స్వరూపమును నాలుగువిధములుగ, వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, నామములతో వ్యూహములను (సంస్థానవిశేషములను) బొందియున్నాఁడు.—వాసుదేవుఁ డనఁగా, పరమాత్మ; సంకర్షణుఁడనఁజీవుఁడు; ప్రద్యుమ్నుఁ డనమనస్సు; అనిరుద్ధుఁ డనఁగహంకారము. ఈనలుగురిలో వాసుదేవుఁడు పరమకారణము. సంకర్షణాదులు కార్య ములు. ఇట్టి షడ్గుణములు గల భగవంతుఁడగుపరమేశ్వ

రుని, అభిగమనోపాదానేజ్యాస్వాధ్యాయ యోగములను నైదుప్రకారములచే నవేకసంవత్సరములారాధించినచో, మోక్షమునుఁ బొందగొట్టికొని, భగవంతునిఁ బొందును.—అభిగమనమన, భగవన్మహానుభవమునకు మనోవాక్కాయ నియమములతోఁ బోవుట. ఉపాదానమన, పూజాద్రవ్యసంపాదనము. ఇజ్యయన మోక్షోపచారపూజ. స్వాధ్యాయమన, ద్వాదశాక్షరీ మంత్రాదిజపము. యోగమన, భగవత్స్వరూపధ్యానము. ఈమూఁటిలోనందు వేదాంతులకివలె, వాసుదేవుఁడు ప్రపంచమున కభిన్ననిమిత్తోపాదానకారణము. మూలప్రకృతియగు నవ్యాకృతముకంటె నతీతుఁడు. దానిని వశపఱచుకొనినవాఁడును, శ్రుతిస్మృత్యాదులలోఁ బ్రసిద్ధుఁడును, పరబ్రహ్మమయ, సర్వప్రపంచమున కాత్మయు, సగు నారాయణుఁడు, తనసర్వోపాసమును దానే బహుప్రకారములుగఁ జేసికొనియున్నాఁడని యనేక శ్రుతులలోఁ బ్రతిపాదింపఁబడినందున వేదాంతులకది సమ్మతము. మఱియు, నెల్లప్పుడు నేకాగ్రతతో సభిగమనాదులలోఁ జేయఁబడు నాభగవదారాధనముగూడ శ్రుతిస్మృతులలోఁ బ్రసిద్ధమైనందున, నదియు వేదాంతులకంగీకార్యమే కాని, వాసుదేవునినుండి సంకర్షణుఁడు, సంకర్షణునినుండి ప్రద్యుమ్నుఁడు, ప్రద్యుమ్ననినుండి యనిరుద్ధుఁడు, బుట్టుచున్నారను విషయముమాత్రము గ్రాహ్యముకాదు.

వాసుదేవుఁ డనుపేరుగల పరమాత్మవలన సంకర్షణుఁడను జీవుఁడు పుట్టినచో, జీవునకనిత్యత్వాదిదోషము లబ్బును. జీవునకు జన్మమున్నచో ననిత్యుఁడు కావలసినచ్చును. అనిత్యుఁడైనచో, భగవత్సాక్షిసూపమునిత్యమునగు మోక్ష మతనికి లేకుండును. బాదరాయణులు బ్రహ్మసూత్రములందు జీవుఁడునిత్యుఁడని స్పష్టములుగాస్థాపించి యున్నారు, కావున జీవునకుఁ బుట్టుక లేదు. అట్లే కర్తయగు సంకర్షణుఁడను జీవునివలన (సాధనము=) కరణమగు ప్రద్యుమ్నుఁ డను మనస్సు పుట్టనేరదు. కరణమగు ప్రద్యుమ్నునివలన నింకొక కరణమగు యనిరుద్ధుఁడను నహంకారము పుట్టనేరదు. లోకములోఁగాని, వేదములోఁగాని, కర్తలనఁగరణముగాని, యొకసాధనమువలన నింకొకసాధనముగాని, పుట్టుట లేదు. మఱియు నీవాసుదేవాది నాలుగువ్యూహములు, షడ్గుణపూర్ణులగు నీశ్వరులనినచో ననేకేశ్వరకల్పనము శ్రుతివిరుద్ధము, ప్రయోజనశూన్యము. మఱియు, భగవంతుఁడగు వాసుదేవుఁ డొక్కఁడే పరమార్థతత్వమనువారి సిద్ధాంతమునకు విరోధము. ఇట్టి స్వల్పదోషములు గలవు. జీవేశ్వరభేదము, జీవపరస్పరభేదము, పరిణామవాదముమాత్రమే, పాంచరాత్ర లంగీకరింపుట వేదాంతులకంత రుచియింపదు. జీవాదులకుఁగూడఁ బైనఁ జెప్పినట్లు జన్మము పాంచరాత్రులు చెప్పలేదని రామాను

జుల తేలంపు. అట్లయినచో వేదాంతులకు భాగవతులకు విరోధముండదు. కాని, వేదాంతముకంటె సితరములగు మతములు దోషములనుఁ జెప్పు బ్రహ్మసూత్రములు 2-వ యధ్యాయములోని 2-వ పాదములో నీ విచారమండుట చేతను, సూత్రసరణిఁ జూచినను, భాగవతమతములోని కొన్నిసంగతులు బాదరాయణుల కంగీకారము గానట్లగపడును. రామానుజులవారి సరసగురువులగు యామునాచార్యులవారి యాగమప్రామాణ్యములో స్వయముడాది పూర్వాచార్యులు పాంచరాత్రాధికరణమునకుఁ జేసిన వ్యాఖ్యఁ జూడఁగ నది శంకరభాష్యమునకు సరిగనున్నది. కాన, పాంచరాత్రమునకు వేదాంతమునకు భేదము స్వల్పము.

నమస్తే వాసుదేవాయ నమస్సంకర్షణాయచ,
ప్రద్యుమ్నాయానిరుద్ధాయ తుభ్యం భగవతే నమః.

3. శ్రీమద్భాగవతోపసంహారము.

భూమికలో వ్రాసినరీతిని 12 వ యధ్యాయములో భాగవతవిషయముల సంగ్రహము కూర్పఁబడినది. పిదప, నిజముగ జన్మాదులులేని భగవంతునిజన్మ కర్మములు దివ్యములగు నప్రాకృతికములు, నైచ్ఛికములు, కర్మానధీనములు కేవలము లోకానుగ్రహార్థములుగాన, వానిసంతత శ్రవ

గాదుఁజేఁ వానితత్త్వ మరసి భగవంతునియందుఁ బ్రేమ భక్తిని, బ్రహ్మైక్యజ్ఞానమును,నితరమందు విరక్తియునుఁ బడసి ధన్యులగుదురని చెప్పఁబడెను.'ఈశ్వరాగ్రహాదేవ పుంసామద్వైతవాసనా' యనునాగ్యోక్తి ననుసరించి సగుణేశ్వరారాధనము లేనిది నిర్గుణబ్రహ్మసాక్షాత్కారము గలుగదని నొక్కిచెప్పి యుపదేశపుట్లు నిగమింపఁబడెను:- "నైష్కర్మ్యమప్యచ్యుతభావవర్జితం నశోభతే జ్ఞానమలం నిరంజనం కుతః, పునశ్శశ్వదభద్రమీశ్వరేసచార్పితంకర్మ యదప్యనుత్తమం". నిరుపాధికబ్రహ్మ పరోక్షజ్ఞానంబు హరిభక్తిరహితం బైనచో నపరోక్షంబు గానేరదు.ఉత్తమ కర్మంబుగూడ నీశ్వరార్పితంబుగాకున్న నెట్లుప్రకాశించెదు? మఱి యూసర్వోత్తమకర్మముగూడ సాధనకాల మందును ఫలకాలమందును దుఃఖాత్మకమగు. కాన హరి భక్తి సర్వశ్రేయస్కరము, సర్వదా చేయఁదగినది.

౧౩-వ యధ్యాయమందుఁ బురాణసంఖ్యను జెప్పి భాగవతశ్రవణము పాపహారియనియుఁ, బుణ్యదాయక మనియుఁ, జెప్పఁబడెను. శ్రీగురూపదిష్టమార్గమునుసరించి శ్రీకృష్ణునందుఁ బ్రేమ భక్తిగలిగి యొకశ్లోకముగాని,శ్లోకార్ధముగాని,నియమపూర్వకముగఁ జదివి దానియర్థము ననుసంధానముఁజేసి యూప్రకార మాచరించినచో మహాఫలము చేకురుట కేసంశయము లేదు.

78. శ్రీమద్భాగవతతాత్పర్యసంగ్రహము.

భక్తి వైరాగ్యజ్ఞానసన్యాసలోకోపకార కర్మముల స్వరూపములు, ప్రకారములు, ఫలములు, దృష్టాంతములతో నీగ్రంథములో వివరింపఁబడినవి. ఆదిమధ్యావసానములందు వైరాగ్యమును బోధించుకథలు విశేషముగ నుపపాదింపఁబడినవి. "సర్వవేదాంతసారం యద్బ్రహ్మాత్మైకత్వలక్షణం, వస్త్వద్వితీయంతన్నిష్ఠం కైవల్యైకప్రయోజనం (12-13-12) = సర్వవేదాంతసారంబును కైవల్యైకప్రయోజనంబును బ్రహ్మాత్మైకత్వలక్షణంబునగునద్వితీయవస్తు విందుఁ బ్రతిపాద్యంబు. తేజస్తత్త్వమొక్కటియయినను, సూర్యుఁడనియు, సూర్యమండల మనియు, సూర్యకిరణము లనియు, వ్యవహరింపఁబడుచున్నట్లు బ్రహ్మతత్త్వమొక్కటియయినను, అసంఖ్యాచిన్నచైతన్యమనియు, మాయావిశిష్టేశ్వరుఁడనియు, అవిద్యాగూఢసయాత్మయనియు, వ్యవహరింపఁబడు. సూర్యుని తేజస్సు సూర్యమండలమునుండి కిరణరూపములుగ ననేకరూపములఁ బొందినట్లు నిర్విశేషమగు విష్ణువే మాయతోఁ గూడిన యీశ్వరుఁడుగను, జీవులుగను, వ్యవహరింపఁబడు. సూర్యునికిరణములు జనులనేత్రములందుఁ బ్రవేశించి సూర్యు నెట్లు చూఁగలవో యటులె జీవులు విష్ణ్వంశములయినను, జనుల యంతఃకరణములందు సంక్ర

మించి విష్ణుదర్శనము చేయఁగలవు. జీవాత్మలు చైతన్య స్వరూపులుగాన విష్ణుమాయాతరణముకొఱకు విష్ణువును మాత్రమే నిరంతర ముపాసింతురు. కిరణములు జడములు గాన వాని కాశక్తి లేదు. అట్టియుపాసనము కర్మభక్తి జ్ఞానయోగము లను మూఁడు తెఱంగులని బోప దేవు లీ తీరున సెలవిచ్చిరి:—(౧)నాంనారికవిషయములందు దోష మెఱనిబుద్ధికి గోచరింపదో వాఁడు కర్మయోగ మభ్యసింప నగు; (౨) ఎవని బుద్ధికి సంసారమందు దోషదృష్టిగలు గునో వాఁడు భక్తి యోగాధికారి; (3) ఎవనికి విషయ దర్శనమే లేదో వాఁడు జ్ఞానాధికారి. సర్వకర్మములు విష్ణుసకర్పణపురస్సరముగఁ గర్మయోగి చేయ నగు. విష్ణు వార్తాశ్రవణాదులను భక్తియోగు లాచరింపనగు. విజన మందు జ్ఞానయోగి విష్ణుతత్త్వమును (నావిష్ణుః విష్ణుమర్చ యేత్) జింతింపనలయు.

"వారిర్వానిర్గుణస్సాక్షా త్పురుషః ప్రకృతేః పరః,
ససర్వేషృగుప ద్రష్టాతంభజన్ నిర్గుణోభవేత్. (10-88వ)

కాన సోదరులారా! ఇట్లు కర్మభక్తిసహకృతజ్ఞాన యోగములవలన భగవత్తత్త్వము తా నని లెస్సగ నరసి తత్ప్రీతియగు నానందమోక్షము ననుభవించి యితరుల నానందింపఁజేయుఁడు:—

" శ్లో. అవిస్మృతిః కృష్ణపదారవిందయోః
క్షీణోత్యభద్రాణి శమం తనోతి చ,
సత్వస్యశుద్ధిం పరమాం చ భక్తిం
జ్ఞానం చ విజ్ఞానవిరక్తియుక్తం.
యూయం ద్విజాగ్ర్యాః బతభూరిభాగా
యచ్ఛశ్వదాత్మ న్యఖిలాత్మభూతం,
నారాయణం దేవ ముదేనమీశ
మనన్యభావా భజతాధివేశ్య.

శ్లో. శ్రీమద్భాగవతం పురాణమమలం
యద్వైష్ణవానాంప్రియం,
యస్మిన్ పారమహంస్యమేత దఖిలం
జ్ఞానం పరంగీయతే,
యత్రజ్ఞానవిరాగభక్తి సహితై
ర్నైష్కర్మ్యమావిష్కృతం,
తచ్ఛృణ్వన్నివిపఠన్విచారణపరో
భక్త్యావిముచ్యేన్నరః.

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

హరిభక్తిభూమికలు.

శ్లో. శ్రీమద్రామున తీర్థానాం
పదపంకేరుహాస్మృతిః,
స్మృతిమవ్యాహతాం కుర్యాత్
సదా పదపదార్థయోః.

శ్లో. ధ్యానాభ్యాసవశీకృతేన మనసా
యన్నిర్గుణం నిష్క్రియం,
జ్యోతిః కించన యోగినో యది పరం
పశ్యంతి పశ్యంతు తే,
అస్మాకంతు తదేవలోచన చమ
త్కారాయ భూయాచ్చిరం,
కాలిందీపులినేషుయత్కిమపి త
న్నీలంమహో (తమో) ధావతి.

---

౨౫. హరిభక్తిభూమికలు.

సోదరులారా!

ఇంకభాగవతోక్తభక్తిని విమర్శించుటలో మొదట శ్రీహరిభక్తిని ౧౧ భూమికలను మెట్లుగ వివరింపఁబడు. శ్రీమద్భాగవత్పథమస్కంధములోని ౫, ౬, ౮ యధ్యాయములలో మూఁడులోకములకు నుపకరించుట కవతరించిన బ్రహ్మర్షి, బ్రహ్మమానసపుత్రుఁడు, నగు శ్రీనారదులు, విప్రర్షి, పారాశర్యుఁడు, నగు శ్రీవ్యాసులకు మనశ్శుద్ధిని సంపాదించుటకు ('నారాయణాభిధానస్య బ్రహ్మణః పరమాత్మనః') భగవంతులగునారాయణులమహిమ వర్ణింపు మని సెలవిచ్చిరి. తదుపదేశానుసారముగ వ్యాసులు శ్రీమద్భాగవత మొసరించిరి. ఆసంవాదములో నారదులు, పూర్వకల్పమందు దాసీపుత్రుఁడుగ జన్మించి, చాతుర్మాస్యములలో సన్యాసులకు శిశ్రూషఁజేయ, వారనుగ్రహించి, శ్రీకృష్ణభక్తిని వీరికుపదేశింపఁదనకృషిచే నది యధిక మయి, భక్తివిరక్తిజ్ఞానలోకోపకారకర్మములు తనకలవడె నని, లెస్స నుడివిరి. ఆసంవాదములోఁ జెప్పినవిషయము లను,గ భూమికలను మెట్టికలుగ శ్రీధరస్వాములు విభజించిరి:—౧. "మహత్సేవా, ౨. తతస్తత్కథా, ౩. తతస్త

ధర్మశ్రద్ధా,రతఃతోభగవత్కథాశ్రవణం, ౫.తతోభగవతి రతిః, ౬. తయాచజేహాద్వయవివేకాత్మజ్ఞానం, ౭. తతో దృఢాభక్తిః, ౮. తతోభగవత్తత్త్వవిజ్ఞానం,౯. తత స్తత్కృపయా సర్వజ్ఞత్వాది భగవద్గుణావిర్భావః.'' నారార్థసంగ్రహములో ''సతాంకృపా, మహాత్సేవా, శ్రద్ధా, గురుపదాశ్రయః,భజనేషుసృహా,భక్తిరనర్థాపగమస్తతః,న్యాన్నిష్ఠా, రుచి, రాసక్తి, రతిః,ప్రేమా తతః పరం''అని ౧౨ విధములుగఁ జెప్పఁబడినవి. హరిభక్తిరసాయనప్రథమోల్లాసములో శ్రీమధుసూదనసరస్వతులు వానినే ౧౧ భూమికలుగ విభజించిరి. వానిసందుఁగొంచెము వినరించెద. 'ప్రథమంతు మహత్సేవా, తద్వదూపాత్రతాపునః, శ్రద్ధాతుతేమాంధర్మేషు, తతోహరిగుణశ్రుతిః, స్వరూపాధిగతిస్తతః, ప్రేమవృద్ధిఃపరానందే,తస్యాధిక్యంతతః, భగవద్ధర్మనిష్ఠాతః, స్వస్మిన్ తద్గుణశాలితా, ప్రేమ్నోఽథపరమాకాష్ఠే త్యుదితాభక్తి భూమికాః'' ''ప్రథమం మహత్సేవా=మొనటిదిమహత్తులసేవ. ఆసేవ రెండు తెఱఁగులు. ఒకటి భాగవతులసేవ, రెండవది సాక్షాద్భగవత్సేవ. భాగవతసేవవలనఁ గలవిశేషముల నీతీరున నారదులు వ్యాసులకు నుడివిరి:—ఏను బూర్వకల్పమునం దొలిజన్మమున వేదవాదులయింటఁ బరిచర్యసేయు నొక్కదాసికిఁ గొడుకునై జనించి వర్షాకాలమునం జాతుర్మాస్యదీక్షనియమమున

యాత్రసాలించి యొక్కచో నిలిచియున్నసన్యాసులకుఁ బరిచర్యసేయు బాల్యమునసే నియుక్తుండనై యమ్మహాత్ములసేవించుచుండుటయు నమ్మునులును సర్వభూతములందుఁ దుల్యదర్శనులయ్యుఁ జాపలంబువిడిచియు నాటలు దొఱఁగియు నింద్రియముల నిగ్రహించియు మితభాషిత్వంబుఁ బూనియు ననుకూలవృత్తిని శిష్యుఁడనగుచే నాపైని గొల్పుచున్ననాయెడఁ గరుణించిన నేను వరనుజ్ఞం గొని వారి యెంగిళ్లు లోకసారఁ గుడుచుచు దానంబొసంగుబ్రహ్మవేత్తలచే నమ్మింపఁబడు ధర్మంబునందే నామనస్సునకుఁ బ్రేమబీజమగు రుచి గలిగెను. ఆకాలమందుఁ బ్రతిదినము వారు భగవత్కథలను గానముఁ జేయుచుండఁగ వారియానుగ్రహముచే మనోహరములగు శ్రీకృష్ణకథలను వినుచుంటిని. ఈప్రకారము నిరంతరము వినుచున్ననాకుఁ బ్రీతివిమర్శకుఁడగు శ్రీకృష్ణునియందుఁ బ్రేమాంకురమను రతియుదయించెను. దానం జేసి భగవంతునియందు నప్రతిహతమగు జ్ఞానము జనించె. దాన నేను, బ్రపంచాతీతబ్రహ్మస్వరూపుఁడగు నాయందు స్థూలసూక్ష్మరూపమగు ప్రపంచమంతయునిజావిద్యానుహేమకల్పితంబు గాని వాస్తవము కాదని చూచుచుండెదను. ఇట్లు నర్షశరీరవృత్తుమాసములు నాలుగు నమ్మహాత్ములగు మునులు కీర్తించువిమలహరికీర్తి శ్రవణ

ఋణము వినవిన నాకు రజస్తమోగుణముల నిరసించు భగవద్భక్తి తనర్చె. నిత్యానురాగము, వినయము, శ్రద్ధ, యింద్రియనిగ్రహము, పరిచర్యయుం గలిగి ఋణపాపుఁడై వర్తించుచున్న బాలుఁడైననాయందు దీనవత్సలులగు నమ్మహామునులు చాతుర్హాస్యదీక్షానసానమున నచ్చోటువా యువారుభగవంతుఁడు తానేవారికిఁ జెప్పిన పరమరహస్య మగునీశ్వరజ్ఞానము కృపచే నాకుపదేశించిరి.(సాధనభూత మగుధర్మతత్త్వజ్ఞానము గుహ్యము. దానివలనఁ గలుగు స్థూలసూక్ష్మదేహాన్వయములకంటె వేఱుగువాఁడు జీవుఁ డనుజ్ఞానము గుహ్యతరము. దానివలనఁగలుగు నీశ్వరతత్త్వజ్ఞానము—అట్టి వివిక్తమగు జీవాత్మయే శుద్ధతత్త్వ పదార్థమను నపరోక్షజ్ఞానము, గుహ్యతమమగు పరమరహస్యము.) భగవత్ప్రతిపాదనం బగునాయుపదేశమునఁ జేసి యేను వాసుదేవుని విచిత్రమాయాప్రభావము నెఱిం గితి:—సర్వనియామకుఁడు ప్రత్యక్షమూర్తుఁడు నగు నీశ్వరునియెడ సకలకర్మము సమర్పించుటయే యాధ్యాత్మికాదితాపత్రయనిగ్రహమునకు మంచిమంత్రై సత్త్వమును శోధించునని సూచితంబయ్యె. స్వతంత్రప్రయోగమున రోగనిమిత్తములయ్యు భూతాదిపదార్థములు గొన్నిలాతి నస్తుర్వులతోడం గూడి యూషధమై యారోగముల నుపశమింపఁజేయుచాడ్పున సంసారకారణం బయ్యుఁ గర్మంబు,

భగవదర్పణసహకృతం బగునేని సంసారనివృత్తిం గావించు.ఇవ్విధంబునం బొలుతసాధుసేవనంబు గలిగినం దానఁదత్కరుణాలాభము, దానివలన ధర్మశ్రద్ధ, యా శ్రద్ధవలన భగవత్కథాశ్రవణంబు, దానభగవద్భక్తి, యయ్యాసక్తివలన దేహాద్వయవివిక్తాత్మజ్ఞానం, బా జ్ఞాన మున దృఢభక్తి, యీభక్తివలన భగవత్తత్త్వవిజ్ఞానంబుఁ, దాన సర్వజ్ఞత్వాదిభగవద్గుణావిర్భావంబునుం, గ్రమమునఁ గలుగు. భగవదర్పణపూర్వకముగఁ జేయఁబడు కర్మము భక్తియోగసమన్వితం బైనజ్ఞానము నొదవించు. బాహ్య కర్మంబు లగుభోజనహోమదానసోపంబులెల్ల నాకర్పింపు మని భగవంతుఁ డడ్డనున కుపదేశించినగీతార్థంబుఁ దల పోసి తత్క్రమమునఁ గర్మములు నాచరించువారు కృష్ణ నామకీర్తనకృష్ణస్మరణాదులం జేసినవారగుదురు. ప్రణ వాది మంత్రపూర్వకములుగ వానుదేవచతుర్మూర్తినామం బులకు భక్తితో నమస్కరించి మంత్రమూర్తియు సమూ ర్తియు నగుయజ్ఞపురుషుం బూజించువాఁడు సమ్యగ్దర్శనుం డగు. ఇట్లైతఱిఁగున నే నాత్మోపదేశ మనుష్ఠించిన దానికిఁ బ్రసన్నుం డై కేశవుండు జ్ఞానైశ్వర్యభక్తియోగములు నాకొసంగె॥ (భా.1-5-22వ.). మహత్తులసేవ శ్రేయోదా యకమని బుషభదేవుఁడు కొడుకులకిట్లుపదేశించెను:—

ముక్తికిద్వారము మహాత్ములసేవ యనియు స్త్రీసంగినం గము నరకమునకు ద్వారమనియుఁ బెద్దలు సెప్పుదురు. సమచిత్తులు ప్రశాంతులు విగతక్రోధులు సుహృదులు సదాచారులు పరమేశ్వరుఁడగునామీఁది సౌహృదంబే ప్రయోజన మని నిశ్చయించి భగ్నానుష్ఠానాశ్రము దేవా భరణము మాత్రమను తలంపుసం బుష్టశిశ్నగృహాదుల యెడ నాసక్తియుడిగి లోకమున నత్యంతాశ్యకంబైన యర్థంబే గ్రాహ్యమని తదితరంబులయెడ విరక్తులునగు వారు మహాత్ములనఁబడుదురు (స.స.౨౪వ.) కపిలమహర్షి తల్లియగుదేవహూతి కిట్లు సెలనిచ్చిరి:—ప్రాకృతజనుల సంగమాశ్మకు శిథిలమగునిపాశమెవని, సంగము సాధు జనులతోఁ జేయఁబడునేని, తెఱచిన మోక్షద్వారంబని పెద్దలు సెప్పుదురు. భూమినలె మూఁగులచర్యలను సైరిం చువారును, సర్వత్రంబు సారక పరదుఃఖము నిరసింపఁ దలఁచు కారుణికులును, సర్వసుహృదులును, లోక మునం దెవట శత్రువులు లేనివారును, శమాదిసంపన్ను లును, పరికార్యసాధకులు నగునాప్తులును, ననన్యభావ మున నాయెడ భక్తిఁజేసి మనర్థంబులౌకికాలౌకికకర్మ ములను వ్యజించినవారై త్యక్తస్వజనబాంధవులై మదీయ కథలఁ గీర్తించుచు వినుచు సంతసిల్లుచుండుదురు. అట్టి మదధీనచిత్తులను, దాసములుతపింపఁ జేయఁజాలవు. తల్లీ,

వారే సర్వసంగవినిర్ముక్తులైనసాధువులు. సర్వదోషహరులగునట్టి సాధువులసాంగత్యంబు ప్రార్థనీయంబు (3-25-205&c.).అట్లే నూతునకు ఋషులీతీరున జెప్పిరి:—భగవచ్చరణముల నాశ్రయించి యుపశమసంపన్నులైన మునులు తమసేవాపరులకు సన్నిధిమాత్రమునఁ బవిత్రంబుగావింపఁజాలుదురు. కాని భగవత్ప్రపంబునఁ బుట్టినగంగలోఁ జిరకాలమున్నానముఁ జేసినంగాని యది పావనముఁ జేయఁజాలదు (1-1-15). కాన స్వర్గముగాని ముక్తిగాని మహత్సాంగత్యమునకుఁ గొంచెమైనను దుల్యము గానేరవనినఁ దక్కినభోగములనుం జెప్పనలెనేమని ప్రాచేతసులు హరితోమనవిఁ జేసిరి (4-30-34). నిమి ఋషభపుత్రులతో నిట్లనిరి:— క్షణభంగురమయ్యు మానుషదేహము దేవతలకు దుర్లభంబు. విశేషించి యందును భాగవతదర్శనంబు పరమదుర్లభంబు. కావున సత్సంగులారా, నిరపాయమగు క్షేమంబు మిమ్ముడిగెద. క్షణార్ధమాత్ర మేనియు సత్సంగము లభించెనేని మానవుల కయ్యది యీసంసార మున నిధివంటిలాభం బగు (11-2-29&c.). శ్రీకృష్ణుఁడుద్ధవున కీతీరున సత్సంగమాహాత్మ్యము సెలవిచ్చిరి:— సర్వసంగనివర్తకమైన సత్సాంగత్యము నన్ను వశీకరించునట్లు నష్టాంగయోగము, తత్త్వవిచారసూచన మగు సాంఖ్యము, వేదపారాయణము, చాంద్రాయణాదితపస్సు,

సన్యాసము, యాగము, దేవాలయాదిప్రతిష్ఠాదిధర్మము, యాగమం దియ్యఁబడు దక్షిణ, చాతుర్హాస్యాదివ్రతము, రహస్యమంత్రములు, గంగాదిపుణ్యతీర్థములు, దేవపూజాదినియమములు, సత్యాదినియమములు, వశీకరింపవు. స్వర్గాదిలోకనివాసులగుదైత్యులు, రాక్షసులు, మృగములు, పక్షులు, గంధర్వులు, అప్సరసులు, నాగులు, సిద్ధులు, చారణులు, యక్షులు, విద్యాధరులు, మనుష్యులలో రజస్తమఃప్రకృతులయిన వైశ్యులు, స్త్రీలు, శూద్రులు, చండాలురును, వృత్రప్రహ్లాదవృషపర్వబలి బాణమయవిభీషణులగు నసురులును, నుగ్రీవహనుమజ్జాంబవంతులగువానరులును, గజేంద్రుఁడు, జటాయువు, తులాధారధర్మవ్యాధులును, మధురలో నున్నస్త్రీనక్రయుగకుబ్జ, బృందావనగోపికలు, మధుననమందలిపసుపత్నులును, బలువురయ్యెయుగంబులందు సత్సంగంబున మదీయపథం బధిగమించిరి. వారిలోఁ గొందఱు వేదములఁ జదువకయు, గురువుల నుపాసింపకయు, వ్రతములను దపముల ననుష్ఠింపకయు నానాంగత్యముచేతనే నన్నుఁ బొందిరి. గోగోపికమృగసర్పవృక్షములు నగుమూఢాత్ములుగూడ జ్ఞానహీనులయినను నాసంగమునఁ గలిగిన కేవలభావనమగు ననుధ్యానముచేతనే యోగసాంఖ్యదానవ్రతతపోయజ్ఞవ్యాఖ్యాస్వాధ్యాయసన్యా

సముల నతిప్రయత్నమునకుఁ బొంద నశక్యుండగు నన్నుఁ బొందిరి. కావున నోయుద్ధవా ! నీవును శ్రుతిస్మృతులను బ్రవృత్తినివృత్తులను శ్రుతశ్రోతవ్యములనుం బరిత్యజించి సర్వదేహుల కాత్ముం డద్వితీయుఁ డగు నన్ను సర్వభూతము లకు నొకఁ డగునాత్మయని శరణుసొచ్చి భయంబెడలు ము (11-12-15cc). దీనివలన భగవత్సాంగత్యముగాని భాగవతసంగముగాని లేనిచో భగవద్భక్తి గలుగునని సిద్ధము. మహాజ్ఞానవిషయములో నొక నిష్కర్షను జేయ నగు. భక్తులు యోగ్యతానుగుణముగఁ గొందఱకు భగవత్సాంగత్యమబ్బును, గొందఱకు భాగవతసంగములనుఁ. ఈరెంటిలో విశేషమేమన:—నాతో దభగవత్సాంగత్యము గలవారు కృతార్థులు గాన వారికి భాగవతసంగాపేక్ష లేదు. భాగవతసాంగత్యము మాత్రము గలభక్తులకు దానిఫలముగు భగవత్సాంగత్యముదొఱకునఱకు యత్నింపవలయు. మొదటిపక్షములో భగవంతుఁడే భక్తులకు సాధనము, సాధ్యము రెండవపక్షములో భాగవతోక్తములు, ఉపాయము, భగవంతుఁడు, ఉపేయము. దేవహూతి యాదవపాండవోద్ధవార్జున గోపికాదులు నాతో దభగవత్సేవవలనఁ గృతార్థులయిరి. నారదవ్యాసశుకసూత ధ్రువ పృథుప్రహ్లాదనిమిలో నగువారు భాగవతసేవవలన ధన్యులయిరి.

౭. 'శ్రద్దయాపాత్రతా తత్వం' = పిదప నామహత్త్వ
మయ గలుగుటకు శిష్యులకు యోగ్యత గలుగవలయు.
ఇదిరెండవభూమిక. వారిదయను సంపాదించుట కుపా
యము వారిసుశీలత్వాది గుణాచరణమే. వారిసహజగు
ణము లీతీరున శ్రీకృష్ణు లుద్ధవున కుపదేశించిరి:— 'పర
దుఃఖమును సహింపనివాడు, ఇతరులకు ద్రోహముఁ జేయ
నివాడు, అన్యు లపరాధముఁజేసినను నోర్చుగలవాడు,
సత్త్వగుణమే సారముగాఁ గలవాడు, అసూయింపదో
షములు లేనివాడు, సుఖదుఃఖములందు సమబుద్ధి గల
వాడు, తనశక్తికొలది సత్పాత్రులకుపకారి, కామములచేఁ
జాపల్యమునొందని చిత్తముగలవాడు, బాహ్యేంద్రియ
ములను జయించినవాడు, మృదువు, శుచి, అపరిగ్ర
హుఁడు, దృష్టాదృష్టఫలములకు సాధనముల నాచరిం
పనివాడు, మితాహారి, మనోనిగ్రహము గలవాడు,
స్వధర్మస్థిరుఁడు, ఈశ్వరుఁడ నైననన్నే యాశ్రయించిన
వాఁడు, సంసార మసార మనిచింతించువాఁడు, సావధాన
చిత్తుఁడు, నిర్వికారి, కష్టములు సంభవించినను దైన్యము
నొందనివాఁడు, దేహసంబంధములగు జరామృత్యువులు,
ప్రాణసంబంధములగు క్షుత్పిపాసలు, మనస్సంబంధములగు
శోకమోహాములను షడూర్మ్మలకును భయపడనివాఁడు,
దేహాద్యభిమానము లేనివాఁడు, ఇతరులను సన్మానముఁ

జేయువాఁడు, అన్యులకుఁ బశ్చాత్తాపోన్ముఖుఁడు, సములకు మైత్రుఁడు, దీనులకు వాత్సల్యముఁ జూపుచు నుపచరించువాఁడు, ఆత్మానాత్మవివేకములచే జ్ఞాని యగువాఁడు సాధువనంబడు. ఈగుణములను ప్రయత్నముతో సాధించినవాఁడు మహోత్సులవయకుఁ బాత్రుఁడగు. (11-11-28 ఆ.c). అప్పుడు క్రింఁదఁజెప్పఁబోవు గుణములు గల్గి గురువు నుపాసింపవలయు నని భగవంతుఁ డుద్ధవునకు సెల విచ్చిరి:—తనకు సన్మానమును గోరనివాఁడై, పరగుణములయందు దోషదృష్టి లేనివాఁడై, పరిభోగ గ్రహణమందు దక్షుఁడై దేహాదులందు మమకారము లేనివాఁడై, లోకమందు సోదరభావము గలవాఁడై, తారతమ్యంబు లేనివాఁడై, తత్త్వార్థము నరయ నిచ్ఛగలవాఁడై, అసూయ లేనివాఁడై, సత్యవచనము గలవాఁడై, భార్యా పుత్ర గేహాప్తస్వజనద్రవ్యాదులం దుపేక్షగలవాఁడై, స్వపరభేదము లేక సర్వత్ర సమబుద్ధి గలవాఁడై, దేని వలనను లాభమును గోరనివాఁడై, నాస్వరూపముఁ దెలిసి శాంతుఁడై, నాస్వరూపుఁడైన గురువును సేవింప వలయు (11-10-5 ఆ.c). భగవద్గీతలలోని (అమానిత్వాది) గుణాచరణముఁగూడ మహోత్సులవయను గలుగఁజేయును. ఇట్టి గుణనిధి ప్రహ్లాదుఁడు. హిరణ్యకశిపు నలుగురు కొడుకులలో జ్యేష్ఠుఁడు ప్రహ్లాదుఁడు. అతఁడు సకల

సుగుణాకరుఁ డై పెద్దలను సేవించె. అతఁడు బ్రహ్మనిష్ఠ గలవాఁడు, సత్స్వభావముగలవాఁడు, సత్యసంధుఁడు, జితేంద్రియుఁడు, తనకువలె సర్వభూతములకుఁ బ్రియ సుహృదుఁడు సిద్ధేదుండు నై, పెద్దల నుపాసించుచు దానుని చాడ్పున నార్యుల యడుగుల కెఱఁగుచుఁ, దండ్రిమాడ్కి దీనులయెడల వాత్సల్యంబు చూపుచు, భ్రాతృవిధమున సమానులయెడఁ దుల్యత్వంబును స్నేహంబును నెఱపుచు, గురువులఁ బరమేశ్వరు నెట్టు లట్టులు పూజించుచు, విద్య, ధనము, ఉత్తమకుల జన్మము, రూపము, మున్నగు మదకారణములకు గర్వింపక స్తంభపరిత్యక్తుం డై, వ్యసనంబులయెడ నుద్వేగంబు గానక, దృష్టశ్రుతవిషయంబులయెడ విరక్తుండై వానియెడ మిథ్యాకర్మనుం డై, యింద్రియములను, ప్రాణములను, శరీరమును, బుద్ధిని,నియమించి, నిత్యశాంత కాముఁడై, యసురభావం బుడిగి, యెల్లగుణముల మహాత్ముఁ డై,వెలసె (7-4-31 ఉ.c). కాన నిట్టిగుణములు శిష్యునకు లేనిచో, మహాత్ములసాంగత్య మున్నను, వారికి నతనియందు దయగలుగదు. వారినాంగత్యము ప్రయో జనకారి గాదు. కాన సజ్జనులదయాపాత్రత రెండవ భక్తి భూమికయని చెప్పఁబడినది. ఇదియు రెండుతెఱం గులు. ఈజన్మములోఁ దనప్రయత్నము లేకయే కలుగు

పెద్దల దయాపాత్రత మొకటిది. దీనికి శ్రీశివప్రచేతస సంవాదము దృష్టాంతము. తప్తసువర్ణసవర్ణగాత్రకాంతులు వెలయించుచు, శ్రీకంఠుఁడు ప్రసాదాభిముఖుండై ప్రచేతసులకు సాక్షాత్కరించె. అద్దేవదేవుం గాంచి జాతకౌతుకులై వారు ప్రణమిల్లుటయు ధర్మవత్సలుం డైనభగవంతుఁడు, ధర్మజ్ఞులు, శీలసంపన్నులు, ప్రసన్నులు, నగువారల నాదరించి, శ్రీరుద్రదేవుఁ డిట్లనియె. అయ్యా, మీరలు బ్రహ్మిష్ఠంతుని పుత్రులకు. మీరు సేయఁబూనిన దాని నెఱిఁగి మీకు మేలు సమకూర్పు దర్శనం బొసంగితి. సూక్ష్మమను ప్రధానమునకును జీవపదవాచ్యుం డైన పురుషునకును బరుం డై, ప్రకృతిపురుషనియామకుం డైన వాసుదేవు నాశ్రయించిన యతండు నాకుఁ బ్రియుండు. శతజన్మములు నిష్ఠతో స్వధర్మ మాచరించినవాఁడు బ్రహ్మత్వంబు, నంతకంటె నొక్కవధర్మ మాచరించిన వాఁడు నన్నునుం బొందెడు. భగవద్భక్తుఁ డన్నచో యాధికారికులైన బ్రహ్మాదులు నేను నెట్టు లధికారాంతమున గూర్చుమాయందు మట్లు గాక ప్రపంచాతీతమయిన వైష్ణవపదంబుఁ బ్రాపించెడు. మీరలు భాగవతులు గావున భగవంతునట్లపోలె నాకుఁ బ్రియులు. భాగవతులకును నాకంటెఁ బ్రియతరుఁడు గలుగఁడు. పవిత్రము, పరమ మంగళము, నిశ్రేయసకరము, నగు నొక్క స్తోత్రంబు

మీకే నుపదేశించెద. దీనినసంకీర్ణముగజపింపుఁడనిచెప్పి భాగవతో త్తముండగు నప్పార్వతి నల్లభుండుల్లంబునఁ గరుణాభరంబు పల్లవింపఁ గృతాంజలులైన యారాజకుమారులకు నారాయణపరంబైనశ్రీగుప్తగీతాస్తోత్రముపదేశించిరి. (4-24-24-25 &c). 'నిమ్నగానాం యథాగంగా దేవానామచ్యుతోయథా, వైష్ణవానాం యథాశంభుఃపురాణానామిదం(భాగవతం)తథా(12-13-16). ఇట్లీ నారదుం డడుగకనే మునులతనికి శ్రీకృష్ణతత్వ ముపదేశించిరి.

ఈ జన్మములోఁ బ్రయత్నముఁ జేయఁగా లభ్యమగుఁ బెద్దలు నమోపాస్యతఁ దెలుపనది.ఇందులకు దృష్టాంతము శ్రీనారదధ్రువసంవాదము. "ధ్రువుఁడు నారదునకిట్లనియె:—నాయట్టివానికి దుర్మోహం బైనను సుఖదుఃఖహేతాత్ములకు హిత మగుశాంతిమార్గము మీరు కృపచేసి బోధించితిరి. ఐనను ఔత్తానపాదుఁడుఁ బూని యవినీతుఁడనగు నామనంబున సుచి వచోబాణములఁ గడునొచ్చియునికిఁ జేసి యెక్కఁకుండెడు. నాపెద్దలు నితరులు నధిక్షింపని త్రిభువనోత్కృష్టం బైనయుత్తమపదం బానోహింపఁ గోరు నాకు నిరపాయంబైన యుపాయంబు బోధింపుము. మునీంద్రా, బ్రహ్మదేవుని దేహమునం బొడమిన మీరలు లోకహితార్థంబు వీణవాయించుచు నెల్లపుడు సూర్యునిరీతిఁ దిరుగుదురుగదా) యనిన శ్రీనార

దుఁ డతని కిట్లనియె. వత్సా, నీతల్లిచెప్పిన మార్గంబు నీకు శ్రేయస్కరంబు. పరమభక్తితో భగవంతుఁ డగు వాసుదేవుని భజింపుము. నరుఁడు ధర్మార్థకామమోక్షములలో నెద్దానిం గోరినను సన్నిటికిని హరిచరణ సేవనంబే కారణంబగు; కావున నయ్యా, నీవు యమునాతటంబున నమరుమధువనంబున కరిగి విధ్యుక్తముగ వాసుదేవుని సమంత్రకముగ ధ్యానింపు మని చెలువిచ్చిరి.(1-8-38వ.c).

శ్రద్ధాతు తేపాంధర్మేషు = పూర్వముఁ జెప్పఁబడిన శిష్యగుణములు గలవాఁడై మహాత్ములను సేవించుచున్న వానికి వారిచే నాచరింపఁబడు ధర్మములందు, నేనుగూడ నిట్లే యాచరించి కృతార్థుఁ డనగుదు ననుచి విశేష మను శ్రద్ధయును బుట్టును. అది మూఁడవ భూమిక. దానిచేఁ దానుగూడ నాధర్మము లాచరించు, గురుశుశ్రూషచే యుచుఁ బరమవిశ్వాసముగలవానికి మహాత్ములసేవచేతను, బుణ్యతీర్థ యాత్రలచేతను, భగవద్భక్తులందు రుచిగలుగుట నియుఁ బండితు లెరిఁగి యొక్కధ్యాన మనుకత్తిచే సంసారహేతుభగు కర్మగ్రంథిని ఛేదించుకొనియెనరో, యీ భగవంతునిచరితములందు రుచి యెవరికి నుండదు? అనియు, సూతులు ఋషులకుఁ జెప్పిరి. (1-2-16-&.c). శ్రీశుకు లీతనఁ బరిక్షిత్తున కిట్లు చెలువిచ్చిరి:— 'సంసార చక్రమును నిరోధించు జ్ఞానమునకును జిత్తశుద్ధికిని నిమ

పరలోక సుఖవిరక్తికిని, మోక్షమునకును, సమీచీనసాధన మగునది భక్తియోగము గాన హరికథయందెవ్వని కాసక్తికలుగదు? (2-3-12). ఇట్లనేక చోట్లనున్నది. ఇక్కడ "హరికథా" పదము శ్రవణాదులగునితర భాగవత ధర్మముల కుపలక్షణము. శ్రీకృష్ణులనుగూర్చి చతుర్ముఖ బ్రహ్మ యిట్లు స్తుతించె:— నాథా, యేభాగ్యము చేత నైన నీజన్మమందుఁగాని మఱియొక తిర్యగ్జన్మమందుఁగాని మీభక్తులలో నొకఁడై నేను పుట్టి మీపాదారవింద ములను సేవించుభాగ్య మనుగ్రహింపుము. (10-14-30). భగవత్పాదసేవన మనుభక్తివలె నితరభక్తులనుగూడ నిచట నూహింపవలయు. ఈశ్రద్ధ సాధనానుష్ఠానపరిపాక ముచే వృద్ధిఁబొందుచుఁ, దీవ్రమగు నాఁకలి భోజనమా త్రమందే ప్రవర్తింపఁజేయున ట్లైహికాముష్మికవిషయ ములం దరుచినిబుట్టించి, భగవద్ధర్మమే యెల్లప్పుడు నాచ రించువానినిగఁ జేయును. కాననే పరీక్షిత్తు శుకులతో నిట్లనెను:— జలపానమునుగూడఁ జేయనివాఁడ నైనను, మీముఖచంద్రునుండి స్రవించుచున్న భగవత్కథా మృతమును బానముఁజేయుచున్న నన్ను దుస్సహమైన యాఁకలిగూడ బాధింపలేదు (10-1-13). శౌనకుఁడు సూతునితో నీతీరున హరికథావిముఖుల నిందించెను:— "హరికథా ప్రస్తావమునఁ గడచునిమిసంబుదక్కఁ దక్కిన

పురుషాయంబు నెల్లఁ బ్రొద్దువోడుచుఁ గ్రుంకుచు హరించు చుండుఁ గావున హరికథలపై మనసు పెట్టనివాని యాయువెల్ల వ్యర్థముగఁ గడచు.

సీ. విష్ణుకీర్తనములు వినని కర్ణంబులు
కొండల బిలములు వ్యాసశిష్య
చక్రిపవ్యంబులు చదువని జిహ్వాలు
గప్పలజిహ్వాలు రౌహిణేయ
శ్రీమనోనాథు నీక్షింపనికన్నులు
కేకిపిచ్ఛాళులు కీర్తదయిత
కమలాక్షుపూజకుఁగాని హస్తంబులు
శవముహస్తంబులు సత్యవచన

ఆ. హరిపదతులసీదళామోదరతిలేని
ముక్కు పందిముక్కు మునిచరిత్ర
గరుడగమనుభజనగతిలేనిపదములు
పాదపముల పాదపటల మనఘ.

సీ. నారాయణుని దివ్యనామాక్షరములపైఁ
గరఁగనిమనములు కఠినశిలలు
మురవైరికథలకు ముదితాశ్రురోమాంచ
మిళితమై యుండనిమేను మొద్దు

చక్రికి మ్రొక్కని జడునియాశలనున్న
కనక కిరీటంబు గట్టెమోపు
మాధవార్పితముగా మనసిమానవు సిరి
నాదుర్గచంద్రికానైభవంబు

ఆ. క్షీటభారిభజనగలిగి యుండనివాఁడు
గాలిలోన నుండి కడలుశవము
కమలనాభుపదము గనని వానిబ్రతుకు
పసిడికాయలోని పాసిబ్రదుకు.

(2-3-17&c.)

హరికథాశ్రద్ధలేని వారిలోఁ (క) గొందఱు విషయభోగములం దాసక్తిగలవారు, (గ) మఱికొందఱు పాండిత్యాదిగర్వముచే భగవన్నిందాపరులు. వీ రుభయులు సత్పురుషులచే సరికమందుఁగూడ నిందింపఁ దగినవారు. బ్రహ్మదేవతులు కట్లు పలికెను:— భగవత్పరిశ్రమాని మతిహారము లగునితరకథల వినువారికి నైకుంఠం బగమ్యంబు.

చ. హరి విముఖాత్ము లన్యవిష
యావృత చిత్తులుఁ బాపవస్తులుఁ
నిరయ నిపాత హేతువును
నింద్యచరిత్రము నైన దుర్మధా

నిరతిఁ జరించు వారలును
నేరుపు పొందఁగ నిందిరామనో
హరచరణారవిందభజ
నాశ్రకు లుండెదు గొందినాయెడన్. (3-15-23).

శౌనకుఁ డిట్లు సూతునకుఁ జెప్పెఁ:—

సీ. అలరు జొంపములతో సభ్యంకమంబు లై
బ్రతుకవే ననములఁ బాదపములు
ఖాదన మేహనాకాంక్షలఁ బశువులు
జీవింపవే గ్రామసీమలందు
నిరుపేద్మ నుచ్ఛ్వసనిశ్వాసములతో
స్రవింపవే చర్మభస్త్రికలను
గ్రామసూకరతుల్యకర్షణ లింటింటఁ
దిరుగవే దుర్భోగదీపకములు

ఆ. నష్టశ్రీకములు నెలవులే యుపసర్గములఁ
బుంసకోత్సు నెయ్యురగని పుణ్యశూన్యు
లడవులందు నివాసములందుఁ బ్రాణ
విషయ భరయుక్తిఁ గొనుపిశాచములగతిన. (2.3.18 c).

(క) ఇట్లనేకములఁ జూపుచు. (గ). భగవద్భక్తినిందా పరుల నీతిని చమసుఁడు నిమ్మోఁ జెప్పెను:—పరమపురు

మునిముఖ్యులారా చరణములం గ్రమంబున బ్రహ్మక్షత్ర వైశ్యశూద్రులు నాలు గాశ్రయములతోడం గూడి త్రయీయోగమునం బుట్టిరి. ఆత్మప్రభావుఁ డీశ్వరుఁడు నగు హరిని భజింపక యవమానించువారు స్థానభ్రష్టులై క్రిందఁబడుదురు. హరికథాకీర్తనంబు లెఱుంగని స్త్రీశూద్రాదులకు మీమాయట్టిమహాత్ములు కృపసేయునలయు. రజోయోగమున ఘోరసంకల్పులై కామికులై యాశీవిషక్రోధులై దాంభికులై మానులై యప్పాపాత్ములు హరిప్రియులం బరిహసింతురు. మఱియు వారు స్త్రీలం గొలిచి గృహమైథునాదిసక్తులై యొకిల్లొక్కళ్లకు గ్రామ్యసుఖముల మెచ్చు జెప్పుచు నన్నవిధి దక్షిణాహీనంబుగ యజ్ఞంబులకుఁ దొడరి హింసాదోషం బరయక వృథాపశుహింస సేయుదు, ధనైశ్వర్యకులవిద్యాదానరూపబలకర్మంబుల మదించి, యంధులై ఖలులై, యీశ్వరు నీశ్వరభక్తులను దిరస్కరించుచు వేదపరమార్థం బరయక యాకాశమువోలె సర్వభూతములలో నెల్లపుడు వ్యాపించియున్న యీశ్వరుం, బరమార్థస్వరూపు, వేదప్రతిపాదితుఁ జింతింపక, మనోరథవాక్కుల వేదార్థంబు సమన్వయింతురు. హరిపరాఙ్ముఖులు శ్రమార్జితములయినను నస్థిరము లగు నర్థగృహాపత్యనుమృత్యుశ్రాదులను విడిచి సంశమసంబు సొత్తురు. (11-5-2 ఉ.c). కావున నట్టివారివలెఁగాక,

భాగవతధర్మములయందు శ్రద్ధయను మానవ భూమిక నభ్యసింపవలయు.

తత్తోహరిగుణశ్రుతిః = దానివలన భక్తుడు హరి గుణ శ్రవణాదులను జేయును. ఇది నాల్గవభూమిక. శ్రవణాదిక మేలచేయునలయు సనిన శ్రీకృష్ణావతార జన్మ కర్మములను దశమస్కంధములో 90 అధ్యాయములలో నతిమనోహరముగ వివరించి, దానియుద్దేశమును ఫల ముశుకులిట్లంశమందు సెలవిచ్చిరి: —

" ఇత్థంపరస్యనిజ (ధర్మ) పథ్మ రిరక్షయాత్త
లీలాతనో స్తదనురూపవిడంబనాని,
కర్మాణి కర్మకమణానియదూత్తమస్య
శ్రద్ధాయావమున్మపదయోరనుసృత్తి మిచ్ఛన్.
మర్త్యస్తయానుసవమేధితయానునృత్యా
శ్రీమత్కథాశ్రవణమంగళకీర్తన చింతయైతి,
తద్ధామ దుస్తరకృతాంతజవాపవర్గం
గ్రామాద్వనం క్షితిభుజోఽపియయు ర్యదగ్ధాః.
(10-90-53&.c)

ఇవ్విధంబున నిజ(ధర్మ)మార్గరక్షణార్థము లీలావతారం బెత్తి హరి తదనురూపముగ నొనర్చిన చర్యలు శ్రోత యొక్క పాపకర్మ నాశకంబులగును గానఁ దత్పదాను వృత్తిం గోరునతనికి వినుటూపొందు. శ్రీకృష్ణకథాశ్రవణ

౪ (క. గ. చ). శ్రీనఁగీర్తన స్మరణములు భగవం తునిప్రభావము విన్ననుం, గీర్తించినను, స్మరించినను, మార్యుఁడు చీఁకటిని, వాయువుమేఘమునుం, బోలెనా హరి తచ్చిత్తముసొచ్చి సమస్తన్యసనములుఁ బొఁగించు. అనవద్యశ్లోకంబులు మిథ్యావచనములు భగవన్గుణోపయుం బైనచరితంబే సత్యంబు, మంగళంబు, పుణ్యంబు, నగు. హరికీర్తిగానంబు సనసవసుచిరంబు, శాశ్వతమునో మహో త్సవంబు, నసులకు శోకార్ణవోత్తరణంబు నగు. చిత్రపద ఘటితంబయ్యు జగత్పవిత్రంబైన హరికీర్తి కీర్తింపఁబడ కున్న నయ్యది శబ్దజాలంబుగాదు, మొకి హింసపరిత్యక్తం బైనవాయసతీర్థంబు. హరి యెందుఁగలఁడనుసందునాధువు లుండుదురు.

మ. అపశబ్దంబులఁ గూడియుఁ హరిచరి
త్రాలాపముల్ సర్వపా
పపరిత్యాగముసేయుఁగావున హరిఁ
భావించుచుఁ బాడుచుఁ,
జపముల్ సేయుచు వీనుఁ వినుచున
స్తోత్రంబు గీర్తించుచుఁ
దపసుల్ సాధులు ధన్యులౌదురుగదా
తత్వజ్ఞ చింతింపుమా.

నిరుపాధికబ్రహ్మమయొక్క పరోక్షజ్ఞానంబు హరిభక్తి లేనిదియపరోక్షజ్ఞానంబుగఁ బరిణమింప దనఁగ నుత్తమ కర్మంబీశ్వరార్పితముగాకున్న నెట్లు ప్రకాశించెడు ? మఱి యాపరోక్షోత్తమకర్మంబునాధారపడుకాలములందునఁగూడ దుఃఖాత్మకంబ యగు.వర్ణాశ్రమాచారసహస్రాదిపరిశ్ర మంబును శ్రీకీర్తిమాత్రాంబగుచేఁ శ్రమమాత్రంబగు. అదియే హరిగుణానువాదశ్రవణాది విలసితంబగునేని శ్రీ ధరపాదారవిందస్మృతి నొసఁగు. శ్రీకృష్ణపాదారవిందముల సంతతస్మృతి యమంగళములు నిరసించి చిత్తాశాంతిని, సత్వశుద్ధిని, బరము (నాధ్య) భక్తిని, విరక్తిఁ గూర్చిన శాస్త్రజ్ఞానమును జనుభక్తిజ్ఞానమును గూర్చుము (స్క-౦-1 అ-౫-స్క-12-అ-12). కుచేలునిభా సతిసిభార్య స్మరణ ముచేతనే భగవంతుఁడు మోక్షముం గూర్చె నిచ్చునని యిట్లు చెప్పెఁ:— "స్మరతాఁ పాదకిసలయమాత్మానమపియ చ్ఛతి, కిన్త్వీశ్వరకామాభజతో నాత్మభిన్నాజగద్గురుఃు." (10-80-11).

మ. కలలోనం దనుమున్నెఱుంగనిమహా
కష్టాత్ముఁడై పట్టిదు
ర్బలుఁడాపత్సమయంబునఁ నిజపదా
బ్జాతంబు ల్లుంబులో

పరుఁడన్నంతకు మెచ్చి యా స్త్రీహంతుఁడై
తన్నె న్నసిమ్పక నుని
శ్వాలాభక్తి భజియించువారి కిడఁడే
సంపద్వైభోపన్నతిన్. (౧౦-౨౭౧)

నారదుఁడు భగవద్భక్త్యాదిఫలము నిట్లు శ్రీకృష్ణులతోఁ జెప్పిరి:—"అపరిమితశ్రద్ధాసంపత్తిఁ గూర్చి బ్రహ్మాదులచేఁ గూడ వ్యాఖ్యయమందిఁ బరిఁపంబడనది యును, సంసారమనుపాఁడి బాధలతోఁ బడినవారికి నుత్తరణసాధనమైనది యును, జనులకు మోక్షస్వరూపమైనది యును, నగు మీపాదారవిందద్వయమును జూచితిని. దానిని ధ్యానించుచు సంచరించెదను. దాని నిందఱస్మృతిని నాకుఁ గలిం పుఁడు:— (10-69-18).

శ్రీ. జ. పాఠాంతరము. మానిన్వంబున సృష్టింపఁజేవు నీతీరున నిర్లక్ష్యుండవు స్థితింపఁజే:—ఎట్లో గత విషాదమన్యు మాదస్పృహోద్ధతస్థైర్యాదిమూలం బై సంసార చక్రవాళం బై దనిమీపాదిఁ బరిహరించి యకుంఠితోద్యమం బై భజింపఁ బాడి యిమ్మనుజులో, జనుఁడా, భవింపుఁడు. (౧౦-౧౪-11). కేసిమహాసత్త్వమునందు భగవంతుఁ డిట్లు రిమూఁదీని స్తుతించెను:—'ఆత్మలాభముకంటె నన్య మధికమని తలంచువీ మాక్కుంఠవే తనవతివి, ఫల మెయ్యు

దియుం గోరక నీపదపద్మముల నర్చించు నంగనకు సర్వ కామనులు సమకూఁతెము. అట్లు గాక యేదే నొక్క యర్థి మఁపేఱించి సేవించిన నది యొక్కండే లభించుఁగాని సర్వార్థంబులు సిద్ధింపవు. లభించిన యయ్యర్థమును గామ్యోపాసనాలబ్ధ మవుటం జేసి యనిత్యంబు. తన్ని లంబు ఱొయించినవిసు సయ్యుపాసకుఁడాలికిఁ జిత్తసంతాపంబుతప్పదు. (5-18-20-22). కానఁ జే శ్రీకృష్ణులఁగు దగిద్దుమువులను భక్తభావముసం గొనసంపానాదులఁ గేవలము ప్రేమభక్తితోఁ గొలుమవా రెంతధన్యంబు నేనిలో ? (10 - 90 - 28). మాంకాకాయుఁడన్నిభక్తులలో భగవద్భాగవతపాదసేవలను, సర్వభూతదయను, నిమ్మని కోరెను:—

క. నీపాదకమలసేవయు
నీపాదార్చకులలోఁ జి నైత్యము నీతాం
తాపారిభూతదయయును
దాపసమందార నాకు దయసేయుఁగ దే.

మఱియు భగవత్ప్రసాదమున వాఁడే సృజింపఁబడిన సర్వజగత్తని బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణస్తుతిలో నిట్లు చెప్పిరి:—భవతః పదోభువో భారోపనీతః (10 - 3 - 39).

నీపాదమైన యీభూమియొక్కభారమును నిజావతారము సఁ దొలఁగింతువు. ఈయర్థము 'పాదోస్యవిశ్వాభూతాని' యను సర్వవేదగతపురుషమూర్ధ్నశ్రుతి సమన్వయించుచున్నది. కానఁగ భగవంతుఁడు లుబ్ధునకు ఇతి నియమములలో భగవదర్పణముపలె పరోపకారవ్యాపారమును గూడ నుపదేశించిరి (11-20-34-'పరాత్మా'). పలువిధములుగ భగవత్సేవఁజేయుటకు మనలోకములో వీలుండుటచేతనే దేవతలుగూడ భారతిన్జన్మంబున మానవజన్మము గలుగుట కెంతయుఁ గవక్షు చేసి యుండిరిలాయు నని మనలను శ్లాఘించిరి (5-19-19.). కాన నాజగద్గురుని భక్తిభావమునఁ బొందఁగోరుచునా రెంతతపంబుసేసిరో ?(10-90-28) మీరే యూహింపుఁడు.

౫. వందనము. భగవంతుఁడు వెడ్డనుపఱచిరి:—

సతతం కీర్తయన్తోమాం యతన్తశ్చదృఢవ్రతాః।
నమస్యన్తశ్చ మాంభక్త్యా నిత్యయుక్తా ఉపాసతే।
మన్మనాభవ మద్భక్తోమద్యాజీమాం నమస్కురు॥

అని కీర్తన వందనార్చనాది సర్వవిధభక్తి లుపదేశించిరి. కావున నొండుమాని నీవయయైన్నఁడు వచ్చునో యని ప్రతీక్షించుచుఁ గాయికవాచకమానసిక వ్యాపారముల

నిన్ను నమస్కరించుచుఁ బూర్వజన్మకర్మఫలమందానక్తి వర్జించి కుమతము జీవించు నతనిఁ ముక్తిపథమున దాయభాగి యయ్యెదు నని బ్రహ్మ శ్రీకృష్ణుని స్తుతించెను (10-14-8). నేఁడు గదా నా యమంగళంబు నశింప జన్మము ఫలవంతంబుగాఁ యోగీధ్యేయుని పాదారవిందములకు మ్రొక్కఁగ నని యక్రూరుఁ డనెను (10-38-6). భగవంతుఁడే గాదు. భగవంతుఁడు గోకుల మందుఁ దిరిగిన యెల్లచోట్లకు నతఁడు నమస్కరించె. వారికిని వారిభక్తులకును నమస్కారానుగుణ భక్తిభావ నియమంబులో బలుచోట్ల నున్నది. సూతునకు సూతులు వందన భక్తిస్వభావం బెట్లు వర్ణించిరి— సతీయు, జారియు, కోపముఁ నొచ్చియుఁ, దుష్టయు, మైనుఱచియు "పార యేనమఃపాయసి నట్లగఁ బలుకునతఁడు ఘోరపాపముఁ బొండి ముష్టఁడగు (12-12-48). శ్రీరామకృష్ణచరణోపదేశము లనలస శ్రద్ధాగతి యమ్మహాపురుషునకు నమస్కారము సర్వాపన్నములకుఁ బ్రతిబంధకమే గాక సకలశ్రేయోదాయకముగూడ నగు.

౬. అర్చనము, వైదికము, తాంత్రికము, మిశ్రము. అని విష్ణుపూజ మూఁడు తెఱంగులు. ఈమూఁడు విధము లుగఁ జేయఁబడు భగవదర్చనము ఫలకారి. దీనివిధాన

ములు భగవంతు లుద్ధవున కుపదేశించిరి.(11 స్కం. 27 అ.) స్థిరచిత్తముతో నీపాదములపై జలము పోసి దూర్వాంకురములు నైనం బూజించినభక్తుఁ డత్యంతమగతిఁబడయునని బ్రహ్మవామనునితోఁ జెప్పె. (8 - 6 - 17).

'పత్రంపుష్పంఫలంతోయంయోమేభక్త్యాప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః.'

అని భగవంతుఁడు భక్తియుక్తముగు నర్పణము సంగీకరించును మని యర్జునునకుఁ జెప్పియిచ్చిరి. (గీ. 9-20)

౭. దాస్యము. 'స్మరతే సకలంకళ్యాణభాజనం' 'యన్నామా మంగళశ్లోకో'లోనున్నామము బహుస్మరణములవలననే నారాయణనామమును వినుటమాత్రమున నే పురుషుఁడు నిర్దోషియగునో యట్టిహరినువిస్మరించు జ్ఞాన భగవంతుని దాసులఁ జేసుకొన్నవా? అశేషజీవులకు బంధువుఁ డైనయో శ్రీకృష్ణా, అత్యంతరహస్యాలను తమ దాసుల మైనమాయందుఁ గలిసిమెలిసి సంచరించుట యొకవింత గాదు. బ్రహ్మాదిదేవతలకిఁబోగ్యములచే స్పృశింపఁబడుచున్న పాదములుగల మీరు శ్రీరామావతారమందు మృగజాతులగు సుగ్రీవాదులతోఁ గూడ కలిసి సంచరింప లేదా? యని యుద్ధవవాక్యము (11-29-4). శ్రీవసుమంతులదాస్యభక్తి లోకోత్తరము, సర్వలోకవిదితము.

కాయేనవాచా మనసేంద్రియైర్వా
బుధ్యాత్మనావా ప్రకృతే స్వభావాత్,
కరోతి యద్యత్సకలం పరస్మై
నారాయణా యేతి సమర్పయేత్తత్.(11 - 2 - 38)

సర్వైహికకర్మములు స్వామిధృత్యన్యాయమునుసరించి స్వామినని యెన్నిశ్రద్ధాభక్తులతో సమర్పణపూర్వకముగ నారాయణనిమిత్తి మాచరించుట దాస్యభక్తి. అట్లే పృథుప్రహ్లాదులు గొనరించిరి. దాస్యభక్తిలో నిదియే భాగవతులయందలి భక్తి. ఈరెండవిధములయిన దాస్యభక్తి విశేషములు ప్రహ్లాదకృతనృసింహస్తవమునఁ జూడనగు.

౮. సఖ్యము.—

'అహోభాగ్యమహోభాగ్యం నందగోపవ్రజౌకసాం,
యన్మిత్రం పరమానందం పూర్ణంబ్రహ్మ సనాతనం.'
(10 - 14 - 32).

పరమానందస్వరూపుఁడగు శ్రీకృష్ణుఁడు నందాదులగు గోపులకు మిత్రుఁడుగ సంచరించెను, గాన వారి భాగ్యమేమని బ్రహ్మ యచ్చెరువొందెను. తత్త్వవేత్తలకు సచ్చిదానందబ్రహ్మ మయినట్టియు, దాస్యభక్తులకుఁ బరదైవమైనట్టియు, మాయావశులకు నరబాలకుఁడైనట్టి బాలకృష్ణునితోఁ బూర్వజన్మములందుఁ

చేయఁబడిన పుణ్యకర్మములచే గోపకులు క్రీడించి రని శుకులాశ్చర్యపడిరి (10-12-11). సఖ్యభక్తి దశమస్కంధ పూర్వభాగములో సతిమనోహారముగ వర్ణింపఁబడినది. అగ్రనుఁడుగూడ శ్రీకృష్ణునందు సఖ్యభక్తిఁజేసిన భక్తాగ్రేసరుండె. వారిప్రభావము పద్మపురాణములోనఁ గరయ నగు.

౯. ఆత్మనివేదనము. ధర్మార్థకామములను త్రివర్గము నాత్మవిద్య, శ్రౌతకర్మము, వార్తాదండనీతులను, వేదార్థ సారభూతిము లైనవిన్నియెల్ల, నాత్మనుహృదుఁడైన పరిపూర్ణపురుషున కర్పింపఁబడునేని సత్కర్మంబులని ప్రహ్లాదుని తలంపు (7 - 6 - 34). భావాద్వైత ద్రవ్యాద్వైత క్రియాద్వైతములను లెస్సదెలిసి సర్వకర్మములు భగవదర్పణముచేయుట యాత్మనివేదనమనియు, దానినిలన ద్వైతభ్రమ నివర్తించు ననియు, నారదుని తలంపు (7. స్క. 15. అ.). బలిచక్రవర్తి స్థిరచిత్తముతోఁ దనను దన సర్వస్వము నగు సప్తభూమండలమును గర్తార్పితలోకములను వామనున కర్పించెను. దీనినే ప్రపత్తి లేక శరణాగతి యని విశిష్టాద్వైతు లనుదురు. పరాహరామకృష్ణ చరమశ్లోకములును వాని టీకలును దాని నిశేషములను వివరించెను.

"ఆనుకూల్యస్య సంకల్పః ప్రాతికూల్యస్యవర్జనం,
రక్షిష్యతీతివిశ్వాసో గోప్తృత్వ వరణం తథా,
ఆత్మనిక్షేప కార్పణ్యే షడ్విధా శరణాగతిః".

మఱియు, భేదంబు నిరసించి సర్వవిధముల సర్వ లోకరక్షకుఁడును భగవంతుఁడనా, నగునారాయణుఁడే పురుషుఁ డాశ్రయించునో యట్టి జీవతులకుఁ గాని, ఋషులకుఁగాని, భూతములకుఁగాని, మనుష్యులకుఁగాని, పితృదేవతలకుఁగాని కింకరుఁడనుగాఁడు, ఋణగ్రస్తుఁడును, గాఁడని కరభాజనుఁడు సెలవిచ్చె (11-వ-4). కావున, నాత్మనివేదనము సర్వపుణ్యపాప ప్రతిబంధకము లను రూపుమాపి విష్ణుప్రాప్తికి నుపకరించును. శరణాగతి కిఁగూడ నింతఫలము గల దని చరమశ్లోకభాష్యము లోను శరణాగతిగద్యలోను శ్రీరామానుజాచార్యులు వ్రాసిరి. చరమశ్లోకమునకుఁ బూర్వ ముష్ణ "మస్మనా భావ...." అనుశ్లోకము శరణాగతి నుపపాదించు నని శ్రీ శంకరాచార్యులు వ్రాసిరి. ప్రపత్తి విశేషములు మత్కృత బ్రహ్మమాత్రసారభూమికలోఁ జూడ నగు. కావ, నీ షోమ్మిదిభక్తులలో నేది యయినఁ గొంటి నాశ్రయించిన ను భాగవత ధర్మానుష్ఠాతయగు. విష్ణు శ్రవణముచే బరీక్షిత్తు, కీర్తనముచే శుకుఁడు, స్మరణముచే బ్రహ్లాదుఁడు, పాద

నవనముచే లక్ష్మి, పూజచేఁ బృథువు, వందనముచే నక్రూరుఁడు, దాస్యముచే హనుమంతుఁడు, సఖ్యముచే, నర్జునుఁడు, స్వాత్మసమర్పణముచే బలియు, మోక్షము నొంది రని పెద్ద లిట్లనుదురుఁ:—

శ్లో. శ్రీవిష్ణోశ్శ్రవణే పరీక్షిదభవ ద్వైయాసకిఃకీర్తనే
ప్రహ్లాదస్స్మరణే తదంఘ్రిభజనే లక్ష్మీఃపృథుఃపూజనే,
అక్రూరస్స్వభివందనే కపిపతిర్దాస్యేచసఖ్యేఽర్జునః
సర్వస్వాత్మనివేదనేబలిరభూత్తేషాంన్యమేషాంఫలం.

ఈ శ్లోకములోఁ దొమ్మిది భక్తులు మోక్షమునకు సాక్షాత్సాధనములని చెప్పినను, మధుసూదన సరస్వతులు వీని నన్నింటిని నాల్గవభూమిక యగు 'హరిగుణశ్రవణాదికము' గఁ జెప్పి, ముందుఁ జెప్పఁబోవునాఱు భాగవత ధర్మము లగు భూమికలకు సంగము లగునాధనము లని సెలవిచ్చిరి. ఇంతవఱకు సాధనకోటి చెప్పఁబడినది. కాన, శ్రవణాదికముయొక్క స్వరూపము సాధనసాధ్యమగు నుభయ రూపము.

౫. తతోరత్యంకురోత్పత్తిః = హరిగుణశ్రవణాదిక మనవరతమునఁ జేయఁగా, (అస క్తి) రతియను సంకురముపుట్టును. ఆ రతియే ౫వ భూమిక. రతి యనుసంకురము భగవద్భక్తి

యనురసమునకు స్థిరమగు బీజము. ఆస్థిరబీజమునకు స్థాయీభావమని యాలంకారికులనామము. దీనినే కఱఁగిన చిత్తమందుఁ బ్రవేశించిన భగవదాకారమువలె నుండు వాసనావిశేష మని ముందుఁ జెప్పఁబడు. అదియే భాగవతధర్మశ్రద్ధ (శ్వోర) యనుబీజముయొక్క యంకురము. ఈక్రమమును శ్రీకపిలుఁడు తల్లికిఁ జెప్పెను —

"సతాం ప్రసంగా న్మమవీర్య సంవిదో
భవంతి హృత్కర్ణరసాయనాః కథాః,
తజ్జోషణాదాశ్వపవర్గవర్త్మని
శ్రద్ధారతిర్భక్తిరనుక్రమిష్యతి. (3-25-25).

సత్పురుషులు పవిత్రకీర్తి గలభగవంతుని కథలను మనస్సులకింపుఁ జొనఁ బ్రసంగింప భక్తులు సంతసించి వానిసేవించుటచే, శీఘ్రముగ మోక్షమార్గమందువారికి శ్రద్ధయు, రతియు, భక్తియుఁ గ్రమముగ నుదయించు. భాగవతధర్మశ్రద్ధ, బీజమువంటిది. రతి, స్థాయీభావ మగు నంకురమువంటిది. బీజము స్థిరమయి, మొక్కఁగాక పూర్వమునంకురముగ మాఱును. తరువాత నాయంకురమస్థాయీభావమే భక్తియనురసముగఁ జెట్టుయొక్క వేరుమొదలు పండువలెఁ బరిపక్వస్థితినొందు. ఇక్కడ నలం

కారశాస్త్రము ననుసరించి కొన్నివిషయములు చెప్పఁబడు నుగాన వానినిశ్రద్ధతోఁగమనించినఁగాని ముందుగ్రంథము తెలియదు. శృంగారాదిరసములలోఁజక్కఁ యావిర్భావము నకుఁ గారణమైన సంస్కారము జనులహృదయములం దుండు. అదియే స్థాయీభావ మనఁబడు. ఆస్థాయీభా వము శృంగారరసమునకు రతియనియు, హాస్యరసమునకు హాస మనియు, కరుణారసమునకు శోకమనియు, రౌద్రర సమునకుఁ గ్రోధమనియు,వీరరసమునకు నుత్సాహమనియు, భయానకరసమునకు భయ మనియు, బీభత్సరసమునకు జుగుప్సయనియు, అద్భుతరసమునకు విస్మయ మనియు, శాంతరసమునకు శమ మనియుఁ జెప్పఁబడు. స్థాయీ భావములనే వాసన లేఁసంస్కారము, అని వ్యవహరింతురు. ఈస్థాయీభావము, నాలుగుకారణము లున్నచో రసరూప మగు సుఖమును బొందించు. ౧ విభావము, ౨ అనుభా వము, ౩ సాత్త్వికభావము, ౪ వ్యభిచారిభావము, అను నవి నాలుగు హేతువులు. ఈకారణము లాయారసము లకు భిన్నభిన్నములుగనుండు. రసోత్పత్తికి ముఖ్యహేతువు విభావము. అది రెండువిధములు:— ౧ ఆలంబన విభా వము, ౨ ఉద్దీపనవిభావము. రసమునకు ముఖ్యకారణ మాలంబనవిభావ మనియు, రసమును వృద్ధిఁబొందించుఁ గారణ ముద్దీపనవిభావ మనియుఁ జెప్పఁబడు. లోకప్రసిద్ధ

మైన శృంగారరసమునకు నాయికానాయకులాలంబన విభావ మనియు, నూపదూపన స్పర్శంకన మలయా నిలచంద్రాదు లుద్దీపనవిభావ మనియు, నెఱుంగవలయు. శృంగారరసము పుట్టునపుడు నాయికానాయకులకు ననోన్య మ్ము కలుగుకౌగిళ్ళువీడుటాదులనుభావ మనంబడు. స్వేదరోమాంచాదులు సాత్వికభావములు. నిర్వేదాదులు వ్యభిచారిభావములు. ఈనాల్గింటచే వ్యక్తమైభావము రస రూప మయి యనుభవగోచరమగు. రతి యనుస్థాయీ భావము లోకసిద్ధులగు నాయికానాయకుల నవలంబించి స్ఫురించినచో శృంగారరసమనంబడు. అదియే యలౌకిక మగుభగవన్ముహూపము నవలంబించి స్ఫురించినచో భక్తి యనబడు. కావున భక్తిరసమునకు స్థాయీభావము రతి. ఆరతికి నాలంబనవిభావము భగవన్ముహూపము. ఆరతి కుద్దీపనవిభావము సాధుసంగమభగవత్కథాశ్రవణాదులు. ఆ రతికనుభావము మనోబుద్ధ్యహంకారరూపమగు శ్రద్ధయను బీజము. పూర్వజన్మకృతపుణ్యకర్మము, భగవదనుగ్రహమునూ గూడి, శ్రద్ధకు హేతువులు. అశ్రుగద్గదస్వరరోమాంచాదులు సాత్వికభావములు. నిర్వేదాదులు 33 వ్యభిచారములు. లౌకికసుఖములు నిమ్నలము లనుబుద్ధి నిర్వేదమనంబడు. కనుక, అనుభావము=బీజము, శ్రద్ధ; ఆలంబనవిభావము=భగవత్ముహూపము. ఉద్దీపనవిభావము=సాధుసంగమ

భగవత్కథాశ్రవణాదికము. గర్గవసిష్ఠరోమాంచాదులు=సాత్త్వికభావములు. నిర్వేదాదులు=వ్యభిచారిభావములు. అంకురము=(ఆసక్తి) రతి=స్థాయీభావము=స్థిరమగుబీజము =రసాభివ్యక్తికవ్యవహితపూర్వవృత్తి. రసము=భక్తి=వృక్ష మూలభక్తుని యాపాదను స్తకమువ్యాపించువృత్తివిశేషము. ఇది శ్రద్ధారతులచే నావిర్భవించు. కాన భగవద్గుణశ్రవణాదులచేఁ జిత్తము కఱఁగినపుడు స్వస్థమగు భగవదాకారము హృదయమందుఁ జొచ్చి చిత్తమును భుమీభావముఁ (గట్టి) బొందించినను, నది సంస్కారరూపముగఁ జిత్తముండే స్థిరముగ నుండును. అదియే స్థాయీభావము, శ్రవణాదికమగు నుద్బోధకసామగ్రీసంబంధము కలిగినతోడనే యది బుద్ధికి స్ఫురించును. భాగవతధర్మశ్రద్ధారూపమగుబీజము సత్సంగపరిగుణశ్రవణాదికముతోఁ గూడినచో నంకురమగు రతి యను స్థాయీభావముగమాఱు. ఆరతి యాలంబనాదికముతోఁ గూడినచో భక్తియను రసరూపమభివ్యక్తిని బొంది సర్వకాలసర్వావస్థలలోను భాగవతులందు స్థిరముగనుండు. శ్రీకృష్ణచైతన్యులశిష్యులగు శ్రీరూపగోస్వామి విశదముగను జ్వలనీలమణిలో దీనిని వివరించిరి.

" భవాపవర్గోభ్రమతో యదాభవే
జ్జనస్యతర్హ్యచ్యుతసత్సమాగమః,

సత్సంగమోయద్భితదైనసక్తౌ
పరాపరశేత్వయి జాయతే రతిః." (10-51-52).

సత్సంగమునులన భగవంతునియందుఁ బ్రేమ రూపమయిన యంకురమును రతి, దానివలనఁ బ్రేమముగ సంసారిబంధమోక్షము, గలుగునని ముచుకుందుఁడు శ్రీకృష్ణులనుస్తుతించెను. కుంతీదేవి యిట్లు స్తుతించెఁ:—

ఓ కృష్ణా, మీవిషయ మగుంతి యన్యవిషయమిశ్ర ముగాక యొకమాఱు గలిగినను నంగసముద్భవమునఁ గవిచ్ఛిన్నముగఁ బ్రవహించుచు బ్రహ్మాంతి మీమాయం దవిచ్ఛిన్న మగుభక్తిరసముగ సంసిద్ధిఁబొందును. కాన సత్పుణ్యాపసత్కర్మాచరణముచే నేనోకమందు జన్మించి యేయన్నొందిని సంచరించుచున్నను, మాఁచేఁ జేయఁబడిన శుభకర్మములచేతను, సత్పాత్రదానములచేతను, మీ కీర్త్యమానమైన శ్రీకృష్ణునియందు రతి గలిగియుండవలయు ననివారిభక్తులు ప్రార్థించిరి. (1-8-43వచ.) ఈ యయిదవభూమికయే భక్తిస్వరూపము. ఇతర మగు నాఱుమొదలు ఱవ భూమికలు భక్తియొక్క పరిపాకవిశేషములగు ఫలరూపములు.

౬. స్వేహపాధిగమ స్తుతిః=భగవంతునియందుఁ గల ప్రేమాంకుర మగు రతివలన స్థూలసూక్ష్మ దేహముల

కంటె వ్యతిరిక్తస్వభావుఁ డగుజీవుని స్వభావము వనుభవించుట యనునాఱవభూమిక యుపయించును. దేహేంద్రియాదివిక్షేపముచే వివిక్తాత్మస్వరూప మనుభవారూఢము గానిచో, భగవద్విషయ మగురతి నిర్వాహకము కాదు. జీవతత్త్వము కపిలుఁడు తల్లి కిట్లుబోధించెను.—హృదయగ్రంథిభేదనం బై నిస్త్రైగుణ్య మొనరించు నాత్మవర్శనరూపం బగు జ్ఞానంబును వత్తిర్వజ్ఞానంబున నుపయించుఁగావున దాని నీకుఁ దేటపఱిచెద వినుము. ప్రకృత్యప్రకాశుఁడు, జన్మాదిరహితుఁడు ప్రకృతికిఁ బరుఁడై నయసంగుఁడు నిర్గుణుఁడు, జ్ఞానవిషయుత్వేజ్ఞానాధారత్వములను స్వయంజ్యోతివిశ్వప్రకాశకుండనగు నాత్మ పురుషుఁ డనంబఱఁ. ఆతండు దేహాద్యుపాధిసహకారిముఁ గర్మ్మము లగు జన్మమరణాదుల బొందువట్లు స్వప్నముసం వత్తిర్విషయములుఁ బోలె మిథ్యోపలంభముఁ దోఁపఁ జేయుచు నస్తుగతిం బరికింప జన్మమరణాదులం బొందఁడు. అప్రపురుషుఁడు సూత్మ్రము గుణమయము విష్ణుశక్తియు నగుమాయను లీలావశమున యాదృచ్ఛికభగవత్సంకల్పమునఁ బడిసిన దాని గుణసంసర్గమున సమానరూప విచిత్రప్రజాసృష్టి సేయుదానిం బొంది యాత్మజ్ఞానము నావరించు దాని తగులంబునఁ దన్ను మఱచి ప్రకృత్యధ్యాసమునం జేసి ప్రకృతిగుణ

క్రియమాణకర్మములం దాను కర్తయని తలంచు. అట్టి తలంపే యకర్తయు స్వతంత్రుండును సాక్షియు సుఖాత్ముండు నగు నాత్మునకు సంసారమును బంధమును దత్కృతపరితాపత్రయంబు నయ్యెడు (3-26-24). మఱియు, జీవుండు, ఆత్ముండు, నిత్యుండు, నాశరహితుండు, శుద్ధుండు, ఏకము, హృత్క్షేత్రజ్ఞుండు, ఆశ్రయుండు, అవికారి, పృకృస్వరూపుండు, జ్ఞానస్వరూపుండు, వ్యాపకుండు, బహిరంతరినవావృతుండు. ఈ గుణలక్షణములు గలవాడు జీవుఁ డని తెలిసి, దేహాదులందు (సహంకారమమకారములు) నేను నావి యనుభావములు లేకుండ నుండుము. ఇట్లు శుద్ధస్వరూపమగు జీవస్వభావమును భావమునకుఁ దెచ్చినచో సదియే 'తత్పదలక్ష్యార్థ' ముగాఁ బ్రభేదమును జ్ఞాన మంతరింపఁజేయును. ఈ తత్పదంబదార్థశోధనము బ్రహ్మసూత్రసారములోఁ జేయుటచే నిక్కడ వివరించినాను. భాగవతవరేణ్యులందు శుకాచార్యులు రాజున కీయర్థ మిట్లు సెలవిచ్చిరి:—సకల జీవులకు నాత్మస్వరూపుఁడగు శ్రీకృష్ణుఁడు జగదుపకారము కొఱకు జీవునివలెఁ దనమాయచే బ్రకాశించుచున్నాఁడు (10-14-55). ఇట్టి జీవపరాభిన్నజ్ఞానము భక్తి గలిగినమీఁదఁ గలుగునని సూతు లిట్లు చెప్పిరి:— భగవంతుఁడగు వాసుదేవునియందుఁగలభక్తి జీవబ్రహ్మభేదజ్ఞానమును నిరవధిందు విరక్తియు శీఘ్రము గలిగించును"

సకలశ్రేయస్సునకు హేతు వగుభక్తిని విడిచి కేవలము తత్త్వజ్ఞానముకొఱకు యత్నించువారికిఁ బ్రయాసమును దంచెడువారివలె శ్రమమాత్రము మిగులును. (10-14-4.) మఱియు, శ్రవణాదినాధనభక్తి విస్తరించినకొలఁది యాత్మ తత్వ మనుభవమునకు వచ్చును. (11-11-26) ఇట్టి శుద్ధతత్వంపదార్థజ్ఞానానంతర మన్యమందు విరక్తి పుట్టిన పరమాత్మయందుఁ బ్రేమ భక్తి యుత్పత్తియించు.

2. ప్రేమవృద్ధిఃపరానందే = ఇదియే పరమానంద స్వరూపుఁడగు పరమాత్మయందుఁ బ్రేమవృద్ధియను నేడవ భూమిక. ప్రహ్లాదప్రసన్నవృందారకుఁడు ముఖ్యదృష్టాంతము.- ' ఆటలాడుబాలుఁడయ్యుఁ గ్రీష్మానాధసంభ్రమం బెగడి కృష్ణగ్రహగృహీతాస్మన్నిషేధనివ్యగ్రమతియై చిత్తములోనే జడుని వడువున నీడగం బట్టినవాఁ డాతఁడు దా నెఱుంగఁడు. కూర్చుండినెడను, దిరుగునెడను, భుజించునెడను, శయనించునెడను, స్నానముసేయునెడను, బలుకునెడను గోవింద తాదాత్మ్యముం బొందినకతనఁ దనచేసినయాసనపర్యటనాదులఁ దా ననుసంధింపఁడు. నైకుంఠచింతామణిశ్రేణి నుండై యొక్కచో రోవనంబొనర్చు. తచ్చింతాహ్లాదమున నొక్కచో నవ్వు. ఒక్కచోఁ బాడు. తద్భావభావనాయుక్తుండై తన్మయుండై యొక్కచో నాహారి ననుకరించు.

ఎలుంగెత్తి యొక్కచోఁ బలుకు. సిగ్గువిడిచి యొక్కచో నృత్యంబు సేయు. తద్భావాపత్తి నిర్వృతుండై యొక్కచోఁ బులకితాంగుఁడై ప్రేమస్థిరత్వమునం బొడమిన యానందబాష్పములు గన్నుఁ గవం గ్రమ్మదేరి మిన్నకుండు. నిట్టూర్పు నిగుడ్చుచు మాటిమాటి కోపన్నగశాయి, యోపనుజభంజన, యోజగదీశ, యోమహాపన్న శరణ్య, యోహరీ, జగత్పతీ, నారాయణా, యని లజ్జలేక యఱచును. విశేషభక్తిచే గగ్గానుళయుము చిత్తము దున్న రజస్తమోరూపమగు మలంబును సంసారబంధము నశించి, బ్రహ్మానుభము గలుగుఁ గాన మాకయమునందు శ్రీహరిని నిరంతరము భజింపు మని ద్రౌప్యబాలకులలోఁ బ్రహ్లాదుఁడు చెప్పెను. (7-4-37 అ). ఇట్లివళి పుట్టువఱకే భక్తిసాధనములు పలుమా ఱభ్యసింపవలయు. ఈ ప్రేమసాధ్యభక్తి. దీనికి సాధనము లగుశ్రవణాదుల నిది వఱకు వివరించితిమి. వానినిఁ బ్రయత్నపూర్వకముగ ననుష్ఠింపవలయు.

ఇవిగాక మఱి యేమిసాధనములు కలవని చాందోగ్యోపనిషత్తునకు వాక్యమనువ్యాఖ్యానముఁ జేసిన బ్రహ్మానంది యనునువారి చెప్పెను. ఆవాక్యమునకు భాష్యముఁ జేసిన శ్రీమదాచార్య లీతీరున భక్తిసాధనములను వివరించిరి. వాక్యము—"తల్లబ్ధ్వి వేకవి మోక్ష

భ్యాసక్రియాకల్యాణానవసాదానుద్ధర్షభ్య స్సంభవా న్నిర్వచనాచ్చ." ౧. వివేకము, ౨. విమోకము, 3. అభ్యాసము, ౪. క్రియ, ౫. కల్యాణము, ౬. అనవసాదము, ౭. అనుద్ధర్షము. ఈసాధనసప్తకమువలన నాధ్యాత్మికలభించును. వీనియొక్క సాధనత్వము, శ్రుతిస్మృతులందుఁ జెప్పఁబడిన దని వాక్యమున కర్థము.

(౧.) ద్రవిడాచార్యులిట్లీ వాక్యమునకు భావ్యముఁ గావించిరి:— వాక్యం:— "జాత్యాశ్రయనిమిత్తాదుష్టాదన్నాద్యాశుద్ధిః = మూఁడువిధములగు నన్నములను బరిత్యజించి శాస్త్రోక్తమై నిర్దుష్టమగు నన్నమును దినుచు దేహము శుద్ధిఁబఱుచు కొనుట వివేకమనఁబడు. ఉల్లిగ్రక్క మొదలగు నన్నము, జాతిచే దుష్టమగు నన్నము. చోరపతితాదులచే నియ్యఁబడిన ద్రవ్యమాశ్రయదుష్టమయిన యన్నము. కేశకీటాదిమిశ్రమయిన యన్నము నిమిత్తదుష్టమైన యన్నము. ఈమూఁటిని విడువవలయు. ఏఁయన:—ఆహారశుద్ధౌసత్వశుద్ధిః సత్వశుద్ధా ధ్రువాస్మృతిః = ఆహారములో దోషము లేని చోఁ జిత్తము శుద్ధమగు, చిత్తము శుద్ధమైనచోనిశ్చలమగుభక్తి కలుగునని శ్రుతి నుడివుచున్నది. కాన నాహారశుద్ధి భక్తికి మొదటి యుపాయము. కాని మనదేశమందంతటను, వూటకూళ్లతింట్లు, ఉల్లిపాయ, పకోడీలు,

వులునులు, లోనగునవి వ్యాపించినవి. అవి బహుశోచనీయములు.

(౨.) కామములయందు (పుత్రభార్యాస్నేహాదినవవ్యాదులందు)సభినివేశము లేకపోవుట విమోక్ష మనఁబడు. ఇందులకుఁ బ్రమాణమిగాశ్రుతిః— "సర్వం ఖల్విదం బ్రహ్మతజ్జలా నీతిశాంత ఉపాసీత"=ఈ ప్రపంచ మంతయు బ్రహ్మమువలనఁబుట్టి, పెరిగి, చచ్చుటవలన, జగత్తు బ్రహ్మాత్మకమఁయినందునఁ బ్రపంచగతసర్వపదార్థములందు రాగద్వేషములు లేక బ్రహ్మము నుపాసింపవలయు. ఈశ్రుతి రాగద్వేషరాహిత్యా మనుశాంతి, భక్తికి సాధన మని తెలియఁజేయు చున్నది.

(3.) భక్తికి నాలంబమైన భగవత్స్వరూపమును సర్వకాలములందుఁ జింతింపుట, అభ్యాస మనఁబడు.

శ్లో. యం యంవాపిస్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తం తమేవైతికౌంతేయ సదాతద్భావభావితః. (గీ-౮-౬)

ఏపదార్థములను జింతించుచు శరీరమును విడుచునో చింతింపఁబడిన యాపదార్థములనే పొందును. కావున సర్వకాల సర్వావస్థలయందును భక్తినిష్ఠుఁడు భగవత్స్వరూపమునే చింతించువాఁడు కావలయు. ఈశ్లోకములోను, నితరశ్లోకములోను, సర్వదా చింతనమను, భగవ

ద్ధ్యాసము భక్తిసాధన మని భగవంతు లజ్ఞనున కుపదే శించిరి.

(౪.) భక్తికొలఁది నిత్యాదికర్మములు నాచరించుటయే క్రియ యనఁబడు. శ్రు॥ క్రియావా నేష బ్రహ్మవిదాం వరిష్ఠః=నిత్యాదికర్మనిష్ఠుఁడు బ్రహ్మవేత్తలలో నుత్తముఁడు. బ్రహ్మజ్ఞాన మనునాధ్యభక్తికి నిష్కామకర్మాచరణము సాధనమని శ్రుతి సూచించుచున్నది.

(౫.) సత్యము, ఋజుభావము, దమము, దానము, అహింస, వ్యర్థచింతనముచేయకపోవుట, యను నాఱు కల్యాణములనఁబడు = శ్రు॥ సత్యేన లభ్య స్తేషా మేవైష ఆత్మా బ్రహ్మలోకః = ఏష స్తమోగుణరహిత మగు బ్రహ్మలోకము బ్రహ్మనిష్ఠులకు సత్యముచేతనే పొందఁదగినది. ఇచట సత్యము దయాదమాదుల కుపలక్షణము. దీనివలన సత్యదానాదులు భక్తికి సాధనములని శ్రుతి సూచించుచున్నది.

(౬.) దేశకాలనిమిత్తములచే దేహాదులకు శోకహేతువులు ప్రాప్తించినపుడు మనస్సునందు దైన్యము లేకుండుట,అనవసాద మనఁబడు. శ్రు॥ నాయమాత్మా బలహీనేన లభ్యః=ఈపరమాత్మ మనోబలము లేనివానిచే పొందఁబడఁడు. ఈశ్రుతి దైన్యాభావరూప మైనమనోబలము భక్తికి సాధన మని చెప్పుచున్నది.

(2.) దేశకాలాదులు యానుకూల్యముచే బుద్ధ్యాదిహార్ష హేతువులు సంభవించినను మనస్సు, ఉత్కట హార్షమును బొందక యుండుట, అనుద్ధర్షమనఁబడు. శ్రీ. శాంతోదాంత ఉపరత స్థితిక్షమ: సమాహిత శ్శ్రద్ధావిత్తో భూత్వా ఆత్మన్యేవాత్మానం పశ్యేత్=శమాదివల్ల సంపత్తి గలిగి పరమాత్మను దర్శించవలయును. ఆత్మదర్శనమను సాధ్యభక్తికి శాంతిదాంత్యాదులు, మనస్సునొక్కయతిసంధాపాభావము, సాధనములనియూహ్యతి నూదించుచున్నది. శ్రవణాది నవవిధభక్తిసాధనములలో నెద్దియనుష్ఠించినను దానిచే నీపిపేక్షాదిసాధనసప్తకముగూడ నాచరింపఁబడలయు. లేనిచో సాధ్యభక్తి పుట్టనేరదు. "సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్, శమదమాద్యుపేతస్స్యాత్తథాపితుతద్విధేః" అను బ్రహ్మసూత్రములు వర్ణాశ్రమధర్మాచరణముకంటె శమదమాదులు భక్తిపరిపాకము గోరిన వారికి నవశ్యకర్తవ్యములని నొక్కి చెప్పుచున్నవి. భగవంతులు గూడ నుద్ధవున కిట్లే సెలవిచ్చిరి (భా.11-19-6-12). ఆయుపదేశమును విష్ణుభక్తివివేకములో వివరించితి. కాన భగవంతునందు సప్తమభూమికయగుప్రేమ వృద్ధి (ప్రేమ వృద్ధిఃపరాసంజ్ఞే) కలుగుటకు పూర్వోక్తములగు నారు సాధనము లవశ్య మనుష్ఠింపవలయు. తర్వాత నాలుగు (4-7) భూమికలప్రయత్నంబున సిద్ధించును.

(౮.) 'తస్యాధస్కరణంతతః'=ప్రేమాస్పదమగు భగవంతునియొక్క స్వరూపసాక్షాత్కారము భగవంతునియందు భక్తునకుఁగల ప్రేమాతిశయమగు నేడన భూమికవలనఁ గలుగును గాన నట్టి భగవద్రూప సాక్షాత్కారమే ౮-వభూమిక. కపిలుఁ డీ తీరునఁ దల్లి కీభూమికను వర్ణించెను:— నాభక్తు లనోన్యము నాచరిత్రముల నాదరముతో సేవించుచు, బ్రహ్మైక్యమనుకైవల్యమును గూడ నపేక్షింపక, నాపాదసేవయందు సదా కోరికలగల వారుగ నుందురు. అతినుందరములు, భక్తాభీష్టప్రదానసమర్థములు, ప్రసాదసూచకములు, నగు నాయొక్క శ్రీనారసింహవామనరామకృష్ణాదిరూపముల నెప్పుడుఁ జూచుచు, నాజన్మకర్మరూపాది ప్రతిపాదకవాక్యములను నుడువుచుందురు. పూర్ణచంద్రునివంటి ముఖములు, పుండరీకములవంటి నేత్రములు, స్మితకటాక్షములు, సకలసుందరసన్నివేశయుక్తానయవములు, గంభీరవిలాసములు, రమ్యవచనములు, గలపూర్వోక్తరూపములచే నాకర్షింపఁబడిన చిత్తేంద్రియములు గల నాభక్తులు ముక్తిని గోరకున్నను వారిభక్తియే ముక్తిని గలుగఁజేయు. (3-25-34&c.)

(౯.) భగవద్ధర్మనిష్ఠాతః = భగవత్ప్రేమవృద్ధిచే భాగవతధర్మము లయిన శ్రవణకీర్తనాదులం దత్యంతాభి

నివేశము కలుగును. ఇది ప్రేమవృద్ధిఫలసూచకము గా వ భూమిక. దీనికి భగవద్దర్శనిష్ఠయని పేరు. అయితే భగవద్ద ర్శనిష్ఠ 3-వ భూమికగ నెందులకుఁ జెప్పఁబడినది యన నది ప్రయత్నముతో సాధింపఁదగినది గాన సాధనకోటి లోఁ జేర్పఁబడినది. ఈనవమభూమిక యగు భగవద్ధర్శ నిష్ఠ యప్రయత్నముగ సిద్ధించుఁ గాన ఫలకోటిలోఁ జేర్పఁ బడినది. దీనికి దృష్టాంతములు పెక్కులు గలవు. విష్ణుపురా ణములో భరతుని చరిత్ర మిట్లు నిర్ణింపఁబడినది (2-13-7 &):—నాలగ్రామక్షేత్రమందు భరతమహారాజు గుణవం తులలో నుత్తముఁడై, భగవంతుని ధ్యానించుచు, నహింస మొదలగు యమాదులను సేవించుచు, బుద్ధీంద్రియములను లెస్సబఱించుచుఁ జిరకాల ముండెను; కృష్ణ, విష్ణో, వ్యాపీ కేశ, లోకగు పేర్లను జెప్పుచుండెను. స్వప్నమందుఁగూడ భగవన్నామోచ్చారణము చేసెను. భగవన్నామములను వానియర్థములను దప్ప యితరమును జింతింపలేదు. సర సంగపరిత్యాగముచేసి భగవత్పూజార్థము గావలసిన కుశ్వ పుష్పాదికము సంపాదనముఁ జేసెను. భాగవతమందు నంబ రీష చరిత్రమిట్లే నిర్ణింపఁబడెను (9-4-18). అంబరీషమహా రాజు సప్తద్వీపము లేలుచు, నసదృశ మగు గజాంతైశ్వర్య మును బొందియు, సకలము స్వప్నతుల్యముగ భావించెను, భగవంతునందును భాగవతులందును బరమభక్తి గలిగి

యుండి దానిచే జగత్తంతయు నసారమని తలంచెను. మఱి యు నతఁడు కృష్ణపాదారవిందములందు మనస్సును, భగవద్గుణకీర్తనమందు వాక్కును, దేవాలయముల మార్జనమందు హస్తములను, హరికథాశ్రవణమందుఁ జెవులను, భగవంతుని యర్చామూర్తులను విమానములనుఁ జూచుటయందు నేత్రములను, భాగవతుల శరీరస్పర్శమందు శరీరమును, భగవత్పాదారవింద సౌగంధ్యము గలతులసీదళముల నాఘ్రాణించుటయందు నాసికమును, భగవన్నివేదితాన్నమందు జిహ్వానుదేవాలయాత్రలందుఁ బాదములను, భగవత్పాదాభినందనమందు శిరస్సును, నుపయోగపఱచెను. ఈకృత్యములన్నియు భగవత్పక్షులయెడఁ గూడఁ జేసెను. భగవదర్పితమగు స్రక్చందనప్రసాదాది స్వీకారము భగవద్దాస్య నిమిత్తముగాఁ జేసెను. ఈవిధముగ సకలకర్మములను భగవద్విషయముగాఁ జేయుచు హరి సర్వాత్ముఁడని భావించుచు భాగవతులగు విప్రులాజ్ఞతో రాజ్యమేలెను (9-4-18). ప్రాయోపవిష్టుండగు పరీక్షిత్తు మునులకిట్లనెను:— నేను సంసారమునవిరక్తిఁ జెంది యీశ్వరుని యెడఁ జిత్తంబు నిలిపి శరణుసొచ్చితి, మీరు గంగాదేవియుఁ బ్రసన్నచిత్తమునొసఁగవలయు. విప్రశాపప్రేరితుండై తక్షకుండు నన్నులెస్సకఱచుఁగాక. శ్రీకృష్ణదేవుని కథలఁ గీర్తింపుఁడు

ఇంక నేయేజన్మం బెత్తినను నాకవుడెల్లఁ దప్పక భగవద్భక్తియు భాగవతసాంగత్యమును సర్వలోకమందు మైత్రియు, నిండు. మీకు నమస్కారము. ఇట్లు శ్రీకృష్ణుని మాలాకారుఁడు వేఁడెను. ఉద్ధవుఁ డీతఁడన శ్రీకృష్ణునితో యాదవుల ధర్మాచరణము మనవి చేసెను;— (11-6-౭0) "శయనాసనాటనస్థానస్నానక్రీడాశనాదుల నిన్నుఁ గొల్చు మే మట్టిప్రియుఁ డాత్మఁడు నగు నిన్నెట్లు విడుతుము. నీ వుపయోగించిన స్రక్చందనవస్త్రాలంకారముల ధరించి యెంగిలి గుడిచి నీకు దాసులమై నీమాయను జయింతుము. కర్మమార్గములం బరిభ్రమించు మేము నీవారితోఁ జెలిమి సేసియు నీకథలఁ గీర్తించియు దుస్తరంబైనతమం బతిక్రమించి జ్ఞానతపోనిష్ఠులగు సన్న్యాసులకుఁ బ్రాప్యంబగు పరబ్రహ్మంబుఁ బ్రాపింతుము." కాన మీచరిత్రలు నవమభూమిక యగు వారిధర్మనిష్ఠకుదాహరణంబులు.

(౧౦.) స్వస్మిన్ తద్గుణభావితా = భగవద్భక్తులందు భగవద్గుణములవంటి గుణము లెల్లపుడు గలిగి యుండుట దశమభూమిక. "యన్నాత్మతైస్సనుసిభూతియ" అని (11-6-19). భక్తులకు భగవంతుఁడు ప్రియుఁడు, నాత్మఁడును, సుతుఁడును, సఖుఁడును. గురువును, సుహృదుఁడును, నిష్టదైవమును, నగు నట్లు భక్తులు గూడ వారి భక్తులయెడ నాచ

రింపవలయు (3-25-38). శ్రీకృష్ణునికళ్యాణ గుణములలోఁ గొన్ని ముఖ్యగ్రంథ భూమికలోను భాగవతోత్తములగుణములు కొన్ని రెండవహరిభక్తి భూమికా వివరణములోను, నుదాహరింపఁ బడినవి. అట్టి వానిని వారి భక్తులు సంపాదింపవలయు. మఱియు, భగవద్గీతలో, స్థితప్రజ్ఞ, భగవద్భక్త, గుణాతీత, యనియు, నూతసంహితాదులలోఁ బ్రాహ్మణ, ఆచార్యశ్రీమా, యనియు, నర్ణింపఁబడిన భాగవతోత్తముల గుణములు భగవద్గుణములవంటివి గాన వానిని సంపాదింప సకలవిధముల యత్నింప నలయు నని శ్రీకృష్ణు లుద్ధవున కిట్లు సెలవిచ్చిరి. 'శ్రద్ధామృతకథాయాంమేమదనుకీర్తనంసుభద్రాలోక పావనీ, గాయన్ననుస్మరన్కర్మ జన్మచాభినయన్మదాశ్రయః' (11-11-22)=నాజన్మకర్మములను శ్రద్ధతో శ్రవణగానస్మరణములు చేయుచు నావలె నాచరింపవలయు. ప్రాచీనబర్హిసంగరహితుఁడై హరిభక్తిచేతనినోఁ సమత్వమును బొందెనని యున్నది (4-29-81). "విముక్తసంగోనుభజన్మకర్మతత్స్మరా మగాత్" అనఁగా:— భగవత్ప్రవర్తనవలె భక్తులుగూడఁ బ్రవర్తింపవలయు. ఈవిషయము బ్రహ్మసూత్ర సారాంతమందును, గం-గగ-వ స్కంధసారాంతములందును, వివరింపఁబడినది. ఇది సగుణముక్తిధర్మము. బృందావనమునందు శ్రీకృష్ణుఁ డంతర్ధానము కాఁగా గోపికలు వారియందలి గాఢానురాగముచే వెంబడించు వారిని

జూడనంచున వారిగమనము,చిఱునగవు, వీక్షణము, భాషణము లోను గాఁగలవానియందు వయ్యము పట్టినవానివలె భగవదావేశము గలవారై తామె కృష్ణుఁ డని భావించి కృష్ణచేష్టలను బలుతెఱంగుల నాచరించి తమ స్వరూపాదులను మఱచిరి. అంత భగవంతుఁడు ప్రత్యక్షమై వారిభక్త్యతిశయమునకచ్చెరువొందిరి. ఇది భగవంతుని గుణములలలో జగద్వ్యాపారమును గర్జించి యితర గుణములతో సమానము లగుగుణము లెల్లపుడు గలిగి యుండుట యను పదియవ భూమిక. ఈసగుణముక్తినే సాలోక్య సామిప్య సారూప్య సాయుజ్యములని వేదాంతులనుదురు. ఈదశావస్థలు సగుణభక్తుని భూమికలు.ఇఁక నిర్గుణభక్తుని చరమావస్థ వర్ణింపఁబడును.

(౧౧.) ప్రేమోత్థపరమావస్థా=భగవద్విషయమైన ప్రేమయొక్క పరమావధినిఁ బొందుట ౧౧-వ భూమిక. ఈ భూమికను బ్రవేశించిన భక్తులు ప్రాణపరిత్యాగపర్యంతము భగవద్విశ్లేషమును సహింపఁజాలక తుదకు బ్రహ్మైక్యమగు నద్వైతనిర్గుణము నొందుదురు. దీనికిఁ గూడ గోపికలే దృష్టాంతము (10-81-అ). వారు శ్రీకృష్ణదర్శనము లేనిక్షణము వెయ్యి యుగములుగఁ గడపిరి. వారి దర్శనము కలుగఁగనే గోపికలతిసంతోషము నొందిరి. "కృష్ణా, నీవు పగటియం దడవిలో సంచరించుచున్నపుడు

నిన్నుఁ జూడని యొకనిమిషము మాకొక కల్పమువలె నున్నది. రమ్యములయిన కుంతలములు గలముఖార విందమును రాత్రివేళనైన నిర్విఘ్నముగఁ జూడవలయు ననిన, బ్రహ్మదేవుఁడు మాకంన్లకు రెప్పలను సృజించి మాటిమాటికి నినుఁ జూచుటకు విఘ్నముఁ జేయుచున్నాఁడు గాన నతం డెంతమూర్ఖుఁ డని చెప్పనచ్చును" అనునవి గోపికల నర్మోక్తులు. కనుకనే నారదులు 'భగవద్విస్మరణే పరమవ్యాకులతా, యథా వ్రజగోపికానాం' అని గోపికలభక్తి యత్యుత్తమ మని సూత్రములలోఁ బ్రశంసించిరి. బృందావనమందు శ్రీకృష్ణవియోగమును సహింపలేక రాధ యిట్లనుచు విలపించెను:—

శ్లో॥ "యానన్నజీవిత మిదం బహిరేతి లోలం
తావద్విముచ్య రుమనుఙ్మిపథం ప్రయాహి
నోచేదజీవిత మిదం నవు రస్మదీయం
సోఢాసి సత్యమహహాంసతతే నసహ్యం."

అతిచంచల మగు నాప్రాణ మీశరీరమునుండి వెడలిపోకముందే నీవు వచ్చి నాకన్నుల కగపడవలయు. అట్లు గాక యిఁక నొకనిమిషమైన నాలస్యము చేసితివా నాప్రాణములు పోవును. కావున నీవు వచ్చి, అయ్యో. నావియోగమును సహించఁజాలక మృతిఁబొందె ననిజాలి

నొంది ప్రాణవిహీనమైన యీ (నా) శరీరమున నీబుజముల మీఁద నుంచుకొని మోయవలసినచ్చును. ఇది సత్యము. ద్వారకావాసులుగూడ శ్రీకృష్ణ వియోగమును సహింపలేమని యాక్రోశించిరి. మఱియు బృందావనమందు శ్రీకృష్ణమూర్తి వేణుగానముచే గోపికల నాకర్షించినపుడు వారు స్వజనుల నతిక్రమించి కృష్ణ సన్నిధానమునకుఁ బోవుచుండఁగఁ గొందఱు గోపికలు భర్తృదులచే నిరోధింపఁబడి గృహములలో నుండి వెలుపలికి వచ్చుటకు వీలులేక కన్నులు మూసికొని సహింపశక్యముగాని కృష్ణవియోగజనితతీవ్రదుఃఖముతోఁ గృష్ణుని ధ్యానింప సంచితప్రారబ్ధపాపము లన్నియు నశింప ధ్యానముచేఁ గలిగిన కృష్ణాలింగసుఖానుభవముచే సంచితప్రారబ్ధ పుణ్యము లన్నియు నశింప జన్మహేతువు లగు పుణ్యపాపము లొక్కక్షణమందే పోఁగొట్టుకొని సశరీరులై ప్రకృతిని విడిచి శ్రీకృష్ణునితో నైక్యముఁ బొందిరి. మఱియు భగవంతులు గోపికల భక్తివ్యతిరేకమునఁ దనతోనైక్యమునొందినట్లుద్ధవునకుఁ దెలిపిచ్చిరి:-"తానా విదర్భమయ్యనుమంగబర్హధియస్స్వమాత్మానమధ స్తథేవం, యథానమాధ్వో మునయోబ్ధితోయే నద్యఃప్రవిష్టా ఇవ నామరూపే. (భా-11-12-12)=ఆబృందావనక్రీడలో నా

పైమతి నెలకొల్పి యహంకారాస్పదంబైన యాత్మదేహ
మును మమతాస్పదపతిపుత్రాదుల నీలోకంబు నాలోకం
బునుం దెలియక సమాధినిష్ఠులైన మును లట్లు నామ
రూపముల నెఱుంగక యబ్ధిజలంబులందు నదులవలె
నాలో గోపికలు చొచ్చిరి.''దీనివివరము దశమస్కంధసార
ముసఁజూడ నగు. కాన గోపికలభక్తి పరమావధి యగు
నేకాదశభూమికను బొందెను. ఇట్టి తీవ్రభక్తిగలవాఁ
కైవల్యము నపేక్షింపకయే దానిని బొందుదు రని శ్రీభాగ
వతసిద్ధాంతము. కనుకనే దేవతలు భారతవర్షములో జన్మ
మొందిన నరుల నిట్లు ప్రశంసించిరి:—

'సత్వందివికత్యర్థితమర్థితోనృణాం
నైవార్థదోయత్పునరర్థితాయతః,
స్వయం విధత్తే భజతా మనిచ్ఛతా
మిచ్ఛాపిధానం నిజపాదపల్లవం' (15-20-25) =

''హరినరులకుఁ గోరినయర్థ మిచ్చుఁగాని యడిగిన కార
ణంబున దాని నొక్కదానినే యొసంగు. మఱి పరమార్థ
మొసంగఁడు. సర్వకామ పరిపూరికంబైన తన పాదపల్లవ
మును నిష్కామత్వంబునఁ గొల్చువారికి సకలకామములం
బ్రసాదించు.అనఁగ ధర్మార్థ కామమోక్షముల నొసంగు.''
కాననే స్కాందమునలోని వేఙ్కటఖండములో 'భక్తి'

మోక్షమగు చరమపురుషార్థమని యీతీరున నిర్ణింపఁబడినది:—

"నిశ్చలాత్వంయిభక్తిర్యా
సైనముక్తిర్జనార్దన."

"నవరసమిళితం వా కేవలం వాపుమర్థం
పరమ మిహ ముకుందే భక్తియోగం వదంతి."

కాన బోధసాంకర్యరీతిని భక్తిముక్తులకు సామరస్యము చేయఁబగు.

———

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమ.

విష్ణుభక్తితత్త్వవివేకము.

అసత్కర్తనకాంతారపరిన్ర్తనపాంసులాం,
వాచం శౌరికథాలావగంగయైన పునీమహే.

౧౧.కర్మభక్తిజ్ఞానయోగవిభాగములు, వాని యధికారులు, వానిఫలము.

పోదములారా!

భగవంతులగు శ్రీకృష్ణులు, ౧ కర్మయోగము, ౨ జ్ఞానయోగము, మోక్షసాధనములుగ నర్జునున కుపదేశించినట్లు:—

'ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శ్రుణు,
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి.
నేహాభిక్రమనాశోస్తి ప్రత్యవాయో న విద్యతే,
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్.
వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునందన,
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోవ్యవసాయినాం.
యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః,
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః.
కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదాం,
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి.
భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసాం,
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే.
త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున,
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్.
యావానర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే,
తావాన్సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః.
కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతుర్భూర్మా తే సంగోస్త్వకర్మణి.
యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ,
సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే.
దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ,
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాస్ఫలహేతవః.
బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే,
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగస్కర్మసు కౌశలం.
కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః,
జన్మబంధవినిర్ముక్తాస్పదం గచ్ఛంత్యనామయం.
యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి,
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ.
శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి.
అర్జున ఉవాచ
స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ,
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిం.
శ్రీభగవానువాచ
ప్రజహాతి యదా కామాన్సర్వాన్పార్థ మనోగతాన్,
ఆత్మన్యేవాత్మనా తుష్టస్స్థితప్రజ్ఞస్తదోచ్యతే.
దుఃఖేష్వనుద్విగ్నమనాస్సుఖేషు విగతస్పృహః,
వీతరాగభయక్రోధస్స్థితధీర్మునిరుచ్యతే.
యస్సర్వత్రానభిస్నేహస్తత్తత్ప్రాప్య శుభాశుభం,
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా.
యదా సంహరతే చాయం కూర్మోంగానీవ సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా.
విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః,
రసవర్జం రసోప్యస్య పరం దృష్ట్వా నివర్తతే.
యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః,
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః.
తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః,
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా.
ధ్యాయతో విషయాన్పుంసస్సంగస్తేషూపజాయతే,
సంగాత్సంజాయతే కామస్కామాత్క్రోధోభిజాయతే.
క్రోధాద్భవతి సంమోహస్సంమోహాత్స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి.
రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్,
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి.
ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే,
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిపర్యవతిష్ఠతే.
నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా,
న చాభావయతశ్శాంతిరశాంతస్య కుతస్సుఖం.
ఇంద్రియాణాం హి చరతాం యన్మనోనువిధీయతే,
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి.
తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా.
యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః.
ఆపూర్యమాణమచలప్రతిష్ఠం సముద్రమాపస్ప్రవిశంతి యద్వత్,
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే స శాంతిమాప్నోతి న కామకామీ.
విహాయ కామాన్యస్సర్వాన్పుమాంశ్చరతి నిస్పృహః,
నిర్మమో నిరహంకారస్స శాంతిమధిగచ్ఛతి.
ఏషా బ్రాహ్మీ స్థితిస్పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి,
స్థిత్వాస్యామంతకాలేపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి.'
(గీ.2-39-3-3)శ్లోకములవలన నగపడును. కాననే శ్రీశంకర మధ్వాచార్యులు భగవద్గీతలను గర్మజ్ఞానయోగములుగ విభజించిరి. (గీ. 18-66) చరమశ్లోకపత్రికలోఁగూడ సీశ్వర

శరణాగతి యగు తీవ్రభక్తి కర్మయోగనిష్ఠయొక్క పరమ రహస్యమని శంకరులు నుడివిరి; కాని శ్రీరామానుజానంద గిరివల్లభ శ్రీధరమధుసూదనసరస్వతి లోనగు నాచార్యులు మానవులచే నాచరింపఁదగిన మోక్షసాధనములు మూఁడని నుడివిరి:—అవి 1 కర్మయోగము, 2 జ్ఞానయోగము, 3 భక్తియోగము. భగవంతుఁడు లక్ష్మణునకు నుద్ధవునకు వీని నుపదేశించుటలో, సన్న్యాసయోగము కర్మయోగమునం దంతర్భూతముగ నెలవిచ్చిరి. భగవద్గీతలలో మొదటి యధ్యాయమంతయు రెండవదానిలో 10 శ్లోకములవఱకు సాధనసంపత్తిలో ముఖ్యమగు తీవ్రవైరాగ్యము చెప్పఁబడి నది. తదనంతరము శివ యధ్యాయము 38 వ శ్లోకమువఱకు భగవంతుఁడు కర్మయోగమును, బదవ నాఱవయధ్యాయాంతమువఱకు దానియంగముగ సన్న్యాసయోగమును, 2 మొదలు 6 వఱకు భక్తియోగమును, 13 మొదలు 18 వఱకు జ్ఞానయోగమును, 19 వ దానిలో సన్న్యాసయోగముల సంగ్రహమును, నక్షునునకు నెలవిచ్చిరి. భాగవతములోని 11 వ స్కంధములో 2 మొదలు 3 వ అధ్యాయము వఱకు వానినే వివరముతోను, భక్తిప్రాధాన్యముతోను, ఉద్ధవునకు శ్రీకృష్ణుఁడే యుపదేశించిరి.

" యోగాస్త్రయో మయా ప్రోక్తా
నృణాం శ్రేయోవిధిత్సయా,
జ్ఞానం కర్మ చ భక్తిశ్చ
నోపాయోఽన్యోఽస్తిమిశ్రస్య చిత్. (భా. 11-20-6)

=జ్ఞానకర్మభక్తియోగములు నరులకు మోక్షమును గలుగఁజేయుటకు నాచేఁ జెప్పఁబడినవి. వీనికంటె నితరోపాయములులేవు." కనుకనే పూర్వాచార్యులు భగవద్గీతలనుగూడి, కర్మభక్తిజ్ఞానయోగములుగ విభజించిరి. కర్మయోగమనఁ:—నిష్కామకర్మాచరణముగాని,నిషిద్ధకామ్యకర్మాచరణములుగావు. స్మృతిస్మృతులలోఁ జెప్పఁబడిన గర్భాధానాదిపోషణకర్మములు, పంచమహాయజ్ఞములు, సప్తపాకయజ్ఞములు,సప్తహవిర్యజ్ఞములు,సప్తసోమయాగములు—ఇవినన్నాశ్రమధర్మములు; ఇవి ఫలాభిలాషతోఁ జేయఁబడినచో సంసారహేతువు లగు ; నిష్కామముతో నీశ్వరార్పణబుద్ధితోఁ జేయఁబడినచో నివి చిత్తశుద్ధిని బ్రహ్మజ్ఞానేచ్ఛను బుట్టించును. ఈయలౌకికకర్మములు, లౌకికకర్మములను,బ్రహ్మజ్ఞానేచ్ఛను బుట్టించునట్లాచరించినచో నది కర్మయోగమగును. కానఁ భగవంతులు—

" తావత్కర్మాణికుర్వీత ననిర్విద్యేతయావతా,
మత్కథాశ్రవణాదౌవా శ్రద్ధాయావన్నజాయతే.
(భా. 11-20-9)

=ఇహపరలోకసుఖములందు వైరాగ్యము కలుగునటులుగాని, భగవత్కథాశ్రవణ కీర్తనాదులం దాసక్తికలుగునటులుగాని, కర్మయోగ మాచరింపవలయు"నని సెలవిచ్చిరి. నిష్కామకర్మయోగమును జేయువాఁడు సకామకర్మములను జేయనవసరము లేదు. నిష్కామ్యకర్మములను బాగుగా మానివేసి, యథాశక్తి సకామకర్మములను భగవదర్పణ పుర్వస్సరముగఁ జేయవలయు.

"నిర్విణ్ణానాం జ్ఞానయోగో న్యాసినా మిహ కర్మసు,
తేష్వనిర్విణ్ణచిత్తానాంకర్మయోగస్తుకామినాం.(భాగ-7).
=కర్మములయందును, వానిఫలములందును, దుఃఖబుద్ధితో నిర్వేదము నొందినసన్న్యాసులకు జ్ఞానయోగము,అట్టి నిర్వేదము లేక ఫలాపేక్షగలవారికిఁ గర్మయోగము" అనియు ;

"యదృచ్ఛయామత్కథాదౌజాతశ్రద్ధస్తుయఃపుమాన్,
ననిర్విణ్ణోనాతిసక్తో భక్తియోగోస్య సిద్ధిదః. (భాగ-3).
=కర్మఫలములందు వైరాగ్యమునొందకయు ఫలాత్యంతాసక్తిలేకయు యాదృచ్ఛికముగ (ఏదియో యొక భాగ్యమగు పుణ్యవశమున) మత్కథాదులపై శ్రద్ధగలుగువానికి భక్తియోగంబు నుచితంబు" అనియు సధికారివిభాగముం జెప్పిరి.

"స్వధర్మస్థోయజన్ యజ్ఞైరనాశీఃకామ(మాంస)ఉద్ధవ,
నయాతి స్వర్గనరకౌ యస్వన్యన్న సమాచరేత్.
అస్మిన్ లోకేవర్తమాన స్స్వధర్మస్థో నఘుశ్చిః,
జ్ఞానంవిశుద్ధమాప్నోతిమద్భక్తింవాయదృచ్ఛయా.
(డిటో-10), (డిటో-11)

=స్వధర్మస్థుఁడై ఫలముఁగోరక యజ్ఞములు నాచరించుచుఁ గామ్యప్రతిషిద్ధకర్మములు నొనర్పనివాఁడు స్వర్గమును నరకమును బొందఁడు. పాపరహితుఁడు శుచియయి యీ లోకములోనున్న స్వధర్మస్థుఁడు, విశుద్ధమయినజ్ఞానమును గాని లేక పుణ్యవిశేషమున భక్తినిగానిపొందు",అనినూడనుద్ధవునకు సెలవిచ్చిరి. కనుకనే యీకర్మ భక్తిజ్ఞాన యోగములకు మూఁడుపాయములు కడపటభాగమున నొక్కటియే యగు. ప్రతిభాగమునఁ బర్యవసానమున నీమార్గములలో నొండొంటికి భేదమించుకంతయుఁ గాన రాదు. కర్మయోగి భక్తిచే బరిపూర్ణుఁడై భగవదర్పణ ఫలపరిత్యాగములచే నహంకారమును నశింపఁజేయుటచేఁ బరిపూర్ణజ్ఞాని యగు. అట్లే జ్ఞానియు, భక్తుఁడును, గడపటఁ దక్కులక్షణములు గలవారగుదురు. భక్తి పరిపూర్ణమగునపుడు భక్తుని హృదయమందు జ్ఞానము తనంతటఁ దాను బ్రకాశించును. జ్ఞానికి భగవత్సాక్షాత్కారము కాఁగా హృదయమందు భక్తివికసింపక తీఱదు.

ప్రతిమార్గమందును జీవుడు కొంతవఱకుఁ బరిపక్వస్థితి నొంద మహాపురుషులు యనుగ్రహమున కవశ్యమగు కాలము రాఁగా నుత్తారకగురువు ప్రత్యక్షమై మోక్ష మార్గదర్శియై భక్తుని శిష్యునిగఁ బరిగ్రహించును. ఇట్లు చిత్తము శుద్ధమై యేకాగ్రత గలిగి నిర్గుణబ్రహ్మజ్ఞానము నకు యోగ్యతకలిగినపిమ్మట సద్గురువుచే నుపదేశింపఁబడిన వేదాంతవాక్యములచే సచ్చిదానందరూపమై, సకలభేద శూన్యమై, యఖండమైన చిన్మాత్ర బ్రహ్మస్వరూపమగు నారాయణుఁడు నే వనుష్ఠానము శిష్యునకుఁ గలుగు. ఇది సర్వావిద్యానివర్తకము, మహానందాత్మకము.

౨౭. భక్తిస్వరూపము.

కర్మయోగాచరణముచే సంప్రాప్త (కలుగని) చిత్తైర్మ ల్యుడైన మానవునకు విరక్త్యాది పూర్వముగఁ దత్త్వజ్ఞా నము గలుగు. ప్రాప్త(కలుగు) చిత్తైర్మల్యునకు భగవత్కథా శ్రవణాదికమందు రుచి గలిగి భగవద్భక్తి యుదయించు నని మధుసూదనసరస్వతి తలంపు. కర్మజ్ఞానభక్తుల భేద ములు, విశేషములు, మత్కృతబ్రహ్మసూత్ర సారమున వివ రింపఁ బడెను గాన, దానినిఁ జూడఁదగు. భక్తియనఁగ నీశ్వరునందుఁ బరమప్రీతి. 'భజసేవాయాం' అని వ్యుత్పత్తి. మఱియు—

" శ్రుతస్య భగవద్గుణాత్ ధారావాహికతాం గతా,
సర్వేశే మనసోవృత్తిః భక్తిరిత్యభిధీయతే.

=భగవద్గుణములను వినుటచేఁ జిత్తము ద్రవించును. అట్టిచిత్తము నవిచ్ఛిన్నముగా భగవదాకారమైనవృత్తి జనించును. అదియే భక్తియనఁబడు." చిత్తము తేజో ద్రవ్యమైనందున పిమ్మటనర్పిన శ్రవణములు గలుగఁగ నది ద్రవీభావమును బొందులకు యోగ్యమయియున్నది. అగ్ని సంయోగముచేఁ బూర్ణముగ ద్రవించిన లక్క యందు నింగిలీకపుచూర్ణమును జేర్చినచో నా చూర్ణ మాలక్కలో నోకీభవించి దానితోఁ గూడి గాఢ న్యానస్థను బొందినను, నాలక్కను దిరిగి ద్రవింపఁజేసి, యేనస్తువునందుఁ బూసినను, నాచూర్ణముగూడ నా వస్తువునందు స్ఫురించుచుండును. కొంచెముగ ద్రవించిన లక్క యందుఁ జేసినచిం లక్కతోఁ గూడి నన్యవస్తువు లందుఁ జేరినను, నావస్తువుల నంటుటను వ్యాపింపఁ జాలదు. అట్లే భగవద్గుణాదిశ్రవణముచేఁ బూర్ణముగ ద్రవించిన చిత్తమునందుఁ జేరిన భగవదాకారమా చిత్త మేవస్తువును గ్రహించినను, నావస్తువునందుఁ దా నెక్కువగ స్ఫురించుచుండును.

భక్తి సాధనసాధ్యములని రెండు తెఱంగులు. భగవంతునందుఁ బ్రీతిగలుటకు నాచరింపఁబడు సేవలను చొప్పునఁగ భాగవతాగ్రేసరుఁడు నవధాకరణము విధించె ను. ఆ తొమ్మిది విధములు సాధనభక్తి యనఁబడు. వీని వివరము పారిభక్తి భూమికలలోఁ జేయఁబడి. (అనుశీలు.) అని సాధ్యమును ప్రేమాభక్తికిని, విష్ణు పురాణము రెండును, మూఁడు నుపాయములు కాఁగీతలోని 13వ యధ్యాయములో ధ్యానాభ్యాసమును వేదాంతులు 'అనుసంధాన' మనుచుఁ జేశిరమనఁబడు— " మయిచానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ" (10-శ్లో). ఈ తాండవ, పురాణాంశ, ఉపాసకేశ్వర, సంయుక్తములగు భగవద్భక్తి సాధనాభ క్తి యని చెప్పఁబడినది. సాధనభక్తి సాధ్య (ప్రేమ)భక్తికి ముఖ్యోపాయ మని భాగవత 11-3-31వ శ్లోకములో నీతీరున నున్నది. 'స్మరంతఃస్మారయంతశ్చ మిథోఘాఘహరంహరిం, భక్త్యాసంజాతయాభక్త్యా బిభ్రత్యుత్పులకాంశినం. =పాపపుంజములను నశింపఁ జేయువాఁడు భగవంతుని దాము స్మరించుచును, నితరులను స్మరింపఁ జేయుచును నుండు (సాధన) భక్తిచేఁ గలిగిన (సాధ్య) భక్తిచే బులకాంకిత మైన శరీరమును భాగవతులు ధరింతురు.' ఈశ్లోక ములోని మొదటి 'భక్త్యా' శబ్దము సాధనభక్తిని, రెండవ 'భక్త్యా' శబ్దము సాధ్యభక్తిని బోధించుచున్నవి.

పూర్వోక్తము నవవిధభక్తులలోఁ జివరనున్న 'సఖ్యము, ఆత్మనివేదనము', అను రెండు, సాధనభక్తులే కాక సాధ్యభక్తులుగూడనగు. అమానిత్వాదిగుణములు (గీ.13-6, 18-51-55) గలవాఁడై భగవద్గుణశ్రవణాదిభక్తి ననుష్ఠించుచు, సకలప్రేమలను భగవంతునందే చేర్చి సకలబాహ్యవిషయములందు విముఖుఁడైయుండు నొకానొక మానవశ్రేష్ఠునకు, భగవత్స్వరూపగుణవైభవాది ప్రతిపాదకములుగు భాగవతాదిగ్రంథములను వినుటచే, జిజ్ఞాసము ద్రవీభావమును జెందును. అట్టి చిత్తవృత్తి యందు భగవదాకారమావిర్భవించి పరమానందరూపముగ సాక్షాత్కరించును. ఇదియే సాధ్యభక్తి. పూర్వపక్షము:—

ఈ సాధ్యభక్తి మోక్షముకంటె వేఱుకాదా? ఈ సాధ్యభక్తి మోక్షముకంటె విలక్షణమై సర్వోత్కృష్టమగు పురుషార్థమని కొందఱు పెద్దలతలంపు. వారి ప్రమాణవాక్యము లేమన:—

'న కించిత్సాధవో ధీరా భక్తాహ్యేకాంతినో మమ,
వాంఛంత్యపి మయోత్సన్నం కైవల్య మపునర్భవం.'
(భా. 11-20-34).

=నాయం దేకాంతభక్తి (ప్రేమభక్తి), గలసాధువులు పునర్జన్మములేని మోక్షమును నేనిచ్చినను గ్రహింపరు. ఈభక్తి మోక్షాంతర్భూతమని తలంచి ధర్మార్థికామమోక్షములు నాలుగే పురుషార్థము లని కొన్నిశాస్త్రములు చెప్పుచున్నవి గాని మోక్షముకంటె నధికమగు నైజన పురుషార్థము భక్తియని శ్రీ భాగవత భగవద్గీతాకార దాది భక్తిసూత్రములలో నున్నది:—

"యానిర్వృతస్తనుభృతాం తవపాదపద్మ
ధ్యానాద్భవజ్జనకథాశ్రవణేన వా స్యాత్,
నాబ్రహ్మణి స్వమహిమన్యపి నాథ మాభూత్
కిం స్వంతకాసిలులితాత్పతతాం విమానాత్."

(భా-1-8-10)

=ఓనాథమి, మీపాదారవిందములను ధ్యానింపుమటచే గాని మీభక్తుల కథలను వినుటచేగాని యేసుఖము గలు గునో యట్టిసుఖము శుద్ధబ్రహ్మసాక్షాత్కారస్థులయినవారికిఁ గూడఁ గలుగకపోవచో మృత్యువుచే నశింపఁబడు విమా నములవలన సధఃపతనము నొందువారికిఁగలుగునా?"

"యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా,
శ్రద్ధావాన్భజతేయోమాంసమే యుక్తతమోమతః."

(గీ. 6-47.)

జ్ఞానయోగి, కర్మయోగి, అభ్యాసయోగి, మొదలగు యోగులంగఱికంటె నాయందుఁ జిత్తము: జేర్చి శ్రద్ధతో నన్ను భజించువాఁడు సర్వయోగులలో శ్రేష్ఠుఁడని నా యభిప్రాయము" అని భగవంతులు సెలవిచ్చిరి. భక్తి నూత్నములలో భక్తి యుగాళ్వారునందుఁ బరమప్రేమ రూప మనియు, సమృతరూప మనియు, నారదులు నిర్వచించిరి.

దీనికి సమాధాన మేమన:— భగవత్స్వరూపమును విడువలేని ప్రేమ సాధ్యభక్తి యని నారదు లీతీరున సెల విచ్చిరి:— "తత్పరిత్యాఖిలాచారతాతద్విస్మరణే పరమవ్యా కుల తేతి". సాధనరూపమగు భక్తి సాధ్యభక్తికిని, దష్ట జ్ఞానమునకును,నితరవిషయములంబలి తివ్రవిరక్తికిని, నంత రంగసాధనము. సాధ్యభక్తికిని నిర్గుణజ్ఞానమునకు, నొక టియే ప్రయోజన మని కపిలుఁడు దేవహూతికిఁజెప్పె. సాధ్యభక్తిలో రహస్య మేమన:—ఉపాస్యోపాసకుల కే మాత్రము భేదము లేనస్మృతి సంతానము. దీనినే 'అనన్యభక్తి' యని భగవద్గీతలలోనన్నుఁదురు. దీనివేఱు 'జ్ఞాన లక్షణ' మని శంకరులును, 'జ్ఞానాఖ్య' మని యానందగిరు లును నామకరి.భక్తియును నుపాసనాశబ్దమును జ్ఞానమను వేఱ శబ్దములు పర్యాయపదములుగ శ్రుతులలోనున్నట్లు శంకరులు 'అవృత్తిరసకృదుపదేశాత్' (4-1-1) భాష్యములో వ్రాసిరి.నిర్గుణో పాసనానిర్గుణజ్ఞానములకు భేదము లేనట్లు భగవద్గీతా

శాంకరభాష్యమునందున స్పష్టపడఁగలదు. స్థితప్రజ్ఞుఁడు, భగవద్భక్తుఁడు, గుణాతీతుఁడు, జీవన్ముక్తుఁడు, బ్రాహ్మణుఁడు, అత్యాశ్రమి, అనుపదములు సమానార్థకము లని శంకర విద్యారణ్యులతలంపు, భక్తిలక్షణముల స్వరూపము:— విరాగము, విచారము, శౌచము, ఇంద్రియనిగ్రహము, దేవునియందుఁ బరమప్రీతి, మొదలగు గీతలలో 2-12-14 వ యధ్యాయములలోని స్పష్టముగుచుని కొంత అద్వైత తాత్పర్యములఁ దలంపు. జ్ఞానమునందున ముక్తిగలిగినను, భక్తికి ముక్తి యానుషంగికము. భక్తియే ముఖ్యమని వారియెన్నిక. వీని విశేషములు హరిభక్తిరసాయనమందును, బ్రహ్మసూత్రసారమందును, జూడఁదగు.

ఆ. భగవద్భక్తిబ్రహ్మజ్ఞానవిశేషములు.

పూర్వపక్షము:— మఱియు బ్రహ్మజ్ఞానముకంటెను, భగవద్భక్తికిని, మహాంతరమైన యింకొకభేదము గలదు. బ్రహ్మమాత్రశాస్త్రము బ్రహ్మవిద్యను బోధించుచున్నది. భాగవతశాస్త్రము భగవద్భక్తిని బోధించుచున్నది. ఈ రెంటికి స్వరూపము, సాధనము, ఫలము, అధికారి, వేఱు వేఱుగాఁగలవు. (ఁ). ద్రవీభావమునొందిన చిత్తమునందు భగవదాకారస్ఫురణము భక్తిస్వరూపము. ద్రవీభావమునొందనిమనస్సునందు నద్వితీయబ్రహ్మస్వరూపస్ఫూర్తి

బ్రహ్మవిద్యాస్వరూపము. ౨. భగవద్గుణాదిమాహాత్మ్యప్రతిపాదకములయిన భాగవతాదిగ్రంథములయొక్క శ్రవణాదికము భక్తిసాధనము. వేదాంతమహావాక్యముల శ్రవణాదికము బ్రహ్మవిద్యాసాధనము. 3. భగవంతునందుఁ బ్రేమనృద్ధి నొందుట భక్తిఫలము. సర్వానర్థమూలమగు నజ్ఞానముయొక్క నివృత్తి బ్రహ్మవిద్యాఫలము. ౪. బ్రాహ్మణాదిసర్వజనులును, నితరభూతములును గూడ, భక్తియందధికారులు. సాధనచతుష్టయసంపన్నుఁడైన పరమహంస పరివ్రాజకుఁడే బ్రహ్మవిద్యయం దధికారి. కాన సాధ్య భక్తిబ్రహ్మవిద్యలకు విశేషభేదము గలదని శంకింపనగు.

దీనికి సమాధానమేమన:— ౧. ద్రవీభావముఁ బొందని మనస్సునందు నద్వితీయబ్రహ్మస్వరూపస్ఫూర్తి యగువిద్యాస్వరూపము గలుగదు. అద్రుతచిత్తుఁడగు నధికారి వేదాంతశ్రవణమననదిధ్యాసముచే ద్రుతచిత్తుఁడైనఁ గాని యట్టిస్ఫూర్తిగలుగ నేరదు. "అపిచ సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం" (3-2-24) అను బ్రహ్మసూత్రము ప్రమాణము. ౩. ద్విజులకు వేదాంతశ్రవణాదికమునఁబలన బ్రహ్మజ్ఞానముత్పన్నమయినను స్త్రీశూద్రద్విజబంధువులకది స్మృతీతిహాసపురాణములనఁబలన లభ్యమగు. 3. భగవత్ప్రేమస్వరూపమగు భక్తి బ్రహ్మజ్ఞానమువలె సర్వానర్థమూలమగు నజ్ఞానమును నశింపఁ జేయునని భగవంతులు— 'మామేవ యే

ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే' (గీ.7-14) శ్లోకములో సెలవిచ్చిరి. (ర) భక్త్యధికారులలో జ్ఞానాధికారియొక్కడై నుండనోపు. ఇతరభక్త్యధికారులుగూడ జ్ఞానప్రాప్త్యధికారము సంపాదింపనిది భగవత్ప్రాప్తినొందరు. నిర్గుణభక్తులకు, నిర్గుణజ్ఞానులకు, ధర్మములలో నీమత్తైన భేదములేనట్లు స్థితప్రజ్ఞ భగవద్భక్తగుణాతీతలక్షణములవలన స్పష్టమగు. మఱియు, శ్రీశంకరప్రశిష్యులగుసర్వజ్ఞమునులు— 'శ్రవణాదికం శమదమాదిపరః, పరమాత్మనః పరమభాగవతః కుసు, తానతా పరమేన పదం పరమాత్మనస్త్వమవలోకయసి.' అని భగవద్భక్తి శమదమాదికమువలె బ్రహ్మజిజ్ఞాసాధికారి కావశ్యక మనియు, బ్రహ్మాత్మైక్యజ్ఞానము, భగవత్ప్రాప్తియు నేకమనియు, సంక్షేపశారీరకములో సెలవిచ్చిరి. మఱియు— " మూలలం దేవీసిద్ధయే విష్ణుభక్తి స్తాంచ శ్రద్ధానుప్రాసత్వకన్యా, కామాన్ముక్తః స్వత్ర ధర్మోవ్యభూచ్ఛేత్సిద్ధం మన్యే తద్వివేకస్యకృత్యం" అని భగవద్భక్తిజ్ఞానసాధనములలో ముఖ్యమని శ్రీకృష్ణమిశ్రులు ప్రబోధచంద్రోదయములోను, 'మోక్షసాధనసామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ' అని శంకరులు వివేకచూడామణిలోను, సెలవిచ్చిరి. కాన సూక్ష్మబుద్ధితో నాలోచించినచో శబ్దభేదమేగాని తత్త్వభేదము నిర్గుణభక్తినిర్గుణజ్ఞానముల కంతగలేదు. కాననే

భగవంతులు—'ప్రియోహిజ్ఞాని నోత్యర్థమహంసచమమ ప్రియఃి' (గీ-7-17) 'యే భజంతి తు మాం భక్త్యా మయితే తేషు చా ప్యహం' (గీ 9-29). అని నిర్గుణజ్ఞాని భక్తులను సమానులుగ నిర్ణయించిరి. (12 & 14 అధ్యాయములనుగూడఁ జూడ నగు). ఈవిషయమై శేబ్దకల్ప ద్రుమాదులగు బహుప్రమాణములను బ్రహ్మసూత్రసార విమర్శఖండములోఁ జూడనగు.

౮౯. భక్తిప్రభావము.

మఱియు, భగవద్భక్తి బ్రహ్మజ్ఞానముకంటె సాధనావస్థలో భిన్నమయినను సాధ్యావస్థలో స్వర్గాదులనలె వినాశిత్వాదిదోషములుగలదిగాదు. భక్తి సర్వదేశకాలావస్థలలో ననుభవింపఁదగిన సుఖస్వరూప మయినందున, నాభక్తి నిరతిశయపురుషార్థ మని చెప్పఁబడినది. ఈభక్తి నిష్ఠఁ డెప్పటికిని సంసారమును బొందఁడనుటకుఁ బ్రమాణములు పెక్కులు గలవు. వానిలో నొకటి నుదాహరించెదను:—

" నసై జనోజాతు కథంచ నావ్రజేత్
ముకుందసేవ్యన్య వదంగ సంస్పృతిం,
స్మరన్ ముకుందాం ఘ్ర్యవగూహనం పునఃి
విహాతుమిచ్ఛేన్నరక గ్రహోజనఃి (భా1-5-19).

=భగవంతుని సేవించుజనుఁ డెప్పటికిని, నేవిధముగనైనను, సంసారమును బొందడు. భగవంతుని పాదములను స్మరించుచుం దత్సుఖము నాస్వాదించువానికి దానిని విడుచుటకును, మఱి యొకదానిని గ్రహించుటకును, నిచ్ఛగలుగదు." ఈశ్లోకము భక్తునకుఁ దిరిగి సంసారము లేదని తెలియఁ జేయుచున్నది. సర్వసుఖములయందు వైరాగ్యముగలవాఁడుగదా ముముక్షువు. వాని నుద్దేశించిగదా శారీరకమీమాంసము ప్రవర్తించినది. భక్తిసుఖమునందు వైరాగ్యములేనిచో ముముక్షుత్వ మేలాగున లభించును? అను శంకకు సమాధాన మేమనఁగా:— భక్తిసుఖాస్వాదులైన వారినిగూర్చి శారీరకమీమాంసమారంభింపఁ బడలేదు. కాన భక్తిసుఖమందు వైరాగ్యము లేకపోవుట సమ్మతమే. భక్తులు గూడఁ దాము భజించునట్టి భగవత్స్వరూపమును నిర్ణయించుటకై శారీరకమీమాంసమును బ్రధమమం దాదరించిరి గదా. కాననే భగవంతులు— "మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతి మాశ్రితాః, భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయం." (గీ. 9-13) శ్లోకములో శాస్త్రోపదేశములచే భగవత్స్వరూపాదులను దెలసి పిదప భక్తిఁ జేసినచో నది నిశ్చలమయి మహాఫలదాయక మని సెలవిచ్చిరి. సగుణబ్రహ్మోపాసనరూపమగు ననన్యభక్తి యిట్లు స్తుతింపఁబడెను:—

'ఆత్మారామాశ్చమునయః నిర్గ్రంథా అప్యురుక్రమే,
కుర్వంత్యహైతుకీం భక్తిం ఇత్థంభూతగుణోహరిః.'

(భా. 1-7-10).

=నిర్గుణబ్రహ్మస్వరూపనిష్ఠులయిన శ్రీ శుకాదిమహర్షులు గూడ సజ్ఞానగ్రంథిశూన్యులయినను, భగవంతునందు నిష్కారణమయినభక్తిని జేయుచున్నారు. కాన భగవంతునియొక్క రూప గుణాదులకు, నిర్గుణబ్రహ్మస్వరూపమునుండిగూడ వారిచిత్తముల నాకర్షించు సామర్థ్యము గలదు. "స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే" అని నిర్గుణబ్రహ్మోపాసనరూపమగు ననన్యభక్తిలక్షణము శంకరులు నిర్దేశించిరి. సగుణనిర్గుణబ్రహ్మజ్ఞానములవలె వాని యనన్య (సాధ్య)భక్తిగూడ ద్వివిధము. కావున భాగవతుల యనుగ్రహమునకుఁ బాత్రుఁడై భగవద్భక్తి సుఖమును బొందినవానికి సర్వసంశయములు నివర్తించును.

౯౦. భక్తిప్రకారములు.

భక్తిభేదములు, విశేషములు, భగవంతులగుణవిశేషములు, భాగవతులు, వారిశిష్యులయోగ్యతల ననుసరించి బహుప్రకారముల నెలవిచ్చిరి. నూతసంహితాధ్యాత్మరా

మాయణభగవద్గీతానారదపాంచరాత్రాదులలోఁబలు తెఱంగులఁ భక్తి విభజింపఁబడినది. ఆయాగ్రంథములవలన విశేషము లరయఁ గలఁగు. వారిందులు 'ఆర్తాద్వా గుణాద్వా' అని రెండువిధములుగ భక్తిని వివరించిరి. "ఆర్తాద్వా" అనఁగ భగవద్గీతలోని (7. అ-16) శ్లోకములో "చతుర్విధాభజంతే మాం జనాఃసుకృతినోర్జున, ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ." అని భగవంతుఁడగ్గురునకు నాలుగుతెఱంగులఁ భక్తి నుపదేశించిరి. ఆర్తుఁడు, జిజ్ఞాసువు, అర్థార్థి యగుముగ్గురు సకామభక్తులు. జ్ఞాని యగుముముక్షువు నిష్కామభక్తుఁడు. (1) శత్రువ్యాధ్యాదిపీడితుఁడై వానినివారణముకొఱకు భగవద్భక్తిఁ జేయువాఁడార్తభక్తుఁడు. తనయనుగూర్చి యజ్ఞముచేయక పోవుటచేఁ గుపితుఁడై యింద్రుఁడు వర్షింపఁగ దుఃఖించు గోకులములోని గొల్లలును, జరాసంధునిచే కారాగృహమున వేయఁబడిన రాజనివహమును, ద్యూతసభయందు వస్త్రాపహరణము చేయఁబడిన ద్రౌపదియు, మకరగ్రస్తమగు గజేంద్రమును, ఆర్తభక్తులు. "ఆర్తత్రాణపరాయణస్సభగవాన్ నారాయణోమేగతిః" అను నంత్యనియమముగల నూఱుశ్లోకములను జూడనగు.

ఆత్మజ్ఞానమును గోరి భక్తిచేయువాఁడు జిజ్ఞాసభక్తుఁడు. మైథిలు లగుజనకాదులు దేవులును, ముచికుందో

స్వరులును, జిజ్ఞాసభక్తులు. ఈలోకమందుఁగాని పరలోక మందుఁగాని లాభముఁగోరి భక్తిచేయువాఁ డార్తార్థియను భక్తుఁడు. ఇహలోకార్థార్థి, పరలోకార్థార్థి, యని రెండు తెగలభక్తులు. ఇహరాజ్యముకొఱకు నుత్తరవిభీషణులు శ్రీరామచంద్రులను సేవించిరి. పాలకొఱకు మహాదేవుని ఉపమన్యుఁడు సేవించెను. వీరు మొదటితెగవారు. ధ్రువుఁడు పరలోకమగు నుత్తమలోకప్రాప్తికి విష్ణువును సేవించెను. కాన రెండవతెగవాఁడు. వీరార్థార్థి భక్తులు. నిష్కామభక్తులే శ్రేయమును నీమ్ముగు భక్తులు విష్ణుమాయను దాఁటుదురు. కాని జిజ్ఞాసువు జ్ఞానమును సంపాదించి తద్ద్వారా మాయను దాఁటును. ఆర్తుఁడును, అర్థార్థియునుఁ దమతమ జిజ్ఞాసుజ్ఞానమునుబొంది వాని ద్వారా మాయాతరణమును జేయు. భగవతశ్శ్వపరోక్షజ్ఞానము గలవాఁడు నిష్కామభక్తుఁడగు జ్ఞాని. అతఁడు తత్త్వసాక్షాత్కారము మాత్రమును గోరు భక్తుఁడు. ప్రహ్లాద పృథ్వాదులు జ్ఞానభక్తులు. అస్తునుఁడు జిజ్ఞాసువని కాని జ్ఞాని యని కాని శంకింపవలదని 'భరతర్షభ' అని భగవంతుఁడతనిని బిలిచెను. అతఁడు ఉత్తమభక్తుఁడనియు, నరావతార మనియుఁ దాత్పర్యము. 'జ్ఞానీచ' అను వాక్యములోని 'చ' కారముచే 'ప్రేమ లేక సాధ్యభక్తుఁడు' గూడ జ్ఞానివంటివాఁడే యని తలఁపవలయు. ప్రేమ భక్తుఁడు

జ్ఞానివలె నిష్కామభక్తుఁడే. గోపికాస్థూరయుధిష్ఠిరాదులు ప్రేమభక్తులు. సనకాదినారదనిష్ఠకాదులు సిద్ధులగు జ్ఞాననంతులగుటచే బ్రహ్మానందోన్మత్తులవారు. కంస శిశుపాలాదులును భయద్వేషాదులచే భగవంతుని సంతసము చింతించియున్నను వారిరువురకు భక్తి లేదుగాన భక్తులుగారు. భగవత్సమ్యక్తియే భక్త్యాభాసము. దానిన్నిు శివానందలహరిలో శ్రీశంకరాచార్యులు వివరించిరి:- "అంకోలం నిజబీజసంతతి రయాన్యంకోలం నూచికా, వాధ్యేనైవ విభుం భజాస్మితిరుషాం సింధుస్సరిత్ప్రస్థితం, ప్రాప్నోతీహ యథాతథాపశుపతే పాదాబ్జయోర్భక్తయం, చేతోవృత్తిరుపేత్యతిష్ఠతి సదా సాభక్తిరిత్యుచ్యతే." దీనిని బట్టియుదహరించినట్టి భగవంతునందు భాగవతులకుఁ గలభక్తి క్రమముగ వృద్ధినొంది యుపాస్యోపాసకభేదములేని 'అనన్యభక్తి' రూపము నొందవలయునని తెలియనలయు. కదీనాగరసంగమములో నేటినీరు సముద్రపునీరు వేఱుఁబఱుపఁ వీలుచేసట్లు త్తమభక్తునిభక్తి 'అహమేవవిష్ణుఃి' = నేనే విష్ణువనియుండనలయు. ఇట్లు భగవంతులు తనయందు గోపికలు భక్తిచేసి రనియు, నిర్వికల్పకసమాధిలో నుత్తమజ్ఞానులు యనుభవమిట్టిదనియు, ముండకశ్రుత్యనురోధముగ నుద్ధవునకు సెలవిచ్చిరి:—

" తాస్తాఃక్షపాః ప్రేష్ఠతమేననీతా,నుయైవ బృందావ
నగోచరేణ, క్షణార్ధవద్యాః పునరంగతానాం, హీ
నామయాకల్పసమాబభూవుః. తానావిదన్ మయ్య
నుషంగబద్ధధియస్స్వమాత్మానమదస్థదేవం, య
థానయా ప్రాముహదూర్ణనాభో యేనదమ్యాః ప్రవిష్టా ఇవ
నామరూపే" (భా 11.12.11 & 12)

ప్రియతముండైన శ్రీకృష్ణుడు బృందావనంబున నుండు నెడ నాతో జిక్కిన గోపికలు క్షణార్ధముగా దోచినచో వారికి నాయెడ బాటుసం గల్పకోటికల్పంబులయ్యె. అప్పుడు నాపై మతినిలుకొల్పి యహంకారాస్పదంబైన యాత్మ దేహ మును మమకారాస్పదపతిపుత్రాదుల నీలోకంబు నాలోకం బునుండదలియక సమాధినిష్ఠులైన మునులట్లు నామరూప ములు నెఱుంగక యబ్ధిజలములందు నదులెట్లు లీనంబు నాలోఁ జొచ్చిరి. "అపిచసంరాధనే ప్రత్యక్షానుమానా భ్యాం" అను బ్రహ్మసూత్రము (3-2-24), "బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్మాం ప్రపద్యతే, వానుదేవ స్సర్వమితిసమహాత్మా సుదుర్లభః" అను గీతా 7 అ. 19 శ్లోకము. వానిభావ్యము కూడ నీయర్థమునే స్పష్టపఱచు చున్నవి.

మఱియు—'గుణాద్వా' అను నారదసూత్రప్రకా రము భగవంతుఁడగు కపిలదేవుఁడు తల్లియగు దేవహూ

లికి భక్తిప్రకారము లుపదేశించెను. భక్తి సగుణమని యు, నిర్గుణమనియు, రెండు తెఱంగులు. సగుణభక్తుడగు నుపాసకుడు తనకంటె నుపాస్యుడగు దేవత వేఱని యుపాసన చేయును. అట్టి భక్తి తామసరాజస సాత్త్విక రూపము లని మూఁడుప్రకారములు. తామసభక్తుడు, పరహింసకుఁగాని, దంభమునకుఁగాని, మాత్సర్యమునకుఁ గాని, దేనినిమిత్తమందుఁ భక్తిఁ జేసినచో నది మూఁడుప్రకా రములు. వానిలో నుత్తరోత్తరం బుత్తమంబు. రాజసభక్తుఁ డు, విషయములను గోరికాని, కీర్తినపేక్షించిగాని, ఐశ్వ ర్యముకొఱకుఁగాని దేవతావిగ్రహములందు భక్తిఁ జేసి నచో నది మూఁడుప్రకారములు. వానిలో నుత్తరోత్తరం బుత్తమంబు. సాత్త్వికభక్తుఁడు పాపకర్మపరిహారి యగు నని కాని, భగవదర్పణరూపముగఁగాని, యజ్ఞాదికర్మము వేదము చేయవలసినదని విధించుచున్నదఁగాని, అర్చాది విగ్రహములందు భేదమతితో భక్తిఁ జేసినచో నదియు మూఁడుప్రకారములు. వానిలో నుత్తరోత్తమం బుత్త మంబు. ఇట్లు గుణప్రయుక్తమయిన భక్తులగు మూఁటిని మూఁటిచే నెచ్చించినచో నవి తొమ్మిదిభేదములగు. వీనిని శ్రవణాదులగు నవవిధములతో మేళవముఁ జేసినచో భక్తి 9 × 9=81= ప్రకారము లగు. వీనికి నిర్గుణభక్తిఁ గలిపి నచో నవి 82 భేదము లగు. భగవద్గుణాదికము వినిన

మాత్రమునకే ఫలాపేక్షయు భేదధర్మమును, లేక, యెవని మనస్సు కఱుఁగ భగవంతునియందే లగ్నమయి, వాని యందే ప్రేమను బుట్టించి తెంపులేక నూనెధారవ లెను, సహజముగను, నుండునో యది నిర్గుణభక్తియన బడు. అట్టినిర్గుణభక్తునకు నాయుజ్యాదిముక్తి లిచ్చినను వానిని లెక్కపెట్టక భగవల్లీలయే చేయుచు,చానియందే యవిరతానందము నొందును. 'అర్థార్థీ, ఆర్తో, జిజ్ఞాసు' భక్తులు వరుసగ 'తామస, రాజస సాత్త్విక' గుణవిశిష్టులగు సకామభక్తులనుగానిలెక్క ప్రేమభక్తుడు నిర్గుణభక్తుడు నిర్గుణభక్తికి జ్ఞానయోగమునకు, నేకప్రయోజనమునిఁ కపిలుఁ డీతీరినిఁ జెప్పెఁ:—జ్ఞానయోగశ్చమన్నిష్ఠో నైర్గుణ్యో భక్తిలక్షణః । ద్వయోరప్యేకఫలతో భగవచ్ఛబ్ద లక్షణః । (భా॰3-32-32). 'భక్తికాండిల్యనూత్రాధ్యాత్మ రామాయణరామానుజభాష్యాదులలో బహువిధంబులుగ వర్ణింపఁబడినది. గ్రంథవిస్తరభీతిచే నవి యిందు వివరింపఁబడలేదు.

౧౧. భక్తికథాయనము.

భక్తిజ్ఞానములతారతమ్యము ప్రశ్నప్రతివచనరూపముగ బోధసారిము ననుసరించి వ్రాయఁబడును.గురువు.—సర్వశాస్త్రముల ముఖ్యతాత్పర్యమగు భక్తిరసాయన

మను భక్తిని గలుగఁజేయు నుపాయము చెప్పెదను. దేహముయొక్క సర్వవికారములుగు జన్మజరా వ్యాధిమర ణాదులకు మందగు లేమునంటిది భక్తి. ధర్మార్థకామ మోక్షములను జ్ఞానవైరాగ్యములను, అంతఃకరణశుద్ధిని, బుట్టించు సాధనములలో భక్తి ప్రధానము. ఎట్టిరాగ, లేక, ప్రేమరూపమగు చిత్తవృత్తిచే జీవుఁడు బ్రహ్మరూపమును బొందునో యట్టిదానికి భక్తి యని పేరు. సనకాదిమహా ఋషులు దానిని నాధించిరి. మోక్షసాధనము లగు నిత్యా నిత్యవస్తువివేకాదులున్నను, భక్తిలేనిచో నూకదంపుడులె వి నిష్ప్రయోజనములు. ఈ శ్వరుఁడు భక్తుఁలు నిత్యసాధన ములు లేకున్నను, ప్రేమముగ నిర్హేతుకముగ లాభక్తి వలననే గలుగును. శిష్యుఁడు:— జ్ఞానమువలన ముక్తి గలుగునని శ్రుతి చెప్పుచుండఁగ భక్తివలన నది యెట్లు గలుగు? గురువు:— ఈశ్వరానుగ్రహము లేనిది మోక్షము గలుగదు గాన నీశ్వరానుగ్రహమువలననే ముక్తి గలు గునని నిశ్చయింపవలయు. భక్తి లేనిచో నీశ్వరుఁడు నను గ్ర హింపఁడు గాన సతతభక్తి యావశ్యకము. ఈశ్వరుఁడు పరిపూర్ణుఁడు గాన దేనిచో నపేక్ష లేకున్నను, సతతనిర్హే తుప్రేమరూపమగు భక్తి జేసినచో సతఁడు శీఘ్రముగఁ బ్రసన్నుఁడై వానికి విశేషానుగ్రహముఁ జేయును. ఈ శ్వరుఁడు కరుణాసముద్రుఁడు గానఁ బాపిజాతాదులు

సమీపమునకు వచ్చినవారి కెల్లరకు సుగంధ మిచ్చునట్లు, ప్రేమభక్తిని జేసినవారిని గరుణతో ననుగ్రహించు. "నైవాస్మినః ప్రభు రయం నిజలాభపూర్ణః మానం జనావదిదుమః కరుణోవృణీతే" (భా. 7-9-నీ. 9-29-10-10) కనుకనే ప్రహ్లాదుడు నృసింహస్వామి నీతీరునఁ బ్రార్థించెను:— అవివేకులకు స్త్రీసంబంధవనితాది విషయములం దలిప్రీతి వైజముగ నున్నట్లు నిన్నుస్మరించు నాహృదయము నుండి యట్టిసహజప్రీతిని నీయందు నాకు కలుగుండునట్లు చేయుము; లేదా అజ్ఞానులకు విషయములం దెంతేనిక నుండి ప్రీతి నిన్ను స్మరించెదనాకు తోడుండఁజేయుము. కనుకనే, శుశ్రూషణంబుగాని పరబ్రహ్మానందముగాని నిరతిశయానందమగు భక్తియని భాండీర్యఋషీశ్వరుడనెను. పరిమాత్మయగు విశ్వేశ్వరునందుఁ బ్రేమహేతువగుభక్తియుండిన చో నన్యాధీనములు గలిగినట్లు. మతియుఁ జేకూడగల యితరకృత్యము లుండవు. ఏలయన వేదాంతములందు బ్రహ్మసాక్షాత్కారసాధనము ప్రేమలక్షణమగు భక్తియొక్క పరిణామమే. ఋతియు, మహేశ్వరునందుఁ బ్రేమ కలుగఁగనే యాస్త్రీసాంసంబంధమువే దైవ్రతమగు ప్రపంచమును మఱచిపోవుట గాన సర్వశాస్త్రము సమన్వయమగు. ప్రపంచము నుదేవునిచే ప్రకాశింప బడుచున్నదనియు, వానుదేవుఁడే దానికి స్వరూపమనియు, భక్తుఁడర

యఁగ నట్టిద్వైతరసమును గట్టిగ నాస్వాదించువానికి నద్వైతజ్ఞాన మెందులకు? వాసుదేవుఁడే పరంబ్రహ్మమని యు, పరమాత్ముఁడనియు, పరాశ్శక్తి యనియు, జగత్తు లోపలవెలుపల వ్యాపించు నారాయణుఁడనియు, భక్తుఁడు తెలిసికొనును. కేశవుఁడు అణువనియు, పెద్దవాఁడనియు, స్థూలుఁడనియు, గుణములను భరించుచున్నాఁడనియు, గుణములు లేనివాఁడనియు, గొప్పవాఁడనియు, వైష్ణవుఁడు విష్ణుసి బొగడును. శివుఁడే ప్రపంచమునకుఁ గర్త, భోక్త, సర్వేశ్వరుఁడు, ఆత్మ, జీవుఁడు, శివునికంటె నితర మేమియు లేదనియు, ఆకాశము, వాయువు, నిప్పు, నీరు, నేల, జీవుఁడు, సూర్యచంద్రులు, అగు నెనిమిదిశివమూపము లనియు, శైవులు శివునిఁ బొగడుదురు. ఈ ప్రకారము పరిమించినప్రేమయే జ్ఞానమని తెలియవలయు. మఱియు, 'నాన్న' యనుపదమున కర్థమును దెలియనికాలమునుండి పసివాఁడు తండ్రిని 'నాన్న, నాన్న' యని పిలుచును. కొన్నియేండ్లు గడువఁగ 'నాన్న' యనుపదమున కర్థముఁ దెలిసినపిమ్మట, వనతండ్రిని 'నాన్న' యనిపిలుచుట సరి యని నిశ్చయించును. ఆప్రకారముగనే, వేదశాస్త్రము లనుక్రమముగఁ జదివి వానిలోఁ జెప్పినప్రకారము దేవుని యందు భక్తిఁ జేసినచో యథార్థజ్ఞానమును బొంది ముక్తుఁ డగును. ఇంతకు హేతువును బట్టి చూచినను, భక్తిజ్ఞాన

ములకు భేదములేదు. భక్తునకు జ్ఞానికి వేదాంతశాస్త్రము లో లఘుభేదములేదు. ఉభయులకు, ఆత్మానాత్మవిచారము, వైరాగ్యము, బాహ్యాంతరశౌచము, ఏకాదశేంద్రియములను జ్ఞానభక్తిసాధనములకొఱకు నిరవిషయములకుఁ బోనీక నిగ్రహించుట, దేవునియందుఁ బరమప్రీతి, ఈ నైష్ఠికధర్మము లవశ్యము సూచింపఁబడినవి. భగవద్గీతలో రెండవ యధ్యాయాంతములో స్థితప్రజ్ఞలక్షణములు, ౧౨ వ యధ్యాయాంతములో భగవద్భక్తలక్షణములు, ౧౪ వ యధ్యాయాంతములో గుణాతీతలక్షణములు భక్తజ్ఞానులకు సమానములు.—భగవంతుని గూర్చి నీవాఁడనని భక్తుఁడు సేవించును; నేను నీవైతినని జ్ఞాని యనుచు సేవించును. ఇట్టి భేద నిర్దేశమునకు మొదటనున్నను, అభ్యాసపరిపాకమందు భేదము మొకటియే. ఏలయన, భక్తుఁడు దేవుఁ ''దాసోహం=నేను నీదానుఁడను'' అని భావనచేయఁగఁ జేయఁగఁ దుదకు లోపలి వెలుపలను దేవుని సాన్నిధ్యముఁ జూచుటచే 'దాసోహం' అను పదము లో 'దా' అను నక్షరమును మాఱిచి 'సోహం=దేవుఁడే నేను' అని భావనచేయును. ఇట్టి యనుభవము నారదాదులగు భాగవతోత్తములకుఁ గలదు. కాని యిక్కడ నొక విశేషమున్నది. దానిని జ్ఞాపకముతో వినుము. భక్తుఁడును, జ్ఞానియు, సీశ్వరరసము ననుభవించిన వారైనను, ననుభవ

ములోఁ గొంచెము భేదముగలదు. జ్ఞానరూపమైన రసము కంటె నితరమున రసమని జ్ఞానినిశ్చయము. అధికప్రేమ రసముకంటె నితరము నీరసమని భక్తుని నిశ్చయము. అంత శిష్యుఁడు ప్రశ్నచేయుచున్నాఁడు—జ్ఞానేతరములగు నన్నే పోపాయములున్నను జ్ఞానమువలననే ముక్తిగలుగుననియు; నితరసాధనములకంటె భక్తివలననే జ్ఞానము గలుగుననియు కాన భక్తివలన జ్ఞానము, జ్ఞానమువలన ముక్తి, గలుగునని గదా నాకాంక్షణ్రమము. ననినాఁడులు జ్ఞాను లనియు, నాఁడాఁడులు భక్తులనియు, సుప్రసిద్ధము గదా. ఈభేద మునకిఁ గారణము వేఁడినను దానికి గురువు జవాబి ట్లిచ్చెను. ఈవిచిత్రమునకు హేతువును సృష్టాంతముగఁ జెప్పెదను వినుము :—గంగాస్నానముచేఁ దాపము పాప ము పోవును గదా. తాపహరుఁడు మోక్షము కోరువాఁ డు గంగాస్నానముఁ జేసినను, పాపహరుఁడు మోక్షము కోరువాఁడు గంగాస్నానముఁ జేసినను, నిద్దఱకు, స్నానము, తాపహరుఁడు, పాపహరుఁడు, అను మూఁడు ఫలములు గలిగినవి అయినను, నొకఁడు సైశ్వర్యముఁ గోరినవాఁడు. ఇంకొకఁడు శుద్ధిని గోరినవాఁడు. కాన భానభేదముచే వారి రువురకు నామభేదము గలిగె. అట్లే ముక్తికొఱకు దేవు నాశ్రయించిన జ్ఞానులు భక్తిచే జ్ఞానముఁ బొంది దాని గుండా మోక్షమును బొందుదురు. హరి నాశ్రయించిన

సంసారవిరక్తులయిన భక్తులు వారిభక్తిప్రభావముచేతనే జ్ఞానము నొంది, ముక్తులని వర్ణింపఁబడుచున్నారు. ఈయుభయులకు విరక్తిభక్తిజ్ఞానముక్తులు సమానమే యయినను భావభేదముచే నామభేద మబ్బును. కాని జ్ఞానికి ముఖ్యఫలము మోక్షము. భక్తునకు భక్తి ముఖ్యఫలము, ముక్తి యానుషంగికము, అనఁగ ఫలరూపమైన భక్తిని విడువకనుండును. ఈప్రకారమునఁ జూచినను నీశ్వరభక్తి శ్రేష్ఠమే.

భక్తిమహిమము నింకొకవిధిని వర్ణింపఁబడును. శిష్యుని ప్రశ్న :— హరి పరమానందస్వరూపమైన పరమాత్మ గదా. సనకసనిష్ఠ సందిస్కందనారదులకు శివప్రాప్తి గలిగినను శివభక్తినాయనము నాచరించుచున్నట్లు పురాణప్రసిద్ధము. ద్వైతము లేకుండిన భక్తి యెట్లు గలుగు? భగవంతుఁడు వేఱుగను, భాగవతుఁడు వేఱుగను నుండనిచో భక్తి యుపయంచు నెట్లు? గురువు జవాబు:— జీవబ్రహ్మైక్యజ్ఞానమునకుఁ బూర్వముగల ద్వైత (భేద) జ్ఞానము మోహాదినకము. బ్రహ్మాత్మైక్యజ్ఞానానంతరము భక్తిలీలకు స్వేచ్ఛగా ద్వైతము కల్పింపఁబడినది గాన నది యద్వైతమునంటఁ గూడ నుందరమని భాగవతములో నిట్లు చెప్పఁబడియున్నది.— "ఆత్మారామా శ్చ మునయో నిర్గ్రంథా అప్యురుక్రమే,

కుర్వం త్యహైతుకీం భక్తిమిత్థం భూతగుణో హరిః.” (భా. 1-7-10.) ఏకరసమగు బ్రహ్మైక్యసుఖమనుభవించు చున్నప్పుడు కల్పితమగు ద్వైత మన్యథిము వంటిది. మఱియు నిర్వటు స్నేహితులకును, దంపతులకును, జీవాత్మ పరమాత్మలకుఁ గలద్వైతసుఖమువంటిది. పతివ్రతాహృదయములోఁ దనపతియం దమితప్రేమయున్నను లోక రీతిఁ దానిని జూపక సిగ్గుపడును. అటులను నిష్యము నా ప్రేమానందము ననుభవించును. కాన, పరమాత్మాద్వైతము. భజనహేతువునకు ద్వైతమున్నచో నట్టిభక్తిముక్తికంటె నూరుగెట్లు హెచ్చు. ఇది బోధసారములోని భక్తిరసాయన సంగ్రహము.

౯౨. నిగమనము.

క. చిత్రంబులు త్రైలోక్యప
విత్రంబులు భవలతాలవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన
పైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్.

శ్రీమద్భాగవతరత్నాకరములో సమూల్యము లగు రత్నముల నన్నింటిని “బలుకుట చిత్రంబు తూలికైనఁ దమ్మిచూలికైన” ననినచో నాకు వాని నరసి వివరింపశక్తి లేదని వేఱఁజెప్పవలయునే? భాగవతతత్త్వము గురుదేవ

స్రనాద్వైకసాధ్యము. ''భక్త్యాభాగవతం శ్రోయం సతు వ్యుత్పత్త్యాసటీకయా'' అను వృద్ధవచనము స్మరింపనగు. కాన భాగవతమును దెనుఁగున సంగ్రహించుట దుస్సాధ్యము. అయినను ''విబుధజనులలన విస్మంత గిన్నంత తెలియ సద్విసంత'' తేట పఱిచితి. కాన సోదరులారా, ఈ భాగవతనారమునందలి శబ్దాలను మన్నించి యను గ్రహింపుఁడు.

శ్లో. క్వేదం నానావిమూఢార్థం, శ్రీమద్భాగవతం క్వను,
మందబుద్ధి రహంకృష్ణ, ప్రేమకింకిం నకారయేత్.
క్వాహం మందమతిః క్వేదం, మథనం క్షీరవారిధేః,
కిం తిత్రి పరిమాణాన్యాం, యత్ర మజ్జతిమందరుః.
ప్రార్థయే సర్వవిద్వాంసో, హంతుం మంతుశతాని చ,
యద్వ్యత్ర ఖిత్రి చిద్దోషో, నిష్కలం క్షంతుమర్హరాత్.

౯ 3. మంగళము.

శ్లో. శ్రీమద్భాగవతం పురాణ మమలం
యద్వైష్ణవానాం ప్రియం,
యస్మిన్ పారమహంస్య మేతదఖిలం
జ్ఞానంపరం గీయతే,
తత్ర జ్ఞానవిరాగభక్తినహితం
నైష్కర్మ్యమావిష్కృతం,

తస్మిన్నిర్ణీతే విచార విచారణపరో
భక్త్యావిముచ్యేన్నరః.

శ్లో. నమ స్తస్మై భగవతే, వాసుదేవాయ సాక్షిణే
యు ఇదం కృపయా కస్మై, వ్యాచచక్షే ముముక్షవే.
యోగీంద్రాయ నమ స్తస్మై, శుకాయ బ్రహ్మరూపిణే,
సంసారసర్పదష్టం యో, విష్ణురాత మమూముచత్.

11-4-16.
బరింపురం.
(బ్రహ్మపురి.)

ఇతి శివం.

శ్రీ కృష్ణులనుగూర్చి ఆనీబెసంటమ్మగారిచ్చిన యుపన్యాసము.

(శ్రీకృష్ణజన్మకర్మములనుగూర్చి, శ్రీకృష్ణధిక్కారులను, మహాత్ముల పాఱద్రోలినవారిని, బ్రహ్మజ్ఞానులను, లోకోపకారబుద్ధిపరులను, భారతవిద్యాభివృద్ధిబద్ధకంకణులను, దూరదృష్టిగలవారిని, సర్వధర్మసమ్మతులను, బోధకశక్తిగల క్రొత్తసిద్ధాంతములలో నిపుణులను, మన దివ్యజ్ఞానసమాజాధిపతులను, శ్రీమతు(Mrs. Annie Besant) ఆనీ బెసంటమ్మగారు ఏం ఏ మొదలగు బిరుదు లతిశయముగా నిచ్చిన ప్రస్తోపన్యాసము బ్రహ్మశ్రీ మహారాజశ్రీ వాధి రామయ్యగారి పంతులు, చీమకుర్తి వేంకటనరసింహారావుపంతులు, గార్లను సప్తనిశ్రేణ్యాత్మకములు వ్యాకుమధురశైలిం జెప్పఁగించిరి. వారి నతులలో నరించి దాని నింతఁ బ్రకటించితిని. అందలి యమూల్య విషయములను గ్రహించి యానందింపుఁడు.)

సోదరులారా!

లోకములోఁ గొన్నిమహోన్నతవిషయములు కలవు. వానిని సంపూర్ణముగ నిరూపించుటకు దైవవాణియు సరస్వతియు నుండునన మనమెంతటివారము? శ్రీకృష్ణుని వేణుగానమును దలంచుకొనినఁ, దానిముందిఁక నేగాన మెంతయు స్తుతివ్యర్థమగుఁగ దోఁచును. అయిన మనోవాక్కర్మంబులచే భగవచ్ఛక్తి యుపాధ్యధీనంబుగాన బరిమితపరిణంబు వాఁడుగాననుపన్యసియించుటయు నొకింత వక్కాణింపఁ బూనుకొనుట యుక్తకార్యముగా నేరదు?

కాని యీవిషయమును గురించి సమంజసగతి సుపన్యసించుటకు మనము సమర్థులమని తలంపక తెప్పరు. మన పరిచ్ఛిన్నతకు విచారింపకతీరగు. మనకుఁ బ్రస్తుము ప్రాప్తమయిన భావప్రకాశక్తికంటె నతిశయ పామర్థ్యము కలుగవలెనని కోరియే తీరవలెను. ఏలయనఁ బ్రాసంగికవిషయ మత్యంతోత్కృష్టము. భూలోకమును మహిమాతిశయప్రద గ్రంథంబుచే భాసిల్లంజేసిన ధన్యవిహారము లన్నింటిలో జనుల కత్యంతప్రీయదాయకం బగు నవవిహారము మనమీ ప్రాకృతకాలమున బ్రసంగింపఁబోవు శ్రీక్రిస్టావతారముకంటె వేఱొండు లేదు. శ్రీశాంభూనాయమండను మహాదేవుని ఘోరతపోమహిమలు ప్రాపంచికసుఖములు తుచ్ఛములని తలఁచి సంపాదోపనిషన్మునిని బొందిన వారిహృదయములను మాత్రమే యాకర్షించును. శ్రీక్రిస్టుని మహిమ లట్లుగాదు. ఆతఁడింటివేలుపు. సంపారిమనఁ గిధిష్ఠాత్రైనను. స్వస్వరూపప్రదర్శనమాలమునఁ దన మహిమలను జాలు ధిక్కరించుఁడు. ఆతఁడెల్లయంతరము నిస్స్వభావము గలవాఁడు, మానససంసారముఁలో సంచరించినవాఁడు, మనుష్యుని ధన్యఁ డర్థించుమన్నవాని తాఁకే స్వయము వర్ణించుకొన్నవాఁడు. శైశవావస్థలో ముద్దులమూటగట్టుమొముతో నెగడుచు వినోదకరి తంబులగు బాలక్రీడలఁ బ్రకృతితోఁ జూపుచు నిజమయి పవిత్రవిలసితము నటించుచుండును. బాల్యకౌమారాద్యవస్థలం దొందుచుఁ బుమ్ సంయితవతినిప్రవృత్తి స్త్రీపురుషసౌలభ్యమకు వ్యాపకమొందఁకమయి తిరుచుండును. మానసమోపధారి యగు నాధ్యాపంతుం డెవ్వఁడే వ్యలనొల్లక సంతతసాంచలంబు వృద్ధిఁ జెందింపుచుండును. ఆయీశ్వరుండు నెలకొనియుండు తావు లశ్రాంతమ్ హాసవికాసమధురగానభూయిష్ఠంబులయి యొప్పుచుండును. శ్రీక్రిస్టుఁడు మనతెలంపులోనికి వచ్చునపుడు నదీ

ప్రవాహజలముల జలజల రూపు వాస్తవికత్రిమ లచలచట రూపు, బచ్చిక బయిళ్లకివ్వుమీ రూపసౌముల రుంభాంశ్రీ రూపవిముఖను, నిశ్చింద్రుల కార్ణచుట్టు నిర్వికారముగ నాకుబోను బిడ్డల బిసుకవల్వాలను, మనము తత్కాలమందు వినుచున్నట్లేరూపంగను. ఆతడు తానుచే రూపేచ్ఛలన్ని టిలో మానవస్వభావమును గనుపఱుచు ప్రధాన ధ్వనిమ. తొట్లలోనుండు పసిబిడ్డను మనుష్యప్రేమచే లాలించుచు, యూనివంగులను వారి రూపులతో గలసి యాడుచు, తనను ప్రేమించువారికి కెరటాడుచు వధూ వరులను దీవించుచు, నిరాశ్రయబిడ్డలు శీతగులనికి ముద్దాడు పడుచు తల్లిపై పరిహాసమును నిరుపమ్మచు, స్నేహపు కుసుమాలంకార ప్రేమ కును, మానవసుఖమునకును, రోవను వారివ్వడు తనమహోదారమగు దయాగుణముచే మనుష్యుల మనస్సులను మోహపెట్టినంతలో చ్చిరు వేమి?

ఈ యాదృశమునట్టివానినిగూర్చి మాము చింతించుటకే కుతూహలపడి రూన్నది. మొట్టమొదట నవతారప్రసంగమునకే వచ్చుదము. రూన్నిరూపంభావ వలను దొలంగించుటకే దాని నివ్వట వివరించుటకువచ్చుదము. అవతారి మునకు బ్రపంచాశ్రీ చేసిన సందుగూపములు గలవు. మొదటిది చరి త్రాంశమును బ్రకాశింపజేయుచుండి. ఆదుశ్యాంశమును మీరు మనిషి కుండు. మహాత్ములకథలను మీరు చదువుచున్నపుడు వారిజీవిత చరితమునకే చదువుచున్నామాలము గాని కట్టుకథలకు గాదు. చరిత్రంశ్రీ వెక్కుడుగ రూప దాని భావింపబడి రూండును. అవతారపురు షుడు ప్రపంచమునరంగమునందు బలవనాటకమునాడు వటుడు అతడు డీబ్రహ్మండమును నాటకశాలయుం దొకమాడిరి వటుడు. ఆశ్చర్యశక్తిమును వ్యక్తపఱచుచు నిద్దిమ్మను నొకనాటకము చదడాడి

చూపించుచున్నాడు. ఆతనిచేష్టలన్నియు యథార్థచరిత్రాంశములయినను, మనుష్యుల మనస్సుల వాటిలోట్లు బోధకేయు పరిమార్జితత్వమునకు కథలంగరూపకారకములై యున్నవి. కేవల కట్టుకథగాదీని తొలిన, యాఖ్యాయిక యొక్క యొక్క ప్రధానాంశమును, నేవలచరిత్రగా దీనితొలిన, నాటియొక ప్రధానాంశమును, మీరు గనఁజాలరు. అనితరసాధారణచరిత్రనాయకత్వమునకు వస్తుగతధర్మమును వ్యక్తపఱచుటయే. నాటకమీమిన స్థానముగ జరిగిన సంగతులను బ్రదర్శించునది యయినను, కాని గటియించిన గ్రంథకర్త యేయేయో యొక్క ప్రయోజనమును సాధించి సృష్టనులను వారారములలో లోకోపకారముకొఱకు బ్రదర్శింప, నవి నన్నవాని మతి యుంచుకొనుపుచుండు తాను బ్రపంచచరిత్ర లలో మానుష్యమాత్రునిలోని సదంశములు సదపవుమ నదోషాంశములు దా నవలోకించుచుండుటఁ జూపులనిమిషపని వాటికంటఁ బొందుఁ జూపుగుందును. ఈ యంశమును మనము చక్కఁగా జ్ఞాపకముంచుకొన వలయును. శేషించిన నవలోకనములలో నిశ్చయమై మహాదోషము మనము యథాస్థితిగా చోసికొనఁజేసిపోవుటము.

అవతారపురుషుఁడీలోకమున జన్మించుపుడొంటిగ విచ్చేయఁడు తిరుగూర్వజన్మములలోఁ దన వనుసరించి యున్నవార లనేకుల తోను, మనుష్యులుగా బుట్టిన ధ్యులోకనివాసులతోను, బ్రతిపక్షిలోటి లోఁజేరి నరజన్మమెత్తిన బవాసురవ్యక్తులతోను, జుట్టుకొనఁబడి యవతరించును. ఈ యంశమును ముఖ్యముగ శ్రీకృష్ణావతారము చెప్పుచున్నది. ఈవిశేషమితర నరావతారములలో నైతము నిజముగఁ గన్పట్టుచున్నది. దీనికిఁ గారణమేమనఁ:— అవతారపురుషులు పృథివియం దొంటరిగఁ బుట్టక పోవుటయేమనఁగా, జన్మించినయనేకు లగునన్నేహితులతోను,

కర్తృవులుగా దమసముత్తుమం దిగుపదు ససంఖ్యాకము లగున్యాప్తులతోను, నీ జగన్నాటకమును ప్రదర్శించుటకు వా రవతరింతురు.

మన మిపుడు చింతిసఁదలఁచిన యీనాలుగవ విషయములో నీ దురవగాహా మగున్న శక్తియొక్క చాలమట్టును వాగ్గోచరమగుచున్నది. శ్రీకృష్ణావతారమునొక్క ముహూర్తమట్టిది, బహుముఖమానవజీవితములలో నాతఁడు ధరించిన వివిధపాత్రవ్యాపారముల వ్యాపకతనుబట్టియు, మహాత్మిరి మనుష్యాత్మాంశమును సులభోపాధ్యముగ నొనర్చుటకై యీనాటకమును ప్రత్యేక ప్రత్యేకాంకములుగా విభజించి ప్రదర్శించుచున్నాను. ప్రస్తుతము నాటకపరిభాష నవలంబించి ఏకాంకమును. ఏలయన: ఆట్లుచేయుటచే నాభాగమునుమీరు మనఃకొనినను స్పష్టముగ దెలియును. జీవితచరిత్రమున నాయాయంకములలో దానిలోని వివిధావస్థలను విస్పష్టఘట్టములుగ దీసికొని పరుపఁగ నొకొక్కదానిని వివరించుచున్నాను. ఒకొక్కఘట్టములోనొకనవాదోద్దేశములదు. తినుకొన్నయంశము చాటుకొనుటయిలనఁ బ్రబలబోధనాలాఘవమును బొందవలఁగని ప్రభువుయొక్క సంకల్పము. కొంతవఱకు ఘట్టములు నిర్దిష్టము లగునాయూజీవితావస్థలతోసరియయి నుండు కొంతినట్టు కొకదాని నొంకొకటి యంటిగ్లాపిగానుండు. ఎట్లుండినను వానిని నాయాయంగముగ వీలుగా గ్రహించి కొనుండుటవలన నవతారమునొక్క పూర్ణోద్దేశము నాయనుచాలవఱకు గ్రహింపఁగలనని నాయూహ. ఆఱఁక : వివిధోద్దేశములు సంకీర్ణముగా కుండఁ బ్రత్యేక ప్రత్యేకముగా నుండుటకు కాఘట్టములు మనమనస్సులో నవగాహనబడి వేఱువేఱు గనులవలె నుపయోగించును.

మొఁటమొటల నాతఁడు భక్తి కాశ్రయమగు కొకమహావ్యక్తి (ఇష్టదేవత) లోకమునకుఁ బ్రదర్శించుటకును, దనుఁ బాశ్రయించుభక్తుల

యుందుఁ దనకుఁ గలప్రేమను వ్యక్తపఱచుటకును, నవతరించెను. భక్తి కాశ్రయముగా నుండి తనభక్తులయందు భగవంతునకుఁ గలకృపాకటాక్షము వ్యక్తపఱచుటయే యీతనినుహానాటకముయొక్క ప్రధానోద్దేశము. శ్రీకృష్ణజీవితములో నది యొకనిర్దిష్ట రూపమునుఁ బట్టినది.

నాటకములో రెండవయంక మేమన :—లోకపురోభివృద్ధికిఁ బ్రతిబంధకములగునిపక్షబలములను వినాశముచేయుఁ బని. ఆట్టి దుష్టసంహారమే యీనుహాత్ముని జీవితమంతయు నలంకరించుచున్నది.

మూఁడవయంకమో, ప్రపంచచరిత్రయొక్క రంగస్థలములో రాజ్యతంత్రనైపుణ్యము గలిగి ధీనుఁడై చతురోపాయములచే విజేతయగుఁబడుగునాటకునిన్యాయమే. ఈ యంకమందుఁ దనయద్భుతశక్తిని రాజనీతిశోధనచేసి, బుద్ధిబలతేజోబలములను సన్మార్గమందుఁ బ్రవర్తింపఁజేయుచుఁ బ్రభుశక్తికంటె మంత్రశక్తియే యొక్కఁడుగాఁ జూపుచుండెను.

పిమ్మట నతఁడు లోకనుహ్యుఁడుగాను, నరసఖుఁడుగాను, పాండవపక్షపాతిగాను, సర్వసమ్రాట్సఖుఁడుగాను, నటించెను.

తదనంతరాంకము శ్రీకృష్ణుని నుపదేశకునిగాను, గురువంశజాతి విచక్షణశోక లోకమంతకు గురువుగాను, ప్రదర్శింపుచున్నది.

తిరువాతి నతని మనుష్యుల వ్యాపకలోకములందు దాగియుండు రహస్యములసహిత మన్వేషించి కనుగొను వద్భుతశక్తియుక్తుఁ డగు మహానుభావునిగాను, మానవస్వభావమును బరీక్షించి శోధనఁజేయు మహాత్మునిగాను, మనము తెలిసికొనుచున్నారము.

సప్తమాంకములో విశ్వరూపమును జూపుచు నీవిశ్వమంతయు వ్యాపించు చైతన్యము తానేయనియు, తానుకానిది చరాచరంబులలో

వేదియుఁలేదనియు, సవసత్తులు జ్ఞానాజ్ఞానములు తీవ్రాగ్రయింపని వేయునియు, తినకన్యముగ వేఱొకటి లేదనియు, నాతఁడు ప్రదర్శించె ననుఁగొనవచ్చును.

ఈ యేడంకములుగ నాతనిదీవితచరితమును మనము విభజింప వచ్చును. అందు మొదటిక్కయింక మొదటిక్క మనుష్యజీవితకాలము లోఁ జింతనఁజేయుటకుఁ జాలియుండును; గాని యొకయుదయమునఁ జేయునుపన్యాసమున నిమిత్తఁగాకయుండదు. కావున వానినంకముల లవరుసనుగ్రహించి యథాశక్తి విచారఁగఁజేయుదము. మీరు మూఁడుం జాడలఁబట్టి మీమీమనోధర్మధార్ఢ్యానుసరణిని సవిస్తరముగా మీ రితనినుహిమల మూహింపఁగలరు. ఒకవిధమునుపమ కొంతలి కింప గును. మఱియొకవిధమునుపమ మఱికొంతలి మనముల శాక్షిం చును. అన్నిరూపములు చూడ మనదింకనుఁదగినవియే, మనధృతి నుద్బోధకములే. అయినను ధృత్యపేక్షచే నన్నిరూపములలో సకలజన హృదయరంజకమయి మంగళకరమగు వాతని బాల్యరూపమే ముఖ్య ము. శైశవ బాల్య కౌమారావస్థలలోఁ దాను వ్రేపల్లెలోనుండి గోప గోపీజనంబులతోడను గోపబాలురతోడను గలసిమెలసి వర్తించినపు డును, బృందావనసంచారముచేయునపు డును, మానవదివ్యలోయండయి, యద్భుతశృంగారంబు లొనరించిన యాదిన్నివెన్నని ప్రథమజీవితావస్థ యేల ప్రధానమయియుండదు? ధృతి మహాదార్ఢ్యముండనియు, ధృత వత్సలుండనియు, జనులు తిన్నఁ దెలిసికొనుటకయి శ్రీకృష్ణుండు యా వనరూపమునుధరింపక బాలరూపధారియగుట కివ్వఁగించె ననునంశము మీరు చక్కఁగ గనుగొనవలెను. ఆయంశము మీరు జ్ఞాపకముంచు కొనిన శాతనివిషయమయి యజ్ఞాలాడు నపవాదముల కవకాశముండదు.

ఇప్పుడు శ్రీకృష్ణుని జననకాలవృత్తాంత మెత్తుకొందము. భూలోకము లో నాతఁ డావిర్భవింపకమునుపు దేవతలు విష్ణులోక మునకుఁబోయి దైత్యులుగాఁబుట్టిన దురాత్ములబాధనుండి సాధులను రక్షించి భూభార ముడుపవలయునని ప్రార్థింపఁగా నతఁడు వారిని మానవలోకములోఁ దమతమయంశములతో మనుష్యులుగాఁబుట్టుఁ డని యాజ్ఞాపించెను. జరుఁగఁబోవు జగన్నాటకమునకు వలయుసాధనసామగ్రి కానురాకము న్న సమకూర్చఁబడెనో యనున ట్లాతఁడు జన్మింపఁ బోవుస్థలమునుఁదే మహర్షులుగూడ ముందుగ జన్మించి. ప్రజలులోని నందుఁడును, దనసాహ్రయించియుండుగోపకులును, గోపికలును, దుద కాయద్భుతమగు పుణ్యభూప్రదేశములో నివసించు వా రందఱును దేవతాంశసంభూతులేయని మనము వినుచున్నారము. అంతియగాదు, ప్రపంచాభ్యుదయముకొఱకు లోకపాలురే యట్లు పుట్టిరఁట. తాత్పర్యమేమన : దేవతలే స్వయముగా నీలోకమునకునచ్చి మనుష్యులుగాఁ బుట్టిరి. శ్రీకృష్ణునిబాల్యమందలి యద్భుతలీలలం దంతటను వాటక పాత్రలుగా నున్నవారలు సామాన్యమనుష్యస్త్రీ పురుషులాలుర గాక నియు, మానహాత్తునిసేవకొఱకు గోవులుగా జన్మఁగొన్న లోకపాలు రనియు మనము తెలిసికొనవలయును. అందకత్తె లనుగొల్లభామ లైనను, వారు పురాతనఋషులే. వారు తొల్లి విష్ణువునందు గాఢభక్తి గలుగుచు సంతతగోష్ఠిం గోర నబ్భగవంతుఁడు ప్రసన్నుండయి నేను ద్వారలోఁ గృష్ణావతార మెత్తఁబోవుచున్నవాఁడ నక్కాలంబున నేను బాల్యక్రీడలలో నుండుఁతతిమీరు నన్నుబరిష్వంచించుండి పరమాత్మ యని మీరు పూజించుదైవమును బాలుఁడును నయిన నామృదుచరణ సన్నిధిని మీసద్భక్తి విల్లిఁగొలుపుటకయి మీరు గోపికారూపంబులఁ భృథ్వియిం బుట్టుండని యాశీర్వాదం బొసంగె.

శిశూదయమున కనుకూల మగునీసమ్మోహములు సిద్ధమయిన తోడనే భగవంతుఁడు బాలకృష్ణుఁడుగ జన్మించెను. ఆతనిజన్మకాల మందు జరిగిన సుప్రసిద్ధవినోదములను గుతించి గాని, కంసవాంతకుఁ డుద్భవింపఁబోవున్నాఁ డనుయశరీరవాణి విషయమయిగాని దేవకీ వసుదేవులను స్వార్థముగఁ గారాగృహబద్ధులం గావించి పిమ్మట వారిని శృంఖలానిబద్ధులుగా నొనరించిన యంశమును గూర్చిగాని, లోకకంట కుండెను కంసుం డీశ్వరసంకల్పము వికల్పగుచ్ఛములు వివేకహీనుఁడై చేసినవివిధదుష్కృత్యముల విషయమయి గాని నేను విస్తరించిచెప్పఁ బూనుకొనలేదు. కడలితొట్టునఁ బిల్ల లాడుకొనుచుఁ బోసినయిసుక మీప్పల నెట్లొక్కరింగ మెట్టెవెచ్చి సమమట్టముగ నొక్కపెట్టునఁ గుదుముకొనిపోవునో యట్లు కంసప్రయత్నములన్నియు నిష్ప్రయోజనము లాయెనని నయంశమును మీరంద అతీతగితేయుఁడగ్గారు. స్వచ్ఛముగ స్ఫటికకిలలోనుండు దీపకళికమాడ్కి పరిశుద్ధమనుతల్లికడుపులోఁ దాను పరంజ్యోతియయి దాగియుండి యంతియముచ్చి నిజకరీరచ్ఛాయనోఁ బ్రకాశితమయిన చెఱసాలను మాతీరఁ బ్రజ్వలింపఁజేయు దివ్యతేజోమయుండై చతుర్బాహువులతో వాతఁ దుద్భవించెను. అవఁగా: జగద్జ్యోతియగు శ్రీకృష్ణుఁ డావిర్భవించుచున్నాఁడు. అమి యే యాజ్యోతియుండు స్ఫటికపాత్ర. పరంధాముఁ డామోఘుండుండి యామెయున్న చెఱసాలలోని చీఁకటిని బటాపంచలగునట్లు వెలుఁగు మిండెను. ఆతఁడు జన్మించినపుడు భగవంతునకు సహజముగా నుండ వలసిన విష్ణుచిహ్నములతో వసఁగా శంఖచక్రాదులతో వక్షస్థలమందు శ్రీవత్సాంకముతో పాతాద్విష్ణుపూర్ణుఁడై పుట్టెను; కాని యాపూర్ణ మంశలోనే యంతర్ధానమయి తల్లిదండ్రులయెదుట మానవశిశువుమాత్ర ముండెను. అంతటఁ దండ్రియగువసుదేవుం డాబిడ్డను గరములనిడుకొని

తాళములువేయఁబడియున్న బలభద్రము లగు ద్వారములను గవాటము
లను గావలివాండ్రను దాఁటి తనసోదరునింటికి సురక్షితముగఁ దీసికొని
పోయి యచ్చట శిశువుగాక కెదురుచూచుచు సిద్ధపఱిచియున్నస్థలమం
దుంచెననునంశము మీకందఱకు విశదమైయే యున్నది.

శ్రీకృష్ణుఁడు పసిబిడ్డగానున్నపుడే సహజమయిన దుష్టసంహార
సామర్థ్యమును జూపెను.ఈవిషయమై ద్వితీయాంకములో మనకు బోధ
పడును. ఆయినను, దనతోఁటిబిడ్డలతో గంతులువేయుచుఁ బెంపుడు
తల్లియింటిలో నాటలాడువానిగనే మీరు ప్రస్తుత మాతని జూడుఁడు.
బాలుఁడుగాఁ బెరిగి యొంటరిగావెళ్లఁగలిగినపిదప నాతఁడు పొలములు
లోను వనములలోను బరిభ్రమణముఁజేయ నారంభించెను. మఱియు
నతనియద్భుతమురళీగానము తోటలలోను, బయళ్లలోను, వినఁబడ
సాగెను వింతవేణుగానముచే వినువారిలయుల్లములఁ గరఁగించుచుఁ గర
మున మురళినిఁబట్టి తిరుగునప్పు డాతఁడు కేవలముపసిపిల్లఁడు అప్పటి
కాతనివయ స్సయిదేండ్లు.ఆయిదెండ్లుమాత్రమే నుండి! పడఁతులు దమ
గృహాకృత్యములనువిడిచి యాముగ్ధగానము వినఁబడువైపు తదేకధ్యాన
ముగలవారయిరి తిద్దానశ్రవణానందతత్పరులయి పురుషులుగూడఁ దమ
పనిపాట్లు విసర్జించిరి ఆవింతశిశువు దనమనోహారిమురళితో దివ్యగా
నముఁజేయుచు నుపాంతభూముల సంచరించుచుండఁ బురుషులు స్త్రీలు
బాలురు బాలికలు మాత్రమేగాక గోవులుగూడ నాగీతము దమవీనులఁ
బడఁ దచ్ఛ్రవణాసక్తిచే మేతమేయుటమానఁదొడంగె వాయుమార్గ
మున నాగానము తిమ్ముడానినతోడని లేఁగలు తమ తల్లులపాదుఁగుల
పాలనుగుడుపక మిన్నకుండెను. నదీజలము లాగానమును బాగుగ నా
కర్ణింప నిచ్ఛగించి యుప్పొంగసాగెను ఒకస్వరమునయిన వదలక సం

పూర్ణముగ వినుటకై తరుపులు తమకొమ్మలను క్రిందికివించెను. పశువులు గూడ వాగీతామాధుర్యమున కప్యారస్యముగలుగు నేమో యనుశంకతోడ దమకు స్వాభావికమనుకలవరములఁ జేయకుండెను.

ఈప్రకార మాతఁ డాటపాటలం జేయుచు వర్తించుచుండ గోపగోపికాతిర్యక్‌మానవజనవ్రజంబు లావింతిబాలునియందునిమగ్నంబులయ్యెను. ఆతఁడు వారిని ప్రేమించి వారితో నాడుకొనుచుండెను. వారును వానిని నెత్తుకొని వానిచిన్నపాదములను దనుపత్కుచమునఁ బొదుపుగ నంచుకొని 'ఓసర్వేశ్వరా! ఓపరమాత్మా! ఓనుహాపురుషా!' యనుచుఁ బాటలఁ బాడుచుండిరి. తనుయింద్లమట్లు నాడుబాలుఁడు దేవుఁడని వారు గుర్తెఱఁగియుండిరి. మతియుఁ దాను గంతులువేయుచు విలాసచేష్టలుచేయుచున్నతతి నిబ్బాలుండు ప్రజసంబుల కనేకోపదేశపాత్రముల నొసఁగెను. అవియె యిప్పటికిని లోకమునకు బోధనవచనంబులయి నెగడుచున్నవి. విజ్ఞానులగువారు వానిని లెస్సగ బోధపఱచుకొనఁగలరు. మహానుభావుని దెలిసికొనక దాని నవమానించి న్యూనతపఱచుటకుఁ దెలివిహీనులు తటుపుఁ జేయుకొక ప్రసంగమిచ్చలమువచ్చిటఁతము. ఇట్టి దుర్భరమాహాత్మ్యులాడువారు తామునిరసించుకథ బూర్ణముగా నెప్పుడును నిజముగా జరుగక యవ్వటవ్వటఁ గొన్నిమాత్రలను విని శేషమును దమయూహాలచేఁ బూర్తిపఱచుకొన్నట్లని చెప్పనోపు. శ్రీకృష్ణుని ఘోరవ్యభిచారస్వభావమున కుదాహరణముగా వారు పలుకుటయు వినసహ్యముగనుండునట్లు లోకవిషయముగ నిక్కడఁ దెచ్చిపెట్టిరి.

ఈకథానాయకుఁ డాఁకొండ్లబాలుఁడఁట. అది యతనిదుర్వినీతిని దెలుపునఁట. ఆఁకొండ్లవయస్సులో మనగోపబాలుఁడు యథేచ్ఛముగఁ

దిరుగుచుండ నొకనాడు వదినలో గొందఱుగోపికలు తమయింట్లోని స్త్రీ త్వమున కనుగుణముగను లోకవిరుద్ధముగను వస్త్రములవీడి జలక మాడుచుండిరి. వారు దమ వస్త్రములు గట్టున నిడి నదిలోనునిచిరి. ఈయాలోండ్లబాలుడు డాయుంగమును దనదివ్యదృష్టిచే గనుగొని వారి కోరికలను బోగుచేసి వానినిబట్టుకొని నగ్గయమందు నొకచెట్టు నెక్కి యాచేలములు దనభుజములమీఁదుగ వప్పగొని యేమిజరుగునో చూత మని నిరీక్షించుచుండెను. నీరు మిక్కిలిచల్లగా నుండెను. గోపభామి నులు చలితో వణవణవణుకుచుండిరి కాని, యాబాలుఁడు దమనిన్నలనిర్ల లజ్జాదృష్టితోఁ దమనుంకఁజేసి చూచుచుఁడగా దానతినియెడుటకు రా నొల్లకుండిరి. అప్పు డతండు వారిలంజాదిభంగము, మీరువిసర్జించిన మీచీరలనుగొనిపోం'డని బిగ్గఱఁబిలిచిన వారు సంశయపడుటనుగాంచి, పసిపిన్నవులవెడలుమాటల నిట్లనియె:—"మీరు కట్టుకొని యుండెవీచి కోకలను సిగ్గుమాలి విడిచిన హేతువుచేత భవచ్ఛాపము నొల్లఁజుంచి తిరి. కావున మీరు త్యజించినవస్త్రములను మీరువచ్చి వాచేతులతోండి తీసికొనిపోయి పాపవిముక్తులగుఁడు", అని పలికిన వా రట్లు లేదెంచి యాతనికిమ్రొక్కఁగ వారిబట్టల వానిని నిచ్చివేసెను. అతఁడు పూర్ణ యౌవనవంతుఁడయి స్త్రీలసతీత్వమును జెఱిచిన ట్లీకథనుదాహరించు చున్నారు. ఈకథయందలి రహస్యమునుమీకు విశదపఱుచుచున్నాను. సావధానముగా వినుఁడు. గోపికలు పూర్వజన్మమందు ఋషులు. పర మార్థియై బాలకృష్ణస్వరూపమున బుద్ధిగఱపుచున్నాఁడు ఇంతియే కాదు. ఈకథాంతర్భాగమైన యీకథారహస్యోద్ఘాటనఁగను ఆరహ స్యములు మీకు వివిధగతుల నింతవఱకుఁ జెప్పఁబడెను. అదియేమన:—ఒక ప్రధానోపదేశసమన్వయము జీవాత్మ పరమాత్మ సమీపించునప్పు

డొకకతినపరీక్షకు తోడబడవలసియున్నది. ఇంతవఱకుఁ దనకుఁ బ్రాప్తముగా నెమ్మదొనిన యీధారములు నన్నిటిని విడవాడి, తివయంతరాత్మతో సంబంధించిన సాధనము లన్నిటిని త్యజించి బహిస్సహాయముగాని, దృష్టముగాని, యూహాపోహనముగాని లేక, తివయంతరాత్మయొక్క ప్రభావము తిన్న మాత్రమున యూత్కృష్ట మేపురుషుఁడు గావక తినసైజధర్మముతో నగ్నముగా బహిర్గతియగుట నిలువనెఱుఁగు. ఇట్టిపరీక్షకు నిలువఁజేఱలోఁబడఁ దనమి సహాయాస్పదమని యెఱుఁగుదొనిన యీసాధనముంజొచ్చినను సక్తతఁగలిగి యుపయోగమునను, నిర్గమింపఁబడిన మహోపుణ్యకాలములో చాంచల్యముఁ జెంది స్నేహితునిగాని, దృష్టునిగాని, తుడుపుఁ దనయును వుగాని, సాహాయ్యమున కిమి పిలిచినచో జీవాత్మ యూపరీక్షలో నిగ్గనివాఁడై యగును. తివయంతఃకరణములో నుండు వంతర్యామి తిప్ప యొక్క మేని యిలేనని దృఢాశ్చర్యముఁజెంది స్వాధర్మములను సన్న్యసించి యింటికిగా నుపక్షిప్తయొద్దకు బోవలెను. జీవాత్మ పరమాత్మ పాదిజ్యమును బొందునపు డేర్పఱతియనఁగా సర్వపంగపరిత్యాగ మూ వ్యాకమని పయినవచ్చిబడినో యూనగ్నతియే గోపికావస్త్రాపహారణ కథలో బాలకృష్ణమూర్తిచే గోపికల బహుదీపంపఁ బడియు. నగ్నత యనఁగా నిదియే. ఇట్టిధూతాశ్చర్యనామములకలవు. దానిలో నొకటి విన్న వించెద.పర్వేశ్వరుఁడు పరి కువదియుగు కొఱ్ఱు యువతీరూపము వెత్తువపుడు యుద్ధరంగమందుఁ బోరాడి యోడిపోవును. తివయాయుధములన్నిటి బ్రయోగించును; కాని, యవియున్నియుఁ దిప్పరియోజనము లగును. తుద కాయుధములన్నిటి విడవాడి పట్టిచేతులతో యుద్ధము చేసిపుడు గాని జయమునొందునాఁడు గాఁడు. యీఁదికథలోని భావమే యిక్కడికూడ నూహ్యము. భగవత్ప్రాప్తి బుద్ధిపూర్వకులుగాఁగల యే నివాయములు జీవున కెంతమాత్ర ముపకారకములు కావోరవు.

శ్రీకృష్ణవిజయోద్యోగ్యప్రవర్తనకు ముఖ్యకృష్ణాంతిముగాఁ బ్రతి పక్షు లీచేలాపహారకథను బ్రసంగించుటచే వానినివిషయమయినకథ లకవిందలకొలది యుండినను దానిచే నేను బ్రత్యేకించి చెప్పనవలసి వచ్చినది. మఱియు, హైందవులుగాఁ బుట్టిన మీరు మీమతములోని రహస్యములఁ జక్కగాఁ దెలిసికొని సరుగు మీమతమును నిందించు నపుడు సిగ్గుపడి మిన్నకుండక తెలివిగా మాట్లాడి యుట్టినించలను మాపి కొనుట విధియై యున్నది.

అనంతరి మేడింట్లబాలుఁ డైనపిమ్మట గోపికలతో నతఁడు సలి పినక్రీడావిశేషములఘట్టమూలోఁ జింతిము.అతఁడు వనమున కేగి యక్కడ నెట్లుంతిర్ధానమాయెనో, యాతని వన్వేషించుటకు వారంద ఱెట్లాతని వెంబడిపోయిరో, యాతఁడు లేకపోవులవలన రూప మగపడకయుండున ట్లాతని క్రీడల నెట్లనుకరింపఁ బ్రయత్నించిరో, వీనివిషయమయి చింతిన్ జేయుదము. తిత్కాలమందుఁ సప్తవర్షములవానుఁగులవాఁ డయి నను గొంతిసేపు దాఁగి తినను ప్రేమించువారికి మఱల సందర్శన మొసఁగుచుండి. భిన్నలవిషయమయి యిట్లే భావంతిఁ డెప్పుడు వర్తించు చుండు. పిమ్మట రాసక్రీడాయము నగ్నభిన్నాట్యము గోపికలతో నతఁ డొనర్చి. ఈలీలాకాలమం దనేకకృష్ణులుగాఁ దానగపడి యిద్దఱేసి గోపికలమధ్య నొక్కొక్కకృష్ణుఁడు నిలిచినట్లు భావించెను. ఈప్రకారి మగోపికావలయమధ్యమునను, గోపికాన్వయమధ్యమునను, నిల్చి యా బాలుఁడు తనపార్శ్వమందిలి గోపికల కొక్కరి కొక్కొక్కచేతి నూతగా నిడి యవూర్వానుగు రాసక్రీడ సలిపెను. ఆజ్ఞలచే నిందార్హత్యుగా నెన్నఁబడు నంశములతో నిది మతీయొకటి. ప్రియుఁడుగాను ప్రియార్హుఁడుగాను గీర్తించునాబాలునియందుఁ గాలుష్యము వారోపించు

